‘కథ మాత్రమే’ గ్రంథము గురించి ప్రజలు ఏమంటున్నారు

‘కథ మాత్రమే’ విధానము చాలా బలమైనది. దీనివలన మనము కథను అనుభవించుతాము. కథ సజీవంగా బయటకు వస్తుంది. నీవు వెదికే సంపదంతా తాజాగానూ, శక్తివంతంగానూ ఉంటుంది. ఎన్నోచోట్ల ఈ గ్రంథాన్ని ఉపయోగించడం నాకు ఆనందం మరియు పొందే స్పందన ప్రశంసనీయంగా ఉంటుంది.

బాబు గంట - గల్ఫ్ ప్రాంతములోని బైబిల్ సొసైటీ కమ్యూనికేషన్ ఆఫీసర్

నా సేవా పరిచర్యను అనేకరెట్లు వృద్ధి చేయాలనే నిరంతర గమ్యంతో 30 సంవత్సరాల నుండి ప్రపంచమే నా చిరునామాగా ఉంచబడినది. కెనడా దేశమునకు వచ్చిన చైనా దేశస్థుడైన 79 సంవత్సరముల వయస్సు గల ఒకని మాటలతో నేను సాధించాలనుకొన్న వృద్ధి నాకు సంతృప్తిని కలిగించినది.

అతను ఈ విధంగా చెప్పాడు : నాకు ఎస్‌టిఎస్ కావాలనే కోరిక 40 సంవత్సరాల క్రితం కలిగినది. సమాలోచనలలో మంచి వివేకమైన బైబిల్ ప్రశ్నలను వేయగలిగి, చర్చించగల పునాదిలేని క్రైస్తవులుగా మేము ఉన్నాము. ఇపుడు బైబిల్ నాకొక క్రొత్త గ్రంథంగా ఉంది.

ప్రతీ క్రైస్తవునికి బైబిల్ వాక్యాన్ని సమగ్రంగా చేరదీయలేని సిబ్బంది గల సేవా పరిచర్య ఏదైనా నాసిరకం మాత్రమే. సర్వజనులందరికి సువార్తను సమగ్రంగా చేరదీయడంలో ఎస్.టి.ఎస్ మంచి సామర్థ్యము గల నాయకుడిగా నిలబడింది.

జిమ్ ధర్బర్ - సెమినరీ లెక్చరర్/మిషన్స్‌ట్రైనర్, గ్లోబల్

కొద్ది సంవత్సరాల క్రితం ‘కథ మాత్రమే’ తర్జీదు చేయడం నా జీవితంలోకి ప్రవేశించింది. ఇది అక్షరాల నా ప్రార్థనలకు దేవుడు ఇచ్చిన సమాధానమే. ఎన్నో దేశములలో మరియు ప్రపంచములో ఖ్యాతి పొందిన మూడు అన్యమతస్థుల మధ్య నేను ఒక మిషనరీగా 35 సంవత్సరాలు క్రీస్తు సువార్తను ప్రకటించాను. నాకేదైతే సహజరీతిని నాకు తృప్తినిచ్చేవిధంగా దేవుడు సన్న చేసాడో.. ఆ విధంగానే నేను ఎల్లప్పుడు పర్యచర్య చేశాను.

ఇట్టి తర్జీదును నేను యివ్వడం నిజముగానే నా జీవితాన్నే మార్చివేసింది. క్రీస్తును వెంబడించడం, సువార్త వ్యాప్తి చేయడం నాకు కేవలము సహజమైనది మాత్రమే గాక, నాకొక సరదాగా మారిపోయింది. ఇప్పుడు దేవుని యొక్క పరిశుద్ధాత్మతో పనిచేయడం నాకెంతో స్వేచ్ఛనిస్తూ, ఆనందమును కలిగిస్తోంది. ప్రజానీకం యొక్క హృదయపు లోతులకు వాక్యము ప్రసరించుచున్నదని నేను ఎల్లప్పుడు గమనిస్తున్నాను. ఇంతకు పూర్వము ఎప్పుడూ లేని దైవ పరిచర్య ఫలాన్ని నేనిప్పుడు చూస్తూ, నా పరిచర్యలో నేనెంతగానో ఆనందిస్తున్నాను.

బ్రయాన్ థాంప్సన్ - దేవాలయముల స్థాపకుడు/మిషనరీ/బోధించువాడు/పాడ్ కేస్టర్ ఫోర్ ఆల్ స్టోరీ, యు.కె.

నోటిమాటలతో శక్తివంతముగా అనుమానములను నివృత్తి చేయబడు ఈ బైబిల్ అధ్యయనం ప్రతీ బైబిల్ స్కూలు నందు మరియు క్రైస్తవ సంస్థలలోనూ ఒక అవసరంగా తీసుకోబడవలసిన అంశము. ‘కథ మాత్రమే’అనేది ఒక శక్తివంతమైన సాధనము. సువార్త ప్రకటించు ప్రతీ క్రైస్తవునిని ఇది గొప్ప సమర్థునిగా చేయగలదు.

రెగినా మాన్‌లీ - ఓరల్ కమ్యూనికేషన్స్ స్పెషలిస్ట్, మిషన్ ఎవియేషన్ ఫెలోషిప్, గ్లోబల్

సువార్త చేరని వారికి సువార్తను చేరవేయుటకు 'కథ మాత్రమే' ఒక శ్రేష్టమైన విధానము. మేము తర్ఫీదు పొందిన నాటి నుండి ఇది మా అనుభవము. అనేకమందిని క్రీస్తును వెంబడించు వారిగా చేయుటకు మరియు దైవ వాక్యమనే సంపదను వృద్ధి చేసుకొనుటకు ఇది ఎంతగానో తోడ్పడింది. మేము బైబిల్ కథలను చదివి వాటిని మా హృదయపు సంచులలో భద్రపరచుకొంటాము. ఈ చిన్ని గ్రంథాన్ని చదివి ఎస్.టి.ఎస్‌ను కనుగొనండి. నీవప్పుడు పరిచారకుడుగా మంచి సిద్ధపాటును పొందుతావు. ప్రభువుతో నీవు చేయు ఆత్మీయ యాత్ర క్రొత్త వెలుగుల్ని చూస్తుంది.

రెవ. అపోల్లోస్ జ్యిబో - డైరెక్టర్ ఫుల్ పుల్ డి మినిస్ట్రీస్ ట్రైనింగ్ సెంటర్, నైజీర్

'కథ మాత్రమే' కు ఉన్న ముఖ్యమైన శక్తి ఏమనగా ఇదంతా కథలను బోధించు వాని సాంతమాటలపైనే ఆధారపడియుంటుంది. అయితే పరిశుద్ధ గ్రంథము నుండి చాలా జాగ్రత్తగా ఏ మాటను తీసివేయదు మరియు ఏ మాటను కలుపకుండా చేస్తుంది. మరొక ముఖ్యమైన అంశమేమనగా విద్యార్థులకు కథ నుండి ప్రశ్నల ఆలోచనలను పుట్టించి, ఆ కథయందున్న విశేషమైన సంపదను పరిశుద్ధాత్మ విద్యార్థులకు బయలుపరుస్తుంది. వారి వ్యక్తిగత సందేహాలను నివృత్తి చేస్తుంది. ఈ విధానము విద్యార్థులకు చాలా ప్రోత్సాహకరము. వారు దేవునికి ఘనతను కలిగించే రీతిగా యితరులతో వారు కూడా అచ్చమైన రీతిగా వాక్యాన్ని పంచుకోగలమనే గ్రహింపునిస్తుంది.

'ప్రపంచమందున్న అనేకమైన సంఘ నాయకులు ఈ తర్ఫీదును పొందే అవసరమున్నది. అందు నిమిత్తము నోటిమాటల బైబిల్ స్కూలులను విశ్వవ్యాప్తిని ప్రభంజనంగా చేయాలనే.. వారికి ఆదర్శమున్నది.'

మైక్ హెూల్‌మేన్ - ఎమ్.ఎ.ఎఫ్, లెర్నింగ్ టెక్నాలజిస్, గ్లోబల్

కథలను బోధించుట యందు, తిరిగి బోధించుటయందు, వాటిలోని గమనికలను గుర్తించుటయందు, వాటిని అన్వయించే విధానము ఎంత అచ్చంగా ఉందో చూసి నేను ఆశ్చర్యపోయాను. ఏ సమయమందైనా.. ఎవరైనా.. కలిసి మెలసి సంభాషణ చేయు, విశ్లేషణాత్మకమైన విధానమందు కథ చెప్పువాని మాటలలో ఏ చిన్న తప్పిదమునైన లేక సందేహమునైనా పట్టి చూపించినట్లయితే, ఆ మాట కథలో నున్నదా అని ప్రశ్నించినట్లయితే, ఆ మాటను పైకితీసి, వాక్యమునందు దాని స్థానమును ఆ తరగతి విద్యార్థులకు క్షుణ్ణంగా బోధించబడుతుంది.

పాస్టర్ మైల్స్ డి చెనిడిక్టిస్ - క్రాస్ కనక్షన్, యుఎస్ఎ

గత 30 సంవత్సరముల నుండి నేను 'థాయి' ప్రజల మధ్యన పరిచర్య చేస్తున్నాను. బౌద్ధమతము ప్రభలంగా వ్యాపించిన ఈ దేశమునందు ఎస్.టి.ఎస్ బోధన చేసే విధానములో సంభాషణ పూర్వకమైన సేవలో నిజమైన ప్రతిధ్వనిని నేను గ్రహించాను.

'ఈ దేశములో సంఘ స్థాపనా ఉద్యమము ఎంతో అవసరము. అనగా చాలా స్పష్టమైన, అచ్చమైన సాంస్కృతిక ధోరణిలో బైబిల్ సత్యములను బోధించాలి. ఆసియాలో నున్న అనేక దేశములలోనూ, థాయ్‌లాండ్‌లో ప్రతీ ప్రాంతమునందు గల విద్యాధికులైన నగరవాసులు, ఎంచబడిన గ్రామీణ విద్యార్థులకు ఎస్.టి.ఎస్ విధానము ఎంతో అనుకూలంగా ఉన్నది.'

లార్రీ డింకిన్స్, టి.హెచ్.ఎమ్. పిహెచ్‌డి - బైబిల్ టీచర్, ఒ.ఎమ్.ఎఫ్ థాయ్‌లాండ్

మా వద్ద 60 మంది అనాథలున్నారు. ఇందులో ప్రతీవాడు ఒక విభిన్న సంస్కృతి నుండి, సుదూర ప్రాంతము నుండి వచ్చినవారు కనుక ప్రతీ రోజు వీరందరిని క్రమశిక్షణలో పెట్టుట మాకెంతో కష్టమనిపించేది. దేవుని కార్యములను వారికి బోధించుట యందు ఎస్.టి.ఎస్ విధానము మాకెంతో తోడ్పడింది. ప్రస్తుతము మా పిల్లలు బాగా చదువుకొనుచు, స్కూలునందున్న సహ విద్యార్థులకు దేవుని కథలు చెప్పుచున్నారు.

రెవ. విజయ్ రాజ్ - హ్యాపి హోమ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కర్ణాటక, ఇండియా

ఆఫ్రికా దేశమునకు చెందిన ఒక మిషనరీగా ఈ దేశములోనున్న ప్రతీ బైబిల్‌స్కూల్ టీచరు, సంఘస్థాపకులకు, క్రీస్తు పరిచర్యలో నున్న సేవకులందరికీ నేను ఈ గ్రంథాన్ని సిఫార్సు చేస్తున్నాను. వాక్యమును సమగ్రంగా నేర్చుకోవాలనే ఆశ కలిగిన వారికి ఇది ఒక వివరణాత్మకమైన సాధనము. ప్రపంచములో ఎక్కడైనా.. ఎవరికైనా.. నోటి సంభాషణలతో వాక్యమును బోధించగలరు. 'కథ మాత్రమే' ఇంటి వద్ద నుండే ప్రారంభమవుతుందని నా అభిప్రాయం. ప్రతీరోజూ రాత్రి మేము పడుకునే సమయానికి ముందు ఒక బైబిల్ కథను చదివి, ఈ గ్రంథమందు ఇచ్చిన విధానముల ద్వారా సంభాషించుకొంటాము. శాశ్వతంగా నా కుటుంబమంతా రక్షించబడింది.

రెవ. జాకబ్, ఓబియాంగ్ ఒకోత్ - షోవర్స్ ఆఫ్ బ్లెసింగ్స్ చర్చి/మినిస్ట్రీస్, ఫౌండర్ కెన్యా

ఒక బైబిల్ వేదాంతిగా, మేధావిగా బైబిల్ సత్యములను కూలంకషంగా అందించుటయందు ఎస్.టి.ఎస్ చాలా శక్తివంతమైన విధానములను కలిగియున్నది. నా 24 సంవత్సరముల సేవా పరిచర్యలో నా దేశంలో చదవడం మరియు వ్రాయడం రాని ఎవరిని ఇంతవరకు రక్షించలేకపోయానని నేనిప్పుడే గ్రహిస్తున్నాను. ఎస్.టి.ఎస్ గ్రంథమందున్న నైపుణ్య విధానములు ద్వారా ఘనమైన కార్యమును సాధించుటకు నేను నా పనిని ప్రారంభించితిని. ప్రజలందరకు, ముఖ్యముగా నా సహవాస వేదాంతులకు ఈ గ్రంథమందున్న ప్రతి పేజీని సిఫార్సు చేస్తున్నాను.

రెవ. లువాయె - జెరుషలేము న్యూలైఫ్ పెంతెకోస్టల్ చర్చి, ఇంటర్నేషనల్, డి. ఆర్. కాంగో

ఇథియోపియా మరియు ఇతర ప్రదేశములలో పరిచర్యలో ఉన్న ఒక లోటును నేను ఎస్.టి.ఎస్ ద్వారా గ్రహించాను. దైవ వాక్యమునందు వారెంతో ప్రావీణ్యతను సంపాదించి, సమర్పించుకొనుట ద్వారా మాకు ఎంతో ప్రేరణ ఈ తరహా బైబిల్ కథల బోధనలను ఇథియోపియాలో మేము ప్రవేశపెట్టాము. కథాబోధకులు ఎంతోమందిని క్రీస్తు యొద్దకు నడిపిస్తున్నారు. ఇంకా ముఖ్యంగా విద్యార్థులు దైవవాక్యమునందు సంపూర్తిగా సమ్మిళితమై, పరిశుద్ధాత్మ ద్వారా సత్యములోనికి నడిపించబడి కథాబోధకులకు నిరంతర ఆవేశమును, ప్రభావమును పొందుచున్నారు.

జూలి కె ఫీల్డ్ - పారాక్లీట్ మిషన్ గ్రూప్ అసోసియేట్ గ్లోబల్

నేను హిమాలయ పర్వత ప్రాంత ప్రజల మధ్య పరిచర్య చేస్తున్నాను. మాకు ఇక్కడ లిఖించబడిన గ్రంథమేది మా భాషలో లేదు. గనుక మా సాంప్రదాయ ఆచారములన్నీ నోటిమాట సాంప్రదాయముల మీద ఆధారపడియున్నవి.ఈ కొండజాతి ప్రజలకు సువార్తను తెలియజేయాలంటే నోటి ద్వారా వారికి కథలను బోధించుటయే శ్రేష్టమైన మార్గము. మా పర్వత రాష్ట్రమందు ఎస్.టి.ఎస్ వారి యొక్క విధానములే మాకు చాలా శ్రేష్టమైనవి.

రెవ. తినుయాంగ్‌బా ఇమ్‌చెన్ - సీనియర్ పాస్టర్, అరుణాచల ప్రదేశ్, ఇండియా

నేను ఒక ప్రజా జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నాను. నేను టి.జి.ఎస్.పి మరియు ఎస్.టి.ఎస్ బృందంలో సభ్యత్వము కలిగి కర్ణాటక రాష్ట్రములో వందలాది మంది సేవకులకు తర్ఫీదు నిచ్చే భాగ్యము నాకు కలిగినందుకు దేవునికి వందనములు తెలుపుచున్నాను. వాక్యాన్ని నేను ఎస్.టి.ఎస్ విధానంలో నేర్చుకుని, నా కుటుంబం వాక్యాన్ని స్వచ్ఛందంగా అర్ధం చేసుకుని, హృదయంలో పదిలపరచుకొని, నేనెక్కడకు జర్నలిస్ట్‌గా వెళ్ళినా అక్కడ వాక్యాన్ని అందిస్తున్నాను.

ఎమ్. కృష్ణ, ఎమ్.ఎ. - సీనియర్ జర్నలిస్ట్, పాల్ వాయిస్ పబ్లిషర్, వి.జె.పూర్, కర్ణాటక, ఇండియా

దైవవాక్యాన్ని సులభంగా అర్ధం చేసుకొనుటకు, కథలన్నీ జ్ఞాపకంలో పెట్టుకుని, మా హృదయ కవాటములలో వాక్యాన్ని భద్రపరచుకొను విషయంలో ఎస్.టి.ఎస్ మాకెంతో తోడ్పడింది. మా స్థానిక సంఘంలో విద్యలేని సంఘ నాయకులకు తర్ఫీదునిచ్చుటలో ఎస్.టి.ఎస్ విధానములు ఎంతగానో మాకు సహకరించాయి. దీనివలన పారుగున ఉన్న కుటుంబాలకు, గ్రామాలకు వాక్యం చేరింది... చేరుతూనే ఉంది. గత కాలములో కన్నా అనేక సంఘాల స్థాపనకు ఇది తోడ్పాటునిచ్చింది.

రెవ. దేవ సహాయం - సీనియర్ పాస్టర్/చర్చి స్థాపకుడు, ఎఫ్.ఎల్ చర్చి, ఆంధ్రప్రదేశ్, ఇండియా

బైబిల్ కథల స్థాపనా ఉద్యమ సమయంలో డోరతి మిల్లర్ మరియు 'కథ మాత్రమే' బృందం అగ్ని పరీక్షలను తట్టుకున్నారు. నేను ఎస్.టి.ఎస్‌ను ఆచరించేవాడుగా తర్ఫీదు పొందాను. దీనిని బోధించేటప్పుడు విద్యావంతుల నుండి మరియు నోటి సంభాషణ విద్యార్థుల నుండి బైబిల్ కథలు సజీవంగా వచ్చుచుండుటను నేను వ్యక్తిగతంగా అనుభవపూర్వకంగా గ్రహించాను.

చార్లెస్ సిబిని - సిఇఒ, మెగావాయిస్, గ్లోబల్

ఇండియానందు దేవుని కథల ప్రణాళిక దాని ఆరంభం నుండి ఎదుగుదలను కలిగియుండుటను నేను చూసాను. బైబిల్ కథలలోని నిర్మలత్వము మరియు పదేపదే చెప్పుకోగల గొప్పతనము ప్రజాజీవితములోనే పరివర్తన కలిగించడం నేను చూసాను. ఈ తరమునందు ప్రభువు నిమిత్తము ఈ దేశంలో పరిచర్య చేయాలంటే ఎస్.టి.ఎస్ వారి ఆలోచనా విధానం, తర్ఫీదు మరియు బోధించు విధానాన్ని తప్పక అనుసరించవలసియున్నదని నేను అంగీకరించాను. క్రీస్తు సువార్తను ఈ దేశమునందు వ్యాపింపచేయునిమిత్తము ప్రతీ సంఘ స్థాపకుడు దీని తర్ఫీదును పొందవలసియున్నదని నేను గట్టిగా సిఫార్సు చేయుచున్నాను.

రెవ. డా. సామ్ అబ్రాహాము - హిమాచల్ బైబిల్ కాలేజ్ డైరెక్టర్, బెరాకా మినిస్ట్రీస్, ఇండియా

కథ మాత్రమే

ప్రేరణాత్మకమైన బైబిల్ అధ్యయనము

“సంభాషణ విధానము”.

ఎస్.టి.ఎస్ హేండ్ బుక్

సంభాషణ, వినుట మరియు బదులిచ్చుటల ద్వారా ధర్మశాస్త్రమును అన్వేషించుట

ధోరతి. ఎ. మిల్లర్

దేవుని కథల ప్రణాళిక

సిమ్‌ప్లి ది స్టోరి, ఎస్.టి.ఎస్ హేండ్ బుక్, 5 వ అనుబంధం కాపీ హక్కులు.

కాపి హక్కులు © 2006, 2012 దేవుని కథల ప్రణాళిక

ది గాడ్స్ స్టోరి ప్రాజెక్టు వారిచే ముద్రించబడినది.

పోస్ట్‌బాక్స్ 187, హిమిట్, కాలిఫోర్నియా 92546

(951) 658-1619

info@simply the story.org / info@gods-story.org

www.simply the story.org / www.gods-story.org

అనేక భాషలలో బోధించబడే సజీవ కథలను వినుము.

సమస్త హక్కులు పొందబడినవి. ఇందులోని ఏ భాగమునైనా నీవు తర్జుమా చేసుకొనవలెనంటే మాకు తెలియపరచాలి. మీరు తర్జుమా చేసుకొను ప్రక్రియలో మీకు తోడ్పడటానికి మరియు టి.జి.ఎస్.పి మార్గదర్శకాల ద్వారా ఈ క్రియ అంతయు జరిగించుటకు మేమెంతో సంతోషిస్తాము.

ధోరతి. ఎ. మిల్లర్

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ది గాడ్స్ స్టోరి ప్రాజెక్టు.

ఈ ప్రచురణలో మేము పేర్కొన్న దైవ వాక్యములన్నీ కింగ్ జేమ్స్ వర్షన్ 1611 నుండి గ్రహింపబడినవి.

ఈ చిన్న గ్రంథములోని వాక్యభాగములన్నింటిని స్వేచ్ఛగా చదువుము. వివిధ పరిశుద్ధ గ్రంథములు వాక్య సంగ్రహమునందు ఏదైనా తేడాను చూపిస్తే, కథలోని సారాంశము మారిపోకుండా జాగ్రత్తగా కథను అలాగే స్వచ్ఛంగా చదువుము. నీవు సరియైన రీతిని బోధించగలగడానికి దేవుని సహాయమును ప్రార్థించుము.

చిరునామా (ఇండియాలో) :

టిజిఎస్‌పి - ఇండియా,

పోస్ట్‌బాక్స్ నెం : 3,

సిద్ధార్థ నగర్ (P.O) , మైసూర్- 57011,

కర్ణాటక- ఇండియా.

అనువాదకుడు : పాస్టర్. జి.డబ్ల్యు. నెల్సన్

ISBN 978-0-9855206-0-1

సంగ్రహములు

ముందుమాట : ఆఫ్రికా 8

ముందుమాట : అమెరికా సంయుక్త రాష్ట్రములు 9

అధ్యాయము-1: నోటి మాటల విధానము యొక్క అవసరత 11

అధ్యాయము-2: ప్రశ్నలు మరియు కథలు - బైబిలు నందు పొందుపరచబడినవి 15

అధ్యాయము-3: 'కథ మాత్రమే' ఒక పేజి సమీక్ష 19

అధ్యాయము-4: 'కథ మాత్రమే' విధానములో ఒక కథను ఎలా సిద్ధపరచాలి 20

ప్రజ్ఞ-1 : ఏ విధంగా ఎంపిక చేసుకుని, నేర్చుకుని, కథను బాగా చెప్పాలి 20

ప్రజ్ఞ-2 : కథలోని సంపదలను ఎలా వెదకాలి 28

సంపదలని పిలువబడే ఆత్మీయ గమనికలని ఎలా వెదకాలి 29

సంపదలని పిలువబడే ఆత్మీయ అన్వయింపులని ఎలా వెదకాలి 32

ప్రజ్ఞ-3: ఎలా నీ ప్రశ్నలను రూపొందించుకోవాలి 36

కథకు ముందు పరిచయ మాటలను ఎలా రూపొందించుకోవాలి 39

అధ్యాయము-5: మన సిద్ధపాటును, సమర్పణల ప్రజ్ఞలను పరీక్షించుకొందాము 41

సిద్ధపాటు : ఆత్మీయ సంపదలను వెదకుట 41

మొదటి దశ సమర్పణ : కథను మూడుసార్లు చెప్పుట 43

రెండవ దశ సమర్పణ : ఆత్మీయ గమనికలను గూర్చి సమాలోచనలు 48

రెండవ దశ సమర్పణ : ఆత్మీయ అన్వయింపుల గూర్చి సమాలోచనలు 54

అధ్యాయము-6: ముఖ్యమైన సంభాషణల గూర్చి కొన్ని సూత్రములు 58

అధ్యాయము-7: అచ్చమైన అన్వయింపు - ఏసుగును వెదకుట 66

అధ్యాయము-8: నిరక్షరాస్యులు మరియు నోటిమాటల బైబిలు స్కూలు 71

అధ్యాయము-9: ఏదుములును తీయుట మరియు ఆలోచనలో రూప బేధములను పెట్టుకొనుట 76

అధ్యాయము-10: 'కథ మాత్రమే' కథకుల వర్గీకరణ 88

అధ్యాయము-11 : వినియోగించవలసిన స్థలములు-నేర్చుకొనే విధానములు మరియు ఎస్.టి.ఎస్‌ను విస్తరింపచేయుట... 91

అనుబంధం-ఎ : సమీక్ష విధానములను తర్జీదు ఇచ్చుట 96

అనుబంధం-బి : ఒక ఉదాహరణ కథ ద్వారా యాత్ర 98

అనుబంధం-సి : ప్రభావాన్ని చూపించే నివేదికలు-ప్రత్యామ్నాయము మరియు సంఖ్యను రెట్లుగా వృద్ధి చేయుట.. 117

అనుబంధం-డి : ఒక నాయకుని పరిశోధన 120

దేవుని కథ : సృష్టి ఆరంభం నుండి నిత్యత్వం వరకు 123

ప్రపంచ సంబంధాలు 124

ఆఫ్రికన్లు : ముందుమాట

కొన్ని సంవత్సరముల పూర్వం ఒకానొక సంక్లిష్ట సమావేశమునందు నేను ఢోరతి మిల్లర్‌ను కలిసాను. నిషేధిత ప్రాంతములలోను మరియు సాధారణ ప్రజానీకమునకు సులభముగా సువార్తనందించు ఒక మంచి వ్యూహాన్ని కలిగి దేవుని కథలను ఎలా బోధించాలో ఆమె నాకు మరియు నా భార్యకు నేర్పించింది. ఉదాహరణగా ఆమె మరియ మరియు మార్త కథలోనికి మమ్ములని తీసుకొనిపోగా అందులోనున్న అమూల్య సంపదను మేము గుర్తించి, ఎంతో విస్తుపోయాము.

పిదప ఈ ఉపాయమును నేను సాంతం చేసుకుని నైజీరియాలోనున్న కొన్ని కల్వరి మినిస్ట్రీస్ (సిఎపిఆర్ఒ) వారికి బోధించగా మంచి ప్రభావపూరితమైన నివేదికను నేను పొందాను. ఆఫ్రికానందున్న 30 దేశములలో సువార్త చేరని వారికి ఈ కల్వరి మినిస్ట్రీస్ సంస్థ ఒక స్వచ్ఛమైన మాతృ సంస్థగా దేవాలయములను నిర్మించాలనే అంశంపై దృష్టిని కేంద్రీకరించింది. 65 యుపిజిస్ మరియు ఎమ్‌యుపిజిస్ నందు మేము దేవాలయ నిర్మాణములను జరిపించినాము.

ఒక తరము నుండి మరియొక తరమునకు అనేక రీతులుగా దేవుడు ప్రజలకు బయలుపరచుకొంటున్నాడని మనము అర్థం చేసుకొనవచ్చు. బైబిల్ నందున్న కథలలో నుండి మనము దీని నిమిత్తము సాక్ష్యములు దొరుకుతున్నవి. యేసు నందు ఆయన ప్రత్యక్షమైన దాని నుండి, పరిశుద్ధాత్ముని యందు ఆయన ప్రత్యక్షమైన దాని నుండి ఆయనకు మానవ జాతి యెడల కలిగిన ప్రేమను మనము చూస్తున్నాము. అందువలన మనము ఆ సంపదలను వెదుకుతున్నాము.

కథ మాత్రమే (ఎస్‌టిఎస్) బైబిల్‌ను ఒక పద్ధతిలో పరిశోధించు సాధనమైయున్నది. దీని ద్వారా ప్రేరణ పొందుతూ అక్షరాస్యులు మరియు నిరక్షరాస్యులు కూడా దేవుని వాక్యములోనికి లోతుగా వెళ్ళుతూ అర్థం చేసుకొంటున్నారు.

కథలను బోధించు ఆఫ్రికన్ సంస్కృతి ఈ విలువలను మరియు పరివర్తనా జీవితమును కలిగించు బోధను వివరించుటను శక్తివంతంగా చేస్తుంది. ఎక్కువ మంది నోటి విద్యా సాంప్రదాయమును అనుసరించు గ్రామములో ప్రేక్షకులకు ఇది అత్యంత సన్నిహితంగా ఉంటుంది.

ఇది సంఘీభావమును మించి ప్రేక్షకులకు వ్యక్తిగత నిర్ణయాలను తీసుకునే శక్తిని కూడా ఇస్తుంది. తీసుకొనబడిన ఆ నిర్ణయాలు ఒప్పు అయితే, తీసుకున్న ఆ వ్యక్తులు వాటికి సొంతదారులు అవుతారు. ఈ స్థాయికి తీసు కొనిరావడానికి ఏది బాగా సహకరిస్తుందంటే, కథకుడు ప్రవేశింపజేయుతీరు మరియు ప్రేక్షకులను అడిగే ప్రశ్నలు ఎన్నెన్నో విభిన్న సంస్కృతుల నుండి ఒక అచ్చమైన విధానంలో ఇది ఆత్మీయ సత్యాలను మనకందిస్తుంది... పెంపొందింప చేస్తుంది.

ఆత్మీయ గమనికలను మరియు అన్వయింపులను పరిశోధించే ఈ రెండు విధానములు ప్రేక్షకులకు ఆత్మీయ తృష్ణను కలుగజేస్తాయి. కథలలో ఇమిడియున్న సత్యములను అర్థం చేసుకొనుటలో ఈ విధానము ప్రేక్షకులకు మంచి సమర్థతనిస్తుంది. బైబిల్‌లోని కొంత భాగము వారికి సొంతమవుతుంది.

అంతేగాక కథలను చెప్పేటప్పుడు కథకుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్‌టిఎస్ నిర్ణయిస్తుంది. ఆ కథలను ఎలా రూపొందించుకోవాలి, దాని సంగ్రహము మరియు భావగర్భితమును వెలికితీయుటను ఎస్‌టిఎస్ నిర్దేశిస్తుంది.

ప్రపంచమంతా విస్తరించియున్న ఎస్‌టిఎస్ విద్యార్థుల ప్రయోజనం కొరకు జ్ఞాపకముండే శీర్షికలను మాత్రమే కాక వ్యక్తిగతంగా బైబిల్ కథలను పరిశోధించుకోగల శక్తి కొరకు ఎన్నెన్నో మాదిరి ప్రశ్నలను ఈ పుస్తకం మనకు అందిస్తుంది.

సమస్త దేశములకు సువార్తను చెప్పి, శిష్యులనుగా చేయు క్రీస్తు అనుచరులకు ఈ ఎస్‌టిఎస్ తర్ఫీదు అవసరమని నేను చెప్పనక్కర్లేదు. దేవునితో సంబంధ బాంధవ్యం కొరకు వ్యక్తిగతంగా ఉజ్జీవం పొందుటకు నోటి విద్యా బోధన ఎంతో తోడ్పడుతుందని కూడా నేను వివరించనక్కర్లేదు.

ఆమోసు అడిరోన్ము - ఇంటర్నేషనల్ డైరెక్టర్, కల్వరి మినిస్ట్రీస్

అమెరికన్లు : ముందుమాట

డోరతి మరియు టామ్ మిల్లర్‌లతో గత 40 సంవత్సరాల నుండి బాగా సన్నిహితులమై మంచి స్నేహితులుగా ఉన్నాము. దేవుని కథా చిత్రము మొదట ఎలా పుట్టి, ఎదుగుదలను పొంది, 'కథ మాత్రమే' తర్కీదును ఇవ్వడాన్ని సాక్ష్యమిస్తున్న విషయము చాలా విశిష్టమైనది.

నశించిపోతున్నవారికి యేసు క్రీస్తును చూపించే విధానము చాలా సరిక్రొత్త ప్రక్రియగాను, క్రీస్తును, దైవ వాక్యాన్ని అనుసరింపజేసేదిగాను ఉన్న విషయమందు మేమెంతో సంతోషిస్తున్నాము.

సాంకేతికపరమైన ఇందున్న అంశాలు గ్రామగ్రామాలలోనూ, ప్రపంచములోని అన్ని దేశములలో గొప్ప ప్రభంజనమును కలిగిస్తున్న కారణము మాకెంతో ఉత్తేజకరముగానున్నది. వాక్యము యెడల ఇది గొప్ప ఆవేశమును, ఉత్సాహాన్ని కలిగిస్తుంది. కథా బోధనా విధానము ప్రతీ చోట ప్రతీ ఒక్కనికి అన్వయించుకోబడుతుంది.

ప్రేరణాత్మకమైన బైబిల్ విద్యా విధానములు విద్యార్థులలోనే ఎంతో భావాన్ని, వివేకమును కలిగిస్తున్నవి. ఇది సాధారణ స్థాయిని మించి వాక్యమునందు గొప్ప అనుభవాన్ని కలిగిస్తుంది. ఎస్.టి.ఎస్ నందు పేర్కొనబడిన సాంకేతికాలు ప్రజలకు సులభంగా పరిగ్రాహ్యమవుతున్నాయి.

వయస్సు, జాతీయత, పూర్వమందున్న మత ప్రభావము, విద్యాధిక్యత, నిరక్షరాస్యత అనే బేధములేవీలేకుండా సువార్త సందేశము విభిన్నమైన అనేక ప్రజలకు అందుచున్నది. 'కథ మాత్రమే' అనేది సంపూర్తిగా అద్వితీయమైనది మరియు చాలా ప్రభలమైన శక్తి కలిగినది.

ఏ విధమైన ప్రజ్ఞ పాటవములు లేనివారికి, ప్రభావము లేనివారికి, ఎటువంటి సాధనములు అందుబాటు లేని వారికి వాక్యము చేరుతుండడము మా పరిచర్యను మా హృదయాలకు సంతోషాన్ని యిస్తుంది. నిరక్షరాస్యుల, విద్యావంతుల, గొప్పవారి మరియు పేదవారి, అధికారుల మరియు సామాన్యుల ఆత్మలను ఇది స్పృశిస్తూ, మంచి సామర్థ్యమును కలిగియున్నది. ప్రపంచమంతటా మనం చూస్తున్న దేవుని పరిచర్యలో ఆయన రాజ్య వ్యాప్తిలో ఇది ఎంతో శక్తివంతమైన సాధనంగా వాడబడుచున్నది.

డాన్ మరియు సోండ్రాటిప్టన్ - స్థాపకులు మరియు డైరెక్టర్, అనంతమైన స్నేహశీలులు

బైబిల్‌నందలి చిన్న కథలలో దేవుని యొక్క అగాధ సత్యములు పొసగింపబడియున్నవి

"క్రీస్తు యొక్క సరళత, నిరాడంబరత నుండి మనము బయటకు నడిపింపబడకుండా యుండు నిమిత్తము దేవుని వాక్యము మనలను హెచ్చరిస్తుంది." (2 కొరింథి 11:3).

కృతజ్ఞతలు

బైబిల్‌నందు దేవుడు ఆయన చిత్తములను మరియు ఆయనను మనకు బయలుపరచుకొన్నాడు. మనమాయనకు సేవ చేయుటకు మరియు ఆయన వాక్యములను ప్రచురపరచుటకు ఆయన సంకల్పించెను. ఆ ఆధికృత నిమిత్తము ప్రతీ సేవాపరిచర్య శక్తిని పొందు నిమిత్తము ఆయనకు మహిమ కలుగుటకు మనమాయనకు వందనములు చెల్లించెదము.

దేవుని కథల ప్రణాళిక కొరకు దేవుడు మనయొద్దకు వేలాది మంది కార్యకర్తలను పంపించినాడు. వీరు దేవుని వాక్యమును వేలాది భాషలలోనికి తర్జుమా చేసారు. దేవునిని ప్రేమించే అద్భుతమైన ఈ సేవకులు ఎన్నో పరిచర్యల నుండి మరియు స్వచ్ఛంద సేవకులు అనువాదకులుగా, వాయిద్య కళాకారులుగా, నిధులసంధించేవారుగా, కథకులుగా, వృత్తాంత రచయితలుగానున్న వారి నిమిత్తము దేవునికి వందనములు.

అనేకమైన దేశములలో ఆఫీసునందు పనిచేయు సిబ్బందికి మరియు వ్యవస్థాపనాకారులకు మేమంతే ఎక్కువగా సహాయం చేస్తాము. కొన్నిసార్లు దేవునికి తప్ప మిగిలినవారికెవరికీ తెలియకుండా చేస్తాము. దేవునికి స్తోత్రము. మేము వారికి ఆలోచనలను, పనిని, కథలను ఈ పుస్తకమునందు జతపరుస్తాము. 'కథ మాత్రమే' సంస్థనందు పెరిగిపోతున్న అనేకమంది డైరెక్టర్లు మరియు ఉపదేశకుల గూర్చి మేము ఆశ్చర్యపోతూ దేవునికి వందనములు తెలుపుచున్నాము. ఇంత విస్తారమైన సైన్యము, ఇప్పుడిది లక్షల సంఖ్యలో నుండి ఎంతో ధైర్యసాహసములతో ప్రభువు కథలను ప్రపంచమంతా చెప్పుచున్నందున మేము దేవుని స్తుతిస్తున్నాము.

1994 సంవత్సరము నందు నార్మిమెక్ అనే చిత్రకారుడు 10 దేవుని చిత్రములను చిత్రించాడు. వృద్ధురాలైన ఆయన తల్లి యేసునిని ఆమె సొంత రక్షకునిగా అంగీకరించాలనే ఆశతో 'నేను' అన్నట్లుగా యేసుని పర్ణిస్తూ అతని ప్రజ్ఞను చూపించాడు. ఇతడు కూడా 2012 సంవత్సరమునందు అతని తల్లి వెళ్ళిపోయిన యేసుని ఇంటికి వెళ్ళిపోయాడు. ఇతని చిత్రకళా ఔచిత్యము దేవుని కథగా మారింది. దీని వలన ప్రేరణ పొంది 'కథ మాత్రమే' అభివృద్ధి చెందింది. నార్మెకు గల సేవాతత్పరత హృదయమును మేమెంతో ప్రేమిస్తాము. ఒకని యొక్క యేసుని ప్రేమ మరియు అతని తల్లి రక్షింపబడవలెననే అతని హృదయ వాంఛ ప్రపంచమంతటా సేవ చేయుటకు తోడ్పడింది.

టామ్ మరియు డోరతి మిల్లర్

దేవుని కథల ప్రణాళిక

అధ్యాయము-1 : నోటి విధాన వ్యూహమునకు గల అవసరత

ప్రాశ్చాత్య దేశములలో క్రైస్తవ మరియు లౌకికమైన పరిసర ప్రాంతములలో ఒక బైబిల్ ఉపాధ్యాయునిగా బైబిల్‌ను మనుష్యులు బాగుగా అర్థం చేసుకొనే రీతిలో బోధించాలని మరియు వారి జీవితములలో మార్పు కలిగించాలనే కోరిక నాకు ఉంది.

పూర్వం నుండి నేటి వరకు వరుస క్రమంలో మరియు కథా భాగములను సంభాషించుట నా కోరికను నెరవేరుస్తాయని నేను గ్రహించాను. ప్రజలను ప్రశ్నల ద్వారా ముందుకు నడిపిస్తూ మరలా అక్కడే ఆగి వారికి వారు పరిశోధించుకునే ప్రక్రియలో పెట్టుట ద్వారా వారు సమగ్రంగా అర్థం చేసుకుని బైబిల్ నుండి వారు వ్యక్తిగతమైన అన్వయింపులను పొందుతారు.

దేవుని కథయైన 'ఫ్రమ్ క్రియేషన్ టు ఇటర్నిటీ' అనే సినిమాకు రచయితగా దేవుడు నాకొక అవకాశమును కలుగజేసి నా తలుపు తెరిచాడు. ప్రపంచ ప్రేక్షకులకు ఆ సినిమా ద్వారా వరుస క్రమం మరియు బైబిల్ విశదీకరించే కథా సంపత్తి పంచిపెట్టబడినది. ఇది 80 నిమిషముల పాటు గొప్ప ఉత్కంటను కలిగిస్తూ, కథా సమీక్షలు కొన్ని వందల భాషలలోకి అనువదించబడినాయి. ఆ సినిమా మరియు దానియొక్క శబ్ద ప్రవంతి మా సువార్త పరిచర్యలో మా కార్యక్రమాల్లో జ్ఞాపకం పెట్టుకోవలసిన కథ యొక్క కేంద్ర బిందువును మాతో తలపింపజేసేది.

పిదప ఇతర సేవా సంస్థల నాయకులతో మేము జతపడి ఒకే కథయందు విశ్లేషించి, నిలదొక్కుకోవడమును ప్రారంభించాము. వాక్యాన్ని చదవడం ద్వారా తెలుసుకోలేని, గ్రహించలేని అనేక విషయాలను మా సంభాషణా పద్ధతి ద్వారా తెలియజేయాలనే అవసరతను మేము గుర్తించాము. ఒకే కథయందు ఒక్కసారే సంభాషణా విధానమును పాటించుదానిని మేము జతపడిన యితర సేవా నాయకుల ప్రేరణ ద్వారా పొందగలిగాము. ఇలా జతపరచబడి మేము 'కథ మాత్రమే' (ఎస్‌టిఎస్)గా రూపొందాము.

ఎస్.టి.ఎస్ ఒక కథలో లంగరు వేసి, పిదప వాక్యపు లోతులకు మేము వెళ్ళిపోతాము. లక్ష్యము పెట్టిన ప్రశ్నలను వేయుట వలన ప్రజలు వారంతట వారు పరిశోధిస్తుంటారు. ఇప్పుడు మేము అర్థం చేసుకొనిన దానిని మరియు వ్యక్తిగతంగా అన్వయించుకొన్నదాని కంటే ఇంకా ఎక్కువ విలువైన జ్ఞాపకం పెట్టుకొనేదానిని మేము సాధిస్తున్నాము.

నగరానికి పెట్టెను తీసుకొనివచ్చే వానికి పిదప నగరం నుండి వెనక్కి వెళ్ళుట తెలిసే ఉంటుంది

ఈ మంచి ఫలితాలకన్నా, ప్రజలు మంచి శక్తిని కలిగి ఎంతో ధైర్యంగా ఇతరులతో వారు కథలను పంచుకొంటున్నారు. బైబిల్ ఉపదేశకులు కథలను దేవుడు వారికి అందించిన విధంగానే సంపూర్ణ కథలుగా వారు ఉపయోగించేందుకు వారిని ఎస్.టి.ఎస్ ప్రోత్సాహపరుస్తుంది. మేము 'కథలను' సూచించునపుడు బైబిల్‌నందున్న అనేక వాక్యభాగములను జతపరుస్తాము. ఇంకా అసలు కథకు ఆయా వాక్యములకు ఏమైనా సంబంధముందా అని మొదట్లో అనుమానం కలిగించే వాక్యములను కూడా మేము సూచిస్తాము. ఆ కథలను ఏవిధంగా ఆసక్తికరంగా మరియు అచ్చమైన రీతిలో బోధించాలి మరియు ఎలా సంభాషణల ద్వారా బోధించాలనే విషయాన్ని ఈ చేతిపుస్తకము మీకు తెలియపరుస్తుంది. అంతేగాక ఈ పుస్తకము మరియు ఇతర సమాచార సాధనములు ఎస్.టి.ఎస్ సభలయందు వ్యక్తీకరించబడిన తర్కీదును చూపిస్తూ ప్రజల యొక్క ప్రజ్ఞలను వృద్ధిపరుస్తాయి.

వాక్యాన్ని నేర్చుకునే ఈ శైలి ఎవరికి అవసరము?

అమెరికానందున్న ఒక ఎస్‌టిఎస్ సమావేశమునకు వచ్చిన ఒక వ్యక్తి అతడెందుకు మా వద్దకు వచ్చాడో ఇలా వివరించాడు.

నేను పాస్టరుగా ప్రారంభించిన మొదటి సంవత్సరములో ఒక తీవ్రమైన సమస్యను నేను గుర్తించాను. చార్లెస్టన్ సదరన్ యూనివర్శిటీ నుండి నేను నాలుగు సంవత్సరముల బైబిల్ కోర్సును పొందియున్నాను. మరియు గోర్డాను-కాన్‌వెల్ థియోలాజికల్ సెమినరీ నందు గొప్ప హానర్సు గల ప్రవీణత డిగ్రీని పొందాను. సేవ నిమిత్తము

దేవుడు నాకు ఏర్పాటు చేసిన స్థలమునందు నేను సువార్త వ్యాప్తిని చేయాలని దృఢంగా సంకల్పించాను. పులిపీఠము నుండి అన్ని సక్రమంగా సాగిపోతున్నాయి. ప్రజలు వారి తలలను ఊపుతూ తలుపు దగ్గరనున్న నాతో చాలామంచి ప్రసంగమని, గొప్ప బోధకుడవని ప్రశంసించేవారు.

కొన్ని నెలలలోనే ఎంతోమంది క్రొత్త విశ్వాసులు వారి జ్ఞానాభివృద్ధి కొరకై ఏర్పాటు చేయబడిన సండేస్కూలుకు రావడనాన్ని ప్రారంభించారు. వారు మతాన్ని స్వీకరించారు. ఇప్పుడు వృద్ధి కొరకు ఎక్కువగా నేర్చుకోవలెనని ఆశిస్తున్నారు. మా సంస్థ ప్రచురిస్తున్న లిఖితమైన కొన్ని పేజీలను ఒక క్వార్టర్లీగా మూడు నెలలకు సరిపడే సువార్త పేజీలను వారికి నేను ఇచ్చాను. ఇంటికి వెళ్ళి వాటిని బాగా చదవండి.. మీరు మరలా తిరిగి వచ్చాక వాటి గురించి మనము చర్చిద్దామని చెప్పి వారిని ప్రోత్సాహపరిచాను.

తరగతుల యందు, మీరు చదివిన దాని నుండి మీరేమి నేర్చుకొన్నారని వారం తరువాత వారం నేను వారిని అడిగేవాడిని. మీకేమైనా సందేహములున్నాయా?.. ఏయే ఆసక్తికరమైన విషయాలను నీవు చూసావు?.. ఈ ప్రశ్నలన్నింటికి సమాధానము ఇంచుమించుగా అంతా నిశ్శబ్దమే.

వారు అసలు పాఠాల్ని చదవడం లేదని తెలిసిపోయింది. ఎంతో విసుగు చెంది చివరికి ఒక వారం ఒక వ్యక్తిని పైకిలేవమని ఒక పాఠాన్ని గట్టిగా చదవమని అడిగాను. చాలాసేపు బాధగా వేచియున్న పిదప ఒక వ్యక్తి అందుకున్నాడు. ఎంతో గింజుకుని కొన్ని వాక్యములను నెమ్మదిగా ఆగిఆగి చదివాడు. ఎన్నో మాటలను సరిగా ఉచ్ఛరింపలేకపోయాడు. అప్పుడు నాకర్థమయ్యింది.. వీరెవరూ పాఠములను చదువుట లేదు.. ఎందుకంటే చదవడం వీరికి సరిగా రాదు.

ఈ విషయంలో ఇంకా పరిశీలన చేసిన తరువాత నేను అనుకొన్న దానిని పరిశోధనలు ఖరారు చేసినవి. నా దేవాలయము చుట్టునున్న ప్రజలలో 1/3 వంతు మనుష్యులకు అసలు ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం కూడా లేదు. ఒక యవ్వన పాస్టరుగా ఒక క్లిష్టమైన సమస్యకు నేను గురి అయ్యాను. చదువుకోవడానికి ఇష్టపడని వారు లేక చదవడం చేతగాని వారు కీస్తును అనుసరించేలా ఏ విధంగా చేయాలి.. సువార్త ఎలా బోధించాలి?..

దురదృష్టంగా ఈ ప్రశ్నకు నాకు సమాధానం దొరకలేదు. రెండు సువార్త సంస్థలయందు నా పరిచర్య నిమిత్తం ఏడు సంవత్సరములు నేను కృషి చేసిననూ, నేనెప్పుడూ నోటిమాటల విద్యాభ్యాసము గురించి వినలేదు. తక్కువ చదువు కలవారికి సువార్త చెప్పుట ఒక సవాలు వంటిదనే ఆలోచన నాకు కలుగలేదు. ఇలాంటి వారికి సేవ చేయమని దేవుడిచ్చిన పిలుపును నెరవేర్చుటకు నా వద్ద ఏ సాధనములు లేవు. అందువలననే నేను ఇక్కడ తర్ఫీదు పొందడానికి వచ్చాను.

ఆ పాస్టరు మరియు ఎస్.టి.ఎస్ సభలకు వచ్చిన ఇతరులు మూడు సాధారణమైన విషయాలను నేర్చుకొన్నారు. వారు దైవ వాక్యాన్ని సంపాదించారు. దానిని అర్థం చేసుకోవాలని ఆశించారు. చెరగని జ్ఞాపకాన్ని చేసుకుని వారి జీవితములకు వాక్యాన్ని ఆపాదించారు. ఇప్పుడు వారు ఇతరుల జీవితములలో ఆ విషయాలనే పెంపొందింపజేస్తున్నారు.

<u>నోటి సంభాషణల అవసరత ఎంత పెద్దది?</u>

బైబిల్ కథలను ఆసాంతం చెప్పడంలోనున్న విలువ చాలా ప్రధానమైనది. 'నోటిమాటల అభ్యాసకుని' యొక్క వర్గీకరణను మరియు ఎలా నోటిమాటల అభ్యాసకులు జ్ఞానాన్ని సంపాదిస్తారన్న దానిని గుర్తించడం వలన మనకు అర్థమవుతుంది.

చదవడం రానివారు నోటి అభ్యాసకులుగా పిలువబడతారు. ఎన్నో దేశములు వారి దేశములలో నున్న అక్షరాస్యతను అయితే ఎక్కువగా చెప్పుకొంటారు లేదా అక్షరాస్యతను లెక్కించే విధానములో లోపముల కారణంగా ఎక్కువ అంచనా వేసి ప్రచురపరుస్తారు. అసగా నీ పేరును నీవు సంతకం చేసుకుంటే.. నీవొక అక్షరాస్యుడవా?

ఎన్నో పరిశోధనలు లెక్కింపులు అనగా నేషనల్ ఎసెస్‌మెంట్ ఆఫ్ అడల్ట్ లిటరెసీ స్టడీవారు ఒక ప్రకటన చేసారు. అమెరికా దేశములో 43% ప్రజలు సరిగ్గా చదువలేరు లేదా పుస్తకంలోని ఒక పేరాలోని పూర్తి సారాంశాన్ని వారు సరిగ్గా అర్థం చేసుకోలేరు. అంతేగాక ఇంకా 44% అమెరికా ప్రజలు వినుట ద్వారా మరియు సంభాషించుట ద్వారా విద్యాభ్యాసము చేస్తారు, సమాచారము ఇచ్చిపుచ్చుకొంటారు. ఇలాంటి ఆశ్చర్యకరమైన గణాంకములు ఇతర అభివృద్ధి చెందిన దేశములలో కూడా వాస్తవము. అనగా అభివృద్ధి చెందిన దేశములలో 87% ప్రజలు అక్షరాస్యుల విధానములను పాటించుట నేర్చుకోలేదు లేదా నోటి అభ్యాసకులుగానే ఉండుటకు ప్రాధాన్యతనిస్తున్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశములలో బడికిపోయి చదువుకొనే అవకాశములు తక్కువ. అక్కడ అక్షరాస్యత శాతం చాలా తక్కువ. కనుక నిరక్షరాస్యుల సంఖ్య లేదా నోటి అభ్యాసమునకు ప్రాధాన్యతనిచ్చే వారి శాతం ఆ దేశములలో చాలా ఎక్కువగానున్నది.

నోటి అభ్యాసకులు ఏ విషయాల్ని ఒక నోటు పుస్తకంలో వ్రాసుకోరు.. వ్రాసుకోలేరు. అయితే కథలోకి బాగా నిమగ్నమైపోయే పద్ధతిలో వారు జ్ఞాపకాలను పదిలము చేసుకొంటారు. ధృక్పథములు, భావములు, అంశములు లేదా శీర్షికా విధానములకు ఏ కథలుండవు కనుక వారు వీటిని వినినప్పటికీ జ్ఞాపకము చేసుకోవడంలో ఎంతో కోల్పోవుతుంటారు.

బైబిల్‌ను రూపుదిద్దడంలో దేవుడు కథలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని గమనించుము.

10% వృత్తాంతము (చరిత్ర మొదలగు వాటిని విశదీకరించుట)

15% పద్యభాగము

75% కథా భాగము

ఏదైనా ఒక సంఘటన గురించి నీవెప్పుడైనా ఎవరితోనైనా చెప్పుచు సంభాషించావా? అయితే వినే ఆ వ్యక్తి నీవు చెప్పుచున్నప్పుడు ఆసాంతం ఏవేవో ప్రశ్నలు అడిగి వ్యాఖ్యానాలు చేస్తూ నీకు అంతరాయాల్ని కలిగించాడా? ఈ విధంగా నీ కథ నీవు చెప్పడం పూర్తి అయిన తరువాత కథ దాని యొక్క ప్రభావాన్ని కోల్పోతుంది. ఎందుకంటే ఎక్కువ అంతరాయములు కలిగాయి. ఈ విధంగానే బైబిల్ కథలు కూడా బైబిల్‌లో అవి వ్రాయబడియున్నట్లుగానే యావత్తు కథను చెప్పబడినప్పుడు వాటికి ఎంతో శక్తి ప్రభావములుంటాయి. కథా భాగములుగా దైవ గ్రంథాన్ని 75% కథ రూపముగా దేవుడు మనకు అనుగ్రహించినందున, అసలు ప్రభువునే యావత్తు కథను తెలియపరచనీయవలెను.

<u>ఎక్కువగా ఉపయోగించబడుతున్న ప్రస్తుతపు లోపములు</u>

ఏదైనా ఒక కానుకకు చుట్టూ కాగితములు చుట్టి ఒక స్నేహితునికి పంపించగా, అది తెరువబడకుండానే వెళ్ళింది వెళ్ళినట్టు మనకు వెనక్కి వచ్చిందనుకో ఎలా ఉంటుంది? అంటే మన స్నేహితునికి ఆ పేకెట్‌లో ఏముందో తెలుసుకోవాలని గాని లేదా చూడాలని గాని ఆశలేదా? లేదా తీసుకోవాల్సిన స్నేహితునికి ఆ పేకెట్ ఎలా తెరువాలో తెలియదని మనము ఊహించుకోవాలా? ఆ విధంగానే మనము బైబిల్ సత్యములను విషయాంశములుగా, విశ్లేషణాత్మకంగా లేదా ధృక్పథాపూర్వకంగా పెట్టామనుకో తక్కువ చదువుగల విద్యార్థులు ఆ విషయాంశములను ఏమీ తెలుసుకోలేరు.

కనుక బైబిల్ సత్యములను ప్రకటించి వ్యాప్తి చేయాలని ఆశించేవారు కథను మరచిపోయే పరిణామములను గూర్చి శ్రద్ధ వహించవలసిన సమయమిది. సువార్తను వినాలని, క్రీస్తును వెంబడించవలెనని ఆశించే నోటి అభ్యాసకులు ఎప్పుడూ ఎక్కువ మంది జనాభాగా ఉంటారని గుర్తు చేసుకోవాలి. కనుక కథకులమైన మనము కథ నుండి బయటకు పోతే లేదా కథను వేరేవిధంగా సమర్పిస్తే, నోటి అభ్యాసకులు మరచిపోవడమే కాదు.. వారిలో చాలా మంది అసలు మనం చెప్పిన దానిని సరిగా అర్థం చేసుకోలేరు.

<u>ఎందుకు మనము 'కథ మాత్రమే'ను ఉపయోగిస్తాము</u>

సాంప్రదాయకమైన మరియు శీర్షికాబద్ధ విధానములోని బోధకు మరియు ఎస్‌టిఎస్ సందున్న ప్రేరణాత్మకమైన అధ్యయనము, నోటిశైలి మధ్యనున్న గొప్ప విభిన్నత ఈ ప్రధానమైన ప్రశ్నలో కనబడుతుంది. ఎవరు లేదా ఏది బోధింపబడుతుంది? ఉపాధ్యాయుని యొక్క పాత్ర బైబిల్‌లో ఎలా ఉందో చూద్దాము. విద్యార్థి, దైవ గ్రంథము మరియు పరిశుద్ధాత్మ.

శీర్షికాబద్ధ విధానం ద్వారా బైబిల్ కథలను చాలామంది చాలాసార్లు ఒక సాంప్రదాయంగా చెబుతుంటారు. ఈ విధానంలో చెప్పేటప్పుడు ముందుగా ఎంపిక చేసుకున్న కొన్ని అంశాలకు సంబంధించిన వాక్యభాగములను బైబిల్ అంతటినుండి కథకుడు పోగు చేసుకుంటాడు. సంఘస్తులు అప్పుడు వారి వినిన దానిని పుస్తకములో వ్రాసుకుంటారు. కాని ఈ విధమైన ప్రక్రియలో అనుసరించడానికి ఏ కథలుండవు. విషయ జ్ఞానాన్ని జత చేసుకోవడానికి ఏదీ ఉండదు. ఇది ఎముకలు లేని మానవ శరీరం లాంటిది. పిదప సంఘములోనున్న అనేకమంది బోధించిన దానిని చాలా మట్టుకు గాలికి వదిలివేస్తారు లేదా ఆ బోధను తిరిగి ఇతరులకు చెప్పలేరు. అనుసరించవలసిన కథలేకపోతే విషయ జ్ఞానాన్ని

దేనితోను ముడిపెట్టలేము.

అలాగే బోధకుని పైనే ఆధారపడి వినుచూ ఉంటారు కనుక వినేవారు ఆ విషయ అంశాన్ని ఏ మాత్రము సాంతంగా కనుగొనలేరు. ఒక పక్షి తన పిల్లల కొరకు ఆహారాన్ని సేకరించి, నోరు తెరచుకొని కూర్చున్న పిల్ల పక్షుల నోళ్ళలో ఆహారమును కుక్కినట్లు చెప్పబడిన బోధ రవ్వంత ఉపయోగము చేయదు. ప్రతీసారి ఈ విద్యార్థులు తరువాత వచ్చే భోజనము కొరకు మాత్రమే హాజరవుతారు. ఎక్కువగా శీర్షికా విధాన బోధన చేస్తే అది ఒక పక్షిగూడులోని 50 సంవత్సరముల వయస్సున్న పక్షులను సూచిస్తుంది. (ప్రయోజనం లేనిది)

శీర్షికా విధానంలో ఎక్కువగా అలవాటుపడిపోయిన మరొక లోపం ఏమిటంటే విద్యార్థులకు అవసరమని తలంచుకున్న ఒక అంశాన్ని ఉపాధ్యాయులు ఎంపిక చేసుకుంటూ ఉంటారు. పిదప బైబిల్ అంతటి నుండి వారికి తెలిసిన వాక్యములను ఎంపిక చేసుకొంటారు. ఈ విధానం వలన ఉపాధ్యాయులు వారికిదివరకు తెలిసిన వాక్యములనే ఉపయోగించుకొంటారు. కనుక అసలు ఉపాధ్యాయులే క్రొత్తగా నేర్చుకొనేది లేదా జ్ఞానాభివృద్ధి చేసుకొనేది ఏమీ ఉండదు.

క్రైస్తవ మహాసభలకు ఎంతో మంది విశ్వాసులు వెళ్తుంటారు. అచ్చట సువార్త, సువార్త చేరని ప్రజలకు సువార్తను చేరవీయడము, కుటుంబము, ఆర్థిక విషయములు, తినకూడని పదార్థములు, ప్రార్థన, దేవుని సుగుణములు, స్వస్థత, వ్యాపారం లేదా ప్రవచనములలో యదార్థత అనే అంశములను శీర్షికాబద్ధంగా ప్రత్యేకించి ప్రసంగిస్తారు. అన్నియు ముఖ్యమైన అంశములే. అయితే ఆసక్తికర విషయమేమిటంటే వీటినన్నింటిని చిన్నచిన్నగా కథా సంభాషణల మధ్య ఇరికించి, పొసగియించి ఉదహరిస్తే చాలా బాగుంటుంది. వీటికి పెద్ద వివరణలు అవసరము లేదు.

నోటి ద్వారా జరిగే ప్రభావవంతమైన బోధలలో కథకుడు మొత్తము కథనంతా చెబుతాడు. కథలోని భాగములే లోతైన సత్యములను, పాఠాలను నిర్దేశిస్తాయి.

చాలాసార్లు ఏమి జరుగుతుందంటే ఉపాధ్యాయులు ఒక లేఖన భాగాన్ని లేదా ఒక కథను బోధించడానికి ఎంచుకొన్నప్పుడు అదే లేఖన భాగంలో లేదా కథలో ఎంతో భాగం చెప్పకుండా నిర్లక్ష్యం చేయబడుతుంది. అలాకాక ఒక కథ పూర్తిగా అన్వేషింపబడి ప్రశ్నలు మరియు సంభాషణల ద్వారా ముందుకు సాగిపోతున్నప్పుడు పరిశుద్ధాత్మ శక్తి వినే ప్రతీవానికి తన వాక్యాన్ని వినిపించి, అతడు ఏలాగు తన సొంత జీవితమును తీర్చిదిద్దుకోవాలో నేర్పిస్తుంది.

అలాగే ఒక శీర్షిక గురించి ఉపాధ్యాయులు ఒక పట్టిక అంశాలను ఏర్పరచుకొన్నప్పుడు పిదప ఆ వాక్యముల బైబిల్ సమర్థనీయతను పరికించి చెప్పబడినప్పుడు వినేవారికి ఆ సారాంశం ఒక శాసనంలా లేదా ఒక నియమములా వినిపిస్తుంది. ఈ విధంగా కథను చెబితే కథ యొక్క ఆత్మయే వినేవారితో మాట్లాడుతుంది.

కొన్నిసార్లు ఉపాధ్యాయులు వారు ఎస్‌టిఎస్ విధానాన్ని పాటిస్తున్నామనుకొంటారు. కాని వాస్తవానికి వారు చెప్పేది ఎంతమంది హృదయాలను తాకుతుందనే ముఖ్య విషయాన్ని వారు గ్రహింపలేరు. వారు ఇటువంటి పొరపాటు చేస్తారు. ఉపాధ్యాయుడు ఒక కథను చెబుతాడు. పిదప ఆ కథ ద్వారా ఒక అంశాన్ని చూపిస్తాడు. అయితే ఆ కథ ఆ అంశానికి సందర్భము, సంబంధం కాకపోవచ్చు. అంటే ఆ కథను తనకు సరిపడే విధంగా చేసుకుంటాడు కాని ఆ కథ ఉపాధ్యాయునికి సరిపడే విధంగా ఉండదు.

నీవు బోధించే ఏ లోతైన సత్యములైనా కథలో కనిపించాలి. బహుశ ఉపాధ్యాయులు ఒకే వేదికపై వారికి ఇదివరకే తెలిసిన, విశ్వాసముంచిన కథనే చెప్పినట్లయితే పరిశుద్ధాత్మ ద్వారా నిత్యనూతనంగా తెలుసుకోగల జ్ఞానోదయాన్ని వారు పొందలేరు. కథలోనున్న విలువలను కనుగొనడం ఒక సవాలు వంటిది. అంతేగాక ప్రశ్నల రూపంలో విద్యార్థులకు ఎంత మృధువుగా ఆ సత్యములను అందిస్తున్నాడనేది ఉపాధ్యాయునికే ఒక సవాలు.

కీలక నిర్ణయం : అభివృద్ధి చెందిన దేశాల్లో నిబద్ధతో మనము బైబిల్ సత్యములను ప్రచురపరచాలనే గమ్యం మనకు ఉంటే, మిగిలిన అన్ని దేశములలోనూ సువార్తనెరుగని దేశములలోను మనమిదే చేయాలనుకుంటే మనము బోధించే విధానాలలో ఒక విప్లవాత్మకమైన మార్పు రావాలి. దీనికి మనము బదులిద్దామా? (ముస్ముందు అధ్యయనం కొరకు 'మేకింగ్ డిస్సయిపుల్స్ ఆఫ్ ఓరల్ లెర్నర్స్' అనే పుస్తకమును చదువుము. దీనిని www.oralbible.com ద్వారా ప్రింట్ కాపీలను మరియు వినిపించే ప్రసంగ టేపులను డౌన్‌లోడ్ చేసుకొనుము.)

అధ్యాయము-2 : ప్రశ్నలు మరియు కథలు - బైబిల్ పూర్వాపరాలు

యేసుని ఉదాహరణ : కథను చెప్పిన పిదప ప్రశ్నలు అడుగుము

యేసు ఏ విధంగా బోధించాడు? సుమారుగా 200 సార్లు యేసుని ఒక ప్రశ్నను అడిగినప్పుడు కొన్నిసార్లు మాత్రమే ఆయన సూటిగా సమాధానము ఇచ్చాడు. మిగిలిన అన్నిసార్లు ఆయన ప్రశ్నకు మరొక ప్రశ్నను వేస్తూ లేదా ఒక కథను గాని లేదా ఉపమానమును చెప్పి సమాధానమిచ్చాడు. అయితే యేసు ఒక కథను చెప్పి ముందుకు పోయాడా?.. కాదు సాధారణంగా కథను చెప్పిన తరువాత ఆయన ఒక ప్రశ్నను అడిగి సంభాషణను ఆహ్వానించాడు.

'తోరాహ్ పాఠశాల'నందు యేసు చదివి పట్టభద్రుడు కాలేదు గనుక యేసు కథలను చెప్పాడా? లేదా ఆయన వడ్రంగి వాడైనందున చెప్పాడా?.. కాదు. నిజంగానే కాదు. బహుశ యేసుని కాలమునందున్న ప్రజలు విద్యావంతులు కాదు. చెప్పాలంటే నిరక్షరాస్యులు కూడా అర్థం చేసుకునేందుకుగాను యేసు కథలను చెప్పాల్సివచ్చిందా?.. కావచ్చు.. కాని వేచియుండుము. పరిసయ్యులతో యేసు ఏవిధంగా మాట్లాడాడు? ప్రభువు ఎప్పుడైనా కథలను చెప్పాడా?.. అవును.. నిజంగా.. వారు ఆ సందేశమును అర్థం చేసుకున్నారు.. కొందరైతే విశ్వాసము కూడా ఉంచారు.

వాడుకలోనున్న ఆకర్షణీయమైన పదజాలమును ఉపయోగిస్తూ, అందరినీ గుండెలదరుగొట్టే ప్రసంగమును యేసు చేయగలడా అనే ప్రశ్నను మనకు మనము వేసుకోవాలి?.. అవును. ఆయన చేయగలడు. యేసు జీవించిన కాలమునందు కేవలము అధిక విద్యావంతులే అర్థం చేసుకోగల పదజాలమును కాకుండా కార్మిక, శ్రామిక, సాధారణ ప్రజానీకమంతా అర్థం చేసుకోగల పదములనే యేసు యెంచుకొని ఉపయోగించాడు.

చరిత్రను మనకు బోధించడానికి యేసు రాలేదు. వినినవారందరు గ్రహించగల ఒక ఆత్మీయ సందేశమును ఆయన తీసుకొనివచ్చాడు. ఎస్‌టిఎస్ నందు అభ్యర్థులు ఎలా ఆత్మీయ జ్ఞానమును వెదకాలో నేర్చుకొంటారు (కథల నుండి). పిదప అభ్యర్థులను ఆయా ఆత్మీయ సంపదల వైపు నడిపించడానికి ఒక సంభాషణ విధానంలో ప్రశ్నలను ఎలా రూపొందించుకొని అభ్యర్థులను అడగాలో దానిని ఉపాధ్యాయులు వారికి నేర్పిస్తారు.

ఎస్‌టిఎస్ మార్గదర్శకాలను అనుసరించేవారు ఈ పుస్తకం నుండి నేర్చుకొని లేదా తరగతుల యందు నేర్చుకొని ఒక ప్రతిభగల ఆచరకుడవుతాడు. వీరి ద్వారా బయటకు ప్రసారమవుతున్న ఆయన వాక్యాన్ని ప్రభువే దీవించుచుండవచ్చును.

అధికమైన సమాచారముతో, ఆచరణ మరియు విషయ జ్ఞానములో ఈ ఆచరకులు ప్రొవిజినల్ ఇనస్ట్రక్టర్స్‌గా మారతారు. సకాలములో ఈ ప్రొవిజినల్ ఇనస్ట్రక్టర్స్ ముందుకుపోయి సర్టిఫైడ్ ఎస్‌టిఎస్ ఇనస్ట్రక్టర్స్‌గా మారతారు. ఇవన్నీ ఎలా జరుగుతుంటాయనే విషయాన్ని ఈ పుస్తకము మీకు చూపిస్తుంది. సేవకులు ఈ విధంగా అనేకరెట్లు వృద్ధి చెందుదానిని మేము ప్రేమతో గమనిస్తున్నాము.

ఏవేమి బైబిల్ సంపదలు? మార్గము

ఒకసారి ఒక వ్యక్తి తన గ్రామాన్ని వదిలి, పని చేయు నిమిత్తము ఒక నగరానికి వెళ్ళెను. చాలా సంవత్సరములు ఆ నగరంలో పనిచేసి ఎంతో ధనాన్ని సంపాదిస్తాడు. చివరిగా తిరిగి అతని స్వగ్రామమునకు వెళ్ళిపోగా ప్రతి ఒక్కడు అతనిని ఒక గొప్ప స్నేహితునిగా పలుకరిస్తారు.

ఈ క్రొత్త ధనవంతుడు అతని మంచి స్నేహితులకు కొన్ని కానుకలు యిచ్చుటకు కొంత డబ్బును ఖర్చు చేస్తాడు. అప్పుడతను ఒక ఉపాయాన్ని తలుస్తాడు. ఆ గ్రామాన్ని ఇతడు ఒక రోజు వదిలి పిదప తిరిగి వస్తాడు. నేను నీ స్నేహితుడనని చెప్పే ప్రతీ వానిని పిలిచి ప్రోగు చేస్తాడు. ఇతని దగ్గరకు వచ్చిన వారందరిని దగ్గరలోనున్న కొండ ఆవలివైపుకు వచ్చి ఇతడిని కలుసుకోమంటాడు.

అక్కడకు వచ్చిన వారందరిని ఈ ధనవంతుడు ప్రోగుచేసి, ఒక ప్రకటన చేస్తాడు. ఇక్కడ నున్న నదికి చేరుకొనే దారిలో నేను పనిచేస్తున్నాను. మీరు ఈ మార్గాన్ని అనుసరించినట్లయితే మీకు సంపదలు దొరకుతాయి. కనుక వెళ్ళి మీ కొరకు ఉంచిన కానుకలను వెదకండని అంటాడు.

కనుక వారు ఆ మార్గంలో నడుస్తూ వెదుకుతున్నారు. కొంత మంది అడ్డదారిని వెళ్ళారు. ఈ మార్గము చాలా ఆసక్తికరముగా ఉంది, దీనిని అన్వేషిద్దాము అని పలికి వంగి అక్కడ ఉన్న కొంత యిసుకను చేతిలోకి తీసుకుని, ఇంటికి వెళ్ళి దీనిని పరిశోధన చేద్దామని వెళ్ళిపోయారు.

కొందరు ఆ మార్గమంతా పరుగెత్తి నది యొద్దకు చేరారు. వారు ఆ మార్గమంతా నడిచి నది ఒడ్డుకు చేరి విమర్శిస్తారు. 'మాకు ఈ మార్గమంతా తెలుసు. ఇక్కడ క్రొత్తదేమి లేదు, మాకు ఏ ఖజానా కనబడలేదని' అంటారు.

తెలిసిన ఆ మార్గమునందు మిగిలిన వారు ఇంకా నడుస్తూనే ఉన్నారు. వారు ముందుకు పోతూ వారు ఒకరితో ఒకరు ఇలా అనుకొన్నారు. 'పడిపోయిన ఈ ముసలి చెట్టును చూడండి. ఇది దారిలో పడియుండుట మన స్నేహితుడు గమనించి, మన బాటకు అది అడ్డం రాకూడదని దానిని ప్రక్కకు నెట్టాడు. అక్కడ ఉన్న కొన్ని ముండ్ల పొదలను మన స్నేహితుడు సరికివేసి, మన మార్గాన్ని సులభతరం చేసాడని మరికొందరు మాట్లాడారు.కానుకలు లేదా ఖజానా కొరకు ఆ మార్గమంతా పరుగెత్తడానికి బదులు వీరు నెమ్మదిగానే నడుస్తున్నారు. వారి యొక్క ధనవంతుడైన స్నేహితుడు ఎంత కష్టపడి పనిచేసి వారి మార్గాన్ని సులభతరం, క్షేమతరం చేసాడో గమనించి, అతనిని ప్రశంసించారు. అసలు ఆ మార్గమే వారికి వారి స్నేహితుడు ఇచ్చిన కానుకగా గుర్తించారు.

అకస్మాత్తుగా ఒకడు ఆగి, ఇదిగో చూడండని ప్రతి ఒక్కరిని గట్టిగా పిలిచాడు. 'ఈ దారి ప్రక్కన ఆ పాద క్రింద బియ్యపు బస్తాలున్నాయని' చెప్పాడు.

పిదప మరొకడు ఇలా అందరిని పిలిచాడు. 'ఇక్కడేముందో చూడండి, ఈ దారి ప్రక్కనున్న పొదల క్రింద చూడండి. ఎన్నో క్రొత్త వంటక సామానులు నాకిక్కడ కనబడుతున్నాయి.

మరలా మరలా నెమ్మదిగా నడిచేవారు దారి ప్రక్కనే అమర్చబడి, దాచి ఉంచబడిన కానుకలను చూస్తున్నారు. ఇవన్నియు వారి ధనవంతుడైన స్నేహితుడు వారి కొరకు ఉంచిన కానుకలుగా వారు గుర్తించారు. అతని మంచి స్నేహితులు ధనవంతుడిని నమ్ముతారని, అతని మార్గాన్ని ప్రశంసిస్తారని అతనికి తెలుసు. కనుక వారి కొరకు దాచి ఉంచిన కానుకలను వారు వెదకి పొందారు.

ఎంతగానో ప్రేమించబడిన కొందరు స్నేహితులు ఆ మార్గంలో వేగంగా పరుగెత్తి, సమస్తమైన కానుకలను గమనించక నష్టపోయారు. మార్గ స్థాపకుడు నిర్దేశించిన మార్గంలో ఆ మార్గం యొక్క విలువ తెలుసుకునే ప్రయత్నం చేయకుండా నెమ్మదిగా నడువకుండా కానుకలను కోల్పోయారు. (ఇసుకను తీసుకుని పరిశోధన చేస్తామనుకున్న వారు ఇంకనూ పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. వారు ఇంకా ఆ మార్గాన్ని పూర్తిగా నడువలేదు.)

బైబిల్‌లో ఉన్న ప్రతీ కథ మనకొక మార్గాన్ని యివ్వడానికి దేవునిచే సిద్ధపరచబడినది. బైబిల్ కథ యొక్క మార్గములలో ఎవరైతే నెమ్మదిగా నడిచి వెళ్తున్నారో వారే దాచబడిన ఆ సంపదలను దేవుని యొక్క సత్యమైన కానుకలుగా వెదుక్కోగలరు. ఈ విధంగా మనము 'కథ మాత్రమే' నందు చేస్తాము.

<u>కథ యొక్క శక్తి నాతాను మాదిరిని అనుసరించి</u>

2 సమూయేలు 12 : 1-14 నందు ఆత్మీయ సత్యాన్ని వెల్లడించుటకు దేవుడు మనకొక సూత్రమునిచ్చాడు. రాజైన దావీదు వ్యభిచారము చేయుట ద్వారా మరియు అతని సైన్యాధిపతిని ఆ స్త్రీ యొక్క భరస్తు హత్య చేయమని ఆజ్ఞాపించుట ద్వారా స్పష్టమైన పాపాన్ని చేసాడు. పిదప దావీదు అతని పాపాన్ని కప్పి వేసుకోవాలని ప్రయత్నించాడు.

ప్రవక్తయైన నాతాను దావీదు యొద్దకు వచ్చి ఒక కథ చెప్పాడు. ఈ కథలో ఇద్దరు వ్యక్తులుంటారు. ఒకడు ధనవంతుడు, ఒకడు పేదవాడు. ధనవంతునికి గొర్రెలు మరియు పశువుల సంపద చాలా ఉంది. ఒక రోజున ధనవంతుని యొద్దకు ఒక అతిథి రాగా అతనికి ఆహారము పెట్టుటకు పేదవానికున్న ఒకే ఒక పెంపుడు గొర్రెను దొంగిలించి, దానిని వధించి అతిథికి విందు చేస్తాడు.

దావీదు ఈ కథ విన్నప్పుడు అతనికి చాలా కోపం వస్తుంది. బైబిల్ కథలో దావీదు నాతానుతో యిలా చెబుతాడు - "దేవుడు సజీవుడైయున్నందున ఈ నేరం చేసినవాడు తప్పక చావాలి. మరియు గొర్రెను కోల్పోయిన పేదవానికి ధనవంతుడు నాలుగు గొర్రెలు నష్టపరిహారంగా ఇవ్వాలి. ఎందుకనగా ధనవంతునికి దయలేదు." అందుకు 'నీవే ఆ మనిషివ'ని నాతాను దావీదుతో అంటాడు.

నాతాను చెప్పిన ఈ కథను విసక పూర్వము తాను పాపం చేసానని దావీదుకు తెలుసా? దావీదు పాపాన్ని ఒప్పుకున్నాడా? అతడు పాపాన్ని ఎదుర్కొనలేదు. సాధారణంగా వ్యభిచారానికి మరియు హత్యకు వ్యతిరేకంగా దేవుని ప్రవక్త ఒక ప్రసంగాన్ని చేస్తాడని నీవెలా తలుస్తావు? నాతాను ఎటువంటి ప్రసంగాన్ని చేసాడు? దావీదును సూటిగా వ్యతిరేకించకుండా నాతాను ఒక కథ చెప్పాడు.

ఏం జరిగినదో గమనించుము. దావీదు ఎలా ప్రతిస్పందించాడు. ధనవంతుడు నేరాన్ని చేసాడని మరియు నష్టపరిహారంగా గొర్రెల్ని ఇవ్వాలని న్యాయంగానే దావీదు తీర్పు చెప్పాడు. ఇది ఎందుకు యోగ్యమైనది? ఒక దానికి బదులు నాలుగు మరియు ఆ వ్యక్తి చనిపోవాలి. దావీదు కథను గురించి బాధపడుతూ ధనవంతుడు చేసిన నేరాన్ని గ్రహించి, పిదప నీతియుక్తమైన ఆత్మీయ గమనింపును ఇచ్చాడు.

న్యాయమైన దానిని గురించి నోటిమాటగా దావీదు చెప్పిన తరువాత నాతాను దావీదును కథలోనికి తీసుకొనిపోయి "దావీదు, ఆ మనిషివి నీవే"నని ఒక ఆత్మీయ అన్వయింపు (పోలిక)ను చేసాడు. దేవునికి వ్యతిరేకంగా దావీదు ఎలా పాపం చేసాడనే విషయయంలో కొన్ని వివరణలు చెప్పాడు. 'నేను దేవునికి వ్యతిరేకంగా పాపం చేసానని' దావీదు.. నాతానుతో చెప్పిన మాటల ప్రకారం ఆ శిక్ష దావీదు సొంత గృహములలోనికి వచ్చుటను ఈ కథలోని తరువాత భాగంలో మనం చూస్తాము.

'కథ మాత్రమే'లోని కేంద్రభాగం లేదా సారాంశమును ఒక విశిష్టతతో బైబిలు కథ వర్ణిస్తుంది. బైబిల్ కథను ప్రజలు వినిన తరువాత, దాని గురించి ఎంతో ఆలోచించి, చాలా వివేచనతో దానిపై సంభాషణలు చేస్తారు. కథలోని ఇమిడియున్న అంశములను అర్థం చేసుకుంటూ, కొంత అన్వేషణ చేస్తూ, ఆత్మీయజ్ఞానంతో దానిని నోటిమాటలతో సంభాషిస్తారు.

వినేవారు సంగతులను గ్రహించిన తరువాత కథలోని పాత్రలను అర్థం చేసుకున్న తరువాత వీరిని బోధకుడు కథలోనికి తీసుకునిపోయి, వ్యక్తిగతంగా అభిప్రాయాలను చెప్పమని, అటువంటి సవాళ్ళు, సందర్భాలు ఈ రోజున మనం ఎలా ఎదిరించాలని ప్రశ్నిస్తాడు. ఈ విధంగా బోధకుడు విద్యార్థులను ప్రశ్నిస్తూ, ఉత్తేజపరస్తూ ఈ రోజున వారి జీవితాలలోని దేవునిని గ్రహించి, ఎలా అన్వయించుకోవాలో సంభాషణ చేస్తాడు.

ఆసక్తికరమైన విషయమేమిటంటే ఇటువంటి ఆత్మీయ సంభాషణలు చేసే సమయాన ఎన్నోసార్లు పరిశుద్ధాత్మ విద్యార్థులతో ఒక్కొక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడుతుంది. ఎస్.టి.ఎస్ ఈ వ్యక్తిగత సత్యములనే 'ఆత్మీయ అన్వయింపుల'ని పిలుచును.

<u>ఈ పనిని ఏమి లేదా ఎవరు చేస్తారు?</u>

వ్యక్తిగతంగా మనకు ప్రభువుతో ఎన్ని సంవత్సరముల సంబంధమున్ననూ, సాంప్రదాయకమైన లేదా నవీనమైన బైబిల్ జ్ఞానము మనకెంతయున్ననూ బైబిల్‌ను అర్థం చేసుకోవడానికి ఒకే ఒక మార్గమున్నది. దేవునితో మనకుండే సంబంధము ఆత్మీయపరమైయున్నది. ధర్మశాస్త్రమందు మానవజాతికి దేవుని ఆత్మీయ సందేశములున్నవి. కనుక బైబిల్ నందుగల ఆత్మీయ సత్యములను పరిశుద్ధాత్మ ప్రేరణతోనే మనం అర్థం చేసుకొనగలము.

దైవ వాక్యమును బోధించుటకు ఎంతమంది విశ్వాసులు ఇతరుల మీద ఆధారపడతారు. ఆత్మీయ సత్యములను తెలుసుకొనుటకు గుడికి వెళ్ళే వారు పాస్టర్ల కోసం ఎదురు చూస్తుంటారు. కష్టపడి చదువుకునేవారు బైబిల్ కళాశాలయందు అభ్యసనము చేస్తారు. పాస్టర్లు ఇంకా ఎక్కువ తెలుసుకొనుటకు సెమినార్స్‌కు, ప్రత్యేక తరగతులకు వెళ్తారు. మంచి ఆవేశాన్ని పొందుటకు బైబిల్ వ్యాఖ్యానాలను, నిఘంటువులను చదువుతారు. క్రొత్త విషయాలను తెలుసుకొనుటకు మహాసభలకు వెళ్తారు. క్రైస్తవ పండితులు వారి అవగాహనా శక్తిని పెంచుకొనుటకు చారిత్రక క్రైస్తవ సాహిత్యాన్ని పఠనం చేస్తారు. ఈ వనరులన్నియు గొప్ప విలువ కలిగినవి. కాని దేవుని సందేశాన్ని అర్థం చేసుకోగల శ్రేష్ఠమైన వనరును
లక్ష్యపెట్టరు. ఈ ఉత్పత్తి స్థానమే దేవుడు మనకిచ్చిన కానుక. ఏమిటి ఉత్పత్తి? క్రింది కథను పరిశీలించుము.

యేసుని నుండి వ్యక్తిగతంగా 3 సంవత్సరముల పైబడి బోధను నేర్చుకున్నప్పటికీ, ఆయన నుండి గగుర్పాటు కలిగించే ఒక సందేశాన్ని ఒకసారి వింటారు. యేసు వారిని విడిచిపోవుచున్నాడు. ఆయన శిష్యులతో ఇలా అన్నాడు. 'మీ హృదయములను కలవరపడనీయకుడి, వాటిని చింతింపజేయకుడి.'యేసు చెప్పిన ఈ మాటలను బట్టి శిష్యులు ఎటువంటి బాధను పొందుతున్నారో మనం ఊహించుకోగలమా? అవును. వారు భయపడ్డారు. వారి యొక్క అద్భుతమైన వ్యక్తిగత ఉపాధ్యాయుడు ఇక ఎంతోకాలం వారితో నుండడు.. ఎవరు వారిని ఆదరిస్తారు? ఎవరు వారికి బోధిస్తారు? ఆయన శిష్యులకు చివరి సందేశంలో ఒక భాగంగా, వారు ఒంటరిగా ఉండరని యేసు వారికి అభయమిచ్చాడు. వారితో నివసించే ఒక ఉపాధ్యాయునిని వారికి వాగ్దానము చేసాడు. ఈ ఉపాధ్యాయుడు ప్రతీ శిష్యునితోనూ, రాత్రి, పగలు మరియు వారంలో ప్రతీరోజూ మరియు సదాకాలము వారితో ఉంటాడు.

‘ఆదరణకర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.’ **(యోహాను 14:26).**

: ‘అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక వేటిని వినునో వాటిని బోధించి, సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును.’ **(యోహాను 16:13)**

దేవుని వాక్యము అర్థం చేసుకొనుటకు శ్రేష్ఠమైన వనరు పరిశుద్ధాత్మయైయున్నది. దీనిని యేసు మనకు కానుకగా వదిలివెళ్ళెను. మరొక లేఖనమునందు ఆత్మీయ సత్యమును పరిశుద్ధాత్మ ఎలా బోధిస్తుందో దేవుడు తెలియజేసాడు.

దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడియున్నది. [10]మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు. ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడా పరిశోధించుచున్నాడు. [11]ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికి తెలియవు. [12]దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలుసుకొనుటకై మనము లౌకికాత్మను గాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. [13]మనుష్య జ్ఞానము నేర్పు మాటలతోగాక, ఆత్మ సంబంధమైన సంగతులను, ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము. [14]ప్రకృతి సంబంధమైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెర్రితనముగానున్నవి. అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు. [15]ఆత్మ సంబంధియైనవాడు అన్నింటిని వివేచించును గాని అతడెవని చేతనైనను వివేచింపబడడు. [16]ప్రభువు మనస్సును ఎరిగి ఆయనకు బోధింపగలవాడెవడు? మనమైతే క్రీస్తు మనస్సు గలవారము **(I కొరింథి 2:9-16).**

తరగతి గది చాలాకాలంగా పరిశుద్ధాత్మ లేకుండా ఖాళీగాయున్నది. మనమాయన తరగతికి వెళ్ళి మన చేతులను ఎత్తి ప్రశ్నలను అడిగెదము. ప్రతీ కథను మనము చదువుచున్నప్పుడు దానిలోని అంశములను అర్థం చేసుకోగల జ్ఞానాన్ని దయచేయమని దేవునికి ప్రార్థన చేద్దాము. అలాగు ఆయన సమాధానములను దయచేయునని మనము విశ్వసిద్దాము.

అధ్యాయము-3 : 'కథ మాత్రమే' ఒక పేజీ పునఃసమీక్ష

సిద్ధపాటు :

ఎస్.టి.ఎస్ ప్రతిభ వలన బైబిల్ కథను సులభంగా నేర్చుకోవచ్చు. దానిలో ఉన్న ఆత్మీయ సంపదలను వెదికి అర్థం చేసుకోవచ్చు. నోటిమాటల ద్వారా ప్రశ్నించే విధానము కథను సమగ్రంగా సంభాషించుకోవడానికి తోడ్పడుతుంది.

బోధించుట :

బోధించుటలో రెండు భాగములుంటాయి. మొదట కథను చెప్పడం పిదప లోతైన సత్యములను వెదకుట

మొదటి భాగం :

కథలోనున్న అంశములన్నీ వినువారికి బాగా హత్తుకొనిపోవుటకు కథ 3 సార్లు చెప్పబడుతుంది.
ఇక్కడ ప్రతిభలను కనపరచవలెను. కథను బాగా చెప్పుట, వినువారిని ప్రోత్సహించుట, కథలోని ముఖ్యాంశాలను ఆసక్తికర విధానంలో సమీక్షించాలి.

1. **చెప్పుట :** బోధకుడు కథ చెబుతాడు. (మొదటిసారి చెప్పినపుడు విద్యార్థులకు కథా చిత్రం అర్థమయ్యి దాని ప్రభావాన్ని పొందుతాడు)
2. **సభ్యుడు :** చెప్పిన కథను తిరిగి చెప్పమని బోధకుడు ఒక సభ్యుడిని అడుగుతాడు. గుంపులోనున్న సభ్యులందరూ జంటలుగా విడిపోయి, ఒకరితోనొకరు కథను తిరిగి చెప్పాలి. (ఒకరినొకరు బహుశ్రద్ధగా విని, తప్పులేకుండా సరిగ్గా చెబుతున్నాడా?.. లేదా?.. అని పరీక్షించుతారు. ఈ విధంగా వినిన వారి జ్ఞాపకాలలో కథకు మెదడులో మూతవేయబడి భద్రంగా ఉంటుంది.
3. **నడిపించుట :** బోధకుడు మూడవసారి విద్యార్థులందరిని కథ సాంతములో నడిపిస్తాడు. చివరిసారిగా ఈ కథ అనేక సంకేతముల ద్వారా విద్యార్థుల ఉత్సాహముతో సమగ్రంగా, అంతా అచ్చమైన విధంగా చెప్పబడుతుంది.

రెండవ భాగము : కథకుడు కథలోని ఆత్మీయ సంపదల వైపు విద్యార్థులను నడిపిస్తాడు. ఇప్పుడు కథకుడు తిరిగి కథను చెప్పమని ఏ విద్యార్థిని అడగడు. దానికి బదులు కథలోని ప్రతీ భాగము పరీక్షించబడే ముందు కథకులు కథాంశమును క్లుప్తంగా చెప్పి, వివరణాత్మకమైన ప్రశ్నలను అడుగుతాడు.

1. **ఆత్మీయ గమనికలు :** మొదట కథకుడు ప్రశ్నల ద్వారా ఆత్మీయ సత్యములను గమనించుమని విద్యార్థులను ఉత్తేజపరుస్తాడు. (కథలోని పాత్రలు వారి క్రియలను విద్యార్థులు అర్థం చేసుకోవాలి. పిదప ప్రశ్నలకు సమాధానములను ఇచ్చేటప్పుడు ప్రజలు గురించి ఆత్మీయంగా వారేమి అర్థం చేసుకొన్నారో.. మరియు కథలోని సంఘటనలు, ప్రజలలో దేవుడు ఎలా క్రియలు చేస్తున్నాడో అర్థం చేసుకోవాలి. వాటినే మనము 'ఆత్మీయ గమనిక'లని పిలుస్తాము.

2. **ఆత్మీయ అన్వయింపులు :** రెండవదిగా మనమన్వేషించిన ఆత్మీయ గమనికల పైనే ఆధారపడి ఈ రోజున ప్రజా జీవితములకు వాటిని ఎలా ఆపాదించాలనేది నేర్చుకోవాలి. (కథకుడు విద్యార్థులు తనతో పాలు పంచుకొని స్వేచ్ఛగా మాట్లాడనిచ్చేందుకు ప్రశ్నలను వేస్తుంటాడు. వీటినే మనము 'ఆత్మీయ అన్వయింపులని' పిలుస్తాము.

అధ్యాయము-4 : 'కథ మాత్రమే' విధానంలో ఎలా ఒక కథను సిద్ధం చేసుకోవాలి

ఎస్.టి.ఎస్ విధానమును బోధించుటకు మూడు ప్రతిభలు కావాలి

1. ఎలా ఒక కథను సిద్ధం చేసుకొని, దానిని బాగా చెప్పాలి
2. కథలోనున్న సంపదను ఎలా వెతకాలి
3. ఎలా వివేచనా పూర్వకమైన ప్రశ్నలను రూపొందించుకొని అడగాలి.

ప్రతిభ-1 : నీ కథను ఎలా సిద్ధం చేసుకొని దానిని బోధించాలి :

'కథ మాత్రమే' విధానాన్ని నీవు అనుసరించేటప్పుడు అన్నింటికన్నా ముఖ్యమైన మార్గదర్శకం ఏమనగా దేవుని వాక్యాన్ని విశ్వసించడము. దేవుడు వాటిని వ్రాసేటప్పుడు యావత్తు కథలన్నీ చాలా శ్రేష్టమైన విధానంలో వ్రాయబడినవని నీవు నమ్ము. నీవొక బైబిల్ కథ చెప్పేటప్పుడు క్రొత్తగా ఏ విషయాన్ని కలుపకుము. ఏ సంగతిని తీసివేయకుము. నీవు వాటిని చెప్పేటప్పుడు ఏమీ బోధించకుము మరియు కథలోని అంశములను వివరించకుము.

బైబిల్ కథలను ఎంపిక చేసుకొనుట :

కొన్ని సంధర్భాలలో నాయకుని ద్వారా బైబిల్‌లోని ఒక వాక్యభాగము లేదా ఒక నిర్దిష్టమైన కథ నీకివ్వవచ్చును. అయినప్పటికి నీవు నీ సొంత కథలను ఎంపిక చేసుకోవాలి. ఈ బిగువున మార్గదర్శకాలు యివ్వబడినవి.

1. ఒక ప్రత్యేకమైన బృందమునకు బైబిల్ కథలను చెప్పే అవకాశములు నీకు వచ్చినపుడు, వినేవారి యొక్క వయస్సునకు సరిపడే సారాంశభూరితమైన కథలను, సమయానికి ఎక్కువ కాకుండా ఉండే కథలను ఎంపిక చేసుకొనవలెను. వినేవారికి అవసరమైన సత్యములున్న కథల ద్వారా నీవు నడిపించబడవలెనని పరిశుద్ధాత్మను ప్రార్థించుము.
2. ఎన్నెన్నో చారిత్రాత్మక సంఘటనలుండి, వాటిలో నుండి కొన్నింటిని ఎంపిక చేసుకోవాల్సిన బైబిల్ గ్రంథాన్ని దేవుడు మనకిచ్చాడు. దేవుడు.. ఆయన అఖండ జ్ఞానములో మానవజాతికి అవసరమైన స్వచ్ఛమైన కథలను మనకొరకు ఎంపిక చేసాడు. సమస్త జనులందరిని దేవుడు సృష్టించాడు. కనుక వారి అవసరతలు ఆయనకు తెలుసు. ఈ విధంగా ఆయన సమస్త జ్ఞానములో ప్రతి సంస్కృతి మరియు సాంప్రదాయ విశ్వాసముల గురించి, వాటిని ఎల్లప్పుడు ఆచరించే ప్రజల గురించి ఆయనకు తెలుసు.

   బైబిల్ సమస్త సంస్కృతులకు అతీతమైనది. అనగా బైబిల్ అంశములు సమస్త సాంప్రదాయములకన్నా శ్రేష్టమైనవి. ప్రతీ కథ నుండి ఆత్మీయ విలువలను ప్రజలకు తెలియపరిచే విధంగా ప్రభువు ఏర్పాటు చేసాడని కథకులకు మేము సలహా ఇస్తున్నాము.

   ఒక వర్గం ప్రజలకు చెప్పే కథ సరికాదని లేదా తప్పు అని నీలో నీవు ఎక్కువుగా చింతించకుము. నీవు ఎంపిక చేసుకున్న కథ చెప్పేటప్పుడు వినే ప్రతీ వానికి పరిశుద్ధాత్మ తన సందేశానిస్తుందని తెలుసుకొనుము.
3. ఎస్.టి.ఎస్ నందు సువార్త వ్యాప్తికి సంబంధించిన కథలను మరియు బోధించుటకు సరిపడే కథలను ముందుగా ఎంపిక చేసుకొనవద్దు. ఎస్.టి.ఎస్ విధానము ఆచరించేటప్పుడు చెప్పే కథలలోనే అంతా పొసగియున్నదనే సత్యాన్ని మేము చూస్తున్నాము. అన్ని కథల ద్వారా ప్రజలను క్రీస్తునసరించు విధంగా, దేవుని యందు విశ్వాసములోనికి తీసుకొని వచ్చే విధంగా పరిశుద్ధాత్మ క్రియలను చేస్తుంది.
4. విద్యార్థులకు కథలనన్నింటిని చెప్పగలిగే అవకాశములు నీకు వచ్చినప్పుడు బైబిల్ మొదటి నుండి ప్రారంభించడం చాలా మంచిది. బైబిల్‌లోని ఎన్నో కథలు వాటి పూర్వమున్న కథల వెంబడివున్నాయి. కనుక నీ అవకాశములో సాధ్యమయితే మొదటి నుండి చివరకు (అక్కడక్కడ కాదు) అనే వరుస క్రమమును పాటించుట మంచిది.
5. కథలను చెప్పేటప్పుడు, ఒక క్రమంలో వ్రాసేటప్పుడు నీకవసరమనిపిస్తే కొన్ని కథలను ప్రక్కకు పెట్టి, ముందుకు వెళ్ళవచ్చు. కాని ఆ తరువాత కథ చెప్పేటప్పుడు కథాస్రవంతి సరిగాయుండు నిమిత్తము ఆ కథ పరిచయాన్ని మొదటగా చెప్పుము. నీవే కథలను దూకకుండా పోతున్ననూ, కొన్నిసార్లు విద్యార్థులు గతంలో చివరిగా చెప్పిన కథను గూర్చి చిన్న జ్ఞాపకము చేసి, తరువాత నీవు చెప్పబోయే కథలో ఉత్సాహవంతులను చేయుము.
6. ఒక కథ 15 వాక్యములకు మించి పొడుగ్గా ఉన్నచో.. దానిని నీవు రెండు భాగములుగా చేయవచ్చు. తద్వారా విద్యార్థులు బాగా నేర్చుకుని, సంభాషణ చేయగలరు. సహజమైన మలుపు వద్దనే కథను విభజించుము. అంతేగాని

ఖచ్చితంగా మధ్యలో 12, 13 వచనముల వద్ద విభజన చేయనక్కరలేదు. ఉదాహరణకు II రాజులు 4:1-27 నయమాను కథలో ఎస్.టి.ఎస్ విధానంలో చెప్పబడే ఒక అద్భుతమైన కథయున్నది. అయితే ఇందుకు సంభాషించే నిమిత్తము 3 గంటల సమయము అవసరము. వాస్తవానికి నయమాను కథలో 4 ముఖ్యమైన కథలున్నాయి. ఈ పాడవైన కథలో సహజమైన మలుపులు ఈ విధంగా ఉన్నాయి. 1-5, 6-14, 15-19 మరియు 20-27.

7. కొన్ని కథలలో ఎన్నో నగరాల పేర్లు, మనుష్యుల పేర్లు ఉంటాయి. కథ పాడవైనదైతే పేర్లున్న జాబితా రాకముందే ఆ కథను విభజించుము. రెండవ కథాభాగం చెప్పేటప్పుడు ఆ జాబితాలోని పేర్లు చెప్పి కథను పరిచయము చేయము. ఉదాహరణకు 14 దేశముల నుండి విభిన్నమైన పౌరులు ఆ గుంపులోనికి వచ్చిరి. పిదప జాబితా దేశముల పేర్లు చెప్పి కథ రెండవ భాగమును చెప్పుము.

ఈ విధంగా వాక్యాన్ని చెప్పేటప్పుడు, ధర్మశాస్త్రములో అచ్ఛమైన రెండు కథలను నీవు చెబుతావు. ఈ విధంగా విభజించుకొని సంభాషణ చేస్తూ నేర్చుకొంటే వీటిని జ్ఞాపకం చేసుకోవడం చాలా సులభం. కథకులు వారి ప్రతిభను వృద్ధి చేసుకొంటే, వారు వెనుకకు పోయి, ఈ రెండు భాగములను జతచేసి చెప్పవచ్చు లేదా అన్ని పేర్లను కలిపి చెప్పవచ్చును.

ఇప్పటి వరకు ఒక కథను ఎలా ఎంపిక చేసుకోవాలో నేర్చుకొన్నాము. ఇక నుండి కథను నేర్చుకొని చెప్పే కొన్ని విధానములను మనము పరికించుదాము.

1. కథను ఒకసారి మొత్తమంతా చదువుము (లేదా చెప్పగా పూర్తిగా వినుము). కథను బాగా అర్థం చేసుకొని జ్ఞాపకము చేసుకొనే సామర్థ్యము గురించి ప్రార్థించుము. పిదప దానిని స్వచ్ఛంగానూ, ఉత్సాహముగానూ చెప్పుము.

2. <u>బిగ్గరగా కథను మరలా చదువుము</u> : నీవు చదువుతూ పోవునపుడు అందులోని కొన్ని పదములను మారిస్తే బావుంటుందని నీవు అనుకోవచ్చు. నీ విద్యార్థులకు సులభమైన, అలవాటైన కొన్ని పదములను నీ కథ గురించి ఎంపిక చేసుకొనుము. భయానికమైనదనే మాటకు భయమేసింది లేదా అమ్మబాబోయ్ అన్నాను అని కూడా చెప్పవచ్చు. అయితే సంభాషణాపూర్వకమైన భాషలో నీవు పదముల మార్పును చేస్తే కథా వస్తువు లేదా సంగ్రహము ఏ మాత్రము మార్పులేకుండా, తేడా రాకుండా పూర్తి శ్రద్ధ వహించుము.

ఒక భాషకన్నా ఎక్కువ భాషలలో చదవగలిగి, మాట్లాడే సభ్యుల మధ్య నీవు ఉన్నట్లయితే, నీవు బిగ్గరగా చదివి, కథను బోధించగల అవకాశం నీకు ఉంటుంది. నీవు కథను చెబుతున్న భాషలో కాకుండా ఇతర భాషలలో బైబిల్ వాక్యాన్ని బిగ్గరగా చదువుము. ఇది మంచి తోడ్పాటునిస్తుంది.

ఉదాహరణకు నీకు హిందీ చదవడం వచ్చు కాని, నీవు ఇంగ్లీషులో కథను చెప్పాలనుకొంటావు, హిందీ భాషను చూస్తూ.. ఇంగ్లీషులోనే ఆ కథను చెప్పుము. ఈ విధంగా ఇంగ్లీషు బైబిల్‌లోనున్న పదములనే నీవు అక్షరాలా ఉపయోగించనవసరం లేదు. నీకు ఎక్కువ జ్ఞాపకశక్తి వస్తుంది. అంతేగాక కథను స్వచ్ఛమైన కథలాగా చెప్పగలవు. అనగా నీవు సహజమైన సంభాషణాపూర్వక పదములను వాడగలవు.

3. <u>నీ బైబిల్‌ను మూసివేసి, నీ కన్నులను మూయుము. నీ జ్ఞాపకశక్తి నుండి కథను గట్టిగా బయటకు చెప్పుము</u> :

ఎంత వరకు నీ శక్తిలో జ్ఞాపకము చేసుకొని కథను చెప్పగలవో అందుకు పూర్తి ప్రయత్నం చేయుము. నీ మనస్సులో కథ ఏ విధంగా ఉందో అలాగే చెప్పడానికి ప్రయత్నించుము. అలా చేసేటప్పుడు ఏమైనా నీవు మరచిపోయినా, తప్పుల్ని చేసినా బాధపడకుము. ఆగిపోవద్దు. ప్రయత్నం చేస్తూనే ఉండుము. ఇలా చేస్తే ఏ విషయాన్ని సరిదిద్ది చెప్పాలో.. లేదా దేనిని నీవు మరచిపోయావో అది నీకు తరువాత జ్ఞాపకం వస్తుంది.

<u>ఇది కథ చెప్పే విధానము, కంఠస్తము చేయుట కాదు</u> : ఉదాహరణకు గ్రంథములో ఇలా ఉన్నది. 'యేసు పేతురును, యాకోబు మరియు యోహానులను వెంటబెట్టుకొని...' కాని అకస్మాత్తుగా ఈ మూడుపేర్లను నీవు మరచిపోయావు. అప్పుడు నీవు 'యేసు ముగ్గురు శిష్యులను తీసుకొనిపోయి..' అని చెబుతూ కొనసాగించవచ్చు. నీవలా చెబుతూపోతుండగా వారి పేర్లు నీకు జ్ఞాపకము వస్తే, 'వారు' అని చెప్పడానికి బదులు నీవు 'పేతురు, యాకోబు మరియు యోహానులని' చెబుతావు. కథ స్వచ్ఛంగానే ఉంటుంది.

(తరువాత కాలములో ఇదే కథను నీవు చెప్పేటప్పుడు ఇక ఏ మాత్రము ఈ పేర్లను మరచిపోవు)

4. <u>మరొకసారి గట్టిగా బయటకు కథను చదువుము</u> : నీవు చదువుచుండగా, నీవు ఏమైనా కలిపావో లేదా తీసివేసావో నీవు గమనించుకోగలవు. ఎంత వరకు కథను నీవు జ్ఞాపకం పెట్టుకొన్నావన్న విషయానికి బహుశ నీకు నువ్వే ఆశ్చర్యపోగలవు.

నీ కథ 12 నుండి 15 వచనముల కన్నా పొడుగైనదనుకో, దీనిని నీవు రెండు భాగములుగా జ్ఞాపకము పెట్టుకొనుము. చాలా కథలకు సహజమైన మలుపులు ఉంటాయి. రెండు దృశ్యములుగా లేదా రెండు చిత్రములుగా కథను నీవు జ్ఞాపకం చేసుకోవాల్సి ఉండవచ్చు. నీవు పదములను కంఠస్తము చేయనవసరం లేదు. నీ మనస్సులోనున్న చిత్రములు లేదా దృశ్యములననుసరించి నీవు కథను అచ్చంగా జ్ఞాపకం చేసుకోగలవు.

5. <u>మరలా నీ బైబిల్‌ను మూసివేసి, నీ కన్నులను మూసివేసి బయటకు బిగ్గరగా కథను చెప్పుము</u> : బిగ్గరగా చదువుట వలన మన దృష్టిని పెడత్రోవ పెట్టించే కొన్ని శబ్దాలను మనం దూరం చేసుకోవచ్చు. కనుక కథ నీ జ్ఞాపకాలను లేపుతుంది. కథను చెప్పేటప్పుడు దానిని చూడుము. ఆ ప్రజలను, ఆ పరిసర ప్రాంతములను నీ మనస్సులో దర్శించుము. కథను మరలా చెప్పేటప్పుడు మొదటిసారి నీవు చెప్పిన దానికన్నా ఎక్కువను నీవు జ్ఞాపకం చేసుకొన్నావని నీవు గ్రహించగలవు. మరొకసారి కథను గట్టిగా చదవడం వలన నీవేమైనా కలిపావా లేదా ఏమైనా తీసివేసావా అనేది నీవు నిర్ధారణ చేసుకోవచ్చు. చిన్న చిన్న వచనములను కూడా అచ్చంగా చెప్పాలి. కథలోనున్న ప్రతీ భాగము దేవుడు మనకిచ్చిన విధంగా చాలా ముఖ్యమైనది.

6. <u>ప్రారంభము మరియు ముగింపు మాటలను ఎంపిక చేసుకొనుము</u> : నీ కథ ఎక్కడ నుండి ప్రారంభమవుతుంది మరియు ఎక్కడ ఆగిపోతుంది? ఆ కథా మార్గాన్ని సిద్ధము చేసుకొనుము. ప్రారంభం నుండి ముగింపు వరకు నేరుగా కథ సాగిపోతే నీ కథ జ్ఞాపకంలో పెట్టుకోవడం చాలా సులభము. చాలాసార్లు కథలో కొన్ని కష్టమైన అంశములు, కలయిక వాక్యములు కనబడుతాయి. నీ పద్ధతిలో మానసికంగా ఒక గుర్తు పెట్టుకోకపోతే, నీవు కొంత వదిలి వేయడం జరుగుతుంది.

7. <u>మానసిక గుర్తులు</u> : నీవు చెప్పిన కథను తిరిగి మరలా చెప్పిన తరువాత మరియు కొన్నిసార్లు నిన్ను నీవు పరిశోధించుకున్న తరువాత కొన్ని వచనములను జ్ఞాపకం చేసుకోవడం నీకు కష్టమనిపించవచ్చు. కథలోనున్న కొన్ని పేర్లను, భాగములను నీవు చాలాసార్లు పదులుకొనుచున్నప్పుడు నీ కథా సమర్పణలో కొన్ని జ్ఞాపకాల గుర్తులను పెట్టుకొనవలసియున్నది.

ఎ) కథలోని కొన్ని వివరములు లేదా పేర్లు జ్ఞాపకం చేసుకోవడానికి కష్టమైన యెడల నీ మనస్సులో ఒక చిత్రాన్ని గీచుకొనుము (జెర్రీ లూకస్ అనే మానసిక వైద్యుడు ఈ పద్ధతిని వ్యాప్తి చేసాడు). ఉదాహరణకు నీవు యోనా కథను చెబుతున్నప్పుడు, అమితయి అనబడే యోనా తండ్రి పేరు జ్ఞాపకం చేసుకోవడం నీకు కష్టం కావచ్చు. నీ భాషలో ఈ పదమునకు దగ్గరలో పోలికయున్న పదాన్ని సిద్ధం చేసుకొనుము. ఇంగ్లీషులో ఒక కథకుడు అమితయి అనే పేరును జ్ఞాపకం చేసుకోవడానికి, బేస్‌బాల్ ఆటగాళ్ళు వేసుకొనే మట్‌ను గుర్తుగా పెట్టుకొన్నాడు. ఊహించడానికి ఇది హాస్యాస్పద స్వరూపంగా ఉంది కదూ!

నీ మనస్సులో ఇలా చాలా చిన్నగా నవ్వు వచ్చే గుర్తులను పెట్టుకొంటే కష్టమైన అటువంటి పదములు చాలా సులభంగా జ్ఞాపకము వస్తాయి. నీవు ఏ భాషలో మాట్లాడుతున్నప్పటికీ పేరు లేక పరిస్థితికి సంబంధించిన ఒక పోలికను శృతిగా లేదా నవ్వు వచ్చే స్వరూపంగా గుర్తుపెట్టుకో.

బి) కొందరు కథకులు విశిష్టమైన పేర్లను నొక్కి చెబుతూ జ్ఞాపకం చేయరు. నీ కథలో కొన్ని పేర్లు జ్ఞాపకం చేసుకోవడానికి చాలా కష్టమైనప్పటికీ, ఆ పేర్లను చెప్పాలని మిమ్మును మేము ఉత్సాహపరుస్తున్నాము. కొన్ని పేర్లను జ్ఞాపకం చేసుకొనడానికి మనమెంతగానో శ్రమపడతామని దేవునికి తెలుసు. ఎన్నో సందర్భాలలో కథలోని స్థలం పేర్లు, పాత్రదారుల పేర్లను దేవుడు ఎంపిక చేసి మనకిచ్చాడు. కనుక మనము కథలను చెప్పేటప్పుడు ఆ సమాచారాన్ని కూడా అందిస్తాము.

8. <u>నీవు అంతా అచ్చంగా నేర్చుకొనేవరకు, నిన్ను నీవు పరీక్షించుకొంటూ కథలను చెప్పుము</u> : నీకు కథ చాలా బాగా వచ్చే వరకు ఈ సూచనలను కొనసాగించుము. గట్టిగా బయటకు కథను మొత్తం చెబుతూ ఉండు. పిదప మొత్తము అంశాలన్నింటిని నీవు అందించావో.. లేదో.. తెలుకొనుటకు గ్రంథాన్ని తెరచి చూచుకొనుము.

కథకు ఎటువంటి ఇతర విషయాలు జోడించకుండా జాగ్రత్తపడుము. బైబిల్ కథలో అదేమాదిరి కథలో మరికొన్ని విషయాలు కనిపించవచ్చు. కాని దేనిని జతచేయకుము. ఒకసారికన్నా ఎక్కువసార్లు కథలను చెప్పాలనేది దేవుని చిత్తము. చెప్పే ప్రతీసారి కొంత తేడా రావచ్చు. కథలను దేవుడు దేనిని దానిని ప్రత్యేకించి పెట్టినప్పుడు, మనమూ అలాగే చేయాలి. తగిన సమయంలో, అనేక కథలు చెప్పబడినపుడు కథలోని సత్యములు, అవి ఒకదానితో ఒకటి పొసగియున్న విధము మనకు మంచి అవగాహన కలిగిస్తాయి.

<u>తెలియని దానిలోకి అడుగు పెట్టుట</u> :

క్రొత్త నైపుణ్యములను నేర్చుకొనుటకు మనము ప్రయత్నించినపుడు మనము యోగ్యమైన వాటిగా తలంచే విషయములందు మాత్రమే కృషి చేసేందుకు ఇష్టపడతాము.
ఉదాహరణకు సమర్పించుకొన్న సభ్యులు అనేకమంది నేను 'కథ మాత్రమే'కి వ్రాస్తున్న ఒక క్రొత్త పాఠాన్ని వినడానికి అంగీకరించారు. ఈ పాఠమందు ఒక భాగము మాత్రము స్పష్టత కలిగితే చాలని నేను తలంచిననూ, ఈ పాఠము మొత్తమంతా ఒక విలువైన శీర్షిక కావాలని దేవుని చిత్తమైయున్నది.

ఒక ప్రత్యేక భాగాన్ని సమగ్రంగా అర్థం చేసుకొనవలెనంటే, వారికి కథ తెలియాలి. కనుక ఇద్దరు సిగ్గుపడే వ్యక్తులకు మొదటిగా ఈ కథను నేర్చుకోమని చెప్పాను. ఆమె ఒకసారి నాలుగు ఎస్.టి.ఎస్ తరగతులలో తెరచాటు నుండి పనిచేసింది. 80 సంవత్సరాల వయస్సునప్పటికీ 20 సంవత్సరాల అబ్బాయిలా పనిచేయగల మరొక మగ వ్యక్తి మాత్రం ఈ క్షణం వరకు అసలు కథను చెప్పకుండా తెలివిగా తప్పించుకొంటున్నాడు.

నేను వివరించిన సలహాలను నీవు పాటించినట్లయితే పది వచనములు కలిగిన ఈ కథను నీవు పది నిమిషాలలో నేర్చుకోగలవు. వారికి నేను ఎస్.టి.ఎస్ విధానంలో నేర్చుకొనుటను గుర్తు చేసాను. 'మొత్తం కథనంతా బిగ్గరగా చదువుము. నీవు చదివిన ప్రకారము కథను సహజమైన రీతిలో సాధారణ పరిభాషలో చెప్పుము.'
ఉదాహరణకు కథలో 'మెలకువ కలుగుము' అనే మాటకు 'చూడుము' అని చెప్పవచ్చు. కథలో ఏమి జరుగుతుందనే విషయాన్ని నీవు మానసిక నేత్రంతో పరికించుము. ఒకసారి దీనిని చదివిన తరువాత నీకెంతమట్టుకు జ్ఞాపకముందో అంతవరకు గట్టిగా బయటకు చెప్పుము. ఒకసారి చదివిన తక్షణము నీ కళ్ళను మూసుకొని నీకు జ్ఞాపకమున్నంత వరకు గట్టిగా బయటకు చెప్పుము.

అచ్చమైన మాటలను కాదుగాని, అచ్చమైన కథను జ్ఞాపకం పెట్టుకోవడమే నీ లక్ష్యము. పిదప మరలా ఒకసారి వెనక్కి వెళ్ళి, బిగ్గరగా చదువుము. ఏయే భాగములను నీవు వదిలివేసావో అది నీకు అర్థమవుతుంది. నీ కళ్ళను మూసుకొని కథను మరలా గట్టిగా బయటకు చెప్పుము. ఇలా నాలుగుసార్లు చేయము.

సేవాతత్పరత కలిగిన మరియు సహకరించే ప్రజలు నా సలహాలను పదేపదే పాటించారు. 'సహజమైన రీతిలో, స్వాభావిక భాషలో వాక్యాన్ని చదివి, బైబిల్ మూసివేసి కథను చెప్పాను.' వారు బాధ్యతగా పాటించారు.

ఆ విధంగా వారు ప్రారంభించారు. వారు నిశ్శబ్దంగా చదివారు! కనీసం ఒక్క మాటను కూడా గట్టిగా చదవలేదు. వారి అధ్యయనమును నేను అడ్డగించాను. 'దీనిని నీవు ఏ విధంగా చదువవలసియుంది?' వారిద్దరు 'గట్టిగా బయటకు' అని సమాధానమిచ్చారు. 'కాని నాకేమి వినబడుటలేదు' అని విచారించాను. 'బాగుంది, నేను దీనిని నామట్టుకు మాత్రమే చదువుతున్నానని' చెప్పాడు. 'కాని బయటకు గట్టిగా చదవాలని, అది నీకు తెలుసునని నీవు ఇదివరకే చెప్పావు. నీవు మాట వినే మనిషివి, అయితే ఎందుకు నీవు నా సలహాలను పాటించుటలేదు' అని నేను అడిగాను. అతడు కంగారు పడ్డాడు. 'నాకు తెలియదు. నేనెప్పుడు అలా చేయలేదని అనుకొంటున్నానని' చెప్పాడు. 'మరి నీవు' నేను స్త్రీ వైపు తిరిగి అడిగాను - 'గట్టిగా బయటకు చదవాలని నీకు తెలుసు కదా!' 'అవును' అని ఆమె చెప్పింది. 'అయితే నాకర్థం కావడం లేదు. ఎందుకు నీవు గట్టిగా చదువలేదో'. 'అలా చేయడం బుద్ధిహీనతయని' నేను అనుకొంటున్నానని ఆమె సిగ్గుతో చెప్పింది.

మేమందరము నవ్వాము. ఎందుకంటే అసలు చదువవలసిన కథయే జెక్కయా గురించి. ఇతడు యేసుని చూడాలని ఎంతో ఆతురత పడి, బుద్ధిహీనతలాంటి ఒక చిన్నపని చేసాడు. అలాగే ఈ కథలోని సత్యమేమంటే జెక్కయా యేసుని అన్ని ఆదేశములను అనుసరించాడు.

చివరిగా కొద్దిసేపు అవి ఇవి కొన్ని మాటలు మాట్లాడుకొన్న తరువాత వారికున్న ఇది వరకున్న అలవాటును మానివేసారు. 'నేను ఆ విధంగా ఎన్నడూ చేయలేదు.' మరియు 'బుద్ధిహీనతగా కనబడవచ్చు' అనే మాటలకు స్పష్టి చెప్పారు. వారు కథను బిగ్గరగా చదివి, కళ్ళుమూసుకుని, వారికున్న శక్తిమేరకు ఆ కథను తిరిగి చెప్పారు.

ఇలా నాలుగుసార్లు జరిగిన తరువాత 'ఇప్పుడు కథను నీవు నాకు చెబుతావా' అని నేనడిగాను. కేవలము పది నిమిషాలు మాత్రము చదివి వారిద్దరూ అద్భుతముగా చాలా మట్టుకు స్వచ్ఛంగా కథనంతా చెప్పారు. 'అలా' ఎనుబది సంవత్సరాల వయస్సున్న మనిషితో నేను హాస్యం చేసాను. 'నీవెల్లప్పుడు పది నిమిషాలలో పది వచనములను కంఠస్థం చేయగలవా?' అన్నాను. అతడు నవ్వేసాడు. స్త్రీ కూడా బాగా నవ్వేసింది. 'ఇంతకు ముందెన్నడు ఈ బైబిల్ కథలను నేను నేర్చుకోలేదు! నాకు నేర్చుకోవాలని ఉంది. ప్రయత్నించాను. కాని నేనేమి నేర్చుకోలేకపోయాను'.

'నీవెప్పుడైనా మొత్తం సలహాలనన్నింటిని పాటించావా?' అని నేనడిగాను. 'లేదు, ఇంత వరకు పాటించలేదు.' అని ఆమె నవ్వింది.

ఈ సంఘటనను ఈ పుస్తకములో మిమ్ములను ప్రోత్సాహపరిచి, ఎస్.టి.ఎస్ నందున్న వాటినన్నింటిని ఆచరింపజేసేందుకు వ్రాస్తున్నాను. ఈ మాటలను నీవిప్పుడు చదువుతున్నావు గనుక నీకు కావాల్సిన జ్ఞానం స్పష్టంగా ఉంది. నీవు మరో ప్రపంచంలోకి అడుగుపెట్టడానికి ఎస్.టి.ఎస్‌లోని నోటిమాటల బోధన, విద్య, సమాచార చేరిక ఉన్నాయని జ్ఞాపకము పెట్టుకొనుము.

ఎస్.టి.ఎస్‌లో ఏర్పాటు చేయబడిన అన్ని సాధనాలను విశ్వాసము ద్వారా ప్రయత్నించుము. ఇందులో కొంత భాగాన్ని మాత్రమే పాటించడం, మిగిలిన దానికి ప్రయత్నించకపోవడం వలన అనుకొన్న అంతిమ ఫలితాలు రావు. **ఈ విషయాన్ని ఆఫీసునందు సాధారణంగా గమనిస్తున్నాము.** నిర్దేశించబడిన విధంగా ఎస్.టి.ఎస్‌ను పూర్తిగా నీవు ప్రయత్నించిన తరువాత ప్రభువు నీకు ఎంతో ప్రయోజనకరమైన ఎన్నో క్రొత్త భావాలను కల్పిస్తాడు. వాటి వలన నీ విద్య మరియు నీ క్రియలు ఔనత్యాన్ని పొందగలవు.

<u>లోతుగా నాటాలి మరియు కథను ఆసక్తిగా వినాలి</u>

1. <u>కథ సందర్భమును (ఏర్పాటు) గురించి ఆలోచించము</u> : నిన్ను కథలోనికి నడిపించే వాక్య భాగమును చదువుము లేక వినుము. బైబిల్ నందు ఏమి జరిగిందో దానిని పదే పదే జ్ఞాపకం చేసుకొంటే నీవు కథ చెప్పేముందు నీకు చాలా మంచి అవగాహన కలుగుతుంది. కథను నీవు సిద్ధం చేసుకొన్న తరువాత, ఆ కథకు ఒక పరిచయాన్ని లేదా ఒక మూలాన్ని ఇవ్వాలని నిర్ణయించుకొంటావు. ఈ విధంగా విద్యార్థులు కథను బాగా అర్థం చేసుకోగలరు. పిదప 'ముందు మాటలను' ఎలా సిద్ధపరచుకోవాలో చూద్దాము.
2. <u>సర్వ నామములను తీసివేయుము</u> : నామవాచకానికి బదులు వాడే 'ఇది', 'ఇతడు', 'ఆమె' లేక 'వారు' అనే మాటలను సాధ్యమైనంత వరకు వాడకుము. కథలోని ప్రజల పేర్లు, ప్రత్యేక ప్రదేశముల పేర్లు, వస్తువుల పేర్లను నీవు చెబుతున్నప్పుడు వినేవారు చాలా శ్రద్ధగా కథను అనుసరిస్తారు.
3. <u>కథా సమయం ఎంత ఉండాలో అలోచించుము</u> : (గమనిక: 'కథా సమయము' పిదప 'కథలో జీవించుట' అనే రెండు ముఖ్యమైన విషయాలు మంచి అవగాహనను కల్పించి, తిరిగి కథను చెప్పగలిగే సామర్థ్యాన్ని ఇస్తాయి.)

ఎ) ఒక కథ సంభవించడానికి ఎంత సమయము పడుతుందో, అంతకన్నా తక్కువ సమయంలోనే మనమందరము ఆ కథను వేగంగా చదవగలము. కనుక కథను ఆసాంతం క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి, నెమ్మదిగా చదువుము.

బి) కథలోనున్న ప్రతీ సన్నివేశాన్ని నీ మనస్సులో చిత్రించుకొనుము. కథలో ఇచ్చిన సమాచారము ప్రకారము కథలోనున్న ప్రతీపాత్ర ఎలా ఆలోచిస్తుంది, ఎలా ప్రవర్తిస్తుందో ఊహించుము.

సి) బైబిల్‌లో ఉన్న కథలు వేల సంవత్సరముల క్రితం జరిగియున్నప్పటికీ, ఆ కథలలోనున్న పాత్రదారులు ఆయా సంఘటనలలో మొదటిసారిగా జీవిస్తున్నారని గమనించుము. మనం చదువుతున్న కథ మనకు బాగా తెలిసే ఉన్నప్పటికీ, సంఘటన సంభవించక పూర్వము పాత్రదారుడెవడూ కథలో కనిపించడని గమనించుము. కథలోని పాత్రదారులు పొందిన అనుభవ విధానముగా నీ మనస్సులో సంఘటనలన్ని భద్రపరచుకొని, వాటి ద్వారా ఆలోచనలతో ముందుకు పోవలెను.

4. <u>కథను జీవింపచేయుము</u> : ప్రతీ పాత్రదారుడు ఏమని చెబుతున్నాడో, ఏమి చేస్తున్నాడో మరియు ఇతర పాత్రదారులలో ఎలా స్పందన, ప్రతిస్పందనను కలిగియున్నాడో గమనించుము.

ఎ) మనము బాగా వినిన పాత్రదారుల యొక్క మాటలు, క్రియలు ఆత్మీయంగా మనకెంతో బోధిస్తాయి. సమగ్రంగా గమనించుట ద్వారా కథకులు కథను అమూలాగ్రం బాగా అర్థం చేసుకొని, మంచి ప్రభావమైన భావ ప్రకటనలతో, చేష్టలతో కథను స్వచ్ఛందంగా అందించగలరు.

బి) బైబిల్ నందు పేర్కొన్న జనులు, చివరికి నాయకులు, ప్రవక్తలు కూడా కేవలము మానవులేనని గుర్తించుకొనుము. కష్ట సమయ సంధర్భాలలో విశ్వాసాన్ని కనబరచి, ఎంతోమంది దేవునికి విధేయత కలిగియున్ననూ, ప్రతీ సందర్భములో నమ్మి విశ్వాసముంచాలనే నిర్ణయాన్ని వారు ఎంపిక చేసుకొన్నవారే.

5. <u>నీ కథలో పేర్కొన్నదగిన వాక్యములన్నీ చెప్పుము</u> : కథలో పాత్రదారుడు భావోద్రేకాన్ని చూపిస్తే, అప్పుడు నీవు కూడా ఆ భావోద్రేకమును చూపిస్తూ కథను చెప్పాలి. కోపము, దుఃఖము, భయము,నిరాశ మొదలగు ఆవేశములను

గుర్తించుము. పాత్రదారుడు ఏ విధంగా ఆవేశాన్ని చూపించాడో.. ఆ విధంగా ఒక నాటక శైలిలో ఆ మాటలు చెప్పాలి. భావోద్రేకము కనిపించకపోయిన, పాత్రదారులు బహుశ ఆయా విషయాల్ని ఎలా కనబరచారని నీవు ఊహిస్తావో అటువంటి మాటలతో నీవు కథను చెప్పాలి. కథలోని అంశము నీ ఊహలకు అనుగుణ్యమా లేక కాదా అనే విషయాన్ని ధృవీకరించుకోవాలి. పాత్రదారులు చెప్పిన మాటలకు నీవు ఆవేశమును జతపరిస్తే అసలు కథకే నీవు గొప్ప జీవాన్నిచ్చిన వాడవవుతావు.

<u>హెచ్చరిక:</u> పాత్రదారుడు ఎటువంటి ఆవేశాన్ని కలిగియున్నాడనే విషయాన్ని నీవు నిర్ధారించుకోలేకపోతే, అప్పుడు నీ ఊహల ప్రకారం ఆవేశాన్ని చూపించకుండా, ఉన్న దానిని ఉన్నట్లుగా చెప్పము. అజ్ఞానంగా దేనిని కథకు జోడించకూడదని బైబిల్ నందు దేవుడు మనలను హెచ్చరించెను.

ద్వితీయోపదేశకాండము 12:32 : నేను మీ కాజ్ఞాపించుచున్న ప్రతీ మాటను అనుసరించి చేయవలెను. దానిలో నీవేమియు కలుపకూడదు. దానిలో నుండి ఏమియు తీసివేయకూడదు.

సామెతలు 30:5-6 : దేవుని మాటలన్నియు పుటము పెట్టబడినవే. ఆయనను ఆశ్రయించువారికి ఆయన కేడెము. ఆయన మాటలతో ఏమీ చేర్చకుము. ఆయన నిన్ను గద్దించునేమో, అప్పుడు నీవు అబద్ధికుడవు అగుదువు.

మత్తయి 15:19 : మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు.

6. <u>కథను భావపూర్వకం చేయుము</u> : నీవు కథను చెప్పే విధానంలో నీ స్వరము కథలోని భావాలను, ఉద్రేకాలను ప్రతిభింభించవలెను.

ఎ) మొదటిసారిగా కథకులు కథను చెప్పేటప్పుడు నాటకశైలి ప్రయత్నంలోనే కొన్నిసార్లు ఉద్రేకపూర్వకమైన స్వరముతో కథను ప్రారంభిస్తారు. పిదప అదే ఉద్రేక స్వరంతో కథనంతా చెప్పడం చేస్తారు. ఇలా మొదటి నుండి చివరి వరకు ఉద్రేక స్వరాన్ని వినిపిస్తే వినేవారికి విసుగు కలిగి, అలసిపోయి ఆసక్తిని పోగొట్టుకుంటారు. నిజ జీవితంలో ఏ కథను మొదటి నుండి చివరికి ఉద్రేకపూర్వకంగా యుండుట జరగదు.

బి) వాస్తవానికి, కథలో కొన్ని భాగాలు దుఃఖాన్ని, భయాన్ని, కృపను, నిరాశను మరియు ఇతర ఉద్రేకాలతో నిండి ఉంటాయి. వీటిని భావపూర్వకం చేయడానికి ఉద్రేకమైన స్వరము ఉపయోగించరాదు. నీ స్వరాన్ని పైకి లేపుతూ మరియు క్రిందకు దించుతూ కథను భావ పూర్వకంగా చేయాలి. కథకు సరిపడే విధంగా నీ స్వరము ధ్వనించాలి. నీ స్వరము మరియు భావ ప్రకటనలోనే ఎన్నో ఉద్రేక సన్నివేశాలు కళ్ళముందు ప్రతిభింభించాలి.

సి) ప్రతీ భాషనందు, ప్రజలు మాట్లాడుకునేటప్పుడు కొన్ని శబ్దాలు చేస్తారు. అవి నిజానికి మాటలు కాదు. కాని మాటలలోనికి అవి సహజంగా జారుతుంటాయి. ప్రతీభాషనందు, సంస్కృతినందు ఈ శబ్దాలు ఘనమైనవి. ఒక శబ్ధం అలసిపోయినదానిని లేదా ఊపిరిని బయటకు ఊదడం విసుగుదలకు గుర్తులు కావచ్చు.

ఎన్నో సంస్కృతులలో నాలుక చేయు చిన్న శబ్ధం ఒక ఉద్రేకానికి సూచన. లోనికి ఊపిరి తీసుకొనడం లేదా వేగంగా ఉచ్ఛ్వాస, నిశ్వాసములు చేయుట భయానికి లేదా ఆశ్చర్యానికి సూచన. స్వరాన్ని నోటిలోనే ఉగ్గబట్టడం లేదా నవ్వు కూడా కొన్ని రకాల ఉద్రేకాలకు సూచన. ఈ శబ్ధాలు మరియు లిఖించడబడని ఎన్నో శబ్ధాలు ఉంటాయి. కాని అవి మాటల శబ్ధాలు కావు. మన పరిచయాలు మన చుట్టూనున్నవారితో ఎదుగుతున్న కొద్ది ఆ శబ్ధాల భావాలను మనం నేర్చుకుంటాము.

సహజమైన మరియు ఆసక్తికరమైన విధానంలో మనము బైబిల్ కథలను నేర్చుకొనుచున్నప్పుడు ఎవరితో నీవు మాట్లాడుచున్నావో వారి యొద్ద నుండి శబ్ధాల భావాలను గ్రహించాలి. వాటిని నీ మనస్సులో భద్రపరచుకొని, బైబిల్ కథలను నీవు చెప్పేటప్పుడు ఉద్ధేశ్యపూర్వకంగా వాటిని ఉపయోగించుము.

డి) కథ చెప్పబడుతున్నప్పుడు మాటలకు మాటలకు మధ్యలో జరిగే కొంత విరామం లేదా సందేహం వినే ఆసక్తికి నాటక ఫక్కీలో కొంత ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు ఒక కుష్టువాని కథలో వ్యాఖ్యాత ఇలా చెబుతాడు - 'యేసు తన చేయిచాచి, కుష్టువానిని ముట్టుకొనెను' కథకుడు ఈ మాటను చెప్పేటప్పుడు సందేహాన్ని లేదా విస్మయాన్ని కనబరచకపోతే, గొప్ప ప్రభావం పోతుంది.

ఎందుకనగా యేసు నిజంగా ఒక కుష్టువానిని ముట్టుకొనెను అనే విషయం ఆశ్చర్యమును కలిగిస్తుంది.

ఎంతో గొప్ప కనికరమును చూపిస్తుంది. కథకుడు ఈ మాటను ఆగి ఆగి సందేహాత్మకంగా అతని హావభావాలతో కుష్టురోగిని ముట్టుకొనుటను చూపించాలి. యేసుకు మరియు కుష్టురోగికి మధ్య ఒక అందమైన కదలికను వినిపించి, గ్రహింపజేసికనబరచవలసియున్నది. దీనిని కథకుడు ఎంతో నెమ్మదిగా, ఆగి ఆగి మరియు ఎంతో విస్మయాత్మకమైన స్వరంతో చెప్పాలి. 'యేసు.... ఆయన చేయి చాచి..... మరియు.... కుష్టురోగిని.... ముట్టుకొనెను.'

ii) కథ నుండియే నాటక క్షణాలను వెదుకుకొనవలెను. ఒక స్వస్థత క్రియ జరిగినప్పుడు లేదా అసాధరణమైనది జరిగినపుడు లేదా గట్టి ప్రకటన చేయబడినపుడు, ప్రసంగంలో కథకుడు చిన్న విరామాన్ని, సందేహాన్ని కనిపించజేయాలి. ఈ విధంగా సరిపోయినంత సమయంలో ఒక నాటక ఫక్కీని నీవు చూపించి వినేవారిని కథలోనికి ముంచెత్తుతావు.

iii) పాత్రదారుల మాటలను కలిపివేసే సాధారణమైన వ్యాఖ్యానాలు అనేకమైన కథలలో ఉంటాయి. ఆ భాగములను సాధారణమైన స్వరముతో చెప్పడమే శ్రేష్టమైనది.

iv) కొన్నిసార్లు వ్యాఖ్యానకర్త యొక్క మాటలు కూడా కథకు చాలా ఆసక్తిని కలిగిస్తాయి. ఈ మాటలు మారిపోయిన ఒక స్థలాన్ని గూర్చి లేదా కథలోని ఆశ్చర్యకరమైన దాని వైపు దృష్టిని కేంద్రీకరించేవి కావచ్చు. ఈ మాటలను ఎంతో లోతైన ఆసక్తికరమైన శైలిలో చెప్పాలి. ఇందువలన వినేవారితో వ్యాఖ్యాకుడు ఏదో రహస్యమైన, ఉత్తేజకరమైన విషయాన్ని పంచుకొన్నట్లు అవుతుంది. కనుక దీనిని గట్టిగా గుసగుసలాడే విధంగా చెప్పాలి.

ఈ విధంగా చెప్పుట ద్వారా ప్రజలను మాటల విలువవైపు త్రిప్పి ప్రత్యేకమైన ఆసక్తిని కలిగించును. 'ఇంతలోనే' లేదా 'అదే సమయాన' ఆసక్తిని సృష్టించే విధంగా మాట్లాడవచ్చు. నీవు ఆగి, సందేహాన్ని వెలిబుచ్చి, ఒక రకమైన శరీర చేష్ట మరియు సంస్కృతి ద్వారా కథలోని కొన్ని మడత లేదా మలుపులను సూచించవచ్చు.

7. <u>చేష్టలు ద్వారా కథను కనబరచు</u> : కథకు అనుగుణమైన చేష్టలు భయాన్ని, అత్యాశను, ఎదురుబాటుతనాన్ని, పారిపోవు దానిని, ఆశ్చర్యమును, సాహసమును, జ్ఞానమును, కృంగిపోవుటను ఇంకా యితర ఉద్రేకములను సూచిస్తాయి. చిన్న అభినయము ద్వారాఉద్రేకాలను బాగా ప్రదర్శించవచ్చు. నీవు నిలబడిన చోట, చూసి చేయి ఊపుట ద్వారా ప్రజలుండే నివాసములను, గుంపులను నీవు సూచించవచ్చు.

ఒకని మాటలు నీవు చెప్పేటప్పుడు నీ శరీర ధృక్కోణమును నిలువరించుకొని, సరియైన దిశవైపు చూడాలి. ఇందువలన సభ్యులున్న స్థలము మరియు వారు చూసేదానిని మరియు వారు చేసేదానిని ప్రోత్సహించవచ్చు. ఉదాహరణకు స్వస్థత పొందిన ప్రజలు ఆశ్చర్యకరంగా కనబడతారు. మరియు క్రొత్తగా స్వస్థత పొందిన శరీర భాగాన్ని నెమ్మదిగానే కదుపుతారు. లేదా వారు ఉత్తేజమైపోతారు. మరియు ఆనందంతో ఎగిరి గంతేస్తారు. ప్రసంగంలోను శరీర కదలికలలోనూ, వాస్తవంలోనూ ఆగి ఆగి విరామంతో చెప్పబడినవి కథకు మంచి నాటక ప్రభావాన్ని ఇస్తుంది.

<u>హెచ్చరిక మాట</u> : నీవు ఎవరికి కథ చెప్పావో వారు తరువాత నీ యొద్దకు వచ్చి, నీవెంత గొప్ప కథకుడవని, లేదా ఎంత గొప్ప నటనా శక్తి గలవాడవని నిన్ను ప్రశంసిస్తే, నీవు చేసిన క్రియను తిరిగి మరలా ఆలోచించుకొనుము. కథకులు ముఖ్యమైన భాగము కాదు. దేవుని వాక్యమే ముఖ్యమైనది. కథకుడు ఎక్కువగా నటనా చాతుర్యం చూపిస్తే కథలోని మాటలకు ప్రాభల్యం ఉండదు. ప్రజలు వినుటకు బదులు చూడటానికే ప్రాధాన్యత ఇస్తారు. నీవు చెప్పే మాటలకు కొద్దిగా అభినయాన్ని చేస్తే సరిపోతుంది. 'ఆ కథ నాకు చెప్పబడింది', లేదా 'ఆ కథలోని వ్యక్తిని నేనే' అనే మాటలను ప్రజలు నీతో మాట్లాడాలని నీవు ఆశించాలి.

8. <u>కథ చెప్పుటకు నిలబడాలా?.. లేదా కూర్చొనవలెనా?..</u> : ఎన్నో పరిస్థితులలో మరియు సంస్కృతులలో కథకుడు ప్రజలతో కథ చెప్పేటప్పుడు నిలబడటం కన్నా వారితో పాటే కూర్చొనడానికి ఇష్టపడతాడు. నీవు నిలబడి కథ చెప్పే విధానాన్ని అనుసరించాలని నీకు మా సలహా. అప్పుడు నీవు నీ శరీరమంతటితో అన్ని శారీరక అభినయాలు, ధృక్కోణాలు చేయడానికి నీకు సులభమవుతుంది. ఎక్కువ మంది కూడిన ప్రజలకు కథ చెప్పే అవకాశము నీకు వస్తే లేదా ఇతర పరిస్థితులలో కూడా నిలబడి కథ చెబితేనే నీవు నీ శరీర అభినయాల్ని అన్నీ చేసి, బాగా చెప్పిన వాడవవుతావు.

మనం చెప్పే కథలను వినేవారు అర్థం చేసుకుని, జ్ఞాపకం పెట్టుకోవాలని కోరుకుంటాము. హావభావాల ప్రదర్శన, అభినయాలు కథను వింటున్నవారికి ఆసక్తిని కలిగించడమే కాక ఇవి కథాంశమును ప్రజలు బాగా అర్థం చేసుకొని, జ్ఞాపకం పెట్టుకునే సామర్థ్యమును కలిగిస్తాయి. కథను చెప్పేటప్పుడు కూర్చుండుట కూడా అన్ని విధాలా

మంచిదే.. కాని కూర్చుంటూ కథలు చెప్పే నీ పరిచర్య కొనసాగుతున్నప్పుడు కొన్ని అభినయాలును ప్రదర్శించడానికి నీవు కొంత శ్రమించవలసివస్తుంది.

9. <u>కథను ప్రారంభించుట</u> : ఇది వరకు చెప్పినట్లుగానే నీవు కథ చెప్పడం ప్రారంభించినపుడు 'ఇప్పుడు ఇదీ కథ' లేక 'ఇది బైబిల్ కథ' అని చెబుతావు. ప్రారంభంలో బైబిల్ తెరచి పట్టుకొనుము. అప్పుడు నీవు చెబుతున్నదంతా బైబిల్ నుండియే చెబుతున్నావని సభ్యులకు అర్థమవుతుంది. నీ కథకొక పరిచయము లేదా ముందుమాట ఉంటే అది చెప్పే ముందు బైబిల్‌ను మూసివేయుము. ముందుమాట నీ సొంత మాటలు కాని.. కథ కాదు.

కథలను నీవు చెప్పేటప్పుడు నాటకీయ ప్రాభల్యం పొందేందుకు నీ రెండు చేతులను ఉపయోగించుము. నీవు మాట్లాడేటప్పుడు దగ్గరలోనున్న మేజా బల్లపై గాని లేదా ఏదైనా కొంచెం ఎత్తైన దిమ్మ మీద మృదువుగా నీ బైబిల్‌ను తెరచి పెట్టియుంచుము. ఇది చేసేటప్పుడు కూడా మాట్లాడుతూనే ఉండుము. అప్పుడు విను వారు నీవు మాట్లాడేది బైబిల్ నుండియేనని నమ్ముతారు. కథ ముగింపునకు దగ్గరలో నుండగా, తెరచియుంచిన నీ బైబిల్‌ను తీసుకుంటూ, ఇంకా మాట్లాడుతూ నుండుము.(అంత్య క్రీస్తులుండే ప్రదేశములో నీవు కథలను చెప్పాల్సి వస్తే నీవు బైబిల్‌ను చేతితో పట్టుకోనక్కరలేదు లేదా వినువారికి ఇది బైబిల్ కథయని చెప్పనక్కరలేదు. ఇలాంటి పరిస్థితులలో కథాంశము ద్వారా మరియు కథ ముగిసిన తరువాత చేయు సంభాషణ ద్వారా వినువారు ఆత్మతో ముట్టబడనీయుము.)

10. <u>కొన్నిసార్లు ప్రతీవాని వైపు చూడుము</u> : ఎస్.టి.ఎస్ నందు కథకులు కథలను చెప్పేటప్పుడు వారు ప్రతీవాని వైపు చూడాలని నిర్దేశిస్తాము. తమాషాగా ఒక సభయందు ఒక క్రొత్త కథకుడు కథ పాడువున మొదటి నుంచి చివరి వరకు నన్నే చూసాడు. అతనిని సరిదిద్దేముందు అతనినొక ప్రశ్న అడిగాను. అతని సంస్కృతిలో కథకుడు చెప్పే విషయాలన్నీ ఒక పెద్దగారికి లేదా ఆ సభయందున్న చాలా ప్రాముఖ్యమైన వ్యక్తికి మాత్రమే చెప్పవలెనా? 'ఇది నిజమండి' అని సమాధానమిచ్చాడు.

ఎ) సంస్కృతి విభేదం కాదు. మా ఎస్.టి.ఎస్ నందు ప్రతీవానిపై శ్రద్ధ చూపించి, సభకు చేరిన అందరిని ఉత్తేజపరుస్తూ ప్రశ్నలకు సమాధానములను ఇచ్చే వారిగా చేయాలి. ఆ సాయంకాలము దేశీయ ఎస్.టి.ఎస్ ఉపదేశకులతో ఈ వైరుద్యం గురించి మాకు దీర్ఘమైన సంభాషణలు జరిగాయి. పెద్దలను, నాయకులను గౌరవించడం మంచిదే కాని, ఎవరినీ నిర్లక్ష్యం చేయరాదని మేమందరము అంగీకరించాము.

ఖచ్చితంగా పెద్దలకు వందనములు చెబుతూ ప్రారంభించుము కాని సాధ్యమైనంతవరకు సమాజంలో ప్రజల యొక్క గౌరవము, స్తోమతు ఎక్కువైనా లేదా తక్కువైనప్పటికీ ఏ బేధము లేకుండా కథకులు ప్రతీవానితో మాట్లాడవలెను. మొదటి నుండి చివరి వరకు ఔన్నత్యమందున్న ప్రజలను కలుపుకొంటూ వారితో మాట్లాడుతుండటమే కాక అదే బృందంలోనున్న ఇతరులతో ప్రదర్శనల ద్వారా కల్పించుకుంటూ, చూస్తూ.. (మంచి సమరయుని ఉపమానములో నున్న మాదిరిగా) ఈ రోజున మన పొరుగు వారు వీరేనని కథకుడు చూపించవలెను.

బి) బలవంతులను పైకెత్తుతూ, బలహీనులను క్రిందకు నెట్టుతూ ఈ ప్రపంచములో అన్ని మానవ సంస్కృతులు అల్లిక చేయబడియున్నవి. ఎస్.టి.ఎస్ సభల యందు నిర్భాగ్యమైన జీవితాన్ని జీవించే స్త్రీలను, పిల్లలను, సామాన్యులను, భ్రష్టులను కూడా విశ్వాసులమైన మనము దరిని చేర్చుకుంటూ, ఆదరణ చూపించాలి.

ప్రతీ వానిని కలుపుకొనవలెననే సూత్రము బైబిల్ ద్వారా మనకు సూటిగా ఈయబడింది. యేసు ఈ విధంగా చేసాడు. ఆయన జీవించిన కాలము నాటి సంస్కృతిలో దిగువనున్న దీన జాతివారని పిలువబడిన వారితో యేసు సమయాన్ని గడిపిన సందర్భాలను బట్టి, వారిని గుర్తించిన రీతిని బట్టి యేసు చాలాసార్లు విమర్శింపబడినాడు.

దైవగ్రంథముతో సంస్కృతిలో నుండే ఏదైన వైరుద్యం కలిగియున్నప్పుడు విశ్వాసులు ఆ రెండింటిలో ఒక దానిని ఎంపిక చేసుకోవాల్సియున్నది. ఒకని విశ్వాసములు, ఆచారములను సంస్కృతియే నడిపించాలా లేదా దైవ వాక్యమే నడిపించాలా అనేది ఎంపిక చేసుకోవడం ప్రతి విశ్వాసి యొక్క బాధ్యతయైయున్నది.

11. <u>కథ ముగింపు</u> : కథను నీవు పూర్తి చేసిన తరువాత 'ఇది కథ ముగింపు' అని వినువారికి చెప్పాలి. పిదప బైబిల్‌ను మూయవలెను.

12. <u>నీవు ఎంపిక చేసుకొన్న కథను పలుమార్లు చెప్పుము</u> : కథ ఒకనికి సులభతరం అయ్యేంత వరకు విను వారికి నీ ఎంపిక కథను పదేపదే చెప్పుము. ప్రజలెవ్వరూ చేరకపోతే, నీకు దగ్గరలోనున్న ఒక జంతువుతో గాని లేదా ఒక చెట్టుతో గాని చెప్పుము. నీవొక అచ్చమైన కథను చెబుతున్నావే కాని, అచ్చమైన పదములను కంఠస్తం చేయడం లేదని గుర్తుపెట్టుకొనుము.

<u>ధైర్యముగా నుండుము.. విశ్వాసముంచుము.. వ్రాయకుము!</u>

గొప్ప జన సమూహము కూడుకొనగా, కొండమీద యేసు క్రీస్తు నిలువబడి ఒక పుస్తకం తెరచి ప్రసంగాన్ని చదివాడని నీవు ఊహిస్తున్నావా?.. కాదు. నీ సాక్ష్యమును చెప్పమని లేదా నీ భార్యను నీవెలా కలుసుకోగలిగావు లేదా నీ జీవితంలో అత్యంత సంతోషకరమైన అనుభవమేదియని ఎవరైనా నిన్ను అడిగితే నీవేదైనా ఒక పుస్తకాన్ని తీసి దాని నుండి సమాధానం చెబుతావా? మనము మాట్లాడే కొన్ని రకాల సమాచారమును మనము ఎల్లప్పుడు జ్ఞాపకంలో పెట్టుకుంటాము. ఇది మన సొంతం. మనదైన రోజు గురించి మన స్నేహితునితో మాట్లాడేటప్పుడు కూడా మన జ్ఞాపకాలతోనే మనము చెబుతాము. ఈ జ్ఞానాన్ని మనం సొంతంగా పొందుతాము. ఎందుకంటే ఇదొక కథ. దీనిని మనం ఇట్టే సులభంగా తిరిగి చెప్పవచ్చు.

నీవు క్రొత్త ప్రతిభలను సంపాదించాలని ఎస్.టి.ఎస్ ఆశిస్తున్నదని మాకు తెలుసు. గతమునందు నీవొక ఉపాధ్యాయుడవైనా లేదా వ్యాఖ్యాతవైనా.. నీ మాటలను చెప్పడానికి నీవొక పుస్తకమును తీసుకుని జ్ఞాపకం చేసుకోవడం జరిగింది. నీవు ఉపన్యాసము చేసేటప్పుడు లేక ఒక కాగితములతో చుట్టబడిన విషయ జ్ఞానమును నేర్చుకొనేటప్పుడు, పుస్తకములు అవసరమయ్యాయి. కాని ఒక కథకు నీకే పుస్తకము అక్కర్లేదు.

ఇంట్లో తయారుచేసిన ఒక చాక్‌లెట్‌ను నీవు రుచి చూసినప్పుడు అది రుచిగా లేనప్పుడు కొన్ని పదార్థముల మిశ్రమాన్ని జోడించాలని నీవు తలుస్తావు. ఏదైనా ఒకటి వండుకొని తినాలని నీవు ఇంటికి వెళ్ళినపుడు చాక్‌లెట్ కోసం వెనిల్లాస్వాప్‌ను ఎంచుకోవాలా లేదా అన్నం కొరకు గంజి కాసుకోవాలా అనే విషయాలలో తేడా ఏమీ ఉండదు. ఏది చేసుకున్నా తినడానికి ఒక్కటే. అయితే కేకు యొక్క ఘనత దానిలో మిశ్రమమయ్యే పదార్థములపై ఆధారపడి ఉంటుంది.

ఎస్.టి.ఎస్ వేసే ప్రతీ అడుగులో ఒక ఉద్దేశ్యముందని విశ్వసిస్తూ మా ఎస్.టి.ఎస్. పదార్థ మిశ్రమాన్ని అనుసరించమని సూచిస్తున్నాము.

ఎస్.టి.ఎస్‌లో చెప్పడానికి ఒక కథను నీవు సిద్ధపరచుకొన్నప్పుడు అది నీ మనస్సులో జరగాలి గాని పుస్తకం మీద కాదు. ఎక్కువగా చూసి చదివేవారికి ఇది సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే ఇంచుమించుగా చూసి చదివే ప్రతీవాడు విషయాన్ని జ్ఞాపకం చేసుకునే నిమిత్తం వ్రాయబడిన పుస్తకము మీదే ఆధారపడతాడు. ఎస్.టి.ఎస్ విధాన ప్రక్రియలో కొంచెం అసాధారణమైన దానిని చేయమని మేము మిమ్ములను అడుగుతాము. చదివి ఒక పాఠాన్ని సిద్ధం చేసుకొనుము. అంతేగాని ఏమీ వ్రాయకుము. మేము చాలా హెచ్చరికతో చెబుతున్నాము. వ్రాయబడిన పుస్తకం వద్దు.

'కథ మాత్రమే' సభలలో ఒక దానికి నీవు హాజరుకావాలని మేము నిన్ను ప్రోత్సహిస్తున్నాము. అక్కడ పది వచనముల బైబిల్ కథను పది నిమిషాలలో నేర్చుకునే అనుభవాన్ని నీవు పొందుతావు. ఎస్.టి.ఎస్ ఉపదేశకులు విద్యార్థులకు ఏవిధంగా ఆత్మీయ సంపదలను వెదుక్కోవాలో, ప్రశ్నలను సిద్ధం చేసుకోవాలో.. ప్రతీ వ్యక్తికి వ్యక్తిగతంగా నేర్పుతూ సహాయం చేస్తారు. దీనినంతటిని ఎటువంటి వ్రాయబడిన పుస్తకం లేకుండా నీవు చేసుకొనగలవు.

<u>ప్రతిభ-2</u> : <u>ఎలా కథలోని సంపదలను వెదకాలి</u>

<u>నీవు సంపాదించుకోవాల్సిన రెండవ ప్రతిభ</u> : <u>నీవు చెప్పాలనుకునే కథలోని సంపదలను నీవెలా వెదకుకొనవలెను</u>

బైబిల్ కథలోని సంపదలనగా ఏమి? ప్రతీ బైబిల్ కథలో దేవుడు పాసగించియుంచిన ఆత్మీయ సత్యములనే మనము 'సంపదల'ని పిలుస్తాము. ఈ సంపదలు ఆత్మీయ గమనికలు మరియు ఆత్మీయ అన్వయింపులతో మేళవించినవి.

ఆత్మీయ గమనికలనగా కథలోని ప్రజాజీవితములలో దేవుడు ఎలా క్రియలు చేస్తున్నాడనే విషయము.

ఆత్మీయ అన్వయింపులనగా ఈ రోజున మన జీవితాలకు అన్వయించుకోవాల్సిన ఆత్మీయ సత్యములు.

<u>సహాయాన్ని ఆశించేవారు కనుగొనగలరు</u> : ఫిలిప్పు మరియు నపుంసకుని కథ నీకు జ్ఞాపకమున్నదా? అపోస్తలుల కార్యములలో ఒక గొప్ప వ్యక్తిని మనం చూస్తాము. ఇతడు ఇథియోపియాకు చెందిన నపుంసకుడు. ఇతడు రథములో కూర్చుని, యెషయా గ్రంథాన్ని చదువుతుంటాడు. ధర్మశాస్త్రమును వివరించమని ఇతని యొద్దకు దేవుడు ఫిలిప్పును పంపిస్తాడు. కథను వినుట మంచిది కాని అప్పుడే వారు వినిన కథ, కథ యొక్క సారాంశమును ప్రజలకు అర్థమయ్యేలా సహాయపడాలంటే దానికి బైబిల్ నందు ఒక పూర్వపు ఘటన పోలికగా ఉంటుంది.

ఆత్మీయ గమనికలనిపిలుపవబడే సంపదలను ఎలా కనుక్కోవాలి?

చరిత్రలో ఒక భాగముగానున్న ఒక కథను నీవు పరిశోధించుట లేదు. ఆత్మీయంగా ఏమి జరుగుతుందో కనుక్కోవాలని నీవు ఆశిస్తున్నావు. ప్రతీ బైబిల్ కథనందు ప్రతీవాని నిమిత్తము దేవునికొక సంకల్పమున్నది. చదివిన (లేక చదవని) ఆ కథయందున్న పాత్రదారుల నుండి మనము దేనిని నేర్చుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడో మనము అర్థం చేసుకోగలము లేక కనుక్కోగలము. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఒక బైబిల్ కథను నీవు అర్థం చేసుకుని, జ్ఞాపకముంచుకొనిన భాగము ఆ కథలో జీవించుటయే.

ప్రతీ పాత్రదారుడు ఏమి చెబుతున్నాడు, ఏమి చేస్తున్నాడనే విషయాల గురించి కథ సాంతము నీవు ఆలోచించినపుడు కథలో ఎలా దేవుడు క్రియలు చేస్తున్నాడో గమనించుము. ఈ విధంగా 'కథలో జీవించుట' ద్వారా కొన్ని కథల సంపదలను నీవు కనుక్కోగలవు.

ఈ ఆత్మీయ సంపదలను వెదుకుటకు కథను యావత్తు చదివి, ఒక్కొక్క వ్యక్తి నిమిత్తము లేదా జన సమూహము నిమిత్తము కథలో ఏమి చెప్పబడిందో దానిని గూర్చి కొంత సమయాన్ని తీసుకుని ధ్యానించుము. ప్రతీ ఒక్కనికి ఉపదేశించుటకు కథలో దేవుడు ప్రతీ ఒక్కనితో పనిచేస్తుంటాడు.

నీకేమైనా ముద్రించబడిన లేదా ఆడియో దైవవాక్యము నీకున్నట్లయితే, వాటిలో దైవ వాక్యము నిండియుంటే, అది నీ కథ కన్నా పూర్వమే నిర్మాణమయితే, అందులో ఉన్న సారాంశమును విషయాలను నీవు పరిశోధించుము. నీ కథ కన్నా ముందు ఏది ఎదురవుతున్నదో దానిని యోచించుము. దానిని పరిశోధించుట మంచిది. నీ కథలో ఎవరెవరు పాత్రదారులు ఉన్నారు.. వారికేమి తెలుసు.. వారి అనుభవమేమిటనే సమాచారము నీకందించుటకు నీవు బాగా అర్థం చేసుకునేందుకు నీ యొద్ద ఏమైనా ఉన్నదేమో చూసుకొనుము.

ఆత్మీయ గమనికలను వెదకుగొను వాటిపై సూక్ష్మ పునఃసమీక్ష :

జ్ఞానియైన సలహాదారుడు : ఒక సుయ్యి గురించి, దానిలోని నీటి హక్కుల గురించి సుదీర్ఘకాలము కొంతమంది గ్రామీణులు వివాదాన్ని పెట్టుకొనుచున్నారు. కనుక జ్ఞానవంతుడైన ఒక సలహాదారుని యొద్దకు పరిష్కారము నిమిత్తము వారు వెళ్ళారు.

అతడు మొదట ఇలా అడిగాడు. 'పరిస్థితి మీరు వివరించగలరా?.. సూక్ష్మంగా, అసలు మీకొచ్చిన కష్టమేమిటి?'

వారి వివాదం గురించి ఆ సలహాదారునికి గ్రామీణులు క్లుప్తంగా చెప్పిన తరువాత అతడు వివేకంగా ఇలా అడిగాడు. 'నాకు బాగా అర్థమయ్యేటట్లు నాకొక విషయాన్ని చెప్పండి. ఈ సమస్య తలెత్తకమునుపు చెప్పవలసినది ఏదైనా జరిగిందా?' ఈ వివాదానికి దారితీసిన సమస్య గూర్చి గ్రామీణులు అతనికి చెప్పగా, ఆ సలహాదారుడు మొత్తము కథను మరలా ఒకసారి చెప్పండి, అయితే ఈసారి నెమ్మదిగా చెప్పమని అడిగాడు. కనుక వారు ఆ కథను తిరిగి చెప్పడం ప్రారంభించారు.

ఆ కథలోని మొదటి భాగము వారు చెప్పిన తక్షణమే, సలహాదారుడు వారినక్కడ ఆపు చేయమని చెప్పి, ఇక్కడ వివాదములోని అంశమందు మీలో ఎవరైనా ఏమైనా అన్నారా?.. లేక ఏమైనా చేసారా?.. ఎందుకంటే అసలు ఏమి జరిగిందో తెలుసుకొంటే నాకంతా బాగా అర్థమవుతుందని చెప్పాడు. గ్రామీణులు సమాధానమిచ్చాక, సలహాదారుడు ఇలా అడిగాడు. ఆ సమయాన ఏమి చేయాలన్న విషయంలో ఏమైనా ఎంపిక చేసుకొన్నారా?.. అలా మీరు దేనినైనా ఒక దానిని ఎంపిక చేసుకొన్నట్లయితే, ఎంపికలో ఎంచుకోగల మిగిలిన అంశాలేవైనా ఉన్నాయా? ఎప్పుడైతే ఎంపికను గూర్చి వారు చెప్పారో.. దాని యొక్క ఫలితమేమైనది మరియు ఆ ఫలితానికి ఎవరు లాభపడ్డారని సలహాదారుడు అడిగాడు.

ఈ విధంగా సలహాదారుడు ముందుకెళుతున్నాడు. తరువాత ఇతడు గ్రామీణులను వివాదంలోని మిగిలిన భాగాన్ని చెప్పమంటాడు. అక్కడ ఆగమంటాడు. చేసుకొన్న ఎంపికలు ఏవి మరియు ఏ యితర ఎంపికలు చేసుకునే అవకాశములు మరియు వాటి ఫలితాలు, ఆ ఎంపికల వలన కలిగిన దీర్ఘకాల ప్రయోజనములు ఏవని అడుగుతాడు. చివరికి వారు చెప్పగలిగినంత చెప్పి ముగించారు. ఇప్పుడు వివేకవంతుడైన సలహాదారుడు గ్రామీణులు చెప్పిన సమాధానములనన్నింటిని క్షుణ్ణంగా విన్నాడు. గనుక ఆ వివాదం గురించి బాగా అర్థం చేసుకొన్నాడు. ఏ మంచి సలహాను పరిష్కారంగా వారికీయవలెనో అతడు గ్రహించాడు.

'కథ మాత్రమే' నందు ప్రతీ బైబిల్ నందు గల విలువైన సమాచారాన్ని మేము వెదకాలని కోరుకుంటాము. ఈ విలువలను గుర్తించడానికి మేము ప్రశ్నలను అడుగుతాము. ఆ వివేకవంతుడైన సలహాదారుని మాదిరిగానే మేము

ప్రశ్నిస్తాము. అయితే చరిత్రలో జరిగిన కథలలోనికి మేము ఇంకా కొంచెం లోతుగా వెళ్తాము. ఆత్మీయంగా మేము నేర్చుకోవాలన్నదే మా లక్ష్యం.

గ్రామీణులను ఆ సలహాదారుడు మొదటిగా సమస్యను క్లుప్తంగా 'పరిస్థితిని' వివరించండి అని కోరతాడు. బైబిల్ కథలలోనూ, వాక్యభాగాలలోనూ ఏదో ఒక రకమైన సమస్య, సందేహం, అర్థంకాని బిగింపులు ఉంటాయని మాకు తెలుసు. ఆ 'పరిస్థితి' గురించి బైబిల్ కథలోనికి నెమ్మదిగా మేము వెళ్లేముందు, ఆత్మీయ గమనికలు చేసేముందు, మొదటిగా ఆ 'పరిస్థితిని' గురించి శోధిస్తాము. ఆ పరిస్థితిని గూర్చి తెలుసుకుంటే కథలోనున్న పాత్రదారులు మన కళ్ళముందు కనిపిస్తారు. 'అటువంటి పరిస్థితిని వారు అనుభవించడానికి అసలు ఇది ఏవిధంగా ఉండాలని' మాలో మేము ప్రశ్నించుకుంటూ మేము కథలోనికి ఆవేశంగా మునిగిపోతాము.

కాని దీనిని గమనించుము: గ్రామీణులు వారి కథను చెప్పేముందు, ఆ సమస్య తలెత్తక ముందు ఏమి జరిగిందో చెప్పమని వారిని ఆ సలహాదారుడు ప్రశ్నిస్తాడు. అదేవిధంగా బైబిల్ కథలో పాసగీయున్న విలువల్ని మేము వెదికేముందు అసలు ఒక పరిస్థితికి సంబంధించిన సందర్భమేమిటని మేము పరికిస్తాము. అసగా కథ సంభవించే ముందు బైబిల్‌నందు ఆ కథకు దారితీసిన పరిస్థితులను గూర్చి ఆలోచన చేయుట. ఆ విషయ జ్ఞానము వలన మనము పరిశోధించే దానిని మనము చాలా సమగ్రంగా అర్థం చేసుకోగలము.

ఏవిధంగా గ్రామీణులను నెమ్మదిగా, ఆగి ఆగి చెప్పమన్నాడో మరియు ప్రతీ మలుపు వద్ద గ్రామీణులు ఏమన్నారు మరియు ఏం చేసారని సలహాదారుడు ప్రశ్నిస్తాడో జ్ఞాపకం పెట్టుకొనుము. 'కథ మాత్రమే' నందు కూడా కథ యొక్క ప్రారంభం నుండి మేము నెమ్మదిగా, జాగ్రత్తగా వినుచుంటాము. కథలోని ప్రతి భాగము మా మనస్సులలో సంభవించునట్లుగా మేము దానిని ముద్రించుకొంటాము. 'బైబిల్ కథలోని ఈ భాగమునందు ప్రతీ పాత్రదారుని మాటలు, క్రియలు ద్వారా మేము ఏ విషయాన్ని నేర్చుకొనుచున్నామ'ని మాలో మేము ప్రశ్నించుకుంటాము. చేసిన క్రియలు, చెప్పిన మాటలు పాత్రదారుల గురించి ఎప్పుడూ గొప్ప ఆత్మీయ జ్ఞానమును తెలియబరుస్తాయి.

ఆ భాగము నందు చెప్పబడిన ప్రతీవాని గురించి, యేసు మరియు తండ్రియైన దేవుని గురించి కూడా మాలో మేము ప్రశ్నలు వేసుకొంటాము. ఏమి చెప్పబడింది మరియు చేయబడింది, ఏ ఎంపికలు చేయబడినవి మరియు ఏ ఇతర ఎంపికలు చేయబడగలవు, ఏవి సూటియైన ఫలితాలు మరియు ఎవరు ప్రయోజనాన్ని పొందారని మేము ప్రశ్నలు వేసుకొంటాము.

ఇలా జాగ్రత్తగా, నెమ్మదిగా విలువలను వెదకాలని చేసే వేట ద్వారా మనలాంటి వారైన పాత్రదారులు వారి నిజ జీవితపు ఎదురుదాడులలో ఏమని చెప్పారో, క్రియలు చేసారో అర్థం చేసుకొంటాము. వారు తీసుకున్న ఎంపికలు, తీసుకోగల ఇతర ఎంపికలు గురించి కూడా సమాలోచనలు చేస్తాము. వివేకవంతుడైన సలహాదారుడు అడిగిన ప్రశ్నలకు ఒక అడుగు ఇంకా ముందుకు వేసి, బైబిల్ కథల సారాంశము గురించి మేము దేవుడ్ని ప్రార్థించుకొంటాము. ఏదైనా బైబిల్ కథలో దేవుని పేరు చెప్పబడకపోయిననూ, ఆ పరిస్థితిలో ప్రజల జీవితాలలో దేవుడే క్రియను చేస్తున్నాడు మరియు అక్కడ దేవుడ్ని గురించి మనమేమి నేర్చుకోవాల్సియున్నదని మేము ధ్యానిస్తాము.

<u>జీవిస్తున్న కొందరు ఒకసారి బైబిల్ కథలలో జీవించారు</u>

సజీవులుగా నున్నవారు, ఊపిరిని తీసుకుంటున్నవారు ఈ పరిస్థితిని అనుభవించిన వారి గురించి ఆలోచించుట ప్రారంభించుము. వారికి కూడా నీకుండే భావాలు, ఉద్రేకాల వంటివి ఉంటాయని గ్రహించుము. ఆయా క్షణాల్లో వారేవిధంగా భావించి ఉండవచ్చో ఊహించుము. అయితే వారేవిధంగా భావించాలి అనే విషయం అనవసరం. కథ జరుగుచున్నప్పుడు ఒక్కొక్కసారి ఒక భాగములో వివిధ పాత్రలను గమనిస్తే, మనం కథను మరింత బాగా అర్థం చేసుకోవచ్చు.

కథ యొక్క మొదటి భాగము చెప్పబడేటప్పుడు జాగ్రత్తగా గమనిస్తూ వినుము. వారేమి చేస్తున్నారని నేను చూస్తున్నాను మరియు వారేమి చెబుతున్నారని నేను వింటున్నాను. ఆత్మీయంగా వాటి నుండి నేనేమి నేర్చుకొనవలెనని నిన్ను నీవే ప్రశ్నించుకో. వారు ధైర్యంగా లేదా భయపడి లేదా విచారంగా లేదా సంతోషంగా లేదా యితరత్రా ఇంకే విధంగానైనా వారు నీకు కనిపిస్తున్నారా? వారివిధంగా భావించడానికి లేదా ప్రవర్తించడానికి ఏది కారణంగానున్నదో దానిని నేను గ్రహించగలనా?

ఎంపికలు గూర్చి ప్రతీ భాగములోను వెదుకుము. బహుశ ఒక వ్యక్తి మరోవిధమైన ఎంపికను చేసుకొనవచ్చు. బైబిల్ నందునున్న ప్రతీ కథలోనూ ప్రతి ఒక్కడూ చివరికి యేసు మరియు తండ్రియైన దేవుడు కూడా ఒకే

విషయం గురించి ఎన్నో ఎంపికలు లేదా ఆలోచనలను పొందియున్నారు.

కథ యొక్క ప్రతీ భాగములోనూ ఒకే విషయం లేదా ఒక నిర్ణయం చేసుకోవడానికి వివిధ అవకాశాలు ఆలోచనలు ఉన్నాయని నీవు చూస్తున్నప్పుడు, నీవు సత్యాన్ని కనుగొనగలవు. ఈ అవకాశాలన్నీ మొదట వారి మనస్సులలో కలిగి పిదప వాటికి సంబంధించి చేయాలనుకున్న దానిని ఎంపిక చేసుకొన్నారని గ్రహింపుము. నీవు చూస్తున్న కథలో నిజానికి తీసుకొనబడిన నిర్ణయాన్ని (లేదా ఎంపికను) మాత్రమే నీవు చూస్తావు.

<u>ఆలోచించుట ప్రారంభించు</u> : తీసుకోగల ఏ ఇతర నిర్ణయమైనా ఇంకా శ్రేష్టముగానుండగలదు లేదా వివేకము లేనిదిగా ఉండవచ్చును? ఎంపిక హీనమైనది అయితే వాటి ఫలితాలు మనకు ఎదురు తిరిగే (ప్రతికూలంగా) విధంగాను, నష్టాన్ని చేకూర్చేవిగానూ, కష్టం కలిగించేవిగానూ ఉండును. బహుశ ఇది ఒక మంచి ఎంపిక అయితే, మొదట్లో అది ఒక చెడ్డ ఫలితాన్ని ఇచ్చినట్లుగా నీకు అగుపించినా, మంచి జరుగుతుంది. లేక ఎంతో కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నీవప్పుడు తెలుసుకోవాలి. ఆ కథ యొక్క భాగములో ఎవరు చేయబడిన ఎంపిక ద్వారా ప్రయోజనాన్ని లేక ప్రభావాన్ని పొందారు? వారేవిధంగా పొందారు?

<u>నిన్ను నీవు ప్రశ్నించుకో</u> : ఈ కథలో నేనేవిధంగా దేవుడ్ని చూస్తున్నాను? ఆయన చేసిన క్రియను బట్టి, చెప్పిన వాక్కును బట్టి ఆయనను గూర్చి నేనేమి నేర్చుకొనగలను?

ఆత్మీయ గమనికలను వెదకడానికి మేము ఈ విధంగా చేస్తుంటాము. కథలోనున్న ప్రతీ భాగాన్ని చేపడతాము. ఆ విధమైన ప్రశ్నలనే వేస్తుంటాము. చేసుకోగల ఇతర ఎంపికలను మరియు చేయబడిన ఎంపికలను, వాక్కులను, క్రియలను అర్థం చేసుకుని, వాటి ఫలితాలను గమనించి, ఇతరులపై ఆ ఎంపికలకు గల ప్రభావాన్ని గ్రహిస్తాము. దేవుడు ఏ విధంగా స్పందిస్తున్నాడు లేదా ఆ ప్రజల జీవితాలలోనికి అనుమతిస్తున్నాడనే విషయాన్ని మేమెల్లప్పుడు ప్రశ్నిస్తాము.

ప్రతీ కథలోని విలువల కొరకై నీవు చేస్తున్న పరిశోధన విధంగా వివేకవంతుడైన సలహాదారుని ప్రశ్నలలో తేడాలు లేదా వ్యత్యాసము ఈ క్రింది విధంగా ఉండవచ్చు.

- కథలోని ప్రతిపాత్ర ఏమి చెబుతున్నది? ఏమి చేస్తున్నది?
- ఆ పాత్రదారునిని గూర్చి ఆత్మీయంగా ఇది నాకేమి బయలుపరుస్తుంది?
- కథలోని వ్యక్తి ఒక విశ్వాసియా? లేక ఒక ఆకాంక్షపరుడా? అనుమానం గల వ్యక్తా? లేక ఒక తిరస్కారుడా? మరింకెవడని నేను ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు?
- ప్రదర్శించబడినది విశ్వాసమా? లేక సందేహమా?
- ఏ విధంగా కథలోని ఆయా పరిస్థితులను దేవుడు కలిగిస్తున్నాడు? హెచ్చరించుటకా? లేక బోధించుటకా? లేదా ప్రోత్సహించుటకా?

ఇంకా వివరణాత్మకమైన సమాచారము కావాలనుకొనేవారు ఆత్మీయ విలువలను కనుగొనడానికి ఈ క్రిందినిచ్చిన మాదిరి ప్రశ్నల పట్టీను ఉపయోగించుకొనవచ్చు. ఒక కథలో నీవు కనుగొనగల విలువలను ఎన్ని విధాలుగా నీవు వెదకగలవో ఒక ఆలోచనను నీకు కలుగజేయడానికి ఈ క్రిందినిచ్చినవన్నీ కేవలము సలహాలు మాత్రమే.

<u>నిన్ను నీవు ప్రశ్నించుకో</u> :

- కథలో నిన్ను ఆశ్చర్యపరిచే విషయమేమైనా ఉన్నదా? దేవుని క్రియలు లేదా ప్రజల కార్యములు లేదా ప్రజల ప్రవర్తనా ఫలితాలు బైబిల్ నందు దేవుడు ఏవిధంగా కథను వ్రాసాడో దానిని జాగ్రత్తగా 'వినుచు' నిన్ను ఆశ్చర్యపరిచే భాగములో కారణమును నీవు కనుగొనగలుగుతున్నావా చూసుకొనుము.
- పాత్రదారులు ఎవరెవరు? వారెందుకలా ప్రవర్తించారు? అనే జ్ఞానాన్ని పొందుటకు వీరికి ముందు జరిగిన సంఘటన ఏమిటనే సమాచారం నీ అవగాహనకు తోడ్పడుతుంది.
- దేవుడు ప్రదర్శించి, చూపించిన గుణము అనగా సహనము, తాళిమి, కోపము, వివేకము, న్యాయము, కనికరము, దయ, కృప, బలహీనుల యెడల జాలి, ప్రజలందరికి సమాన న్యాయము లేదా ప్రేమలాంటి వాటిని నేను అర్థం చేసుకొన్నానా?
- ఎవరికి దేవుడు ఈ లక్షణములను బయలుపరిచాడు? ఆ విషయము నాకు ఏమైనా ఉపదేశమిస్తున్నదా?
- పాత్రదారులు విశ్వాసులా? లేదా అవిశ్వాసులా? అనే విషయాన్ని ఈ కథ నుండి నేను గ్రహించగలనా?

❋కథలోని పాత్రదారులు నిజమమైన ఆకాంక్షపరులా? సందేహకులా? లేక దేవునిని తిరస్కరించే రాతి హృదయం గల తిరస్కారులా?

❋ కథలో ఎవరికైనా ఏదైనా సమస్య ఉన్నదా? బహుశ ఉంటే ఆ సమస్య ఎంత పెద్దది?

❋సమస్య జఠిలత్వమును పరిష్కరించుకొనేందుకు ఆ వ్యక్తి ఏ విధంగా ప్రయత్నించాడు?

❋సమస్యతో నున్న ఆ వ్యక్తి సహాయం కొరకు దేవునిని ఆశ్రయించినప్పుడు, ఏవిధంగా అతడు సహాయాన్ని అర్థించాడు?

❋దేవునిని సమీపించేటప్పుడు ఆ వ్యక్తికి దేవుని యెడల గౌరవమున్నదా? లేక అహంభావముగానే ఉన్నాడా?

❋ఈ విన్నపానికి దేవుడు ఏ రీతిగా స్పందించాడు? అది మనకు దేనిని కనబరుస్తున్నది?

❋సమస్యతోనున్న ఆ వ్యక్తి సహాయం కొరకు మరొక వ్యక్తి యొద్దకు వెళ్ళాడా?

❋ఈ పరిస్థితిలో ఏ విధంగా సహాయం వేడుకొనబడింది?

❋సమస్యతోనున్న ఆ వ్యక్తి నాయకుల యెడల గౌరవము కలిగియున్నాడా?

❋దేవునిని అనుసరించే నాయకుడు ఈ కథలోనున్నాడా? ఉంటే విధేయతకు కలిగిన ఫలితమేమిటి?

❋దేవునిని అనుసరించని నాయకుడు ఈ కథలోనున్నాడా? ఉంటే అవిధేయతకు కలిగిన ఫలితమేమిటి?

❋కథలో ఎవరైనా వ్యక్తి అతని నమ్మకాన్ని, అభప్రాయాన్ని మార్చుకొన్నాడా?

❋వారేమని భావిస్తున్నారు? మరియు ఆలోచిస్తున్నారో తెలియపరచే లేదా ప్రదర్శించే పాత్రదారులు కథలో ఎవరైనా ఉన్నారా?

❋ఎవరైనా పాత్రదారులు విశ్వాసము, ప్రేమ, జాలి, కోపం, భయము, ఆశ, ద్వేషము, అనుమానము, దురాశ, బెంబేలుపడుట, అజ్ఞానము, జ్ఞానము, గౌరవము, అగౌరవము, మూఢనమ్మకము లేక ఇతర లక్షణములకు సాక్షమిచ్చు దానిని చూపించారా?

❋ఆ ప్రజల నమ్మకాలకు, భావాలకు, మాటలకు, కార్యములకు దేవుడు ఏరీతిన స్పందించాడు? దేవుడిచ్చిన సమాధానము మనకేమి తెలియజేస్తుంది?

❋కథలోని పాత్రదారులెవరైనా వారి ప్రవర్తనను మార్చుకున్నారా?

❋వారి పరివర్తనకు లేదా మార్పుకు ఏది అక్షరాల కారణము?

❋వారు మారుమనస్సు పొందినపుడు ఏమి జరిగింది? అది మనకు ఏమి బోధిస్తుంది?

❋కథలో ఏమైనా అద్భుతకార్యములు లేదా ప్రకృతికతీతమైన సంఘటనలు ఉన్నాయా? ఉంటే కథలోని పాత్రదారులపై, ప్రజలపై ఏ ప్రభావాన్ని చూపించాయి?

<u>ఆత్మీయ అన్వయింపులు అని పిలువబడే విలువలను ఎలా వెదకాలి?</u>

<u>ఆత్మీయ అన్వయింపులను కనుగొనుట</u> : కథనంతా జాగ్రత్తగా చదివిన తరువాత ఆ కథ ఈ రోజున మనకు ఏ నీతిని చెబుతుందో మాకు తెలుసుకోవాలని ఉంది. ఈ సమయాన మేము 'ఆత్మీయ అన్వయింపులు' కొరకు వెదుకుతున్నాము. పాత్రలో జీవించిన వారి థృక్పథం ద్వారా జాగ్రత్తగా గ్రహిస్తున్న కథలోనికి నీయంతట నీవే స్థాపించుకుంటే నీవు కూడా మావలె అన్వయించుకోగలవు. కథలో భాగము నుండి ఒక్కొక్కసారి ఒక్కొక్క భాగములో మేము కనుగొనిన ఆత్మీయ అన్వయింపులను నీవు దర్శించుము.

<u>ఎస్.టి.ఎస్ విజయానికి సూత్రము</u> -

<u>నీవు కథలో కనుగొనగలిగే ఆత్మీయ అన్వయింపులు అన్నియును ఆత్మీయ గమనికలపై ఆధారపడియున్నవి</u>

ఈ దిగువ ప్రశ్నలను నిన్ను నీవే వేసుకో..

1. ఓహో! కథలో నేను గమనించిన ఆ పరిస్థితియా.... ఈ రోజుల్లో అలాంటివేమన్నా జరుగుతున్నాయా?
2. అలాగైతే, అలాంటి పోలిక కలిగినవి ఏ విధంగా జరుగుతుంటాయి?
3. అలాంటిది నాకెప్పుడైనా జరిగిందా? లేదా నాకు తెలిసిన వారికెవరికైనా జరిగినదా?
4. ఇది ఇప్పుడే జరుగుతుందా? అలాగైతే ఎలా ఇది జరుగుతుంది? మరియు ఈ కథలోనున్నది ఎలా మనకు తోడ్పడుతుంది?

అలాగే ఆత్మీయ గమనింపులలో నీకు తోడ్పడిన కొన్ని ప్రశ్నలనే నీ వ్యక్తిగత అన్వయింపుల కొరకు వెదకుగొనుము.

- ఇలా చెప్పవచ్చు : అవును, నాకిది ఇంతకు ముందు జరిగినది. నేనేమి చెప్పాను? నేనేమి చేసాను?
- ఎంపిక చేసుకొనే అవకాశములు నాకేమైనా ఉన్నాయా? నేను ఎంపిక చేసుకున్నది నాకెలాంటి ఫలితాన్ని ఇచ్చింది?
- నేనేమి చేసియుండాల్సి ఉంది? అప్పుడు నాకేమి ఫలితమొచ్చేది?
- నా ఎంపిక వలన ఎవరు పూర్తి ప్రయోజనాన్ని పొందారు? ఏ విధంగా వారు పొందగలిగారు?
- ఈ విధంగానే ఇప్పుడు నేను ముందుకు పోతున్నట్లయితే, నేనెవిధంగా ప్రతిస్పందిస్తున్నాను? నా పరిస్థితిలో నేను చేయవలసిన దానిని నేను తెలుసుకొనేందుకు కథలో జరిగిన దాని నుండి నాకు తోడ్పడే విధంగా ఏ విషయాన్ని నేను నేర్చుకొన్నాను?

చివరగా కథ నుండి ఈ క్రింది విధంగా నిన్ను నీవు ప్రశ్నించుకో

- ఏదేని పరిస్థితిలో దేవుడు చేస్తున్న కార్యాన్ని నేనెలా అర్థం చేసుకోవాలి? లేదా ఇదే పరిస్థితిలో నాకు తెలిసిన మరొకని జీవితంలో దేవుడు చేస్తున్న కార్యాన్ని నేనెలా అర్థం చేసుకోవాలి?
- నేనేమి నేర్చుకొన్నాను? లేదా దేవుని గూర్చి మరియు ఆయన గుణమును గూర్చి నేనేమి నేర్చుకొనియుండవలసింది?

మొదట్లో ఒక కథను, దానియందున్న శీర్షికలను నీవు చదివేటప్పుడు ఒక వ్యక్తికి దేవుడు ఏ రీతిని స్పందించాడనే విషయాన్ని పైకెత్తి చూసినపుడు నీవు కొంత గందరగోళం పడవచ్చు. అలాగే కొన్నిసార్లు నీవొక కథను చదివినపుడు నీలో నీవు ఇలా అనుకోవచ్చు. 'ఇది ఒక మంచి కథ కాని ఇందులో ఆత్మీయత నాకేమీ కనిపించలేదు.' నిజానికి ఈ కథ నా జీవితానికి ఎలా సంబంధమున్నదో నాకేమి తెలియడం లేదు.'

<u>దీనిని తెలుసుకొనుము</u> : బైబిల్ నందున్న ప్రతీ కథలో ఈ రోజున మనకు సంబంధించి ఏదో ఒక సందేశాన్ని కలిగియుంది. బైబిల్ నందు పొందుపరచబడిన సమస్త జ్ఞానము యొక్క ప్రయోజనం గూర్చి ఈ క్రిందినీయబడిన రెండు వాక్యాలు చెబుతున్నాయని తెలుసుకోగలిగితే తెలుసుకొనుము. ప్రతీ కథలో ఎందుకు దేవుడు ఒక కార్యమును చేసాడో నీవు తెలుసుకొనుటకు ప్రయత్నిస్తే ఈ జ్ఞానము నిన్ను ప్రోత్సాహపరుస్తుంది. ప్రతీ కథలో ఆత్మీయ గమనికలు, అన్వయింపులు ఉన్నాయని తెలుసుకొనుము.

<u>2 తిమోతి 3:16-17</u> : 'ప్రతీ లేఖనము దైవావేశము వలన కలిగినది మరియు ఉపదేశించుటకు, ఖండించుటకు, తప్పుదిద్దుటకు, నీతియందు శిక్షచేయుటకు ప్రయోజనకరమైయున్నది. దైవజనుడు సన్నద్ధుడై ప్రతీ సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండవలెను.'

<u>1 కొరింథి 10:11-13</u> : ' ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను. తాను నిలుచున్నానని తలంచువాడు పడకుంటునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను. సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు, మీరు సహింపగలగి, సహింపగలుగుటకు ఆయన శోధనలో కూడా తప్పించుకొను మార్గమును కలుగజేయును.'

ఈ వాక్యములు ఏమి చెబుతున్నాయంటే బైబిల్ నందున్న అన్ని వాక్యములు మరియు బైబిల్ నందున్న కథలు <u>కూడా మన కొరకు... మనకు వ్రాయబడినవి</u>

ఎందుకంటే పేజీలకు పేజీలు నింపుటకు కథలలో వాక్యములను దేవుడు పెట్టలేదని మనకు తెలుసు. ప్రతీ

కథలో ఎంత జ్ఞానమున్నదో దానినంతటిని వెదికి అర్థం చేసుకునేందుకు మనము బైబిల్ కథలను జాగ్రత్తగా చదవడం ప్రారంభించాలి.

కథకునివలె మరియు ప్రశ్నలను రూపుదిద్దిన వానివలె వినేవారు వారంతట వారు ఆ సత్యములను గ్రహించే విధంగా నీవు కొన్ని సూత్రములను పాటించవలసియుంది. మొదట నీవు నీ కొరకు కథలోని విలువలను కనుగొనక పోయినట్లయితే, నీవు వినేవారిని నడిపించలేవు!

నీవు ఒక కథకునిగా కథను సిద్ధము చేసేటప్పుడు ఆ కథ ద్వారా నీవు ఆత్మీయంగా ప్రభావాన్ని పొందకపోతే, వెనుకకు ఒకసారి నీవు వెళ్ళి ఆ కథలోని సత్యాన్ని నీకు బయలుపరచమని దేవుడ్ని ప్రార్థించుటకు మంచి సమయాన్ని తీసుకొనుము. విలువలను కనుగొనేందుకు తీసుకోవాల్సిన అన్ని మార్గదర్శకాలను నీవు తీసుకొన్నప్పటికీ, ఆ కథలోని ఆత్మీయ సత్యములను ఇంకా నీవు కనుగొనకపోయిన పరిస్థితిలో నీవు ఇతరులకు బోధించుటకు యోగ్యుడవు కావు. (నీవింకను నేర్చుకొనేవాడివే)

ఒకసారి నీవు కథను చదివి, అందులోనున్న అనేకమైన పాఠములలో (విలువలలో) కొన్నింటిని నీవు కనుగొనిన యెడల నీవిప్పుడు ప్రశ్నలను రూపొందించుకొనుటకు సిద్ధపడుము. అప్పుడా ప్రశ్నలు వినేవారిని మృదువుగా ముందుకు నడిపించి, వారంతట వారే ఆ విలువలను గుర్తెరిగే శక్తిని పొందుదురు.

ప్రశ్నలను వేసే ప్రాముఖ్యత :

నీవు బయటకు వెళ్ళి తిరిగేటప్పుడు నీకు ఒక ఖజానా కనిపించింది అనుకో... నీవు పులకరించిపోతావు. ఆ సంపదను నీతో వెనక్కి తీసుకుని వచ్చి, దానిని నీ స్నేహితులతో పంచుకొన్నావనుకో, దానిని స్వీకరించుటకు వారెంతో సంతోషపడతారు. కాని తీసుకొనుటలో నున్నవారి సంతోషము కన్నా దానిని కనుగొనిన నీ సంతోషమే ఎక్కువగా ఉంటుంది. పరిశోధన దానంతటదే ఒక సంతోషమైన పులకరింపు. సంభాషణ శైలిగా బోధించేటప్పుడు సులభంగా సమాధానమీయగల ప్రశ్నలను మరియు ముఖ్యమైన ప్రశ్నలను అడుగుము. ఎస్.టి.ఎస్ అధ్యయన ప్రణాళికయందు ఇది చాలా విలువైన సూత్రము.

బైబిల్ నందు ఆత్మీయ సత్యములనే సంపదయున్నదని చాలా మందికి తెలియదు. కొంతమందికి బైబిల్ కథలయందు అనేకమైన ఆత్మీయ విలువలుంటాయని తెలుసుకాని, వారే వాటిని వెదకి కనుగొనగల సామర్థ్యం వారికి ఉన్నదని వారు గ్రహించలేరు. ఎప్పుడైతే ప్రజలు సులభమైన ప్రశ్నలకు సరియైన సమాధానములిస్తారో.. అప్పుడు వారు ఇంకా ఎక్కువ ప్రశ్నలకు సమాధానములిచ్చుటకు ఉత్సాహపడతారు.

ఎంతోమంది విశ్వాసులు బైబిల్ కథలలోని కొన్ని పదముల యెడల మరియు వాటి అర్థముల యెడల జాగ్రత్తపడి పరికించుటకు అలవాటుపడరు. ఉద్దేశ్యపూర్వకమైన ప్రశ్నలు (అవును లేదా కాదు అని సమాధానమివ్వగల ప్రశ్నలు) ప్రజలను ముసుముందుకు నెట్టుతాయి. పిదప వారు ఆత్మీయ గమనికలను వారంతట వారే గ్రహిస్తారు.

సెమినరీ బైబిల్ విద్యా విధానంలోనూ మరియు నవీన బైబిల్ కళాశాలలయందు చదివిన విద్యార్థులకు ఒక కథను ఎలా కత్తిరించి లేదా విశ్లేషించాలో తెలుసు, కాని బహుశ వారు ఒక కథను ఆసాంతం వినే ప్రజ్ఞను పెంపొందించుకొనకపోవచ్చు. ఎస్.టి.ఎస్ బైబిల్ కథను మరియు వినిపించిన బైబిల్ కథను కలిపి ఉంచుతుంది. సత్యమును కలిగియున్న ఒక్క గిన్నెలా వినిపింపజేస్తుంది.

గోతిలోనికి పడుట : కొన్ని సందర్భాలలో అధ్యయనమునకు వచ్చే కొంతమంది బైబిల్ గురించి తెలుసుకోదగిన విషయమంతా వారికిది వరకే చాలా బాగా తెలుసునని అనుకొంటారు. ఒక నైపుణ్యత ద్వారా నీవు అడిగే కొన్ని రకాల ప్రశ్నలు ఈ గర్విష్టులను గోతిలోనికి పడవేస్తాయి. ఇక్కడ గొయ్యి అనగా కొంతమంది గర్విష్టులకు గల తప్పుడు థృక్పథాలు, అబద్ధ సారాంశములు, సత్యదూరమైన భావాలు అడిగిన ప్రశ్నల వలన వదిలించబడినపుడు ఆ గర్విష్టులు కుదేలు పడతారు. సిగ్గుపడతారు లేదా అమాయకులుగా బుజువు అవుతారు.

సంభాషణా బోధన ముందుకు సాగిపోతున్నప్పుడు సరియైన సమాధానమును ఇచ్చేటప్పుడు కొందరు వారు గతంలో చేసిన తప్పులను గుర్తించుకొంటారు. వారు మొదట్లో ఆలోచించిన సమాధానము కన్నా ఇప్పుడు ఎక్కువ మరియు సరియైన సమాధానము దొరికిందని వారి పొరపాట్లే వారికి మృదువుగా గుర్తింపజేస్తాయి. ఇలా గతంలో ఏదో కుటిలమైన లేక ఏ సారాంశములేని ఊహలలో కాలమును గడిపిన అనుభవము కలిగిన వారు ఇప్పుడు మేలుకొని సత్యాన్ని చూసి, ఇంకా ఎక్కువగా వినాలని మరియు నేర్చుకోవాలని ఆత్మ సంతృప్తిపడతారు.

కొన్నిసార్లు కొంతమంది వారు గతంలో కథ గురించి తెలిసిన, అర్థం చేసుకున్న జ్ఞానమంతా ఖచ్చితంగానే

ఉందని భ్రమిస్తారు. కాని అది అంతా అక్షరాల నిజం కాదు. ఎందుకంటే కథ గురించి తెలుసుకోవాల్సిన ఎంతో విషయాన్ని వారు తెలుసుకోలేదు. ఈ ప్రజలు ఇప్పుడు నిజానికి కథ ఎంత ఉన్నది మరియు దానిలోని విలువలు ఏమిటని తెలుసుకొనుటకు 'వినడానికి' ప్రాధాన్యత ఇస్తారు. కొంతమంది అయితే కథా మార్గములో కనుగొనగల ఎన్నో విలువలుంటాయనే ఊహాలేని వారుగానే ఉంటారు.

ఎస్.టి.ఎస్ నందు క్రొత్త విద్యార్థుల బృందంతో పనిని మేము ప్రారంభించేటప్పుడు మేము ఎప్పుడూ వారిని ఒక సంపద యొద్దకు నడిపిస్తాము. ఇంచుమించుగా దానినంతా వారికిచ్చేస్తాము. ప్రజ్ఞగల ఉపాధ్యాయులు విద్యార్థులకు ధృడమైన ధైర్యాన్ని కలిగించి, వారెంతగానో నేర్చుకున్నామని ఆలోచింపజేస్తారు. ఈ తరగతి విద్యార్థులు చిన్న చిన్న విషయాలను కూడా వెదకి, లేవనెత్తి, విశ్లేషించునపుడు.. వారింకను ఉత్సాహవంతులై ఇంకా అనేకమైన వాటిని వెదకాలని కృషి చేస్తారు.

<u>పరిశుద్ధాత్మ - గొప్ప ఉపాధ్యాయుడు</u>

శిక్షణ పొందని వారు మాకు ఎదురైనపుడు, మేము కేవలము యోహాను 3:16 వాక్యాన్ని మాత్రమే చెబుతాము. పిదప ఆ వాక్యాన్ని గురించి మేము వారితో ఏమీ మాట్లాడము. ఎందుకంటే ఇదంతా పరిశుద్ధాత్మ మాత్రమే చేయవలసిన క్రియ అని తలంచి, ఆ వాక్యభాగము గురించి మాట్లాడకయున్నామా? కాదు! మేము చాలాసార్లు ఆ వాక్యాన్ని సమాలోచన చేస్తుంటాము.

పరిశుద్ధాత్మ మనలను సమస్త సత్యములోనికి నడిపిస్తుందని బైబిల్ చెబుచున్నదని మాకు తెలుసు. కాని విచారమేమంటే ప్రపంచంలో ఎస్.టి.ఎస్ పరిచర్య చేస్తుండగా గమనించిన విషయమేమంటే ఎంతో మంది విశ్వాసులకు బైబిల్ కథలలో గొప్ప విలువలున్నాయన్న విషయం కొంచెం కూడా తెలియదు. తెలుసుకొనుటను అలా ఉంచితే వారు తెలుసుకునేందుకు దేవుడే వారికి సహాయపడును గాక! ఖాళీగా ఉన్న బైబిల్ తరగతి ద్వారం వద్ద బోధించుడానికి పరిశుద్ధాత్మ వేచి చూస్తుంటాడు.

ఎస్.టి.ఎస్ నందు మేము ఒక కథను సిద్ధం చేసేటప్పుడు, ఆ కథలలోని విలువలను మాకు కనబరచమని దేవుడ్ని మేము వేడుకొంటాము. సరియైన ప్రశ్నావళిని రూపొందించుటకు మేము కనుగొనిన విలువలను ఇతరులకు కనబరచి, నడిపించేందుకు ఆయన సహాయమును అర్థిస్తాము. విద్యార్థులను మేము ప్రశ్నలు అడుగుచున్నప్పుడు ఆ సంభాషణా తరగతిని నడిపించమని పరిశుద్ధాత్మను వేడుకొంటాము. వినేవారు సంపూర్తిగా కనుగొనిన తరువాత, తరగతిలోనున్న ప్రతీవారితోనూ, మాతోను పరిశుద్ధాత్మ వ్యక్తిగతంగా మాట్లాడుచున్నదని మేము గుర్తిస్తాము.

కొన్ని సందర్భాలలో మీ విద్యార్థుల నుండి వచ్చే ప్రశ్నలకు ఇతర కథల నుండి బైబిల్ చెప్పు బోధ నుండి సమాధానమీయవలసి ఉంటుంది. నీకు ఆ ప్రశ్నల సమాధానములు తెలిసినపుడు, బైబిల్‌లో దాని మూలములు చెప్పగలిగేటప్పుడు వాటికి సంపూర్ణమైన సమాధానమివ్వాలా? లేక చిన్న సమీక్షతో సమాధానమివ్వాలనే సలహాను కలుగజేయుమని దేవునికి ప్రార్థన చేయాలి. ఈ విధంగా చెప్పడానికి నీకు నడిపింపు రావచ్చు. 'మంచి ప్రశ్న . అదంతా ఒక క్రొత్త దిశలో చెప్పాల్సి ఉంది. గనుక వేచి ఉండుము. మరొకసారి దానికి సంబంధించిన పూర్తి కథనంతా నీకు చెబుతాను.

కాని ఇంకా నీవు విద్యార్థుల యొక్క ప్రశ్నలకు జాగ్రత్తగా స్పందిస్తూ ఉండాలి. ఊహించని విధంగా వచ్చే కొన్ని ప్రశ్నలు ఒక వ్యక్తి ఆత్మీయ ఆకలి వలన లేదా పరిశుద్ధాత్మ వలన కలుగవచ్చు. కథకు సంబంధించని ప్రశ్నలు సత్యాన్ని పరిశోధించుటకు అద్భుతమైన అవకాశములను ఇస్తుందని గ్రహించు. ఆ అవకాశములను జారవిడువకు. వాటికి సమాధానములను చెప్పుము.

ఇలాంటి సంభాషణ శైలి బోధలో ఎలాంటి ప్రశ్నలు వేస్తే బాగుంటుందని ఆలోచించి, కథకులు జాగ్రత్తలు తీసుకొంటారు. వివేకవంతులైన కథకులు విద్యార్థులు వారంతట వారు సొంతంగా విలువలను కనుగొనేటప్పుడు స్పష్టమైన చిట్కాలు, మెరుపులను ఇవ్వడం ద్వారా వారికి మద్దతునిస్తారు. అప్పుడు విద్యార్థులు ఇంకా ఎక్కువ పరిశోధనలు నెమ్మదిగా ప్రారంభిస్తారు.

పరిచర్యలో ప్రశ్నల ద్వారా నీవు ప్రజలను నడిపించేటప్పుడు నీవు సిద్ధం చేసుకున్న మరియు చాలినన్ని ప్రశ్నలను మాత్రమే వేయుము. అవి ప్రజలకు వారి పరిశోధన క్షణాలకు అవసరమై, తోడ్పడే విధంగా ఉండాలి.

ప్రేమను చూపించు :

ఈ సంభాషణా శైలి బోధను చేస్తునప్పుడు మేము 1 కొరింథి 13:1లో వివరించబడిన విజయాన్నిచ్చే ప్రభలమైన సూత్రాన్ని మేమందరము ఉపయోగిస్తాము. మనము ప్రేమను చూపించాలి. 'మనుష్యుల భాషలతోనూ, దేవదూతల భాషలతోనూ నేను మాట్లాడినను, ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును, గణగణలాడు తాళమునైయుందును.'

దీనిని తెలుసుకొనుము

ఒక బృందం లేదా గుంపుగా నున్న వారి ముందు నిలబడి, మాట్లాడటానికి చాలా మంది భయపడతారు. కనుక వారిని పాలన చేసేటప్పుడు, నీవు వారినెంతో ఉత్సాహపరుస్తూ ఉండాలి.

కొన్నిసార్లు నీవు నాయకులకు లేదా పాస్టర్‌లకు బోధించవచ్చు. వారందరు ప్రజల ముందు లేదా గుంపు ముందు చాలా సౌలభ్యంగా, ధైర్యంగా ఉన్నప్పటికీ వారిలో చాలామంది ప్రజల చేత బాహాటంగా సరిదిద్దబడిఉండరు. (లేదా కొంతకాలం మట్టుకు)

ఈలాగున, సంభాషణలను నీవు నడిపించేటప్పుడు ప్రజల ముందు భయపడే వారికి మరియు సరియైన తర్ఫీదు లేని నాయకులకు, పాస్టర్‌లకు చాలా జాగ్రత్తగా స్పందిస్తూ ఉండాలి. వారు కథను తిరిగి చెప్పేటప్పుడు ప్రశ్నలకు సమాధానమిచ్చేటప్పుడు, వారే వారి సొంత గమనికలను చెప్పేటప్పుడు జాగ్రత్తను మరచిపోకూడదు. ప్రజలు ఎంత అజ్ఞానంగా సమాధానములు చెబుతున్నప్పటికీ, కథకుడు లేదా ఉపాధ్యాయుడు చాలా మృదువుగా ప్రవరిస్తూ, చేస్తున్న బిద్దబాటులో నిశ్చయతను చూపించాలి. కోపంగా చేసే బిద్దబాటులు కన్నా చిరునవ్వుతో మృదువుగా చేసే బిద్దబాట్లే అందరి హృదయాల్ని గెలుచుకొంటాయి.

కథకుడు అక్కడనున్న ప్రజావాతావరణాన్ని సొంతంగా సృష్టించుకోవాలని మనస్సునందు పెట్టుకొనుము. కథకుడు విద్యార్థులను ఉత్సాహపరుస్తూ వారి ఊహలను, ఆలోచనలను చెప్పమని మరియు తక్షణమే పరిశోధించమని సరదా పుట్టిస్తూ తరగతిని నడిపించవచ్చు లేదా మొత్తం తరగతిని ఒక పరీక్షా కేంద్రంగా మార్చి, విద్యార్థులు తప్పనిసరిగా ఒప్పు లేదా సరియైన సమాధానమివ్వాలని ఆదేశిస్తూ ఒకరితోనొకరు పాలు పంచుకోవడాన్ని నిరసిస్తూ, ఉద్రిక్తత వాతావరణాన్ని సృష్టించుకోవచ్చు. ఇదంతా కథకుని స్వేచ్ఛా ఎంపిక.

మరలా ఒకసారి నీ కథను జ్ఞాపకం పెట్టుకోవడానికి నీవు కష్టపడి పనిచేసినట్లే నీ ప్రశ్నలను అడిగే నీవు నడిపిస్తున్న ప్రజల గురించి ఆలోచించుము. వారికి బదులిస్తూ ఉండుము. నీ ప్రజ్ఞాపాటవాలు ముఖ్యం కాదు. నీ ప్రజ్ఞను ఉపయోగించేటప్పుడు ప్రజల యెడల నీవు చూపించే ప్రేమయే అన్ని ప్రజ్ఞలకన్నా మిన్నయని ఎల్లప్పుడు జాగ్రత్తగా నీ మనస్సులో పెట్టుకొనుము.

ప్రశ్న -3 : ఏలా నీ ప్రశ్నలను రూపొందించుకోవాలి?

ముఖ్యమైన గమ్యములు, బైబిల్ కథల బోధనా ఫలము, పిదప వాటిని సంభాషించునది ఈ క్రింది విధంగా నున్నవి

- దేవుని గుణశీలతను నేర్చుకొనుట
- మానవజాతి నుండి, మానవుల కొరకు ఆయన ఏమి కోరుకున్నాడో నేర్చుకొనుట
- మన గురించి సత్యాన్ని మనం గ్రహించుట, దానిని ఒప్పుకొనుట

కెన్యానందున్న ఒక ఎస్.టి.ఎస్ సభయందు ఒక సంఘ స్థాపకుడు మాతోపాటు ఒక జ్ఞానయుక్తమైన గమనికను పంచుకొన్నాడు. ఈ వ్యక్తి వేదాంతపు విద్యనందు బహుదిట్ట. అతని పరిచర్యను ఒక సేవకునికి అప్పగించాడు. పిదప నాలుగు సంవత్సరములలో అతని గ్రామీణ పరిచర్యనందు కొంతఫలం వృద్ధిగావింపబడుట ఇతడు చూసాడు.

ఈ సభకు రావడానికి ఒక ఒంటెపై రెండు రోజులు ప్రయాణం చేసాడు. ఒక రోజున ఒక ఎయిర్ బస్‌పై, మరొక రోజు బస్సులో ప్రయాణం చేసాడు. ఆ సభయందు ఇతడు నేర్చుకొనిన దానిని ఎంతో ప్రేమించాడు. శక్తిచేత ఆవహించబడినాడు. అతడిలాగు చెప్పాడు - 'ఇతరులు నాకు నేర్పిన దానిని నేను బోధిస్తున్నాను. కాని ఈ తర్ఫీదు ఇక్కడ ఇప్పుడు పొందేంత వరకు బైబిల్ నుండి విషయాలను ఎలా నేర్చుకోవాలో నాకు తెలియదు.' 'ఇప్పుడు నేను గమనించినది ఏమిటంటే నేనింత వరకు వెళ్ళని ప్రదేశమునకు ప్రజలను నేను తీసుకుపోలేను.'

ఇందువలననే మేము ప్రశ్నలను ఉపయోగిస్తాము. మొదటిగా కథకులు దైవవాక్యము నుండి క్రొత్త విషయాలను వారంతట వారే నేర్చుకొంటారు. పిదప ప్రశ్నలను గుప్పించడం ద్వారా కథకులు వారు నేర్చుకొన్న విలువైన సత్యముల యొద్దకు ఇతరులను నడిపిస్తారు.

కొంతమంది బోధకులు ఎస్.టి.ఎస్ నేర్చుకొనుచు ప్రజలను ఒక సంపద యొద్దకు నడిపించడానికి ఒకే ఒక ముఖ్యమైనప్రశ్నను వేసి ప్రారంభస్తారు. ఇది ఎప్పుడోగాని అన్నివేళలా పనిచేయదు. ఒక పంజరములోనికి ఒక చిలుకను ప్రవేశింపచేయాలంటే పంజరము ముందు వరుసగా అక్కడక్కడా చిన్న చిన్న రొట్టెముక్కలను వేస్తే ఆ పక్షి పంజరంలోనికి నడుస్తూ రావచ్చు. ఆ విధంగానే ఒక ఆత్మీయ సంపద వైపుకు ప్రజలను నీవు ప్రశ్నల ద్వారా నడిపించాలనుకొంటే ఎప్పుడూ ఒక వరుస క్రమంలో చిన్న చిన్న ప్రశ్నలను వేస్తూ ప్రజలను సత్యములోనికి నడిపించాలి.

దయచేసి గమనించండి : రాబోయే మాదిరి కథలైన అబ్రాహాము-శారా, మార్తా-మేరి మరియు ఇంకా అనేకమైన కథలలో నీ కొరకు ఎన్నో ఆత్మీయ గమనికలు, అన్వయింపులు వ్రాయబడియున్నవి. వాటిని తరువాత పేజీలలో చూస్తావు. ఎస్.టి.ఎస్ సభల యందు మేము ఎస్.టి.ఎస్ నుండి ఎన్.ఒ.టి వరకు చదివే అభ్యర్థులకు వారి ప్రశ్నలను వారే వ్రాసుకొనేటట్లు తర్ఫీదునిస్తాము.

ఈ చిన్న పుస్తకమునందు వ్రాత పూర్వకంగా మేము కొన్ని ప్రశ్నా పట్టికలను ఇస్తున్నాము. విద్యావంతులు మరియు సభలకు హాజరై నేర్చుకోలేనివారు మానసికంగా ఎస్.టి.ఎస్ సిద్ధపాటు తర్ఫీదును బాగా నేర్చుకొని, అవలంభించడానికి వారికది తోడ్పడుతుంది.

నీవు ఒక కథకునిలా మార్తా-మేరి కథల ద్వారా యాత్ర చేయుచుండగా, నీవింకను ప్రశ్నల సిద్ధపాటుకు రాకముందే కొన్ని ఆత్మీయ గమనికలను మరియు అన్వయింపులను విద్యార్థులే శోధించి, అందించగలరు. ఇలా తరగతి విద్యార్థులు చాలా త్వరితంగా విలువలను శోధించి, పైకి లేవనెత్తడం చాలా అద్భుతకరము. అసగా వారు కథలో నిమగ్నమవుట, సింహావలోకనము చేసుకొనుట మరియు పరిశోధించు అనుభవాన్ని ఇది చూపిస్తుంది.

ప్రశ్నా పథకాన్ని వృద్ధి చేసుకొనుట ద్వారా ఇతరులను విలువలవైపు నడిపించగలము

నీవు కనుగొనిన విలువలను ఇతరులు కూడా కనుగొనేందుకు తోడ్పాటునిచ్చే ప్రశ్నలను రూపొందించుకొను నిమిత్తము, ఒకసారి కథా ప్రారంభము యొద్దకు వెనక్కు వెళ్ళుము. నీవు కనుగొనిన ఆత్మీయ గమనికలను గూర్చి ఆలోచిస్తూ నీ మనస్సులోనే కథలలో నుండి ప్రయాణము చేయుము. ఏవిధంగా వివేకవంతుడైన సలహాదారుడు కథ యొక్క ప్రతీ భాగమునందు ఎన్నో ప్రశ్నలను వేయుటకు ప్రాధాన్యత ఇచ్చాడో గుర్తు తెచ్చుకొనుము. ఈ విధంగా నీ ఆత్మీయ గమనికలను నీవు కనుగొన్నావు.

అదేవిధంగా నీ విద్యార్థులు కూడా కనుగొనేందుకు వరుస కొలది ప్రశ్నలను నీ విద్యార్థులకు వేయుము. నీ సొంత శోధన నిమిత్తము నీవు వేసుకున్న ప్రశ్నలనే జ్ఞాపకం చేసుకుని నీ విద్యార్థులకు వేయుము. ఇతరులు వేసిన అవే ప్రశ్నలను కూడా వేయుము.

ఉదాహరణకు నీవు ఆదికాండము 12:10-20లోని కథను చెబుతున్నావనుకో నీవు సిద్ధపడేటప్పుడు మొదటి కొన్ని వాక్యములలోనే నీవు ఎన్నో విషయాలను గమనించి ఉంటావు.

ఆదికాండము 12:10-13 : అప్పుడు ఆ దేశములో కరువు వచ్చెను. ఆ దేశములో కరువు భారముగానున్నందున అబ్రాము ఐగుప్తుదేశములో నివసించుటకు అక్కడికి వెళ్ళెను. [11]అతడు ఐగుప్తులో ప్రవేశించుటకు సమీపించినపుడు అతడు తన భార్య అయిన శారాయితో ఇదిగో నీవు చక్కనిదానివని ఎరుగుదును. [12]ఐగుప్తీయులు నిన్ను చూసి, ఈమె అతని భార్య అని చెప్పి నన్ను చంపి నిన్ను బ్రదుకనిచ్చెదరు. [13]నీ వలన నాకు మేలు కలుగునట్లు నిన్ను బట్టి నేను బ్రదుకునట్లును నీవు నా సహోదరివని దయచేసి చెప్పుమనెను.

ఈ కథను నీవు చదువుచుండగా ప్రారంభమందు అబ్రాము దేవుని యందు విశ్వాసముంచడానికి బదులు, భయమును చూపించెననే విషయాన్ని బహుశ నీవు గమనించి ఉండవచ్చు. ఒక కరువు దాపురించిన కారణంగా వాగ్దాన దేశము నుండి అతడు పారిపోతూ అతనిని రక్షించడానికి శారాయిని అబద్ధమాడమని అడిగెను. (ఈ విషయానికి సంబంధించి యాకోబు కథలోనున్న గమనికతో పోల్చి ఒక వైరుధ్యాన్ని కొందరు లేవనెత్తారు. యాకోబు కాలము నందు యాకోబు మరియు అతని కుటుంబము ఐగుప్తునకు వెళ్ళుటకు దేవునిచే నడిపించబడినారు. ఈ రెండు సంఘటనలలో నున్న 'దేవునిచే నడిపించబడుట' అను మాటలు వైరుధ్యమును చూపిస్తున్నవి.)

అప్పుడు నీవు వెనుకకుపోయి, నీ గమనికలపై ఆధారపడి కొన్ని ఆత్మీయ అన్వయింపులను నీవు చేసుకొని

ఉండవచ్చు. మనము ధర్మశాస్త్రము యొద్దకు వెళ్ళుచుండుటను బట్టి, అందు విధేయతా స్థానములో నుండు దానిని బట్టి దేవుడు ప్రజలందరికి వాగ్దానములను చేసెనని నీవు అర్థం చేసుకొంటావు. ఒత్తిడి, వేధన సమయములయందు మనము చెడ్డ నిర్ణయములను, చెడ్డ ఎంపికలను అన్వయింపజేసుకొంటున్నామని కూడా నీవు అర్థం చేసుకొంటావు. ఆ సమయములయందు సహాయం కొరకు దేవుని మీద ఆధారపడకుండా, ప్రార్థించకుండా లోకాన్నే ఆశ్రయిస్తాము. అలాగే మనము పారిపోతున్నప్పుడు కొన్నిసార్లు మనమింకా పాపాన్ని చేస్తాము. కుట్ర చేయుట, అబద్ధమాడుట, మన పాపములో మనలను నమ్మిన వారిని ఇరికించుట ద్వారా పాపాన్ని పెంచుకొంటామని నీవు గ్రహిస్తావు.

ఇప్పుడు నీ గమనింపులను ప్రశ్నలలోనికి మార్చుము

కథలో లంగరు వేయు ప్రశ్నలు : నీవు కనుగొనిన విలువలను నీ విద్యార్థులు కూడా కనుగొనేందుకు గాను నీ ప్రశ్నలను ప్రభలము చేసుకొనుటకు కథలోని ప్రశ్నలకు లంగరు వేయుము.

ఇప్పుడే చెప్పిన ఆత్మీయ గమనికలపై ఆధారపడి గొప్ప పరిశోధనను విప్పుటకు తోడ్పడే కొన్ని ప్రశ్నలు:

1. చదివిన కథలో నుండి చివరిగా కలిసి మాట్లాడుకొన్న దానిలో, ఎక్కడకు వెళ్ళిపొమ్మని దేవుడు అబ్రాముతో చెప్పాడు? అక్కడ అబ్రాము కొరకు ఏమి చేస్తానని దేవుడు చెప్పాడు?
2. వాగ్దాన దేశము నుండి సహాయము కొరకు ఐగుప్తు వెళ్ళిపోవాలని ఒక కరువు అబ్రామును వెన్నంటి ప్రేరేపించెనని మనము చదదివాము. దేశాన్ని వదిలి వెళ్ళిపోవుటకు బదులు, ఆహారము కొదువ వచ్చినప్పుడు అబ్రాము చేయగలిగియుండేదేమైనా అక్కడ ఉన్నదని నీవు ఆలోచించగలవా?
3. ఈ కథలో ఏ విధమైన భావాలు లేక ప్రేరణలు అబ్రామును నియంత్రించియున్నాయని ఈ కథ ద్వారా మనము తెలుసుకొనుచున్నామా?
4. దీనికి ముందు మనం కలిసి మాట్లాడుకొన్న కథలో అబ్రాము భయపడకుండా ధైర్యముగా నుండగలిగేందుకు దేవుడు అతనికి ఏమైనా వాగ్దానములు చేసాడా? అవి ఏమిటి? అబ్రాము అతని విశ్వాసమును ఎక్కడ పెట్టినట్లు నీకు కనిపిస్తుంది?
5. అబ్రాము చేసిన పాపము వలన అతని దగ్గర మనుష్యులెవరైనా గాయపడినారా?

విద్యార్థులు సంభాషణల ద్వారా ఇప్పుడే శోధించిన వారి ఆత్మీయ గమనికలపై ఆధారపడి ఈ బిగువున కొన్ని మాదిరి ప్రశ్నలను పొందుపరిచాము. ఇవి ఆత్మీయ అన్వయింపులనే పరిశోధన ముడిలిప్పి కనబరుస్తాయి. వీటిని చూడుము.

1. దీవించుటకు గాను ఒక ప్రదేశముపై దేవుడు అబ్రామునకు కొన్ని ఆదేశాలను ఇచ్చాడు. మనం కలిసి చూస్తున్న మరింకేమైనా ఇతర కథలలో ఎక్కడ మనము నివసిస్తూ దేవుని దీవెనలు పొందవలెననే దేవుని ఆదేశములు మనకు కనిపించాయా? లేకపోవచ్చు. ఏ రీతిన మనం జీవిస్తూ, పిదప దేవుని దీవెనలు పొందాలని దేవుడు కోరుకొనుచున్నాడనే ఒక సిద్ధాంతమును మనము గ్రహింపగలమా?
2. ఈ రోజున నీవు గాని లేక నీకు తెలిసిన వారెవరైనా చనిపోయే ప్రమాదకర పరిస్థితిని కలిగియున్నారా? అబ్రాముకున్న ఎంపిక అవకాశములలో ఏదైన ఒకటి అతని పరిస్థితిలో సహాయపడియుండేదా?
3. అబ్రాము అతనికి గల ప్రేరణలకు తలవంచాడు. విశ్వాసరాహిత్యము లేక అవిశ్వాసతను చూపించాడు. ఇది ఏ విధంగా ఉంది? ప్రజలకు విశ్వాసము కరువైపోతే దేవునికి బదులు వారెవరి యొద్దకు పరుగెడతారు? భయాందోళనలు కలిగే సమయాన ఈ కథలో ఏ అంశము మనచే జాగ్రత్తగా ఆలోచింపజేస్తుంది?
4. పరిస్థితులు చెడుగానున్నప్పుడు దేవుడు చెప్పిన ప్రదేశమునకు వెళ్ళకుండా అబ్రాము దానిని వదిలివేసెను. ఈ రోజుల్లో మన జీవితములలో ఇలాంటి సంఘటనలు ఏమైనా జరుగుచున్నాయా? దేవుడు వారిని పిలిచి వెళ్ళమన్న స్థలాన్ని ప్రలోభాలకు లేక బాధలకు లోబడి వారు వదిలి వేరే చోటకు పోతున్నారా? ఇది నీకుగాని నీకు తెలిసిన ఇతరులకు గాని సంభవించినదా?
5. గడ్డు పరిస్థితులు మనకు దాపురించిననపుడు అబ్రాము కథలో నుండి మనం చూసేది ఏమైనా మనం చేయవచ్చునిగాని లేదా చేయకూడదని గాని సలహా ఇస్తుందా? అలాంటిది ఏమిటి?
6. ఈ రోజున చెడ్డ పరిస్థితులు మన నిర్ణయాలపై ప్రభావాన్ని చూపించి, మనల్ని దాని దారిలోనికి తీసుకొనిపోతున్నాయా? కష్టకాలము ప్రజల జీవితములోనికి వచ్చినపుడు కొన్నిసార్లు ఎటువంటి ప్రేరణలు ప్రజలను పాలిస్తుంటాయి? నీవు కాని లేదా నీకు తెలిసినవారెవరైనా ప్రేరణల ప్రభావంలో పనికిరాని నిర్ణయాలు

చేసుకొన్నారా? ఆ అనుభవాన్ని నీవు మాతో పంచుకొనగలవా?

7. మనము కలిసివినిన ఏదైనా బైబిల్ కథలో ఈ రోజుల్లో ప్రజలు నమ్మగలిగే వాగ్ధానములను దేవుడెప్పుడైనా చేసాడా?

8. ఏ విధంగా అబ్రాము యొక్క అవిశ్వాసత చాలామందిని పాడుచేసినదో నీకు జ్ఞాపకమున్నదా?

ఆదికాండమునందు వ్రాయబడిన ఆ కథ యొక్క మొదటి భాగము నుండి నీవు అడగగల కొన్ని గమనికలు మరియు అన్వయింపులపై ప్రశ్నలు పైన చెప్పబడినవి.

<u>గమనింపుము</u> : నీవు కనుగొనిన విలువలను విద్యార్థులకు కూడా కనుగొనేందులకు నీవు ప్రశ్నలను సిద్ధము చేసుకొనినను నీ విద్యార్థుల యొక్క ప్రశ్నలకు, గమనింపులకు, సమాధానములకు నీవు సమాధానమిచ్చువాడవై ఉండాలి. నీవు చెప్పుచున్న కథా భాగము నుండి వారికి కొన్ని ప్రశ్నలు లేదా కనుగొనిన విలువలు, ఇతరత్రా ఉండవచ్చు. నీ ప్రశ్నలను అడుగుము, కాని దేవుని చిత్తమై ఉండునట్లు పరిశుద్ధాత్మ స్వతంత్రంగా వారితో నేరుగా మాట్లాడుటకు నీవు అవకాశమీయవలెను.

<u>కథకు పరిచయాన్ని లేదా ముందు మాటను ఎలా రూపొందించాలి</u>

కథలోనున్న ఆత్మీయ విలువలకై నీవు చేసిన వేట పూర్తి అయిన తరువాత నీ కథకు ఒక ముందుమాట లేక పరిచయము అవసరమా?.. లేక లేదా?.. అనేది నీవే నిర్ణయించుకోవాలి. ముందుమాటను మేము సిద్ధం చేసుకునేముందు మా సిద్ధపాటులో ఈ క్షణం వరకు మేము వేచియున్నాము. కథను చదవడం పూర్తి చేసామన్న కారణంతో వేచియుండుట కాదు. ముందుమాటలో ఏయే విషయాలను ప్రస్తావించాలనే కారణం మాత్రమే.

విద్యార్థులు వినబోయే కథ యొక్క పూర్వ చరిత్ర మరియు నిర్మాణములను ముందుమాట తెలియజేయాలి. ఈ విధంగా వినేవారు కథను సరిగ్గా మనస్సులోకి తీసుకొని దైవగ్రంథమందు, దాని సందర్భము మరియు దానికి దారితీసిన పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకొంటారు.

<u>ముందుమాటలోనికి ఏయే విషయాలు పొందించబడతాయి?</u>

1. నీవొక ముందు మాట చెబితే, మహా అయితే అది కేవలము కొన్ని మాటలతోనూ.. లేదా వాక్యములతోనూ ఉండాలి. ముందుమాటలు సహజంగా ఒక దస్తావేజు శైలిలో ఉంటాయి. కాని కథలా కాదు. వినేవారి ఆసక్తిని కాపాడుటకు ముందు మాటలను చిన్నగా.. క్లుప్తంగా కుదించివేయుము. ముందు మాటను పెట్టుటకు మూడు కారణములున్నాయి.

ఎ) కథను నిర్మించి, దానిని ఒక కాలక్రమములో లేదా పరిస్థితిలో సందర్భములో పెట్టుటకు అవసరమైతే ఒక ముందు మాటను చెప్పుము. నీవు ఎంపిక చేసుకొన్న కథను సమగ్రంగా అర్థం చేసుకొనుటకు ప్రధానంగా నీ ముందుమాటను ఖరారు చేసుకొనుము.

బి) కొన్నిసార్లు కథలో కొంత ప్రత్యేక పదజాలముంటుంది. ఇది క్రొత్తగా ఉండవచ్చు లేదా వినేవారికి అయోమయంగా ఉండవచ్చు. నీవు కథను ప్రారంభించే ముందు ముందుమాటలో ఆ పదజాలము గురించి కొంచెం చెప్పాలి. కొన్ని పదములు లేదా పదజాలముగా నుండే 'సునగోగు', 'మనుష్య కుమారుడు' లేదా 'ప్రవక్త సంతానము' అనే వాటిని వివరించాల్సి ఉంటుంది.

సి) ప్రశ్నలు వేసే సమయంలో కథలో విద్యార్థులు పరిశోధించే విలువలు వారికి గల పాత నిబంధన గ్రంథ జ్ఞానములో కొంత భాగము మీద ఆధారపడి పరిశోధించవలసి వస్తుంది.

ఉదాహరణకు నీవు యోహాను సువార్త ఒక అధ్యాయములోని ఒక కథ చెబుతున్నావనుకో.. అందులో యోహాను ఇలా అంటాడు - ఇదిగో! లోక పాపములను మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల. కనుక నీ ముందుమాటలో గొర్రెపిల్ల ప్రస్తావన చేయవచ్చు. ప్రజలు పాపము చేసినపుడు దేవుడు, ఆయన ప్రజలను బలి అర్పణ నిమిత్తము ఒక గొర్రెపిల్లను తీసుకుని రమ్మని బైబిల్ నందు దేవుడు అనేకసార్లు ఆదేశిస్తాడు.

2. నీ విద్యార్థులు కథను బాగా అర్థం చేసుకొనుటకు ఎటువంటి విషయాలు వారికి తెలియాలని నీవు కోరుకొన్ననూ, కథ చెప్పిన, వేయబడిన ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు ముందుమాటలో కొంత చేర్చవలసియున్నది.

3. కొన్నిసార్లు అసలు ముందుమాటే చెప్పనక్కర్లేదని జ్ఞాపకముంచుకొనుము.

4. ఎస్.టి.ఎస్ నందు బైబిల్ నందు కనబడే విషయాల్ని మాత్రమే మేము బోధిస్తాము. మేము బైబిల్‌కు అతీతంగా వేదాంత గ్రంథాలలోనున్న వాటిని, గ్రీకు, హెబ్రీ భాషలలోనున్న నిర్వచనములను చెప్పము. ఎందుకంటే అటువంటి విషయాలు కేవలము ఎంపిక కాబడిన కొద్ది మందికి మాత్రమే లభ్యమగును. కథల ద్వారా ధర్మశాస్త్రాన్ని

విశ్వాసులందరూ పంచుకోవాలని మేము వారిని ప్రోత్సహించి, శక్తిమయం చేయాలని కోరుకుంటాము. కథను విశ్వసించడానికి మరియు ఉపయోగించుటకు ప్రజలను ప్రోత్సాహపరచవలసి ఉంది.

5. ముందుమాటను బైబిల్ ఇచ్చు జ్ఞానముతో నీవు సంగ్రహిస్తావు. నీ ముందుమాటను చెప్పిన తరువాత బాగా చెప్పావని నిర్ధారించుకొని ఇలా చెప్పుము - 'ఇప్పుడు, ఇదీ కథ' లేదా 'ఇది బైబిల్ కథ'

అధ్యాయము -5 : సిద్ధం చేయుటకు మరియు సమర్పించుటకు మన ప్రశ్నలను ప్రయత్నించుదాము

మొదట, ఈ మాదిరి కథను నేర్చుకొనుము

నీవొకసారి వెనుకకు వెళ్ళి ప్రశ్న -1 దానిని సమీక్షించి, దానియందలి విషయజ్ఞానము ద్వారా లూకాలో వ్రాయబడిన ఈ బైబిల్ కథను నేర్చుకోవాలి.

లూకా 10:38-42 : అంతట వారు ప్రయాణమై పోవుచుండగా, ఆయన ఒక గ్రామములో ప్రవేశించెను. మార్త అను ఒక స్త్రీ ఆయనను తన యింట చేర్చుకొనెను. ఆమెకు మరియ అను ఒక సహోదరి ఉండెను. ఈమె యేసు పాదముల యొద్ద కూర్చుండి, ఆయన బోధ వినుచుండెను. మార్త విస్తారమైన పని పెట్టుకొనుటచేత తొందరపడి, ఆయన యొద్దకు వచ్చి - ప్రభువా, నేను ఒంటరిగా పనిచేయుటకు నా సహోదరి నన్ను విడిచిపెట్టినందున, నీకు చింతలేదా? నాకు సహాయము చేయమని ఆమెతో చెప్పమనెను. అందుకు ప్రభువు - మార్తా, మర్తా నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే. మరియ ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను. అది ఆమె యొద్ద నుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను.

సిద్ధము చేయుట : ఆత్మీయ విలువలను కనుగొనుట

విలువల వేట- 1 : ఆత్మీయ గమనికలను వెదకుట

కథను నీవు నేర్చుకొను సమయాన, నీవు కొన్ని విలువైన సంపదలను దర్శించియుండవచ్చు. ఇప్పుడు నీవు వెనుకకు వెళ్ళుచు, కథను చూస్తూ, నెమ్మదిగా ఒక్కొక్క భాగమును ఒక్కొక్కసారి చూస్తూ, వివేకవంతుడైన సలహాదారుని వలె ప్రశ్నలను వేసుకొనుచున్నప్పుడు నీవింకా ఎక్కువ సంపదలను మననం చేసుకోగలవు.

వివేకవంతుడైన సలహాదారుని ప్రతి ప్రశ్నను ప్రయత్నించుము. ప్రజలు చెప్పినది మరియు చేసిన దాని నుండి వారు చేసుకొన్న ఎంపికల నుండి లేదా ఎంపిక చేసుకోగల ఇతర అవకాశముల నుండి ఆత్మీయంగా నేనేమి నేర్చుకొన్నాను. ఆ ఎంపికల నుండి ఏమైనా ఫలితాలు వచ్చాయా? ఎవరు యావత్తు ప్రయోజనాన్ని పొందారు? అతని అనేకమైన ప్రశ్నలనే సాధనములను నీవు ఉపయోగించుము. అతడు అడిగిన ప్రశ్నలకన్నా, ఇంకా కొంచెం ముందుకు పోయి మనము ఈ విషయాన్ని కూడా ప్రశ్న వేసుకోవాలి- 'ఈ పరిస్థితిలో మరియు ప్రజాజీవితంలో దేవుడు కార్యము చేయుదానిని ఎక్కడ మనము చూస్తున్నాము?'

ఈ క్రిందినీయబడిన ప్రశ్నలలాంటివి అన్నీ నీవు ఆత్మీయ గమనికలు చేసుకోవడానికి తోడ్పడతాయి

1. తానే అన్ని పనులు సిద్ధం చేసి, చక్కబెట్టడానికి కష్టంగానున్నట్లు మార్త గమనించినపుడు, ఆమె కొన్ని పనికిరాని నిర్ణయాలు చేసుకొన్నది. ఆమెయే ఆహ్వానించినప్పటికీ, ఆమెకు కలిగిన అలసటకు ఇతరులను మార్త నిందించింది. యేసుకు ఆమె యెడల విచారము లేదని అపనిందవేసింది. యేసుకే పనిచెప్పి యేసుని చిన్నవాడిని చేసింది. యేసుని సహాయమడిగే విషయంలో విఫలమయ్యింది.
2. యేసుని మార్త 'ప్రభువా' అని పిలిచింది. కాని ఆమె ఒక్కతే సమస్త నిర్వహణ చేస్తున్నట్లు ఆమె ప్రవర్తించింది.
3. మార్త చేసిన అగౌరవానికి యేసు వ్యతిరేకంగా బదులివ్వలేదు.
4. ప్రేమతో యేసు మార్తను సరిదిద్దెను.
5. ఆమె చేస్తున్నది ముఖ్యమైనదని మార్త తలంచెను. కాని మరియ ముఖ్యమైన దానిని, అవసరమైన దానిని ఎంచుకొనెనని యేసు చెప్పాడు.
6. మార్తకు ఒక ఎంపిక ఉంది.
7. ఆమె సంస్కృతికి వ్యతిరేకమైనను, మరియ ఆమె యెడల ప్రజలకు కలుగబోయే అపోహలను లెక్కచేయకుండా మరియ యేసుని ఎంచుకొనెను.
8. మరియ ఎంచుకొనిన దానిని యేసు ఎన్నటికి తీసివేయడు.

విలువల వేట - 2 : ఆత్మీయ అన్వయింపులను వెదకుట

ఇప్పుడు మేము పట్టికలో అందించిన ఆత్మీయ గమనింపులు మరియు నీవు వెదికిన కొన్నింటి మీద ఆధారపడి కథలోనికి వెనక్కి వెళ్ళి ఆత్మీయ అన్వయింపుల సంపదల కొరకు అన్వేషించుము.

మొదట నీవు వెదికిన ఒక ఆత్మీయ గమనింపును ఒక దానిని నీవు జ్ఞాపకము చేసుకొని పిదప కొన్ని

ముఖ్యమైన ప్రశ్నలను అడుగుము. అవి ఎలాంటివంటే... ఈ రోజుల్లో అలాంటిది జరుగుతుందా? ఏవిధంగా అటువంటిది జరుగుతుంది? ఇలాంటిది నాకుగాని, నాకు తెలిసిన వారెవరికన్నా జరిగిందా? ఇలాంటిది ఎప్పుడైనా నాకు జరిగితే ఈ కథలో నాకు తోడ్పడగల దేనిని నేను గ్రహించాల్సి ఉంది?

నీవు వెదుకుగొనుటకు నీకు తోడ్పడగల ఆ ప్రశ్నలు లాంటి కొన్ని ఆత్మీయ అన్వయింపులను ఈ దిగువున పేర్కొన్నాము.

1. దేవుని వాక్యాన్ని నుండి నీవు నేర్చుకొనుటకు అవసరమయ్యే అమూల్య సమయాన్ని నీవు పోగొట్టుకొనకుండా ఉండే నిమిత్తము వేరే ఏ పనిని ఎక్కువగా పెట్టుకొనకుము.
2. నీ జీవితంలో ఏదైనా ఒక సమస్య ఉన్నప్పుడు 'దేవా! నీకు చింత లేదా!' అని దేవునిని దూషించే విధంగా మాట్లాడటం ఎంత విచారకరము. సహాయాన్ని అడుగుట మంచిది కాని, దేవుడు ప్రేమించడం లేదని లేక దేవుడు లెక్కజేయడం లేదని అపనింద వేయడం ఆయన హృదయాన్నే ముక్కలు చేస్తుంది.
3. మనము చేయగలిగేదానికన్నా ఎక్కువ ఎంపికలు చేసుకొని, మన భారాన్ని దేవుడు లెక్కజేయడం లేదని వాపోవడం ఎంత బుద్ధిహీనత!
4. మన సమస్యలు ఎలా పరిష్కరింపబడలో దేవునికే మనము నేర్పుదుమా?
5. మనం చేయలేనన్ని బరువు భారములను మనము చేపట్టాలా? (ఈ పనులు దేవుని కొరకే అయినా, అన్నింటిని చేయమని దేవుడు నీకు చెప్పలేదు). మనకు తోడ్పడే విధంగా దేవుడు ఏర్పాటు చేసిన వాటి నుండి, మిగిలిన వాటిని తీసివేయడం చాలా యుక్తమైనది.
6. ఒక విషయం ఎలా జరగాలని మనం తలుస్తామో అది అలా జరగకపోతే, ఎన్నోసార్లు మనం దేవుని ప్రేమనే శంకిస్తాము.
7. మనం దేవునిని అగౌరవంగా చూసినప్పటికినీ, ఆయన మనతో దయగా మాట్లాడతాడు. మన తప్పుల్ని ఆయన వివరించునప్పుడు ఆయన చాలా శాంతముగానూ, సహనంగానూ ఉంటాడు.
8. మార్తాను యేసు పేరుపెట్టి పిలిచి, ఆమెతో ఆయనకున్న వ్యక్తిగత సంబంధాన్ని, స్వచ్ఛమైన శ్రద్ధను ఎలా చూపించాడో అలాగే మన పేర్లు ఆయనకు తెలుసును మరియు మనతో కూడా వ్యక్తిగతంగా మాట్లాడుతాడు.
9. వంటగదిలో వంటలు చేయడం లేదా అతిథికి సపర్యలు చేయడం లేదా ఇంకేమైన పరిచర్యలు చేయడం తప్పేమి కాదు. కాని వాక్యము ద్వారా దేవుడు చెప్పేదానిని వినకుండా చేసే పనులు అవి దేవుని కొరకే అయినప్పటికీ మనము సరియైనదానిని ఎంచుకోనట్లే.
10. మార్తా ప్రవర్తనను గూర్చి యేసు చేసిన చివరి ప్రకటనలో మరియ యుక్తమైన దానిని లేదా అవసరమైన దానిని ఎంచుకొనినదని యేసు చెప్పాడు. స్పష్టముగా ఇక్కడ ఏమి కనిపిస్తున్నదంటే మరియ యేసు మాటలను వినుట మానివేయాలని, అంతరాయం కలిగించాలని, పిదప మార్తను అనుసరిస్తూ ఆమెకు సహాయపడాలని, అదే అవసరమైనదన్నట్టుగా మార్తా ప్రవర్తించినది.

    కొన్నిసార్లు మనం చేస్తున్న పనియే చాలా ముఖ్యమైన పనియని మనం నిర్ణయించుకొంటాము. కాని అది కాకపోవచ్చు. దేనిని దేవుడు మన కొరకు ముఖ్యమైనదని భావిస్తాడో.. అదియే నిజంగా ముఖ్యమైనది.
11. కొన్ని పనులను నిర్వహించుటకు మనము పూనుకొంటాము. కాని ఒక నిమిషము ఆగి మనమేమి చేయవలసియున్నదని దేవుడ్ని ప్రార్థించి మనము తెలుసుకోము. ఎంతో ముఖ్యమైన మరియు అవసరమైన నిర్ణయాలు తీసుకొంటాము. దేవుడు సేవ చేయమని పిలుపునందుకొన్న వారిని కూడా మనము బయటకులాగే ప్రయత్నము చేస్తాము.
12. మరియ చేసేది మంచిపని కాబట్టి అది ఆమె నుండి తీసివేయబడదని యేసు చెప్పెను. ఈ ప్రకటన ప్రకారము మార్తా చేసే పనిని తీసివేయవచ్చునని సూచిస్తుంది.

    చివరి తీర్పునందు మన జీవితములలో మనము చేసిన క్రియలను దేవుడు పరికించునపుడు బహుశ మనం దేవుని కొరకు చేయాలనుకొన్న క్రియలు మనకొక మంచి ఎంపిక కాకపోవచ్చు. ఈ కథలో యేసు ఏమని చెబుతున్నాడంటే మనమాయన నుండి నేర్చుకొనినదే మంచిది.
13. మనము ఆత్మీయ ఎంపికలు చేసుకొనేటప్పుడు ఎన్నోసార్లు మన సంస్కృతికి కుటుంబానికి వ్యతిరేకంగాను మరియు ప్రజలు మనలను గుర్తించిన, భావించిన రీతికి వ్యతిరేకంగాను మనము ఎంపిక చేసుకొనవలసివస్తుంది. ఇలా చేయడం మంచిది.

ఇప్పుడు నీ కొరకు నీవు విలువలను గుర్తించావు. ఈ సమయాన ఒకసారి వెనుకకు వెళ్ళి కథ ప్రారంభం యొద్ద నుండి ప్రశ్నలను రూపొందించుకొనుము. వాటి వలన నీ విద్యార్థులు వారంతట వారు వారి కొరకు విలువలను వెదుకుకొనగలరు. దీని తరువాత మేము చేయు పని ఎలా ఒక కథను, ప్రశ్నలను సమర్పించాలి లేదా బయటకు అడగాలి.. నీవు రూపొందించగల కొన్ని ప్రశ్నలు వీటిలో ఉండవచ్చు.

<u>సజీవులుగా ఉన్న వారికి నీవు కథ చెప్పేటప్పుడు నీవు చేసే దానిని ఇప్పుడు మనము సమీక్ష చేద్దాము</u>

<u>మొదటిదశ సమర్పణ - కథను మూడుసార్లు చెప్పుట</u> : విను వారికి కథను మూడుసార్లు చెప్పినట్లయితే, వారు ఆ కథను బాగా తెలుసుకొని, అడిగిన ప్రశ్నలకు అచ్చమైన సమాధానములిస్తారు.

1. నీవు కథ చెప్పాలి

2. కార్యకర్తలలోనున్న ఒక వానిని కథను తిరిగి చెప్పమనాలి.

3. కథలోనికి నడిపించుట (అనగా ఇందులో నీవే కథను తిరిగి చెబుతావు కాని వినేవారిని ఈ ప్రక్రియలోనికి ఇరికించి నీతో చెప్పించే విధంగా నీవు వారిని రేపుతావు)

<u>మొదటి సారి నీవు కథను చెప్పాలి</u>

నీకు సాధ్యమైనంత అచ్చంగానూ, ఆసక్తికరంగానూ కథను చెప్పుము. చెప్పేటప్పుడు ఎన్నో శారీరకమైన కదలికలు, హావభావాలను ప్రదర్శించి కథను ప్రకాశమానము చేయుము.

<u>రెండవసారి కథను తిరిగి చెప్పమని ఒక కార్యకర్తను అడుగుము</u>

సభ్యులను వారి సభలో గట్టిగా మాట్లాడటానికి ప్రోత్సహించే ప్రధాన ఉద్ధేశ్యంతో సభ్యునిని కథను తిరిగి చెప్పమని అడగడం జరుగుతుంది. ఈ సభయందు ఆ సభ్యుడు జరిగే కార్యక్రమమునందు మొదటిగా వ్యక్తిగతంగా ప్రదర్శించడం జరుగుతుంది. ఈ విధంగా ఒక సభ్యునిని ప్రేమతో పరిగణించినపుడు మరియు గౌరవించినపుడు అతడు చెప్పేది కొనసాగుతుండగా ఆ వ్యక్తి అందరి యెదుట బిగ్గరగా మాట్లాడటమే కాకుండా ప్రశ్నలకు సమాధానములు కూడా చెబుతాడు. అంతేగాక ఆ సభలోనున్న మిగిలిన వారందరూ అతడు పొందిన గౌరవమును గమనిస్తారు. ఆ గమనిక ద్వారా వారు కూడా సావధానముగా ప్రేరేపించబడి బిగ్గరగా మాట్లాడటానికి జంకకుండా క్షేమకరంగా భావిస్తారు.

ఎస్.టి.ఎస్ నందున్న ఈ భాగమును ప్రజలు కథను నేర్చుకొనే స్థలముగా మనము భావించరాదు. అచ్చమైన విధంగా కథను చెప్పగల సామర్థము తరువాత వస్తుంది.

నీ కథ సమర్పణకు సమయము చాలనప్పుడు రెండవసారి కథను ఒక సభ్యుడు చెప్పేదానిని వదిలి మూడవసారి కథను చెప్పుటకు తిన్నంగా వెళ్ళిపొమ్ము.

ఒక సభ్యునిని ముందుకు పిలుచుటకు రెండు విధానములున్నవి.

<u>ఎంపిక 1</u> : చెప్పుము : 'మీలో ప్రతి ఒక్కడు ప్రక్కనున్న వానివైపు తిరుగుము. పిదపఒకడు మరొకనికి ఆ కథను తిరిగి చెప్పవలెను' ఇంతకుముందు చెప్పినట్లుగా సభలో సభ్యులతో బిగ్గరగా మాట్లాడింపచేయుటకే సభ్యులను కథను తిరిగి చెప్పమని ప్రోత్సహిస్తాము. ఇది చాలా విలువైనది. ఎందుకనగా బహిరంగంగా అందరిముందు మాట్లాడుటకు చాలామంది ప్రజలు సంకోచిస్తూ ఉంటారు. ఈ ఎంపిక స్వేచ్ఛా సభ్యులకు ప్రోత్సాహాన్ని చాలా మృధువుగా ఇస్తుంది. సాధారణంగా ప్రజలు వారికి బాగా తెలిసిన లేక నచ్చిన మనిషి ప్రక్కనే కూర్చుంటారు. కనుక ఇంచుమించుగా ప్రతీవాడు చాలా ధైర్యంగా వానివైపు తిరుగుతాడు. మరియు వారిలో ఒకడు మరొకనితో కథను తిరిగి చెబుతాడు.

క్రైస్తవ సమాజములలో కూడా బోధన చాలామట్టుకు ఒక ఉపన్యాస ధోరణిలో జరుగుతుంది. కనుక ప్రజలు వారు నేర్చుకునే విద్యా విధానములను విశాలపరచుకునేందుకు వీలుగా వారికొక విధమైన వాతావరణమును కల్పించాలి. అందుకువారు బయటకు గట్టిగా మాట్లాడి, వారి ఆలోచనలకు స్వరధ్వనిని ఇస్తారు. మొదటిసారిగా నీవొక సభవారికి ఒక కథను చెబుతున్నప్పుడు ప్రజలను వారి ప్రక్కనున్న వారితో మాట్లాడమని, అందులో కథను తిరిగి చెప్పమనడం చాలా శ్రేష్టమైన విధానము.

ఇదిగో చిన్న సూచన.. కథలో ఏదైన ఒక భాగమును మరచిపోయావని నీవు తలంచినపుడు, ఈ మొదటి ఎంపికను వినియోగించుకోవడం ద్వారా నీకు కొంత సమయం కలిగి అచ్చమైన కథను చెప్పడానికి నిన్ను నీవు మరలా ఒకసారి పరిశీలించుకోవచ్చు. ప్రజలు ఒకరితో ఒకరు కథను తిరిగి చెప్పే ప్రక్రియలో నిమగ్నమైయుండగా నీ బైబిల్‌ను తెరచి చూసుకొనవచ్చు. మిగిలిన వారందరూ ఒకరు చెప్తుండగా మరొకరు వినుచుండు స్థితిలో నిన్ను వారు

గమనించరు. నీవు సిగ్గుపడనక్కర్లేదు.

<u>ఎంపిక -2</u> : మొదటి ఎంపిక ముగిసాక ఈ ఎంపికను ప్రయోగించుము. ఒక ఎస్‌టిఎస్ కథను సభ్యులు కలుపుకోలుగా ఇది వరకే చెప్పుకొన్నారు గనుక వారు పాల్గొన్న కార్యక్రమంలో ఎక్కువ ధైర్యాన్ని కలిగియుంటారు.

ఎవరైనా ఒకరు పైకి లేచి మొత్తము సభకంతా కథను తిరిగి చెప్పగలరా అని ప్రకటించుము. ప్రేక్షకులు బిడియమును చూపి నీవు అడిగిన దానికి వెంటనే బదులివ్వకపోయినట్లయితే, ఇలా చెప్పుము - 'నీకు ఎంతవరకు జ్ఞాపకముందో అంతవరకు చెప్పుము'. ఒక చిరునవ్వుతో వారిని ప్రోత్సాహపరుస్తుండుము. వెనక్కి ఒక అడుగువేసి, ఒక వైపు తిరిగి ఎవరైనా ఒక సభ్యునికి సైగ చేసి ఈ అవకాశమును వాడుకొనుమని సంజ్ఞనియ్యుము.

బహుశ కథ పెద్దదిగానుంటే లేదా ఏదైనా కారణంగా ఎవరూ బదులీయకపోతే (మధ్య మధ్య ఆగుతూ, ధైర్యము తెచ్చుకొని ముందుకు రమ్మని అనేకసార్లు పిలిచిన తరువాత కూడా) కథను తిరిగి చెప్పడానికి ఒక సభ్యునికి ధైర్యాన్ని అందించే ఒక మార్గమున్నది. ఇలా చెప్పుము - నాకొక ఆలోచన వచ్చింది. మీలో అనేకమంది కథను తిరిగి చెప్పగలరా? మీలో ఒకడు ప్రారంభిస్తే, పిదప మరొకడు ఆ కథను కొంత కొనసాగిస్తాడు. పిదప మరొకడు దానిని పూర్తి చేయడానికి ఊతం ఇస్తాడు. అనగా మీరు చేయగలిగినంతా మీకు జ్ఞాపకమున్నదానిని చెప్పుటయే.

ఈ విధంగా అనేకమంది సభ్యులు కథను తిరిగి చెప్పు అవకాశము వలన సభ్యునికి ధైర్యం పెరుగుతుంది. 25కు మించిన దేశములలో కథలను చెప్పునపుడు ఎప్పుడూ ఎవరో ఒక సభ్యుడు ముందుకు వచ్చేవాడు. ఎవరూ రాని సందర్భము వచ్చినపుడు 'నింద'ను నేనే నాపై వేసుకుని, ఇలా చెప్తాను. మనము కథతో సులభంగా భావించేందుకు ఈ కథను నేను మరొకసారి చెప్పడం అవసరమని నేను భావిస్తున్నాను. పిదప నేను కథా నడిపింపు చేస్తాను.

నీకొక సభ్యుడు దొరికినపుడు ఆ వ్యక్తిని పొగుడుము. ఆ వ్యక్తి ప్రయత్నిస్తానని లేచినపుడు అతనికి కృతజ్ఞతలు తెలుపుము. పిదప చిరునవ్వుతో అతనితో ఇలా చెప్పుము - నీవు కథను మాత్రమే చెప్పవలసియుంది. అంతేగాని పరిచయాన్ని కాదు. కథలో ఏదైనా నీవు మరచిపోతే బాధపడకుము. నీవు ఈ కథను ఒక్కసారి మాత్రమే విన్నావు. ఆ భాగముతో ప్రారంభించుము... అని చెప్పుతూ కథ యొక్క మొదటి వరుసను నీవే తిరిగి చెప్పుము. సభ్యునికి 10 అడుగుల దూరములో ఒక వైపుగా నిలబడుము. నీవు ఆ సభ్యుని కుడివైపున నిలబడితే అప్పుడతను ఆ సభస్తులను చూడలేడు. నీ అంగీకారం కోసం నీవైపే చూస్తుంటాడు. నీవు బాగా ఎక్కువ ఎడమగా నిలబడితే ఆ సభ్యుడు ఒంటరిగా ఉన్నట్లు, వదిలివేయబడినట్లు భావించవచ్చు. అతని ప్రక్కన కొంచెం దూరంలో నీవు నిలబడినపుడు, అతడు కథను తిరిగి చెప్పుచున్నప్పుడు నీ ముఖ హావభావాలు మరియు నిలబడిన తీరు నీ యెడల ఎంతో ఆసక్తిని, అంగీకారమును తెలుపుచున్నట్లు చూపించుము.

ఆ సభ్యునిపై నీ మనస్సును కేంద్రీకరించుము. ఈ సమయమందు నీవు వేరే ఎవరితోనూ మాట్లాడకుము. ఆ సభ్యుడు నీ యందు నమ్మికయుంచుకొంటాడు. నిజంగానే వినుచు, శ్రద్ధ కలిగియుండి ఆ నమ్మికను సొంతం చేసుకో.

పిదప ఆ కథను అతడు చాలా బాగా చెప్పినప్పుడు అతడు ప్రదర్శించిన దానియెడల నీవెంతో ఆసక్తితో ఉన్నావని నీ మాటల ద్వారా, హావభావాల ద్వారా అతనికి తెలియజేయుము. ఆ సభ్యుడు చెప్పిన పదములను బట్టి, చేసిన భావప్రకటనను బట్టి వాటిని పేర్కొంటూ అతనికి అభినందనలను తెలియజేయుము. నీవు పేర్కొన్న దానిని బట్టి నీవు శ్రద్ధగా విన్నట్లు అతనికి బుజువు అవుతుంది.

చాలా సందర్భాలలో సభ్యుడు కథను తిరిగి చెప్పేటప్పుడు ఎక్కువ కథా భాగాన్ని అతడు జ్ఞాపకముంచుకోలేడు. లేదా చాలా హీనంగా మాత్రమే చెబుతాడు. ఇటువంటిది జరుగునపుడు తప్పులను సరిచేయమని మిగిలిన సభ్యులను అడుగరాదు. సభ లేదా నీవు ఇతరుల ముందు అతని తప్పుల కథను సరిదిద్దితే అప్పుడతడు కలవరపడతాడు.

అంతేగాక ఎన్నో తప్పులతో చెప్పబడిన ఒక కథను సరిదిద్దే ప్రయత్నం వలన అభ్యాసకులు బెంబేలు పడతారు. సభ్యులు ఏమైనా సరియైన సమాధానములు చెప్పినట్లయితే వాటిని ఉటంకిస్తూ, కథను తిరిగి చెప్పని సభ్యులందరిని ప్రోత్సహించడం ఎప్పుడూ శ్రేయస్కరం. అలాంటి వాటి గురించి ఇలా చెప్పవచ్చు. 'నీ ధైర్యాన్ని నేను మెచ్చుకుంటున్నాను.' 'ఆ మనిషి ఒక కుష్టురోగియని చెప్పిన కథా భాగమును నీవు చాలా బాగా చెప్పావు.' 'నీవు పేర్కొన్న వాక్యములను అభినయం ద్వారా తెలియపరచిన విధానమును నేను ప్రశంసిస్తున్నాను.' లేదా ఇంకా ఏదైనా ప్రత్యేకమైన ప్రోత్సాహకరమైన వ్యాఖ్యానమును చేయుము.

నీ సభ్యుడొకడు అదనపు సమాచారమును జోడించినపుడు లేక కథకు అలంకారములను కలిపి ఆకర్షణీయంగా చేసినపుడు, ఆజోడింపు గూర్చి చెప్పవలెను. ఆ జోడింపులను సభ్యులు గమనిస్తారు. వాటిని నీవు ఏ

విధంగా సంబోధిస్తావోసని వేచియుంటారు. ఈ అలంకారములను పట్టించుకోకూడదని నీవు భావించినట్లయితే, అవి అంగీకరించబడలేదని నీవు వారికి చెప్పనక్కర్లేదు. అలా వాటిని తప్పించినందుకు నీవు వ్యధ చెందుతావు.

<u>తప్పించుట వలన ఫలితాలు</u> : ద్వైప వాక్యమునకు ప్రజలు జోడించేదానిని ఎస్‌టిఎస్ అనుమతిస్తుంది (కాని మేము చేయము). దీని వలన ప్యూరిటన్ శాఖ వారు నిరాశపడుతుంటారు. అంతేగాక ఇతరులు వారు కథను చెప్పునపుడు వారికిష్టమైన వాటిని కథకు జోడించవచ్చునని భావిస్తారు.

వాస్తవానికి ఈ జోడింపులను నెమ్మదిగా నీవు చెప్పవచ్చు. స్నేహపూరితమైన ఒక చిరునవ్వు నవ్వి ఉత్సాహంగా ఇలా చెప్పుము. 'నీవెంతో ఆతురుతగా ఉన్నావు. కథలో లేని ఇతర సమాచారమును నీవు వినుచున్నావు. ఒక్క బైబిల్ నందే ఉన్న కథలో నుండి మాత్రమే చెప్పాలంటే ఇది నిజంగా ఒక సవాలు వంటిది.

అత్యంత ముఖ్యముగా కథను తిరిగి చెప్పేవాడు ఎంత బాగా చెప్పినసూ లేదా ఎంతహీనంగా చెప్పినను ఏమీ పరవాలేదు. ఏదో ఒక మంచి విషయాన్ని పట్టుకొని సభ్యునిని ప్రశంసించవలెను.

ఇప్పుడు ఒక సభ్యుడు కథను తిరిగి చెప్పుచుండే స్థానములో ప్రజలు కథలను బాగా నేర్చుకొంటారని ఎస్‌టిఎస్ తెలుపదు. ఇచ్చట ప్రజలు కథను బాగా నేర్చుకొని ఇతరులకు భేషుగ్గా అక్షరాలా చెప్పగల అవకాశములుండవు. ఒక కథను నేర్పించడానికి సభ్యులందరిచే ఒకరి తరువాత మరొకరు తిరిగి చెప్పించే విధానమును మేము సిఫార్సు చేయము. హాజరైన సభ్యులందరు కథను కేవలము ఒక్కసారే వినినందువలన, తిరిగి చెప్పే మొదటి సభ్యుడు పొరపాట్లను సాధారణంగా చేస్తాడు. ఎక్కువ మంది సభ్యులు కథను చెప్పినప్పుడు ఎన్నో ఎక్కువ పొరపాట్లు వస్తాయి. ఆ పొరపాట్లనే ప్రజలు బాగా జ్ఞాపకం పెట్టుకుంటారు.

ఒకరి తరువాత మరొకరు కథను తిరిగి చెప్పడము, పిదప అందరిముందు ఎవరెవరు చేసిన పొరపాట్లను సరిదిద్దడం అనే విధానములో కొంత నష్టమున్నది. ఈ విధానము వలన ప్రజలలో నీవు నిర్మించవలసిన ఆత్మ స్థైర్యమనే లక్ష్యమును నీవు నష్టపోతావు. ఈ విధంగా దీనిని ధృవీకరించుకొనుము. కేవలము ఎక్కువ ధైర్యము కలవారు మాత్రమే ప్రయత్నిస్తారు. మిగిలిన వారందరూ వెనుకకు జారుకుంటారు. బహిరంగంగా అవమానపడవలసి వస్తుందనే భయంతో వారు బిగ్గరగా సమాధానములు చెప్పరు.

కథకుడు కథను అచ్చంగా తప్పుల్లేకుండా తిరిగి చెప్పగల సమర్థుడైనప్పటికీ, కథకుడే బైబిల్ కథలను ఇతరులకు మరలా మరలా తిరిగి బోధించే విధానమును మేము సిఫార్సు చేయము. అలా పని జరుగవచ్చు. కాని ఒక కథను నేర్చుకోవడానికి ఇది ఒక ఉత్తేజకరమైన పద్ధతి కాదు. తిరిగి తిరిగి చెప్పడం ద్వారా నేర్చుకునే యాంత్రికమైన పద్ధతి ఏమీ ఉత్సాహంగా ఉండదు. ఎంతో విసుగు కలిగిస్తుంది.

మా ఎస్‌టిఎస్ విధానమందు కథను ప్రజలకు పూర్తిగా బోధించడం మా ఉద్ధేశ్యం కాదు. కాని ఈ అంశమునకు సంబంధించి ప్రజలు సంపూర్తిగా కథను అర్థం చేసుకుని, దానిని ఇతరులతో సంభాషించగలందులకు ప్రజలే కథను నేర్చుకోవాలని మా కోరిక. ఆ కథ నుండి వారు కనుగొన్న దానిని వారి వ్యక్తిగత జీవితములకు అనుసయింపజేసుకోవాలి.

ఎస్‌టిఎస్ విధాన సమర్పణనున్న పద్ధతులనన్నింటిని పాటించిన పిదప, కథ పూర్తిగా చర్చింపబడిన తరువాత, కొంత ప్రశాంత సమయాన్ని తీసుకుని అసలు కథ సూక్ష్మంగా అర్థం చేసుకోబడిందా?.. లేదా?.. అనే విషయాన్ని ధృవీకరించుకోవాలి. దీనిని 'సృజనాత్మక వక్కాణించుట లేదా నొక్కిచెప్పుట' అని పిలుస్తాము. ఈ అధ్యయములో దీనికి సంబంధించి ఎక్కువ వివరములు తరువాత పేజీలలో ఇవ్వబడినాయి.

కథను సమర్పించే విధానములోని తదుపరి రెండు పద్ధతులలో ఒక కథను నేర్పించే ప్రక్రియలో ఎదురయ్యే పెద్ద సవాళ్ళను ఎస్‌టిఎస్ విధానం సహజంగానే పరిష్కరిస్తుంది. తదుపరి వచ్చే కథను తిరిగి చెప్పే నడిపింపును గూర్చిన విషయాలు ప్రజల మనస్సులపై చెరుగని ముద్రను వేస్తాయి. అంతకుమించి కథకు సంబంధించిన గమనికల ప్రశ్నలను కథకులు అడిగేటప్పుడు వారు పరీక్షించాలనుకున్న కథలోని ప్రతీభాగమును గురించి చెబుతూ వారి ప్రశ్నలను సంధిస్తారు. ఈ విధంగా ఒక్కొక్క భాగమును ఒక వరుస క్రమంలో కథను ప్రేక్షకులు వింటారు. దీనివలన కథ యొక్క సారాంశము మరలా వక్కాణించబడుతుంది.

చాలాసార్లు ప్రపంచంలో ఎక్కడైనా ఒక క్రొత్త స్థానములో ఒక సభను నిర్వహించేటప్పుడు అక్కడనున్న స్థానిక నాయకులు మనల్ని ప్రక్కకు తీసుకొనిపోతారు. రహస్యంగా వారు మనతో ఇలా చెబుతారు. 'ఇక్కడ ఉన్న ఈ ప్రజలు ప్రశ్నలకు సమాధానములను చెప్పలేరు గనుక మిమ్ములను నిరాశపరచడం మాకిష్టం లేదు.' ఇలాంటిది జరిగినపుడు

ఆ నాయకులకు మనము వందనములు చెప్పి ఇలా బదులివ్వాలి. -'వందనములు, అసలు ఏమి జరుగుతుందో మాకు చూడాలని ఉంది.'

ప్రతీ విషయమునందు, ప్రతీ స్థలమునందు (స్థానిక నాయకులు ఆశ్చర్యపోయే విధంగా) ప్రజలు సారాంశపూరితమైన సంభాషణలలో పాల్గొని, ప్రశ్నలకు సమాధానములను చెబుతూ ముగిస్తారు. ఎస్‌టిఎస్ విధానమునకు కేంద్ర బిందువైన ప్రోత్సాహపరుచుట మరియు నెమ్మదిగాను, శాంతిగాను వాతావరణమును భద్రత పరుచుట వలన సమాధానము చెప్పుటకు అంగీకరించేవారి స్పందన వృద్ధి పొందుతుంది.

కొంతమంది ప్రశ్నలకు సమాధానములను బిగ్గరగా చెప్పుటకు కావాల్సిన ధైర్యాన్ని పుంజుకొనుటకు ఎక్కువ సమయాన్ని తీసుకొంటారు. దీనికి కారణాలు ఏమనగా క్రైస్తవ బోధనా సమావేశముల యందు ఎవరూ కూడా గట్టిగా మాట్లాడకూడదనే అనుభవాన్ని కలిగియుండుట లేదా కొందరు బహిరంగంగా పదిమంది ముందు ఒక పొరపాటు కలుగవచ్చునేమో అనే భయం. కొంతమంది అయితే వారికి విలువైన ఆత్మీయ ఆలోచనలు ఏమీ లేవని, అందువలన సహకరించలేమని లేక అందివ్వలేమని తలంచుకొంటారు. వాస్తవానికి అనేక విధాలుగానున్న గణితానుభావాలు చాలామంది ప్రజలచే లోతుగా ఆలోచనను చేయించకుండా, అడ్డం రావడం, క్రొత్తభావాలను పరిశీలించి సంభాషణ లేకుండా అడ్డం రావడం మనం చూస్తున్నాము. అటువంటి పరిస్థితులు నాశనం కావాలని ప్రేమతో మనము ఎదురు చూస్తున్నాము.

<u>పరిస్థితులు నాశనం కావడానికి సంబంధించిన ఉదాహరణలు</u>

70 సంవత్సరాల వయస్సు ఉన్న ఒక విద్యావేత్త ఒకసారి ఎస్‌టిఎస్‌కు వచ్చి ఒక రోజంతా సభలో గడిపి ఆ రోజు చివరిలో ఇలా చెప్పాడు - 40 సంత్సరాల క్రితం ఇది నాకు అవసరము. చైనీయులమైన మేము చర్చించము. దేనిని సమ్మవలెను, ఏమి చేయవలెననే విషయాలు మాకు బోధించబడతాయి. ఇది చాలా గొప్పది. మొట్టమొదటిసారిగా మా కొరకు మేము పరిశోధన చేసుకొన్నాము.

ఒక సభయందు నేపాల్‌నందున్న నిరక్షరాస్యులైన గ్రామీణులు ప్రశ్నలకు సమాధానములను బిగ్గరగా చెప్పుటకు ఒక నిమిషమును తీసుకునేవారు. వారిచ్చే సమాధానములు ఒప్పుగా అంగీకరించబడిన తరువాత వారు వేడిమిని (ఆవేశమును) పొందనారంభించారు. చివరికి సభనందున్న ప్రతీవాడు ఉత్సాహపూరితమైన సంభాషణలలో పాలుపంచుకున్నాడు. అచ్చటనున్న నిరక్షరాసులలో ఒకడు ఈ విధంగా అన్నాడు - 'చదువులేని వారితో దేవుడు మాట్లాడతాడని నాకు తెలియదు.'

థాయ్‌లాండ్‌నందున్న ఒక గ్రామంలో ఒక సభను నిర్వహించిన అనంతరము ఒక థాయ్ బోధకుడు ఈ విధంగా నివేదిక ఇచ్చాడు. 'మొదటిలో ఆడవారు అసలేమి సమాధానములను చెప్పలేదు. వారు మాట్లాడటానికి అనుమతి ఉందని తెలుసుకోవడానికి వారికి చాలా రోజులు పట్టాయి. పిదప, ప్రతీదాని గురించి వారు సమాధానములను సరిగ్గా చెప్పడాన్ని మేము ఆపు చేయలేకపోయాము.

మూడవసారి - కథ ద్వారా నడిపింపు

మొదటిసారి నీవు కథను చెప్పావు. పిదప ఒక కార్యకర్త కథను తిరిగి చెప్పాడు. ఇప్పుడు నీవు కథను మూడవసారి చెప్పడానికి నీతోపాటు ప్రతీ ఒక్కడు కథలోనికి నడవాలని అడుగుము. పలుసార్లు సంకోచములను వ్యక్తం చేస్తూ కథను చెప్పడం ఒక ప్రత్యేకశైలి. కథకుడవైన నీవు కథలోని విషయములను జ్ఞాపకం చేసుకున్నట్లు నటిస్తూ... వినేవారిని తోడ్పడమని, మాటలు అందించమని అడగాలి. దీని ద్వారా వినిన వారియొక్క జ్ఞాపకశక్తిని నీవు పరీక్షించడం చేయవు. కథకుడవైన నీవు సభ్యుల నుండి దేనినో ఎదురుచూస్తున్నట్లుగా కనిపిస్తావు. ఇంకా కొన్ని మాటలను, వాక్యాలను ఎవరైనా చెబితే బాగుంటుందని నీవు ఆశిస్తున్నట్లుగా కనబడాలి. ఎందుకంటే ఇది మరింకొకసారి కథను తిరిగి చెప్పుట అని జ్ఞాపకముంచుకొనుము.

కథనంతా నీవే చెబుతున్నట్లుగా ప్రారంభించుము. ప్రతీ పదజాలము, వాక్యము వద్ద ఆగిపోయి, వేచియుండుము. (లేదా కొత్త ఆలోచన కొరకు కావచ్చు.) పిదప ప్రారంభించి, తరువాత వెంటనే సందేహించుము. మిగిలిన లేదా కొనసాగింపునకు తోడ్పడమని సభ్యులను స్వాగతించుము.

ఉదాహరణకు ఇలా చెప్పవచ్చు. -'యేసు మరియు ఆయన శిష్యులు ఒకానొక పట్టణమునకు వెళ్ళి మరియు అక్కడ (ఊ..... ఊ.....)..... అని పిలువబడే ఒక స్త్రీని కలుసుకొని..... (ఊ.... ఊ....). పిదప నీవు సంకోచించుము మరియు నీకెవరైనా సహాయము చేయాలనే సైగను చేయుము. అలా ఆశిస్తూ ఎవరైనా కదిలే వరకు ఆగిపొమ్ము.

సభ్యులు 'మార్తా' అని పేరు చెప్పినప్పుడు బాగుంది లేదా మంచిది అని చెప్పి కొంచెం కొనసాగించుము.

సాధారణంగా పేరులను మరియు బరువు వివరాలను ప్రజలు కష్టపడి గుర్తు చేసుకుంటారు. ముందుకు నడిపించడానికి సులభంగా నీవెప్పుడూ ప్రజలను ఒక పేరును లేదా వివరమును జ్ఞాపకం చేయమని అడుగకుము.

ఎప్పుడు ఒక పేరును జ్ఞాపకం చేయమని అడగాలంటే అందుకు వివేచన అవసరము. మార్తా, మరియ మరియు యేసు అనే చిన్న కథలో వారి పేర్లు పలుసార్లు వినిపిస్తాయి కనుక వినేవారు వాటిని సులభంగా జ్ఞాపకం చేసుకుంటారు. వివేచన ఉపయోగించి, సులభమైన ప్రశ్నలను అడిగితే వినేవారు ధైర్యాన్ని తెచ్చుకుంటారు. పిదప నీ ప్రశ్నలకు సమాధానమివ్వడానికి మంచి చొరవ చూపిస్తారు.

అడుగుము - 'కనుక, వారిని ఏమి చేయమని మార్తా ఆహ్వానించింది?. అందుకు వారు - 'ఆమె ఇంటికి రమ్మని మార్తా యేసుని ఆహ్వానించింది' అని చెప్పగా 'భళా' అని చెప్పుము.

కొన్నిసార్లు కథకుడు కథలో ఆగి, వినేవారిని కథలోని తదుపరి భాగాన్ని చెప్పమని అడుగునపుడు ఇలా చెప్పవచ్చు. 'ఇచ్చట మార్తాకు కథలో ఒక బంధువు ఉందని చెప్పబడింది. ఆమె ఎవరు? ఆమెను గురించి మనమేమి చెప్పుకొన్నాము?.. అందుకువారు - 'మార్తా సహోదరి మరియ, మరియ యేసుని పాదముల వద్ద కూర్చుని ఆయన ఉపదేశములను వినుచుండెనని చెప్పగా', 'సరిగ్గా చెప్పితిరి' అని ప్రశంసించుము.

అడుగుము - 'మార్తాకు ఒక సమస్యయున్నది లేదా ఆమె ఒక సమస్యతో బాధపడుతూ ఉంది. అది ఏమిటి?

కథలోనికి విద్యార్థులను నడిపించే ప్రక్రియలో వారి నుండి సహాయాన్ని ఎక్కువ చేసుకునేందుకు కథలోని మిగిలిన భాగము నీకు జ్ఞాపకం రావడం లేదన్నట్టుగా నటనగా సందేహించుము. 'ఖాళీలను పూరింపుము' లేదా 'తరువాత జరిగిందేమిటనే' మాటల చాతుర్యమును ప్రదర్శించి గుంపును ఉత్సాహపరుస్తూ, వారు నీకు జ్ఞాపకములు చేస్తూ ఉండనీయుము.

ఇచ్చట లేదా ఎక్కడైనా నీవు సంకోచించేటప్పుడు విద్యార్థులు నీకు వేగంగా పూరించకుండా మౌనంగా ఉంటే ఆ పూరింపును లేదా తరువాత మాటను నీవే కొద్దిగా జ్ఞాపకం తెచ్చుకున్నట్లు చెప్పడం నెమ్మదిగా ప్రారంభించుము. ఇందుమూలంగా వారికి జ్ఞాపకములు వచ్చి నీవు ఊ... ఊ... అంటూ ప్రారంభించిన దానిని అందుకొని వారే పూరించెదరు. లేదా వాక్యాన్ని, మాటలను ముగించెదరు.

నీ ప్రశ్నలలోని కీలకమైన పదములను జోప్పించి, కథ యొక్క తరువాత భాగమును ప్రజలకు జ్ఞాపకం కలిగిస్తూ ఉండుము. నీ ప్రశ్నలలో అటువంటి కీలకమైన పదములు ఉండుట చాలా ప్రధానము. ఆ పదములు ద్వారా వారికి సూత్రము తెలిపి, వేరే భాగములోనికి దుమికేయకుండా సంబంధిత ప్రశ్నలకు జవాబులను సిద్ధపరచుకోగలరు.

<u>కీలకపదములు లేకుండా</u> : ఉదాహరణకు కథను నీవు సమీక్షించేటప్పుడు 'మరియను మార్తా ఏమని అడిగినదని' నీవు అడుగుము. ఒక సభ్యుడు సరిగ్గా సమాధానం చెప్పవచ్చు. 'మరియను వచ్చి నాకు సహాయపడమని చెప్పమని మార్తా అడిగినది'. ఆ విధంగా నిజంగా అతడు సరియైన సమాధానమును చెప్పాడు. కాని మార్తా అడగకమునుపు 'మరియను నాకు సహాయపడమని చెప్పమనేదానికి ముందు ప్రభువా! ఈ పనులన్నింటిని మరియ నాకు వదిలివేసి, హాయిగా కూర్చునియుండుట వలన నీకు నా యెడల చింత లేదా! అని అడిగినది'. ఈ విధంగా నీ సమీక్షా ప్రశ్నయందు నీవు సర్వసామాన్యంగా ఉంటే, వినేవారిని కథలో నుండి వెనక్కు తీసుకుని వెళ్ళకుండా బాగా ముందుకు వెళ్ళే అవకాశమిచ్చినవాడవవుతావు.

<u>కీలకపదములతో</u> : విద్యార్థులు నీకు కావాల్సిన సమాధానమివ్వాలంటే వారి తోడ్పాటుకు ఆ కథ యొక్క సంగ్రహ భావాన్ని జ్ఞప్తికి తెచ్చే రకపు ప్రశ్నలను నీవు అడగాలి. ఒక ఉదాహరణ : 'మార్తా యేసుని ఏమని అడిగింది?అడిగెను అనే పదమును నీవు ఉపయోగించునపుడు మార్తా యేసుని అడిగిన విషయాన్ని నీవు మృదువుగా వారికి జ్ఞాపకం చేస్తున్నావు.

విద్యార్థులు ఎక్కువ సమాధానములివ్వగలిగేందుకు, అందుమూలముగా వారింకను చొరవతో మాట్లాడేందుకు వారికి ఉత్సాహమీయవలెను. అంటే ఒక వ్యక్తి యొక్క సమాధానమును పూర్తిగా ఒప్పు (కరెక్ట్) కాకపోయినసూ (సగం తప్పు + సగం ఒప్పు), వారు సమాధానముల కొరకు ఆలోచన చేసి, అదే ధ్యానములో ఉండేటట్టు చూడాలి.

ఉదాహరణకు ఈ ప్రశ్నను ప్రయత్నించండి. 'ఇచ్చట ఏమని మార్తా యేసుని పిలిచింది? ఏ బిరుదును ఆమె ప్రయోగించింది?, 'ఏలినవాడా' లేదా 'ప్రభువా' అని బదులిచ్చారనుకోండి. 'ప్రభువా' అని చెప్పినవారు ఒప్పు.

'ఏలినవాడా' అని చెప్పారనుకోండి. 'సరియే!' మార్తా యేసుని ప్రభువా అని పిలిచింది అని నీవు చెబుతావు. అసగా 'ఏలినవాడా' అనే సమాధానము పూర్తిగా సరికాదు. కాని ఆ వ్యక్తి యొక్క ఊహ సరియైన విధానమే. నీ సమాధానము వారిని ఉత్సాహపరిచేదిగా ఉండాలి. కాని అదే సమయాన కథను, కథలోని ముఖ్యమైన మాటలను స్పష్టంగా, అచ్చంగా ఉంచేందుకు మృధువుగా సూటియైన సమాధానమును చెప్పాలి.

విద్యార్థులను నీవు కథలోనికి నడిపించేటప్పుడు మొదటి నుండి చివరిదాకా ఇటువంటి ప్రశ్నలను నీవు అడుగవచ్చు-'ఇంటికి రమ్మని యేసుని ఏవరు ఆహ్వానించారు? కథలో మరియ ఏమి చేస్తున్నది? మార్తా ఏమి చేస్తున్నది? అక్కడ ఒక సమస్య తలెత్తింది. ఆ సమస్యనువర్ణింపుము. మార్తా యేసుతో మాట్లాడేటప్పుడు ఆయనను ఏమని పిలిచింది? పిదప యేసుని ఏమని అడిగింది? ఏ విధంగా మార్తా సమస్య పరిష్కారం కావాలని కోరుకుంది? మార్తా ఏమి చేస్తుందని యేసు ఆమెతో చెప్పాడు. ఆ విధంగా యేసు మరియను వెళ్ళి మార్తాకు సహకరించుమని చెప్పాడా?.. నిజమా?.. నీ భావం తప్పు కనుక మరియ గురించి మరియు ఆమె ఎంపిక గురించి యేసు ఏమని చెప్పాడు?

ఏదో ఒకటి చెప్పడం స్పష్టంగా తప్పు అని మేము సూచిస్తున్నామని నీవు గమనించుము. నీవు అమాయకుని వలె చెప్పి, తప్పు సమాధానము ఇచ్చావనుకో, మిగిలిన సభ్యులు నీ అవగాహనను సరిదిద్ది, కథను నీకు అచ్చంగా చూపిస్తూ సరిదిద్దుతారు. ఏదైనా చిన్న తప్పు చెప్పడం ద్వారా విద్యార్థులను గందరగోళం చేయడం ద్వారా వారు వాస్తవం కొరకు ఆలోచిస్తూనే ఉంటారు. ఇది ఒక ప్రజ్ఞ మరియు ఒక శైలి. కాని దీనిని చాలా అరుదుగా, ఏదో ఒక్కసారి మాత్రమే మేధోమథనం గూర్చి చేయాలి.

మూడవసారి కథను చెప్పేటప్పుడు వినేవారి మనస్సులో కథను తాళం వేసి బిగించాలి. అంతేగాక సులభమైన ప్రశ్నలు (కథా సంగ్రహముపై చేసిన సమీక్ష నుండి) విద్యార్థులకు మంచి సంతోషమైన ఊపును, ముందంజను ఇస్తుంది. అందువలన వారు గట్టిగా బయటకు వారి భావాల్ని చెబుతారు. ఎప్పుడైతే వినేవారు ఈ సులభమైన ప్రశ్నలకు సమాధానమిస్తారో మరియు వాటిని నిర్ధారించుకుంటారో, వారు ఆత్మవిశ్వాసాన్ని పొందుతారు. ఈ ఆత్మవిశ్వాసము లేక ఆత్మధైర్యం మిగిలిన రెండు ఎస్‌టిఎస్ భాగములకు అవసరమైయున్నది. అవి కొంత సవాలును విసురుతాయి. సంభాషణ యావత్తు యందు విద్యార్థులు కథలలోని విలువల కొరకై అన్వేషించవలసియున్నది. బాహాటంగా గట్టిగా వారి మనోభావములను చెప్పవలసియున్నది.

<u>నీవు సిద్ధమా? కథ సమర్పణ యందు మన ప్రజ్ఞలను ప్రయత్నిద్దాము.</u>

<u>రెండవ దశ సమర్పణ : ఆత్మీయ గమనికలపై సమాలోచనలు</u>

<u>ఆత్మీయ సమాలోచనలు</u> : మనము ఆత్మీయ గమనికలను మరియు ఆత్మీయ అన్వయింపులను కనుగొనేటప్పుడు మనమెంతో విలువను చూస్తాము. ఈ క్రిందనీయబడిన ప్రశ్నలు మరియ-మార్తా కథలో మనము ప్రపంచమంతటా వెలుగుచూసిన విలువల మాదిరిగా వీటియందు కూడా మనమెంతో విలువను చూడగలుగుతాము.

నీవు కథ చెప్పేటప్పుడు నీవు కనుగొనిన లేక వెదికి చూసిన సత్యాలన్నింటిని లేదా అందులో కొంత భాగాన్ని విద్యార్థులకు చెప్పవచ్చు. దేవుని వాక్యంలోనున్న ఘనమైన మరియు లోతైన సత్యాలను నీకు పరిశుద్ధాత్మ శక్తి బయలు పరుస్తుందనే విషయంలో అనుమానం అక్కర్లేదు. అయితే ప్రతీ గమనికను కథా పరివాహానికి సరిగ్గానుండేటట్లు నీవు గతం నుండి లేదా అనాదికాలం నుండి ప్రస్తుతం వరకు ఒక దినవృత్తాంతరము మాదిరిగా వరుస క్రమంలో చెప్పాలి.

ఒక పట్టికగా చేర్చబడిన ప్రతీ గమనిక ఇటాలిక్స్‌లో అనగా పేర్కొనవలసిన వ్రాత క్రమంలో వ్రాసిన వాటిని కథకుడు విద్యార్థులకు చెప్పవచ్చు. ఇలా పేర్కొనబడి వ్రాసినవి విద్యార్థులు అన్వేషించుటకు మరియు గట్టిగా చెప్పుటకు మంచి సమాధానములుగా, సత్యాలుగా నిలబడి సాక్ష్యమిస్తాయి.

1. ఈ కథయందు మరియ ప్రవర్తనను యేసు అభినందిస్తున్నట్లు, మార్తా ప్రవర్తనను యేసు విమర్శిస్తున్నట్లు కనిపిస్తుంది. నేను చెప్పేది నిజమా? (సమాధానము కొరకు వేచియుండుము) ఇక్కడ నేను కొంత కంగారుపడ్డాను. అతిథికి ఆతిథ్యమిచ్చుట మంచి విషయమా? (సమాధానము కొరకు వేచియుండుము) హోటల్ నుండి కాకుండా ఇంటిలోనే అతిథులకు వంట చేసి పెట్టడం మంచిపనా?.. కాదా?.. (సమాధానము కొరకు వేచియుండుము) ఈ కథలో మనకు కనబడేవిధంగా మనం చూస్తే బైబిల్‌ను పదేపదే చదవడం మంచి పనిలా ఉన్నది. అయితే మిత్రమా! నీ కొరకు ఎవరు భోజనం సిద్ధం చేస్తారు? (సమాధానము కొరకు వేచియుండుము)
2. అయితే మిత్రులారా! అతిథులు ఇంటికి ఆహ్వానించబడినపుడు మీ భార్యలకు వంట చేయు పనిని అప్పగించి, బైబిల్ వాక్యాన్ని వినకుండా చేసి, పిదప ఈ బైబిల్ కథను ఉటంకించి, మీ భార్యలు చేసే పని తక్కువ విలువ కలిగినదని

వారిని ఎత్తిపొడుస్తావా? (సమాధానము కొరకు వేచియుండుము) అలా అయితే ఎందుకు మార్తాతో కాకుండా మరియతో సంతోషాన్ని యేసు ప్రదర్శించాడు? యేసు ఎల్లప్పుడు సత్యమునే మాట్లాడునని మనకు తెలుసు. అయితే ఆయన చెప్పేదానిలో సత్యమెలాగు కనిపిస్తుంది. బహుశ ఈ కథను మనము మరియొక కోణంలో చూడాలి.

3. ఏ విధంగా యేసుని మార్తా ఆమె ఇంటికి రమ్మని ఆహ్వానించినదో.. దానిని జ్ఞాపకం చేసుకొనుము. యేసు ఒక ప్రతిష్ట కలిగిన వ్యక్తి అని మార్తాకు ముందే తెలుసుననే విషయం కథలో ఎక్కడైనా ఉందా? అనే అనుమానం నాకు కలుగుతుంది. (సమాధానము కొరకు వేచియుండుము) మార్తా యేసుని ఆమె ఇంటికి ఆహ్వానించినదని, యేసుని ప్రభువా అని పిలచినదని, మార్తా రోడ్డు మీద యేసును కలిసినపుడు యేసు శిష్యులు ఆయనతో ఉండగా ఆమె యేసును ఘనపరిచినదని, అందుకు శిష్యులు మరొక సాక్ష్యాన్ని నేర్చుకొన్నారని, లేదా యేసుని బోధను మరియ వినుచున్నదని విద్యార్థులు చెప్పవచ్చు. ఇవన్నీయు విలువైన భావములే.
4. మార్తా సహోదరి అయిన మరియ యేసుని పాదముల యొద్ద కూర్చుని ఆయన బోధను వినుచున్నదని ఈ కథలో మనము చూస్తున్నాము. 'ఆయన పాదముల యొద్ద కూర్చుండియుండుటను నీవు ఏ విధంగా అర్థం చేసుకోగలవు? (సమాధానము కొరకు వేచియుండుము) ఒక విద్యార్థి మరియు ఉపాధ్యాయుని సంబంధంలో కాళ్ళ యొద్ద కూర్చునియున్న విద్యార్థినిని చూపిస్తుంది. అంతేగాక ఇది ఒక సమర్పణను, గుర్తింపును చూపిస్తుంది.
5. మార్తా యేసునిని ఏమని పిలిచింది? (సమాధానము కొరకు వేచియుండుము) 'ప్రభువు' అనే మాటకు అర్థమేమిటి? (సమాధానము కొరకు వేచియుండుము) యేసు ఒక ప్రత్యేకమైన వ్యక్తియని ఆయన ఔన్నత్యం కొరకు ఆమె కనిపెట్టుకునియుండవలెనని ఆమెకు తెలుసు. ఆయనను 'ప్రభువు' అని మార్తా పిలిచింది. కాని వంటగదిలోనే కూర్చుని ఆయన బోధన వినలేదు. ఇప్పుడు మార్తా ప్రవర్తన గురించి నీవు ఏమని ఆలోచిస్తున్నావు? (సమాధానము కొరకు వేచియుండుము) ఆమె మాటలు మరియు ఆమె చేష్టలు సరిపోతున్నాయా లేక విభేధిస్తున్నాయా? కథలోని ఈ భాగం గూర్చి నీవేమి ఊహిస్తున్నావు?
6. మార్తా ఎక్కువ పనితో భారాన్ని కలిగి, ఆమె ఒంటరిగానే పడ్డిస్తున్నది. అంటే ఎంత ఎక్కువ వంటకాన్ని , ఎంత ఎక్కువ విందును మార్తా సిద్ధపరుస్తున్నదో ఈ కథ నుండి నీవు చెప్పగలవా? (సమాధానము కొరకు వేచియుండుము) యేసును ఇంటికి ఆహ్వానించడానికి మార్తాకు ఎవరు సలహా లేదా ఆలోచన కలిగించారు? (సమాధానము కొరకు వేచియుండుము)

    నాకొక ప్రశ్న ఉంది. బోధించడానికి ఒక ప్రత్యేక విషయం లేదా వర్తమానం ఉందని మార్తా ఆలోచించినది అనుకో, ఆమె ఎంతో సమయాన్ని తీసుకుని భారీయెత్తు విందును సిద్ధపరచడాన్ని ఆమె ఎంచుకొన్నదంటే.. ఇది ఆశ్చర్యంగా లేదా? ఆమె చేసుకున్న నిర్ణయం గూర్చి నీవేమి ఆలోచిస్తున్నావు? (సమాధానము కొరకు వేచి ఉండుము) మార్తాకు పనిభారమెక్కువగా పడినదని, అయినప్పటికీ ఆమె ఎక్కువ సమయాన్ని తీసుకుని వంటలు చేయడానికి నిర్ణయించుకున్నదని యేసునికి మరియ యెడల ఫిర్యాదు చేయడాన్ని మనం చూస్తున్నాము. ఈ ఫిర్యాదు సమంజసమా? (సమాధానము కొరకు వేచియుండుము)
7. ఇక్కడ మరొక ప్రశ్న ఉంది. అసలు ఏ విషయాన్ని అచ్చంగా మార్తా యేసుని అడిగింది? (సమాధానము కొరకు వేచి ఉండుము) ఎవరిని ఏమి చేయమని అడిగింది? నీవు గ్రహించావా? అని నేను ఆశ్చర్యపోతున్నాను. యేసుని యందు గల విశ్వాసతను బట్టి మార్తా మాటలు ఏమైనా ఉన్నాయా? (సమాధానము కొరకు వేచియుండుము)
8. మార్తాకు కలిగిన సమస్యకు పరిష్కారంగా దేనిని నీవు ఆలోచిస్తున్నావు? 'మరియకు నాకు సహాయము చేయమని నీవు చెప్పు' అని యేసుని మార్తా అడిగింది. (సమాధానము కొరకు వేచియుండుము) ఇప్పుడు మార్తా యేసుని ఎలా ప్రవర్తించమని అడుగుతుంది? ఆమె ప్రవర్తనయేసుని ప్రభువు అని ఒప్పుకుంటున్నట్లుగా ఉందా?' నేను ఒప్పుకుంటాను. (సమాధానము కొరకు వేచియుండుము) ఆమె యేసుని ఆదేశించగా ఆయన కూలి పనివానివలె చెవి యొగ్గాలన్నట్లు ప్రవర్తించినదా? లేక ఆమె ఇతరుల పట్ల ఏమి అనుమానాలను లేక అభిప్రాయాలను కలిగియున్నదో చెప్పాలని ప్రయత్నించినదా? ఏ విధంగా..? (సమాధానము కొరకు వేచియుండుము)
9. మార్తా చెప్పిన మాటలను నీవు గ్రహించిన తరువాత, యేసు ఆమెకు ఏమని తిరిగి సమాధానమిచ్చాడో నీవు తెలుసుకున్నప్పుడు, ఎందుకు యేసు మార్తాను గద్దించినాడో, అదే సమయాన మరియను పొగిడాడో అందుకుగల కారణమును నీవు అర్థం చేసుకున్నావా?

10. ఎక్కువ పనిభారం కలిగినందుకు ఏ ఇద్దరిని మార్తా నిందించినది? (సమాధానము కొరకు వేచియుండుము) ఆమె మరియను మరియు యేసుని నిందించినదా? మార్తా ఏ విధంగా వారిని నిందించినదని నీవు ఆలోచిస్తున్నావు? (సమాధానము కొరకు వేచియుండుము) 'యేసూ మరియ పనిభారాన్ని అంతా నాకే వదిలేసినందుకు నీవు విచారించుట లేదా? అని మార్తా అడిగింది. మరియ పనిభారాన్నంతా మార్తాకే వదిలివేసిందన్న విషయాన్ని నీవు ఇక్కడ గమనించుము. కాని యేసును ఎవరు ఆహ్వానించారనే విషయాన్ని జ్ఞాపకం చేసుకో. (సమాధానము కొరకు వేచియుండుము) ఎక్కువ వంటకాలను చేయాలని ఎవరు ఎంచుకున్నారు?(సమాధానము కొరకు వేచియుండుము)

ఈ కథ యందు మార్తాకు గందరగోళం కలిగించిన పరిస్థితికి ఎవరు బాధ్యులని వారు పేరు సూచింపబడలేదు. (సమాధానము కొరకు వేచియుండుము) ఆమెకు కలిగిన గందరగోళం పరిస్థితికి మార్తాయే బాధ్యురాలని ఆమె తలంచలేదు. ఇది నిజం.

11. యేసుని నుండి ఏమీ నేర్చుకొనకుండా ఇతరత్రా కార్యక్రమములు చేయడానికి మార్తాయే నిర్ణయించుకున్నదని గమనించుము. కాని మార్తా , ఆమె సమస్యకు చేసుకున్న పరిష్కారం (లేక ఆమె సృష్టించుకున్న) ఎవరికైనా హాని కలిగించినదా? (సమాధానము కొరకు వేచియుండుము) మరియ నిజంగా యేసు సన్నిధి నుండి వంట గదికి వెళ్ళవలసిన అవసరం వచ్చింది. ఇప్పుడు మార్తా పరిష్కారం గురించి నీవు ఏమని ఆలోచిస్తున్నావు? (సమాధానము కొరకు వేచియుండుము)
12. యేసుని యెడల మార్తా ఎటువంటి గౌరవాన్ని ప్రదర్శించినది? (సమాధానము కొరకు వేచియుండుము) మార్తా యేసుతో మాట్లాడిన విధానము అగౌరవాన్ని సూచిస్తుంది. ఆమె యెడల చింతలేదని మొదట యేసు యెడల ఆక్షేపణను చేసింది. పిదప యేసు పనివానివలె ఆమె చెప్పిన విధంగా చేయాలని ఆదేశించింది.
13. యేసు మార్తాకు ఇచ్చిన సమాధానములో ఎటువంటి భావాన్ని ప్రదర్శించాడు? బహుశ అక్కడ ప్రజలు ఉంటే వారి యందు మార్తా చేసిన ఆక్షేపణలకు, ఆదేశములకు యేసు ఏవిధంగా సమాధానమిచ్చియుండేవాడు? (సమాధానము కొరకు వేచియుండుము) నేను ఈ విషయాన్ని కూడా అర్థం చేసుకున్నాను. యేసుని చిన్నబుచ్చే మార్తా మాటలకు ఆయన కోపపడేవారు లేదా సిగ్గుపడి వారి ఇంటిని వదిలివెళ్ళిపోయేవాడు. కాని ఆ విధంగా యేసు సమాధానమీయలేదు. మార్తాతో యేసు ఏ విధంగా మాట్లాడినాడని వర్ణింపుము? (సమాధానము కొరకు వేచియుండుము) మరియ మేలైన, శ్రేష్ఠమైన దానిని ఎంచుకున్నదని యేసు మృధువుగా మార్తాతో చెప్పాడు.
14. ఇంకా మరేదైనా విధంగా మార్తా యేసుని యెడల అగౌరవాన్ని చూపించినదని నీవు ఆలోచిస్తున్నావా? (సమాధానము కొరకు వేచియుండుము) యేసు గౌరవనీయమైన ఉపాధ్యాయుడు. మార్తా యేసుని విమర్శించడమే కాకుండా ఆయన అనుచరులు అక్కడ ఉండగా ఆమె యేసుని చిన్నబుచ్చింది. ఆ విధంగా చేయుట ద్వారా మార్తా అసలు యేసుని యెడల ఏ గౌరవాన్ని చూపించలేదు. మార్తాకు యేసు చెప్పిన సమాధానములో యేసు నర్మగర్భాన్ని లేదా అణుకువను చూపించాడా? నీ సమాధానాన్ని తెలియపరచుము. (సమాధానము కొరకు వేచియుండుము)
15. యేసు మార్తా పేరును ఒకసారి కాక రెండుసార్లు పలికాడు. ఈ విధంగా మార్తా తనకు తెలుసునని లేదా తెలియదని యేసు సంబోధించడం ద్వారా తెలపడాన్ని మనం ఏవిధంగా అర్థం చేసుకోగలము? (సమాధానము కొరకు వేచియుండుము) యేసు మార్తాతో మాట్లాడినప్పుడు యేసు స్వచ్ఛమైన ఆసక్తిని ఆమె యెడల చూపించాడు.
16. మార్తా పడుతున్న వ్యధ ఆమెకు కొత్తగా ఉందా? లేక ఆమెకు ఇదంతా పాత అలవాటుగా ఉందా? ఈ కథ నుంచి నీవు ఏ విధంగా అర్థం చేసుకుంటున్నావు? (సమాధానము కొరకు వేచియుండుము) మార్తా ఎక్కువ పనులు పెట్టుకుంటున్నదని, అవన్నీ సంబంధ పూర్వకమైనవని, అది ఆమె అలవాటని యేసు ఆమెకు చెప్పాడు.
17. మార్తా వంటగదిలోనే కూర్చుని, వంటకాలను చేయడం లేదా? యేసు పాదముల యొద్ద కూర్చుని బోధను వినడమనే రెండు అంశాలలో ఒక దానిని ఎంచుకునే అవకాశం మార్తాకు ఈ కథలో ఉన్నట్లుగా నీవేమైనా తలంపులు కలిగియున్నావా? (సమాధానము కొరకు వేచియుండుము) నేను అంగీకరిస్తున్నాను. యేసు పలికిన మాటల ప్రకారం మార్తాకు ఎంపిక చేసుకునే అవకాశమున్నది. 'మరియ ఉత్తమమైన దానినే ఎంచుకొన్నదనే' మాటలలో మార్తా దేనిని ఎంచుకొన్నదనే విషయం మనకు ధృవీకరణ అవుతుంది. (సమాధానము కొరకు వేచి ఉండుము) వంటగదిలో హడావిడిగా ఉండుటను మార్తా ఎంచుకొనినది.
18. 'మార్తా.. మార్తా..' అని యేసు పిలిచెను. 'ఎన్నో పనులు పెట్టుకుని నీవంతట నీవే బాధపడుతున్నావు. మరియ సరియైన, మేలైన దానినే ఎంచుకొనెనని యేసు చెప్పాడు. మరియ ఎంచుకొనిన విషయాన్ని పోల్చుకుని మార్తా

అధిక వంటకం చేయాలనుకున్న ఆమె ఎంపిక గూర్చి యేసు ఏమని చెబుతున్నాడు? (సమాధానము కొరకు వేచి ఉండుము) అవసరమైన దానిని మరియ ఎంచుకొనినది.

19. మార్తా ఎంచుకొనినది అనవసరమైనదని ఆమె ఆలోచిస్తున్నట్లుగా ఇది కనబడుతుందా? (సమాధానము కొరకు వేచియుండుము) మార్తా చేయునది అనవసరమన్నట్లుగా యేసు భావించాడా? (సమాధానము కొరకు వేచి ఉండుము) తినుట అవసరమా? అనవసరమా? (సమాధానము కొరకు వేచియుండుము) ఇది నాకు అర్థమయ్యేట్లుగా దయచేసి సహాయము చేయుము. ఈ కథలో ఏది అవసరమని మరియు ఏది అవసరము కాదని యేసు చెబుతున్నాడు.

20. ఆతిథ్యమిచ్చుదానిని తప్పకుండా పాటించే సంస్కృతిగల జనాంగములో మరియను గూర్చి ఏమని ఊహించవచ్చు? (సమాధానము కొరకు వేచియుండుము) ఈ కథయందు ఎంత కష్టమైన నిర్ణయాన్ని మరియ తీసుకున్నది? దేనికి విరుద్ధంగా మరియ ఒక ఎంపిక చేసుకోవాల్సి వచ్చింది? (సమాధానము కొరకు వేచియుండుము) అవును ఆమె కుటుంబ సభ్యుల భావాలకు మరియు ఆమె సంస్కృతికి వ్యతిరేకంగా మరియ ఎంపిక చేసుకోవాల్సి వచ్చింది.

21. మార్తా కొంత గందరగోళంలో పడి ఆమె పనిని పూర్తి చేసుకోలేకపోతున్నా.. ఆమె పనిని పూర్తి చేసినట్లుగా మనం చూస్తున్నాము. ఒక్క క్షణం ఆలోచించుము. ఈమె పనిభారాన్ని మోయలేకపోయినప్పుడు, మార్తా చేయగలిగినదని మరింకేమైనా ఉన్నదా? (సమాధానము కొరకు వేచియుండుము) మార్తాకు ఇతర అవకాశములు ఈయబడినవి. సాధ్యమైన అన్ని ఇతర అవకాశములను ఆలోచించే విధంగా ప్రజలను ప్రోత్సాహపరచుము.

22. మార్తాకు సాధ్యమైన ఏ ఇతర అవకాశములున్నవి? (సమాధానము కొరకు వేచియుండుము) సహాయము నిమిత్తము మార్తా ఎవరిని ఆశ్రయించగలదు? (సమాధానము కొరకు వేచియుండుము) ఈ కథను మేము విన్నప్పుడు చాలాసార్లు మార్తా చేసుకోగల ఒక సలహాను ప్రజలు ఇస్తుంటారు. యేసు వద్దకు మార్తా వెళ్ళి, ప్రభువా! నీ కొరకు అధిక వంటకములను చేయాలనుకుంటున్నాను. కాని అది నాకు కష్టమైనదిగా భావిస్తున్నాను. నేనేమి చేయాలి? అని అడిగియుండాల్సిందని ప్రజలు చెబుతుంటారు?

23. మార్తా చాలా సిగ్గుపడి యేసు వద్దకు పోయి సహాయాన్ని అడగలేదా? (సమాధానము కొరకు వేచియుండుము) మార్తా వైఖరిని నీవెలా వర్ణిస్తావు? (సమాధానము కొరకు వేచియుండుము) యేసుని యొక్క వైఖరిని మార్తా వైఖరితో ఈ కథలో పోల్చుము.

24. మార్తా ఎంపికను మరియ ఎంపికతో పోల్చుము. ఆ రెండు ఒకేవిధమా? లేక తేడాయున్నదా? ఏ స్త్రీ యేసుకు ఇచ్చుచున్నది? ఏస్త్రీ యేసుని నుండి తీసుకునుచున్నది? దేనికి యేసు ఎక్కువ విలువ ఇచ్చాడు? దీని వలన మనకేమి అర్థమవుతుంది?

మార్తా యేసుని కొరకు చేయగా, మరియ యేసుని నుండి పొందుతున్నది. మార్తా చేసే పని ముఖ్యమైనది కాదని యేసు చెప్పాడు. క్రియలు మరియు కృపను గూర్చి దీని ద్వారా తెలుసుకోగలము.

<u>నీవు అడిగిన ప్రశ్నలు.. నీ బోధనా ప్రశ్నను ఏవిధంగా తెలియపరుస్తున్నాయి</u>

నీవు కనుగొనిన అద్భుతమైన గమనికలు ప్రజలు కూడా కనుగొనేందుకు నీవేమి ప్రశ్నలను నిర్ణయించుకుంటావో దానికి ముందు ఉపాధ్యాయులు ప్రశ్నలు అడిగే కొన్ని విధానములను మనము చర్చించవలెను.

కథకులు అడిగే ప్రశ్నల ద్వారా ప్రజలకు మంచి అవగాహన ఏర్పడుతుంది. కథకుల యొక్క స్వరము, భావ ప్రకటన శరీర విధానము, ప్రశ్నల యొక్క దశలు కొందరిని కలినమైన ఉపాధ్యాయుడుగానూ, ఉదారమైన తాత్వికవేత్తగానూ లేదా మనతో పాటే వృద్ధి పొందేవానిగానూ చూపిస్తాయి.

ఎస్‌టిఎస్ నందు కలినమైన ఉపాధ్యాయుని విధానమునకు విలువ లేదు. ఎందుకంటే అటువంటి వ్యక్తిని గూర్చి విద్యార్థులు ఇలా ఊహిస్తారు. 'ప్రశ్నకు సరియైన సమాధానము ఒకటి ఉంటుంది. నేను దానిని సరిగ్గా చెప్పలేకపోయినట్లయితే నేను అందరి ముందు సిగ్గుపడాల్సి వస్తుంది'. ఈ విధంగా ఊహించి, వెనుకకు తగ్గడంతో సమాధానములను చెప్పుటకు చొరవ చూపించరు. కాని ఎస్‌టిఎస్ విధానములయందు ప్రజలకు దేవుడిచ్చిన శక్తిని ప్రోత్సహపరుస్తాము. అప్పుడు వారు దేవుని వాక్యము నుండి లోతైన ఆత్మీయ జ్ఞానమును పొందుతారు. కనుక కలినమైన ఉపాధ్యాయుని వలె మేము ప్రవర్తించము.

ఉదారమైన తత్వవేత్త దయగా ఉండి నవ్వుతుంటాడు. ప్రశ్నలను వేసే మాటలు ద్వారా సరియైన సమాధానము ముందుగానే తెలిసినట్లనిపిస్తుంది. ఇటువంటి కథకుడ్ని గూర్చి విద్యార్థులు ఇలా ఊహిస్తారు.

'జ్ఞానమనే పర్వత శిఖరముపై నేను నిలబడియున్నాను. మీరు కూడా నేను కలిగియున్న జ్ఞానమును సంపాదించి, నేను నిలబడియున్న స్థానమునకు పైకి ఎక్కి వచ్చి మీరు పొందిన దానిని మంచిగా చూపిస్తారా?'

సంభాషణ యందు విద్యార్థులు పాల్గొంటారు. నీవు గమనించినట్లయితే వీరు చాలా త్వరితంగా ఆలోచిస్తూ, మంచి సమాధానములను ఇచ్చుటను నీవు గ్రహిస్తావు. ఎంపిక చేయబడిన కొందరు విద్యార్థులు ఇటువంటి బోధనా విధానమును ప్రేమిస్తారు. మిగిలిన ఎంతో మంది ప్రజల కన్నా ఎక్కువ జ్ఞానాన్ని పొందిన ఈ గుంపులో ఒకనిగా నీవు పాల్గొనుట సరదాగా ఉంటుంది.

ఈ గుంపులోనున్న మిగిలినవారు సంభాషణలో పాల్గొనలేకపోవుట విచారకరము. వారిప్పుడు మంచి జ్ఞానమును కలిగినట్లు ఊహించుకోరు. వారి మీద వారికే నమ్మకముండదు. పైకి ఎక్కగలమనే విశ్వాసము వారికి ఉండదు. మనలా పైకి ఎక్కే కథకులు విద్యార్థులలో మంచి ఆత్మస్థైర్యాన్ని నింపుతారు. అందరూ కలసి పర్వతము పైకి ఎక్కుతూ మంచి జ్ఞానమును కనుగొంటారు.

ఉపాధ్యాయుడులా కాకుండా సాటి మనిషిలా బోధిస్తున్న కథకుడు, వినేవారందరూ పైకి ఎక్కుటలో చాలా మంచి సవాలు చేయగల పాత్రను పోషిస్తాడు. ప్రతి ఒక్కనికి ఇటువంటి పాత్ర మంచి బహుమానాన్ని కలిగించే పాత్ర. ఇది సహజమైన విధంగా ప్రతి ఒక్కరిని పాల్గొనమని ఆహ్వానిస్తుంది. విద్యార్థులకు, కథకులకు ఒకే విధంగా ఎవని మనస్సులలోనూ గర్వాన్ని నింపదు.

ఒక సభయందు భోజన విరామ సమయాన సాటి మనిషిగా పైకి ఎక్కే కథకుల విలువను ఒక వ్యక్తి (ఆమె) పరీక్షించాడు. ఆమె ఇలా చెప్పింది - నేను నిజంగా నీవు చెప్పిన మరియ మార్తా కథను ప్రశంసిస్తున్నాను. ఇది నన్ను చాలా ఆలోచింపచేసింది. ఈ కథ గూర్చి దేనిని నేను ఎక్కువగా ఇష్టపడుతున్నానో నీకు తెలుసా? ఏమిటి అని నేను సవ్వుతూ సమాధానమిచ్చాను.

'నీ మట్టుకు నీకే ఈ సమాధానములు తెలియని సమయంలో నీ కొరకు వాటిని మాతో వెదికింపచేసావు'. ఆహా! అని నేను విచారించాను. 'ఇది మంచిది. ఎస్‌టిఎస్ నందు మా బోధనలో ఒక విధానాన్ని నేను పెట్టుకున్నాను. నిజానికి ప్రపంచమంతా ఈ కథను అనేకసార్లు నేను చెప్పాను. కనుక నేను ప్రశ్నలు వేసేటప్పుడు నాకు వాటి సమాధానములన్నీ బాగా తెలుసు. కాని నేను మీకందరికీ మంచి అవకాశములు ఇవ్వాలని నేను వెనుకకు తగ్గాను'.

అప్పుడామె 'నాకది తెలుసు. ఎక్కడెక్కడైతే నీకు సమాధానములు తెలియలేదో అక్కడ వాటిని మాతో వెదికించావనే విషయం గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. నీకు అన్ని విషయాలు తెలియవని నాతో గ్రహింపచేయుటకు నీవు భయపడలేదు. దానిని నేను మెచ్చుకుంటున్నాను'.

'హమ్మయ్య! నేను నా పనిని చేసానని గ్రహించాను. మేమందరమూ కలసి వెదికిన విషయాలు నాకు ముందే తెలుసునన్న భావాన్ని నేను చూపించనక్కరలేదు. ఆమె మరియు ఇతర విద్యార్థులు చాలా హృదయపూర్వకంగా పాల్గొన్నారు. ఒక అనుమతిని, వెదికి స్వేచ్ఛగా ఆలోచించే వాతావరణాన్ని వారు అనుభవించారు. అనగా మేమందరమూ కలసి పర్వతాన్ని ఎక్కాము.

నాకు బాగా తెలిసిన కథలు నేను చెప్పేటప్పుడు నేనింకను గమనించని కొన్ని ఆత్మీయ గమనికలను, అన్వయింపులను క్రొత్తగా కనుగొనడానికి విద్యార్థులు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. కాని ప్రశ్నలు అడగడం ద్వారా వచ్చే ఆ విలువలు ఒక సూటి ఫలితాన్ని ఇవ్వడం చాలా అరుదుగా జరుగుతుంది. మనస్సు పెట్టి పాల్గొన్న సంభాషణలలో ఆ విలువలు కనబడతాయి. ఎవరైతే పరిశుద్ధాత్మకు చెవియొగ్గి ఉంటారో వారికి మంచి జ్ఞానమును పరిశుద్ధాత్మ కలిగిస్తుంది. వారు అర్థం చేసుకున్న దానిని అందరూ కలసి పంచుకునే అవకాశాన్ని, విధానాన్ని ఎస్‌టిఎస్ కలిగిస్తుంది.

<u>ఏ విధంగా నీవు పైకి ఎక్కు సహవాసివి అవుతావు</u>

ప్రశ్నలలో బొప్పించిన మాటలు పాల్గొన్న వారిని ప్రోత్సహిస్తాయి లేదా నిరుత్సాహపరుస్తాయి. ఉదాహరణకు ఒక కథకుడు ఇలా అడిగాడు. ఎన్ని ఒంటెలను అబ్రాహాము తీసుకుని వచ్చాడు? దీనికి సూటి సమాధానం ఉంటుందని సభ్యులు ఊహిస్తారు. 'నేను సరియైన సమాధానమిస్తే మంచిదని' విద్యార్థులు అనుకుంటారు. ఇటువంటి ప్రశ్న, ఒక పాఠశాల వాతావరణాన్ని కలిగించి సంభాషణకు తెరతీయదు.

దీనికి బదులు నీకు తెలుసుకోవాలని ఉన్నట్లు నీ స్వరాన్ని ఉపయోగించి, ఇలా అడుగుము. 'కనుక అసలు ఎన్ని ఒంటెలు అబ్రాహాముకు ఉన్నట్లు? నీవు నిలబడిన విధానము, నీ ముఖ భావం, స్వరము నీ మట్టుకు నీవు జ్ఞాపకము చేసికొనుచున్నట్లు చూపించాలి'. అప్పుడు సభ్యులు నీకు సహాయపడడానికి చొరవ చూపిస్తారు. 'ఒకడు బహుశ 12 అని

సమాధానము చెప్పాడనుకో..' 'అసలు అవి పన్నెండో.. లేదా ఇంకా కొన్ని ఎక్కువ ఉండవచ్చో.. మనము చుద్దామా?..' అని చెప్పాలి. అపుడు 'మరొకడు 14 అని చెప్పాడనుకో' 'ఆ, అవును.. నేను అంగీకరిస్తున్నాను. అవి 14 ఉంటాయని నేను అనుకుంటున్నాను. వందనములు. మంచి సమాధానము' అని చెప్పము.

నాకెవరైనా సహాయం చేయాలన్నట్లుగా నీవు నటన చేస్తే, సభ్యులు ఎంతో చొరవ చూపించి బదులిస్తారు. కథ నడిపింపులోనికి నీవు వారిని తీసుకుని వెళ్ళేటప్పుడు లేక గమనికలు, అస్పయింపులు చేసేటప్పుడు, సభ్యులు నీకు సహాయం చేయాలని ఆశపడతారు. సభలో పాల్గొనడం వారికి ఏ ఇబ్బంది లేకుండా చేసి, హాయిని కలిగిస్తుంది. ఖచ్చితమైన ఒప్పు సమాధానములను చెప్పలేకపోయినా, వారి ఆలోచనలను స్వేచ్ఛగా బయటపెడతారు.

నీవు చేసే ప్రశ్నావళి విధానము ద్వారా సభ్యులకు అనువైన వాతావరణాన్ని నీవు సృష్టిస్తావు. పాస్టర్లు, ఉపాధ్యాయులు ప్రసంగాలు చేసేటప్పుడు సాధారణంగా విద్యార్థులు వారికి విద్య బోధించే ఉపాధ్యాయులపై పూర్తిగా ఆధారపడతారు. అలా వారి ఉపాధ్యాయులు వారికి అన్ని సమాధానములు తెలిసినట్లుగా గర్వాన్ని కలిగియుంటారు. ప్రపంచములోనున్న అనేకమంది జ్ఞానాన్ని నేర్చుకోవడానికి గుంపు సంభాషణలు ఒక మంచి మార్గమనే అనుభవం తెలియని వారు, పాఠశాలనందుండే కఠినమైన ఉపాధ్యాయుడు ఎల్లప్పుడు ఒప్పు సమాధానములే కావాలని అంటాడు. ఆ విధంగా నుండకుండా కథకుడు క్రొత్త సభ్యులను క్లిష్టమైన ప్రశ్నలకు సమాధానములను తక్కువగా అడుగుతూ పాల్గొనేవారిని ప్రోత్సహించాలి.

సమాధానములు సభ్యులకు తెలిసిపోవుచున్ననూ కథకుడు ఆనందంతో, ఆశ్చర్యంతో సమాధానమిస్తూనే ఉండాలి. ఇలాంటి విషయాలు నీవు చెప్పవచ్చు. 'ఓహో అదంటే నీకిష్టం' 'నీకక్కడ ఏదో ఆలోచన ఉంది' లేక 'అది నిజంగా ఎంతో ఒప్పుగా కనబడుతుంది'.

కొన్నిసార్లు ఒప్పు అయిన ఆలోచనలతో కాకుండా లేక కథకు తగినట్లులేని ఆలోచనలతో ప్రజలు సమాలోచనలు చేస్తుంటారు. పైకి ఎక్కే ఒక సహవాసివిగా కథకుడవైన నీవు తిరిగి వ్యాఖ్యానం చేస్తూ.. సంబంధిత విషయాన్ని వివరణ కావాలని అడుగుచు వారిని సరిదిద్దాలి.

ఉదాహరణకు ఒక వ్యక్తి ఒక వ్యాఖ్యానం చేసి, అది నిజమేనని తలంచవచ్చు. కాని అది కథలోని విషయం కాదని నీకు బాగా తెలుసు. అప్పుడిలా చెప్పు – 'అది కథలో ఎక్కడునున్నదో కొంచెం చెప్పి నాకు సహాయము చేయుము'. ఆ వ్యక్తి చెప్పినది కథకు సంబంధించినది కాదని నీకు బాగా తెలిసినప్పటికీ, నీ మృధువైన సమాధానము ఆ వ్యక్తిని పదిమందిలో సిగ్గుపడకుండా చేస్తుంది. అప్పుడా వ్యక్తి అదే స్వేచ్ఛతో ఇంకా ఇంకా వెదికి తెలుసుకోవాలనే ఉత్సాహాన్ని కలిగి కొనసాగుతుంటాడు.

ఎవరైనా ఒక వ్యక్తి చెప్పిన ఆలోచన తప్పు అని లేదా అనుమానాస్పదమైనదని నీవు గ్రహించినపుడు మృధువైన మరొక విధానమేమంటే ఆ సందేహాన్ని నివృత్తి చేయమని గుంపునందున్న వారందరిపైనా భారాన్ని పెట్టాలి. అప్పుడు నీవు ఇలా చెప్పవచ్చు. 'హమ్మయ్య! ఆసక్తికరంగా ఉంది. గుంపులోనున్న మిగిలిన సభ్యులు దీనిపై ఏమని తలంచుచున్నారో చెప్పండి. కథను మనము ఎలా చూస్తున్నాము? ఆ సంభాషణను సభ్యులందరికీ కట్టబెడుతూ, నిన్ను నీవు ఒక పాఠశాల ఉపాధ్యాయునిలా లేదా వేదాంతిగా గొప్ప చేసుకొనవద్దు. పరిశుద్ధాత్మనే అధికారిక ఉపాధ్యాయునిలా ఉండనిమ్ము. దైవ వాక్యమే అంతిమ తీర్పునిచ్చు అధికారము కలిగినది.

ఏదో ఎంతో కొంత నీకు తెలియదన్నట్లుగా ఎంత ఎక్కువగా నీవు నటిస్తావో.. అంత ఎక్కువగా ప్రజలు నీకు సహకరిస్తారు. ప్రశ్నలను వేసేటప్పుడు మరియు ప్రాముఖ్యమైన సంభాషణలు జరిగించేటప్పుడు నీవు అటువంటి పాత్రను పోషించాలి. నీకు సమస్తము తెలుసునన్నట్లుగా హుందాతనం చూపిస్తే నీకు బదులివ్వడానికి సభ్యులు ఎంతో సందేహాన్ని పొందుతుంటారు. ఇది వరకు చెప్పినట్లుగా సభయందు, సభా సంభాషణల యందు పాఠశాల వాతావరణమును రానీయకుము. ఎందుకంటే అటువంటి వాతావరణంలో సభ్యులు భయపడి, తప్పు సమాధానములు చెబుతారు.

నీ ప్రశ్నలలో పద ప్రయోగము, షరతులతో కూడిన పదములను ఉపయోగించుము. అవి ఏమనగా 'ఇది ఇలా అని నేను తెలుసుకోవాలని', 'ఇది నిజంగానే అలా ఉన్నదా?' ఇది ఒక సాధ్యముగా కనబడుతుందా?' 'ఇది అలా కనబడుతుందా?' 'నీవు అర్థం చేసుకున్నదేమిటి?' 'ఇది ఏ అర్థాన్ని ఇస్తుంది?' ఇలాంటి ఊహించే మాటలు, పరిశోధించే పద ప్రయోగములు ద్వారా కథకులు సహవాస పరిశోధకుల సభా వాతావరణాన్ని సృష్టించవచ్చు.

కథ మాత్రమే విధానంలో ఉన్న గొప్ప ప్రభలమైన ప్రజ్ఞ ఏమిటంటే, ఇది ఎక్కువగా నేర్చుకునే అలవాటునే పాటిస్తుంది. ప్రశ్నలను ప్రజ్ఞాపూర్వకంగా ఎలా వేయాలి? నీకు అజ్ఞానిలా కనబడనక్కర్లేదు లేక నీకు తెలిసిన దాననే, నీకు తెలియదని చెప్పనక్కరలేదు. కాని నీవు కూడా సభ్యులవలె సాటి సహవాసిగా, నేర్చుకునే వ్యక్తిలా ప్రశ్నా విధానమును పాటించాలి. పద ప్రయోగములతో వేసే ప్రశ్నల శైలి ఒకరితో నొకరు సమాధానములను పంచుకొనుటకు తోడ్పడుతుంది.

<u>రెండవ దశ సమర్పణ : ఆత్మీయ అన్వయింపుల గూర్చి సమాలోచనలు</u>

<u>ఆత్మీయ అన్వయింపులు</u> : దీనికి ముందు మార్తా మరియ కథను పరీక్షించునపుడు కొన్ని ఆశ్చర్యకరమైన ఆత్మీయ అన్వయింపులను మనము కనుగొన్నాము. దేవుని వాక్యమునందు కొన్ని ముఖ్యమైన విషయాలను పరిశోధించాము, ఆ పరిశోధనా సత్యములను మన జీవితానికి ఎలా అన్వయించుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడో అనే విషయాలను ఆలోచించాము.

ఎస్‌టిఎస్ విధానమందున్న తరువాత పార్శ్వభాగములో నీవు కనుగొనిన ఆత్మీయ అన్వయింపుల వైపు సభ్యులను నడిపించుటకు వేసే సంభాషణా ప్రశ్నలను చర్చించుదాము. ఈ ప్రజ్ఞ ఒక వైపు సవాలుగానూ, మరొకవైపు బహుమానకరంగానూ ఉంటుంది. నీవు కనుగొనిన విలువలను సభ్యుల చేతికిచ్చే ప్రేరేపణను నీవు ఎదురించవలసిన అవసరం లేదు. దీనికి బదులు సభ్యుల కథలలోని విలువలను వారంతట వారే కనుగొన గల శక్తిని ప్రసరించే ప్రజ్ఞా పూరిత ప్రశ్నలను నీవు రూపొందించుకోవాలి.

ఈ దిగువున కొన్ని మాదిరి ప్రశ్నలు ఈయబడినవి. వాటిలో ఏ ప్రశ్నలైనా మార్తా మరియ కథలోని కొన్ని అన్వయింపులు ప్రజలకు అర్థమయ్యేలా తోడ్పడతాయి. ఇంతకు ముందు వలె గతం నుంచి నేటికి అనే క్రమంలో కథను పరీక్షించాలి. ప్రశ్నలను వేసే ముందు ప్రతీసారి కథలోని కొంతభాగము తిరిగి చెప్పబడుతున్నదా? లేక లేదా? అని గమనించాలి. సర్వసాధారణ స్థితి నుండి అందరికీ సంబంధించిన అన్వయింపుల నుండి నిశ్చితంగా ప్రత్యేకమైన, వ్యక్తిగతమైన అన్వయింపులకు తీసుకునిపోయే కొన్ని ప్రశ్నలను అప్పుడు వేయాలి.

1. కథయందు మరియ వంటగదిని వదిలి, యేసుని పాదముల వద్ద కూర్చుని ఆయన బోధ వినుచుండెను. ఇది మనకు ఏమైనా అన్వయించబడుతుందా? ఈ రోజు ఎవరైనా యేసు పాదము వద్ద కూర్చుని వినుచున్నారా? (సమాధానము కొరకు వేచియుండుము)

   సభ్యులు ఇచ్చట అన్వయింపు వైపుకు వస్తారని మేము ఆశిస్తున్నాము. ఈ రోజున దేవుని వాక్యమును చదువుట లేదా దైవారాధన చేయుట లేదా పాస్టర్లు చేసే బోధ వినుట యనునవి యేసుని మాటలు వినుట వంటివే. యేసుని పాదము చెంత కూర్చుని యుండిన స్థితి, చెప్పే దానిని ఆసక్తికరముగా వినుట అనే అర్థాన్ని సూచిస్తుంది.

2. మార్తా ఎంతో పనిని పెట్టుకుని ఎంతో భారముగా ఉన్నట్లు మనము చూస్తున్నాము. ఈ రోజున అలాంటి సమస్య మనకు ఉన్నదా?. ఏమని నీవు ఆలోచిస్తున్నావు? (సమాధానము కొరకు వేచియుండుము) మనము ఎప్పుడైనా మన సామర్థ్యానికి మించిన బాధ్యతలను చేయుటకు సిద్ధపడియున్నామా?

3. ఈ రోజున పరిచర్య చేస్తున్నవారుకాని లేదా ఇంటిలో గాని లేదా పనిలో గాని ఎవరైనా చేయలేనన్ని పనులను స్వీకరిస్తారా? ఏ విధంగా లేదా ఏ పరిస్థితులలో జరుగుతుంది? (సమాధానము కొరకు వేచియుండుము) పరిచర్యయందుగాని లేదా ఇతర పనులయందుగాని మనము చేస్తున్న పనులు మనకు ఎక్కువ భారాన్ని కలిగిస్తే.. ప్రభువు యొద్ద నేర్చుకొనేదాని నుండి మనకు సమయం లేకుండా చేస్తున్నప్పుడు మనమేలాగున ప్రతిస్పందించెదము? (సమాధానము కొరకు వేచియుండుము)

4. జీవితంలో ప్రజలను ఎంపిక చేసుకునే అవకాశములుంటాయా? (సమాధానము కొరకు వేచియుండుము) క్రైస్తవ సేవ గాని ఏదైనా మంచి పనిగా కనబడితే దానిని చేయుటకు అవకాశములుంటే ప్రజలు ఎంపికలు చేసుకుంటారా? దేవుడు ప్రజలను ఏమీ అడగనప్పుడు, ఏమీ ప్రజల నుండి ఆశించనపుడు ప్రజలు ఏ విధంగా, ఏమి చేయాలని ఎంపికలు చేసుకుంటారు? ఇటువంటిది జరగడం నీవు ఎప్పుడైనా చూసావా? లేదా నీ అనుభవంలో ఏమి జరిగింది? దానిని గురించి తెలియపరచుము.

మనము ఎంపిక చేసుకున్నది ఏ విధముగా దేవునికి సంబంధించి మన రక్షకునిని గురించి నేర్చుకొనిన దాని నుండి మనము సమయాన్ని గడపకుండా మనల్ని బయటకు నడిపిస్తున్నది?(సమాధానము కొరకు వేచియుండుము) మనము చేస్తున్న పరిచర్యనందు కార్యక్రమములు ఎక్కువ సమయాన్ని తీసుకొంటూ, మనలను దేవుని గూర్చి

నేర్చుకొనకుండా అడ్డుపడుచున్నవి? (సమాధానము కొరకు వేచియుండుము)

5. అతిథులకు వడ్డించుటకు సహకరించనందుకు మార్తా మరియను నిందిస్తున్నది. ఈ రోజున ప్రజలు వారు చేయలేనన్ని పనులను చేపట్టినప్పుడు ఎవరిని లేక దేనిని నిందించాలని చూస్తారు? నా అభిప్రాయం ప్రకారం ఎక్కువ భారాన్ని కలిగించే పనులను ప్రజలు త్వరగా చేబడతారా? లేదా దాని నిమిత్తము ఇతరులను నిందిస్తారా? నీవు గమనించినదేమిటి? (సమాధానము కొరకు వేచియుండుము)

6. మార్తా యొక్క సమస్య నిమిత్తము యేసు చింతించలేదని ఆమె యేసునిని ధైర్యముగా ఆక్షేపించిన దానిని మనము చూసాము. ఈ రోజున ప్రజలు వారికి వారే చేసుకున్న నిర్ణయాలు లేదా పరిస్థితులు గురించి ఎల్లప్పుడు ప్రజలనే నిందిస్తారా? (సమాధానము కొరకు వేచియుండుము) నీవు గాని, నీకు తెలిసిన వారైవరైనా వారు చేసుకున్న నిర్ణయాల నిమిత్తం దేవుడ్ని నిందించారా? లేదా దేవుడు ప్రేమించడం లేదని సూచిస్తారా? (సమాధానము కొరకు వేచియుండుము)

7. యేసు ఒక బోధకుడని మరియు ఆయనకు అనుచరులు ఉన్నారని మార్తాకు తెలిసినట్లు కథలో మనం చూస్తున్నాము. ఈమె యేసునిని 'ప్రభువా' అని పిలిచినది. ఈ మాటకు అర్థము 'యేసు ఆమెకు నాయకుడు', ఆమె కన్నా గొప్పవాడు. పిదప ఆమె సమస్యను తీర్చడానికి ఏమి చేయాలో దానిని యేసుకు చెప్పింది. ఈ రోజున ప్రజలు వారికి సమస్యలు వచ్చినప్పుడు (కొన్నిసార్లు వారికివారే సృష్టించుకున్న సమస్యలు) విశ్వానికి దేవుడైన వానిని ప్రార్థిస్తారా? పిదప ఆ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో దేవునికే చెబుతారా? (సమాధానము కొరకు వేచియుండుము)

8. దానిని ప్రజలు ఏ విధంగా చేయగలరు? (సమాధానము కొరకు వేచియుండుము) వారు చేయలేనన్ని పనులను వారే నెత్తిమీద వేసుకుని, ఇతరులు సహకరించడం లేదని దేవునిని నిందించినపుడు దేవుడెలా తలుస్తాడు? (సమాధానము కొరకు వేచియుండుము)

9. మరియ మంచి భాగమును ఎంచుకున్నదని, అయినప్పటికీ ఆమె సహోదరియైన మార్తా మరియను విమర్శించినదని కథలో మనము చూస్తున్నాము. ఈ రోజున ప్రజలు ఒక మంచి చేస్తూ, అగౌరవపరచబడి, వారు గౌరవం పొందడానికి ఏమి చేయాలని ఒకని ద్వారా చెప్పించుకొనుట ఎప్పుడైనా జరుగుతుందా? (సమాధానము కొరకు వేచియుండుము) అలాంటి సంఘర్షం ఎక్కడెక్కడ, ఏ విధంగా జరుగవచ్చు? అనగా ఇంటిలోనా, పని స్థలమందా? పాఠశాలలోనా? పరిచర్యలోనా? లేక మనము సేవ చేసే సభ్యులు మధ్యలో ఇలాంటిది జరుగగలదు? (సమాధానము కొరకు వేచియుండుము)

ఒక మంచి పనిచేసి ఇతరులచే అవమానించబడితే ఇది ఎలా స్పురిస్తుంది? (సమాధానము కొరకు వేచియుండుము) అటువంటి అగౌరవాన్ని యేసు ఏ విధంగా పరిష్కరించుకున్నాడు? ఆయన చేసిన సమాధానము నుండి మనము ఏమి నేర్చుకొనగలము?

10. మార్తా వలె శారీరక శ్రమను చేసి, అదే సమయాన దేవునికి బోధను విని, ఆయనను ఆరాధించుట సాధ్యమని నీవు తలంచుచున్నావా? ఇది ఏ విధంగా నీకనిపిస్తుందో వర్ణించుము (సమాధానము కొరకు వేచియుండుము)

11. మరోవిధంగా చూసిట్లయితే ఏదైనా ఒక స్థలమునందు మరియ వలె కనబడే ఒక వ్యక్తి, బైబిల్ చదువుతూ లేక వాక్యాన్ని నేర్చుకుంటూ అదే సమయాన ఆ వ్యక్తి యొక్క మనస్సు ఏదైనా ఒక కార్యక్రమముపై నిజంగా నిమగ్నమై ఉండగలదా? (సమాధానము కొరకు వేచియుండుము) అలాంటిది నీలో నీకు, లేక నీకు తెలిసిన వారికి జరగడాన్ని ఎప్పుడైనా కనుగొన్నావా? (సమాధానము కొరకు వేచియుండుము)

12. నేను బైబిల్ చదువుతున్నప్పుడు లేదా ప్రార్థించేటప్పుడు గతంలో నా మనస్సు ఇతర విషయాలపై తిరుగాడి ఏదో ఒక పని నేను చేయాల్సి ఉందని ఆలోచన కలిగిన కాలాన్ని గుర్తు చేసుకుంటున్నాను. అలాంటిది ఎవరికైనా, ఎప్పుడైనా జరిగిందా? (సమాధానము కొరకు వేచియుండుము) మార్తా మరియల కథ వెలుగులో ఈ యొక్క మానసిక తలతిరుగుడు గురించి నీవు ఏ విధంగా వర్ణిస్తావు? (సమాధానము కొరకు వేచియుండుము)

13. మరియ ఎంచుకొనిన దానిని ఆమె నుండి తీసివేయబడదని యేసు మార్తాతో చెప్పాడు. ఈ రోజున ప్రజలు యేసుని గూర్చి తెలుసుకోవాలని, అనుసరించాలని నిర్ణయించుకున్నప్పుడు వారి బంధు వులు గాని, లేక వారి సంస్కృతిగాని విమర్శించుట జరుగుతున్నదా? (సమాధానము కొరకు వేచియుండుము) ఎలాంటి నిర్ణయాలు ఇటువంటి సంఘర్షణకు దారి తీస్తాయి? (సమాధానము కొరకు వేచియుండుము)

మరియ నిర్ణయం గురించి యేసు ఏమని చెప్పాడు? ఆమె చేసుకున్న ఎంపిక విషయంలో ఏమీ చేయనని,

భోక్యం చేసుకోనని యేసు చెప్పిన విషయం ఈ రోజున మనకు ఏ సందేశాన్ని ఇస్తుంది? సందేశాన్ని ఇస్తే ఏవిధంగా?

14. మార్తా ఎంపికను మరియ ఎంపికతో పోల్చుము. ఆ రెండు ఒకేవిధమా? లేక తేడాయున్నదా? ఏ స్త్రీ యేసుకు ఇచ్చుచున్నది? ఏస్త్రీ యేసుని నుండి తీసుకునుచున్నది? (సమాధానము కొరకు వేచియుండుము) ఏ క్రియకు యేసు విలువ ఇచ్చాడు? అది మనకు ఏ సందేశాన్ని ఇస్తుంది? (సమాధానము కొరకు వేచియుండుము)

యేసుని కొరకు మార్తా ఏదో పని చేస్తుంది. అదే సమయాన యేసు నుండి మరియ స్వీకరిస్తున్నదని విద్యార్థులు గ్రహించగలరని ఆశించుదాము. మార్తా చేస్తున్న పని అవసరమైనది కాదని యేసు అన్నాడు.

15. నీ మనస్సులో తట్టిన ఏదైనా ఒక మతం గురించి ఆలోచన చేయుము. (సమాధానము కొరకు వేచియుండుము) ఆ మతంలోని భక్తులు దేవతలకు గాని, దేవతకు గాని శాంతి చేయు నిమిత్తము (ఉపశమనం చేసుకొనుటకు) లేదా అనుగ్రహం పొందుటకు ఏమైనా కార్యాలు చేస్తారా? లేదా? ఆ దేవత లేదా దేవతల నుండి ఆ మతం వారు ఉచితంగా పొందుచున్నారా? మంచి కార్యములు ప్రధానంగా చేయించే ఆ మతాన్ని యేసు విలువ కట్టేదానితో పోల్చుము. (సమాధానము కొరకు వేచియుండుము)

16. ఆమె చేయలేనన్ని ఎన్నో పనులు మిగిలి ఉన్నాయని మార్తా గ్రహించి, ఆమె మరియ మరియు యేసులను నిందించింది కాని, ఆమె నిందించుకోలేదని మనము చూసాము. మార్తా పనిభారంతో శక్తిలేని దానిగా ఉన్నప్పుడు ఆమె చేయాలని యేసునిని అడిగి తెలుసుకునే అవకాశాన్ని ఆమె నిర్లక్ష్యం చేసుకున్నది? ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకుని మనము అధికమైన పనుల భారంతో బాధపడే సమయాలలో ఎలా పరిష్కరించుకోవాలని మరలా ఒకసారి ఆలోచించుము. వివేచన గల ఎంపికల గురించి ఈ కథ మనకు ఏమి బోధించుచున్నది? (సమాధానము కొరకు వేచియుండుము)

17. తన చుట్టుప్రక్కలనున్న వారి తలంపులకు వ్యతిరేకమైననూ.. మరియు తన సంస్కృతికి వ్యతిరేకమైనప్పటికీ, యేసు చేసే బోధనలను వినడానికి మరియ చేసుకున్న నిర్ణయాన్ని గౌరవించాడు. ఇది మనకు ఏమి బోధిస్తున్నది? (సమాధానము కొరకు వేచియుండుము) దేవునిని తెలుసుకొనే మన వెంబడింపులోను మరియు ఆయనతో సమయాన్ని గడిపే విషయంలోనూ మన సంస్కృతి మరియు మనష్యుల అభ్యంతరాలకు వ్యతిరేకంగా ఎప్పుడైనా మనం నిలబడవలసియున్నదా? ఎలా?

- ఈ కథ నుండి నీవేమి నేర్చుకున్నావు?
- ఈ కథ నుండి దేవుడు నీకేమి చూపించాడు?
- దేవుడిని గురించి నీవేమి నేర్చుకున్నావు?
- తదుపరి వారము కొరకు సహాయపడేందుకు నీవు దేనిని కనుగొన్నావు?

<u>సృజనాత్మకమైన వక్యాణింపు</u> :

కథను అమూలాగ్రం పరిశోధించుట వలన వచ్చే అదనపు ఫలితమేమిటంటే దీని ద్వారా ప్రజలు కథను చాలా స్పష్టంగా తెలుసుకుంటారు. కథను సంపూర్తిగా పరిశోధించిన తరువాత అన్వయింపును చేసి, కథకులు పాఠకుల యొక్క జ్ఞాపకాలలో కథను స్థిరపరచుటకు కథకులు సృజనాత్మకమైన విధానముల కొరకు నిర్ణయించుకుంటారు. ఉదాహరణకు ఐదు రోజులు జరిగే ఒక సభలో సభ్యులు 21 కథలను బాగా నేర్చుకుంటారు. వారు నేర్చుకున్న అనేకమైన కథలను శాశ్వతంగా జ్ఞాపకాలలో ముద్రించుకోవాల్సిన అవసరము వారికి వస్తుంది. వారు వాటిని సమీక్ష చేసుకోవాలి. వారి జ్ఞాపకాలలో స్థిరపరచుకొనుటకు వాటిని వారు ప్రయోగాత్మకంగా ఆచరించవలెను.

బహుశ ఒకరితో మరొకరు కథను తిరిగి చెప్పుడం ఆచరించమని సభ్యులను నీవు అడుగుతావు. కథను అచ్చంగా తెలియపరచగల ఒక పాటను గాని, పద్యమును గాని రూపొందించమని కూడా అడుగవచ్చు. ఇలా నీవు చూసేదంతా ఒక నోటి విధానబోధ మరియు ఇది ప్రజలు కథను బాగా జ్ఞాపకం పెట్టుకోవడానికి ఉపయోగపడుతుంది.

ఈ సృజనాత్మక వక్యాణింపు చదవడం రానివారికి లేదా వారి భాషలో బైబల్ లభ్యం కాని వారికి ఇది చాలా ప్రయోజనకరము. వారు అర్థం చేసుకోగల భాషలో వ్రాయబడిన కథల పుస్తకం అందుబాటులో లేని వారికి ఇది

ప్రయోజనకరము. ఒక భాషా వర్గమునకు చెందిన నిరక్షరాస్యులైన సభ సభ్యులు వ్రాతపూర్వకమైన కథల పుస్తకము లేదా బైబిల్ వీరికి సాధ్యమైనంత ఎక్కువ సహాయపడుతుంది.

ఇది ఆసక్తికరము. పరిష్కారములు ఎప్పుడూ స్పష్టంగానే కనబడతాయి. ఒక సంక్లిష్టమైన దానియందు అన్వేషిస్తే మనము గొప్ప పరిష్కారమును వెదుకుగొనగలము. వ్రాతపూర్వకమైన బైబిల్ కథలు కావాల్సినవారే సభా సంభాషణలయందు పాల్గొని, వారి మాతృభాషలో కథలను చెప్పగలుగుతుంటే, అసలు వారు నేర్చుకున్న వాటిని వ్రాయడానికి సమయాన్ని కేటాయించుకోనక్కర్లేదు.

ఎస్‌టిఎస్‌లో కొన్ని సంవత్సరములు అనుభవాన్ని పొందితే, మేము వారికి 'ఒక హృదయపు జేబు' ఉందని మేము చెబుతాము. ఒకసారి నీవొక కథను నేర్చుకుంటే, ఆ కథ నీ హృదయపు జేబునందు ఉందని మేము చెబుతాము.

తరువాత పందలకొలది కథలను నేర్చుకునే నిరక్షరాస్యుల మధ్య ఒక సమస్య ఉండడాన్ని మేము గమనించాము. ఆ కథలు వారికి తెలుసు కాని, ఆ కథలను ఒక పట్టికగా వారు వ్రాసుకొనలేరు. కనుక వారికి తెలిసిన కథలను వారు జ్ఞాపకం పెట్టుకోలేరు. ఇందువలన మేము హృదయపు జేబు పుస్తకాలను తీసుకొని వచ్చాము. విజిటింగ్ కార్డు సైజులో గల పేజీలతో ఒక పుస్తకాన్ని చేసాము. ఒక్కొక్క పేజీలో ఒక బొమ్మను చిత్రిస్తాము. ఈ బొమ్మను చూసీ చూడగానే దానికి సంబంధించిన నిర్దిష్టమైన కథ తక్షణమే జ్ఞాపకాలను తట్టుతుంది. ఇవి జ్ఞాపకాలను తెచ్చే సూచనలు కావు. ఇవన్నియు గీతలుగా గీచిన చిత్రములు. ఇవి కథను అద్వితీయంగా గుర్తు చేస్తుంది. ఈ పేజీలు లేమినేషన్ చేయబడి, ఒక చిన్న జేబు పుస్తకంగా రూపొందుతుంది. ఇది కథకులకు వ్యక్తిగత హృదయపు జేబు పుస్తకమంటారు. (ఎక్కువ కథలను నేర్చుకున్న అక్షరాస్యులు కూడా వీటిని ప్రేమతో దాచుకుంటారు.)

మాకు ఉత్పాదకమైన పరిష్కారములను ఆయన కృప ద్వారా మాకందిస్తున్న ప్రభువునకు మేము వందనములు చెబుతున్నాము.

అధ్యాయము-6 : ప్రాముఖ్యమైన సంభాషణలకు తోడ్పడు సూత్రములు

సంభాషణలు ముందుకు పోవుచున్నప్పుడు నీ గతానుభవము మరియు నీ బైబిల్ జ్ఞానాన్ని దేవుడు నీతో ఉపయోగింపజేస్తూ నీవు బోధించే ప్రశ్నలకు రూపకల్పన కలిగిస్తాడు. ఏ విషయాలను సంభాషణలో సమాలోచనలు చేయాలో.. నీవు బోధించేటప్పుడు నీ నడిపింపు గురించి పరిశుద్ధాత్మకు తెలుసు. ఇప్పుడు చాలా ముఖ్యమైన ప్రజ్ఞను మేము మీకు అందజేస్తున్నాము. వినుట మరియు సమాధానమిచ్చు భావనయే విజయానికి నిన్ను నడిపిస్తుంది. కథను నీవు సిద్ధం చేసేటప్పుడు దేవుని వాక్యము చాలా శ్రద్ధగా వినాలి. కథలో దేవుడు నీకు బయలుపరుస్తున్న అన్వయింపులకు కథకుడుగా నీవు సమాధానమివ్వాలి. అదేవిధంగా సంభాషణ జరుగుచున్నప్పుడు నీవు శ్రద్ధగా వినుచు, వారు అడిగిన సందేహాలకు బదులివ్వాలి. ప్రజలు చెప్పే దానిని మొదట బాగా విని, తరువాత వాటికి సమాధానమివ్వాలి.

ప్రియమైన పెద్ద :

ఒక రోజున ఒక సమయమునందు ఒక గ్రామమునందు వివిధ పెద్దలు చుట్టూ ప్రజలు గుమికూడి వారితో మాట్లాడాలని చూస్తున్నారు. వారికి ఎన్నో మంచి విషయాలను చెప్పే ఒక పెద్ద యొద్ద కూర్చొనవలెనని కొందరు ఎంపిక చేసుకున్నారు. కూర్చుని ప్రజలందరూ చెప్పే మాటలను వినే ఒక పెద్ద వద్ద కూర్చొనవలెనని ఇంకొందరు ఎంపిక చేసుకున్నారు. కాని ఆ గ్రామంలోనున్న అనేకమంది ఒక ప్రత్యేకమైన పెద్ద వద్ద కూర్చుని నేర్చుకోవాలని ఆశించారు.

ఈ ప్రియమైన పెద్ద ఎక్కువ విషయజ్ఞానాన్ని చెప్పేవాడయినప్పటికీ, ఈయన శ్రద్ధగా వింటాడు. ఎన్నో ప్రజ్ఞలు ఈయనకు ఉన్నప్పటికీ వివేకమును ఈయన చూపిస్తాడు. ప్రజలు ఆలోచించి, పరిశోధన చేసుకోను నిమిత్తము వారికి అవకాశమును ఇస్తూ జ్ఞానమును అందించుట ఈయన ప్రత్యేకత. ఆ గ్రామ ప్రజలకన్నా గొప్ప జ్ఞానము ఈయనకు ఉన్నప్పటికీ.. ఈయన దగ్గరకు వచ్చేవారిని సంభాషించమని, వారి భావాలను ప్రతిపాదించమని ప్రోత్సాహపరుస్తాడు. చాలాసార్లు ఈ పెద్ద మాట్లాడడు. ప్రశ్నలకు సమాధానములు ఈయనకు ముందే తెలిసియున్ననూ మాట్లాడడు. ఈ విధానం ఈయన వద్దకు వచ్చే వారు సరియైన ఆలోచనలు చేయుటకు, సమస్యలను పరిష్కారం చేయుటకు తోడ్పడుతుంది.

ఈ ప్రియమైన పెద్ద ఆయన కుమారులను, భార్యను, కూతుళ్ళను కూడా ప్రోత్సాహపరుస్తుంటాడు. ఈయనకు గొప్ప జ్ఞానమున్నది. కనుక ఇతరులకు మాట్లాడే అవకాశమిచ్చుటకు ఏమీ సంకోచించడు. ఎంత ఎక్కువ సహవాసమును మరియు విశ్వాసమును అతని ప్రజలకిస్తాడో, అంత ఎక్కువగా వారు ఈయన నాయకత్వమును పదిల పరచుకొంటారు.

అంతేగాక ఇతని అనుచరులు ఈయన నాయకత్వపు శైలిని అనుకరిస్తారు. ఇతరులు కూడా జ్ఞానమును పరిశోధించుటకు వారు ఇతరులను ప్రోత్సహిస్తారు. ఈ పెద్దగారి పిల్లలు ఎదిగి, జ్ఞానమునందు, విశ్వాసము నందు వృద్ధి పొంది, వారి నాన్నగారి మార్గాన్ని అనుసరిస్తున్నారు.

భూమి మీద యేసు పరిచర్య చేయు ప్రారంభ కాలము నందు ఒకసారి ఈయన బోధనలు వినడానికి 5 వేల మందికంటే ఎక్కువ ప్రజలు ఆయన యొద్దకు వెళ్ళుట గురించి బైబిల్ చెబుచున్నది. కాని వీరికి ఆహారము అవసరమయ్యింది. ఈ సమస్య పరిష్కరించుటకు యేసు ఫిలిప్పుకు మరియు ఆయన శిష్యులకు ఒక అవకాశమిచ్చి, వారిని మొదటిగా ఒక ప్రశ్న వేసాడు. కాని యేసుని ఒక అద్భుత కార్యమును చేయమని అడిగే పరిపక్వత గల బుద్ధి ఎవనికీ లేదు. కనుక ఒక బాలుని యొక్క ఆహారమును అన్ని వేలమందికి సరిపోయేలా యేసు ఒక అద్భుత కార్యమును చేస్తూ, వారికి ఆ ప్రశ్న యొక్క సమాధానమును చూపించాడు.

దైవికమైన ధృక్పథంలో మరలా మరలా యేసు ఆయన శిష్యులకు మరియు ఇతరులకు సమాధానము ఇవ్వడానికి, ఆలోచించడానికి ఒక అవకాశమును ఇచ్చేవాడు. ఆయన సందేశమును వినుటకు, ఆలోచించుటకు, విశ్వసించుటకు ప్రోత్సాహాన్ని ఇస్తూ, 3 సంవత్సరముల పాటు వారికి యేసు తర్ఫీదునిచ్చెను. ఇతరులను సేవించి, నడిపించుటకు యేసు వారిని సిద్ధపరచుచుండెను.

ఈ రోజున ఎస్‌టిఎస్ విధానమందు బైబిల్ వాక్య భాగములు సంభాషణ జరిగేటప్పుడు సభయందున్న చాలా మంది వారి వారి కుటుంబాలలో మరియు సేవా పరిచర్యలలో నాయకులే కనుక వీరు బోధించే ప్రజలకన్నా వీరికి ఎక్కువ జ్ఞానముంటుంది. మొట్టమొదటే ప్రశ్నలకు సమాధానములివ్వకుండా, వేచి ఉండి, ప్రోత్సాహపరిచే కథకులను మేము ప్రశంసిస్తాము.

జ్ఞానము మరియు స్థైర్యము కలిగిన ఈ నాయకులు సభ్యులచే సమాధానములను చెప్పించుటను వీక్షించునపుడు ఎంత ఆనందం కలుగుతుంది! ప్రజలు ఆలోచించి వారి ఆలోచనలకు బాధ్యులను చేస్తూ ప్రోత్సాహమును కలుగజేసే విధానంలోని విలువను ఈ నాయకులు గుర్తిస్తారు. ప్రియమైన ఆ గ్రామ పెద్ద వలె మరియు యేసుని వలె ప్రజలలో ఎలా ఆత్మ స్థైర్యమును కలిగించాలో ఈ నాయకులకు తెలుసు. అంతేగాక సభ్యులకు లోతైన జ్ఞానము అవసరమయినప్పుడు, అన్ని సమయములందు వారికి తగిన, సమగ్రమైన జ్ఞానమును అందియవలెనని కూడా ఈ నాయకులకు తెలుసు.

<u>వినుట మరియు బదులిచ్చుటలో ఉన్న సవాలులు</u>

ఎస్‌టిఎస్ నందున్న ప్రజ్ఞలను సంపాదించుకొనుటకు నీవు మొదటగా చేయు ప్రయత్నములో నీవు గుర్తు పెట్టుకోవలసినది చాలా ఉంది. క్రొత్తగా ఎస్‌టిఎస్‌నందున్న కథకులు వారు ఎస్‌టిఎస్ కథా సమర్పణ విధానమును, కథను చెప్పే శైలి, పరంపర ప్రక్రియ మరియు ప్రశ్నలను అడుగుట యందు దృష్టిని కేంద్రీకరిస్తారు. విషయమేమంటే ఈ క్రొత్త వారు ఈ పరంపర ప్రక్రియ యందు దృష్టిని కేంద్రీకరిస్తున్నప్పటికీ, ముఖ్యమైన ఒక విషయాన్ని వదిలేస్తారు. అదే ప్రజలు! ఇతరులతో ఒక బైబిల్ కథను సంభాషించుటయే నీ పని. సభ్యులు చెప్పేదానిని అడిగే వాటిని శ్రద్ధగా వినకుండా ఉంటే, వారు చేసే తోడ్పాటుకు సరిగా బదులివ్వకపోతే అసలు అక్కడ చర్చయే ఉండదు.

ఆలోచన ప్రక్రియను ప్రోత్సాహపరచే సంభాషణల ద్వారమే అన్ని మానసిక ద్వారములకన్నా శ్రేష్ఠమైనది. కథలోనున్న అనేకమైన విలువ గల సంపదలను పరిశోధనల నిమిత్తము సమయమును నీకు వెచ్చించిన తరువాత ఇతరులతో ఆ కథను పంచుకోవడం చాలా ఆనందదాయకంగా ఉంటుంది. కనుక నీ కథా సమర్పణ నిమిత్తము ఆలోచించే దానికి బదులు, నీవు చెప్పాలనుకున్న ప్రతీ అంశమునకు బదులు ప్రశ్నలను అడుగుము. ప్రజలు ఏ సమాధానములను ఇస్తున్నారో వినుము. ఆ కథను గూర్చి వారితో మాట్లాడుము. వారితో ఒక సంభాషణను చేయుము.

సంభాషణ యందు కథలో నుండి నీవు ముందుకు పోయేటప్పుడు ముందుగా నీవు సిద్ధం చేసుకొన్న ప్రశ్నలను అడుగుతూ సంభాషణకు జీవమునియ్యుము. నీ సిద్ధపాటు సమయంలో నీవు కొనుగొనిన సంపదలనే నీ ప్రశ్నల ద్వారా ప్రజలు కూడా కనుగొనవచ్చు. ఇది ఆశాజనకము. ఒక వ్రాతప్రతి లేకుండా ప్రతీరోజూ మనలో చాలామంది ఇతరులతో మాట్లాడుతూ ఉంటారు. మనకు ఆసక్తి కలిగించే విషయమును మనము సంభాషిస్తాము. ఉపశమనమును పొంది, ఒక బైబిల్ కథను చెబుతూ ఇతరులను నిమగ్నం చేయుము. 'వినుట మరియు బదులిచ్చుటయే' ఎస్‌టిఎస్‌నకు నిర్వచనముగా మనము చెప్పుచున్నట్లు, మొత్తము పరంపరా ప్రక్రియకు వాస్తవంగా వినుట మరియు బదులిచ్చుటయే కేంద్ర బిందువు.

<u>ఆచరణ యందు వినుట మరియు బదులిచ్చుట</u>

ఎస్‌టిఎస్ నందు మనము పరిశోధిస్తున్న అనేక కథలలో 23వ దావీదు కీర్తన ఒకటి. బైబిల్‌ను తెలిసినవారు, చివరకు తక్కువగా తెలిసినవారు కూడా ఈ వాక్య భాగమునకు సుపరిచితులే. కాని దీనినందు నుండి నెమ్మదిగా పయనము చేస్తూ, ఆ కీర్తన ద్వారా దేవుడు మనకేమి బోధిస్తున్నాడనే విషయాన్ని ప్రశ్నలను అడగడం ద్వారా తెలుసుకుంటే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది.

కొంతకాలం క్రితం బౌద్ధప్రపంచమందు సేవ చేస్తున్న మా డైరెక్టరు రమేష్, ఆయన 23వ దావీదు కీర్తనను ఎస్‌టిఎస్ విధానములో బోధిస్తున్నట్లు మాకు తెలియజేసాడు. (నేపాల్ నందు నివసిస్తున్న ఈ వ్యక్తికి ఎలా ఎస్‌టిఎస్‌ను ఉపయోగించుకోవాలో నేను నేర్పించానని గుర్తుపెట్టుకొనుము) అతడు ఎస్‌టిఎస్‌ను ఒక కీర్తన చెప్పడానికి ఉపయోగించాడనే విషయము కొంత వినోదంగా ఉన్నది. కనుక నేను అతడ్ని ఇలా అడిగాను - దానిని నాకు బోధిస్తావా? ఆ రోజు ఎన్నటికీ మరువలేని సమయంగా మారిపోయింది.

ఆ కథను వినుటలో నేను పాటించిన నెమ్మదిని ఆ నివేదికయందు గమనించుము. అంతేగాక ఒక సంపద యొద్దకు సమీపంగా నన్ను తీసుకుని పోవుటకు అతడేవిధంగా రొట్టెముక్కలను వరుసగా వేస్తున్నాడో, తరువాత అక్కడక్కడా ఆగిపోతూ, నాతో పరిశోధన చేయిస్తున్నాడో గమనించుము. అతడు నేను చెప్పేది వింటున్నాడు. పిదప పరిశోధనలోనికి బాగా నిమగ్నం చేయడానికి నాకు చిట్కా సూత్రములు చెప్పుచున్నాడు.

కథ మొత్తానికి సంబంధించిన ప్రశ్నలను అతడు వేసాడు. కాని రమేష్ అనుసరించిన ఒక ప్రత్యేకమైన సూత్రపు దారము ఈనాటికీ కూడా చెప్పుకోతగినదై ఉన్నది. అతడు అడిగిన అన్ని ప్రశ్నలను ఇక్కడ నేను దాటవేసి, ఆ ఒక్క ప్రత్యేక సూత్రపు దారాన్ని గూర్చి వివరిస్తాను.

'మొదట ఏ విధంగా గొర్రెలు, గొర్రెల కాపరికి స్పందించాయి? అని రమేష్ ప్రశ్నించాడు. ఎన్నో సంవత్సరముల ముందు నేను నేర్చుకొనిన సమాధానమును నేను చెప్పాను. 'నా గొర్రెల కాపరి' ఒక వ్యక్తిగతమైన మార్గములో మనము మన ప్రభువును తెలుసుకోగలమని ఇది సూచిస్తుంది. కాని ముందు ఇలా ఒక దూకు దూకిపోవడాన్ని రమేష్ అంగీకరించలేదు. ఎస్‌టిఎస్ నందు అసలు కథ ఏమని చెబుతుందో దానిని మేము శ్రద్ధగా వింటాము. పిదప అందున్న సత్యమును మా జీవితాలకు మేము అనుసంధించుకుంటాము. నెమ్మదిగా పోవాలని రమేష్ నన్ను ఒత్తిడి చేసాడు. కథను జాగ్రత్తగా వినమని, తరువాత బాగా తెలిసిన ఈ వాక్యభాగమును గ్రహించమని చెప్పాడు. నన్ను కథను వినునట్లుగానే ఉంచాడు.

వినుటకు నేను అంగీకరించాను. ఈ నేర్పరితనము సోదా చేసుకోవాలని తలంచాను. చివరికి నాకు బాగా తెలిసిన, నేను అనేకసార్లు బోధించిన, నేను వ్యాసములుగా వ్రాసిన సందేశములను నా విద్యార్థి నాకు చూపించగల శక్తిని పొందుట చూసి నేను నిజంగా ఎంతగానో ఆశ్చర్యపోయాను.

'ఇది మాట్లాడుచున్న ఒక గొర్రెయా? లేక కాదా?' రమేష్ అడిగాడు. 'అవునని' నేను తల ఊపాను.
రమేష్ - 'సరియే, కాపరి గురించి గొర్రెలు ఏ విధంగా మాట్లాడినవి? గొర్రెలు వాని కాపరికి ఏ విధంగా సూచించినవి?'
నేను - 'అనగా గొర్రెలు వాని కాపరిని ఏమని సంబోధించినవి అని అడుగుచున్నావా?' రమేష్ - 'అది అక్షరాల ఒప్పు'
'కాని ఎక్కడ గొర్రెలు వాని కాపరిని చూసాయో నీవు గ్రహించావా?' నేను - 'ఓ, ఏమిటది? నాకు అర్థం కావడం లేదు.'
రమేష్ - 'కాపరితో ఎక్కడ గొర్రెలు సంబంధించియున్నవి?'

చూసావా! నేను కనుగొనని ఒక అంశమును నేను గ్రహించడానికి రమేష్ నొక్కి నొక్కి అడుగుచున్నాడు. (ఎస్‌టిఎస్ నందు మేము ఇదివరకే కనుగొనిన అంశముల వైపు ప్రజలను త్రోయడానికి ప్రయత్నించము. కాని ఈ అంశము గూర్చి రమేష్ పట్టుపడుతున్నాడు. ఇతనికి నేనెప్పుడూ బోధించేవాడిని. ఇతడు ఎంతో ఆసక్తితో దీనిని నాతో పంచుకోవాలని ఆశిస్తున్నాడు. ఈ ప్రత్యేకమైన వినుట మరియు బదులిచ్చు దృశ్యమునందు, ఎంతో సన్నిహితమైన సంబంధము ఒకరితో ఒకరు ఉన్న దానిని బట్టి రమేష్ నన్ను నిదానంగా.. నెమ్మదిపరుస్తూ.. కథ స్వీకరించబడుటకు ఆలోచన చేస్తున్నాడు.)

నేను - 'హమ్మయ్య! గొర్రెలు నడిపించబడుతున్నప్పుడు, కాపరి వాటి ముందు నడుస్తుంటాడు అనే తలంపు నాకు వచ్చింది.' రమేష్ - 'అవును! అదియే! ఇప్పుడు మనము కథలోనున్న మరణపుచ్ఛాయగల లోతైన అగాధమందు అనే భాగమునకు ప్రత్యేకముగా వెళ్దాము' 'గొర్రెలు వాని కాపరిని ఏ విధంగా సంబోధించాయి?' నేను - 'అతడు' అని బదులిచ్చాను. రమేష్ - 'ఓ, మరలా చూడుము' 'నాతో ఉన్నవాని మూలమున నేను ఏ అపాయమునకు భయపడనని' కథ చెబుతున్నది. 'కాపరిని గొర్రెలు ఏమని పిలిచాయి? ఏ విధంగా గొర్రెలు వాని కాపరిని సూచించాయి?'

నేను - 'వేచియుండుము (నన్ను ఆలోచించుకోనిమ్ము)' 'ఇది నీవే' అయ్యో ఇక్కడ చిన్న మార్పు వచ్చింది. దీనిని నేను ఇది వరకెన్నడు గమనించలేదు. ఇక్కడ గొర్రెలు వాని కాపరితో మాట్లాడుతున్నవి. కాని కాపరి గురించి కాదు. ఇది చాలా బాగుంది.

రమేష్ - 'అవును, శ్రద్ధగా చూస్తూనే ఉండుము. కాపరి ఎక్కడయున్నాడో నీవు గ్రహించావా? ఏది మారిపోయింది? దీనిని చూడుము.' నేను - 'దేనిని చూడాలి?' రమేష్ - 'ఏది మారిందో దానిని చూడుము.' ఇంతకు ముందు కథలో, కాపరి గొర్రెల ముందు నిలుచున్నాడు. ఇప్పుడు కాపరి ఎక్కడున్నాడు?' నేను - 'సరే! ఇప్పుడు నేను చూసాను. మొదట కాపరి గొర్రెలకు ముందు నిలుచున్నాడు. ఇప్పుడు గొర్రెలతో ఉన్నాడు.' రమేష్ - అవును మొదట్లో ముందు నిలబడి, మరి ఇప్పుడు ఆయన ప్రక్కన నిలబడియున్నాడని చెప్పి, నవ్వాడు.' అయితే దానితోనే అయిపోదు. చూస్తూ ఉండుము. 'నీవే' అని కథ మరలా చెబుతుంది. 'నీవు నా తలను నూనెతో అంటియున్నావు' అని గొర్రెలు చెబుతున్నాయి. గొర్రెల తల మీద నూనెను కాపరి పోస్తూ ఉంటే, ఇప్పుడు ఆయన ఎక్కడ ఉన్నాడు?

నేను - 'నాకర్థమయ్యింది! గొర్రెల పైన! కాపరి గొర్రెల పైన ఉన్నాడు'. రమేష్ - 'కొనసాగిస్తుండుము' అని ప్రోత్సాహపరిచాడు. 'నిశ్చయముగా ఆయన కృపా కనికరములు నా జీవిత కాలమంతా నన్ను వెన్నంటి ఉండునని కథ చెబుతుంది. కాపరి యొక్క ఉనికి ఎక్కడనున్నదో దానిని గొర్రెలు చెబుతున్నవి. దానిని నీవు చూసావా?' నేను - 'అవును' అది చాలా ఆశ్చర్యంగా ఉంది. రమేష్ - 'చిరునవ్వు నవ్వి, 'కాపరి, గొర్రెల ముందు భాగమున, ప్రక్కన, పైనా మరియు వెనుకనున్నాడు. ఆయన గొర్రెల చుట్టూ ప్రత్యక్షమవుచున్నాడు.'

అక్కడ నుండి కథ చివరి భాగములోనికి మేము వచ్చాము గనుక అన్వయింపుల కొరకై మేము ప్రయత్నిస్తున్నాము. మేమెందుకు చేయలేము? కథలో మేము చూసిన సంపదల నుండి ఈ రోజున ఏయే అనేక అన్వయింపులను మేము చేసుకొనగలమో వాటి గురించి ముచ్చటించాము. కాని రమేష్ ఇచ్చిన సూత్రపు తాడు, క్రొత్త పరిశోధనా అంశము. ఏ విధంగా యేసు మన కాపరి మనకు ముందు, ప్రక్కన, పైన, వెనుక ఉన్నాడనే అంశము మా సంభాషణలో ప్రత్యేక స్థానాన్ని పొందింది. ఇది ఎంత ఆదరణ కలిగించే గ్రహింపు!

<u>చివరిలో వ్రాయు వ్రాతప్రతి</u> : మేము మా పరిచర్యను కొనసాగించుచుండగా మేమందరము చేసే పొరపాట్లను గురించి ఆఫీసు సిబ్బంది ఒకసారి మాట్లాడుకొనుచు, దేవుడు వాటిని దాటేందుకు మాటిమాటికి ఎలా కృపను మాకనుగ్రహించి సహాయపడ్డాడో చెప్పుకొన్నాము. 'దేవుడు నిజముగా మన వెనుక బలము' అని నేను వ్యాఖ్యానించాను. ప్రతీ రోజు మా సవాళ్ళను గూర్చి మాట్లాడుచూ దేవుడు మాకు బలమైన దుర్గమని చెబుతాము. 'కలత చెందక ముందుకు కొనసాగుము. నేను నిన్ను పదిలపరచెదను. నీ వెనుక నుండి ఎవడూ నీకు హాని చేయకుండా నిన్ను కాపాడెదన'ని ప్రభువు చెప్పుచున్నాడు.

'హమ్మయ్య! విద్యార్థి మాటలను ఉపాధ్యాయుడు వింటున్నాడు. ఇద్దరు వారికి బాగా తెలిసిన వాక్యభాగమును వినుచున్నారు. యూరప్ మరియు పాశ్చాత్య దేశముల నుండి వచ్చిన స్వచ్ఛమైన విశ్వాసులు బోధిస్తుండగా, ఇటువంటి అంతర మార్పులు తరచుగా చోటు చేసుకోవడం ప్రారంభమయ్యాయి. ఇండియా, టోగో, మొజామ్బిక్, నైగర్ మరియు ఫిలప్పీ అనే ఎన్నో దేశముల నుండి మిషనరీలు రావడము, ఎస్టిఎస్ నందు తర్ఫీదును పొందడం ప్రారంభమయ్యింది.

చివరకు ఎస్టిఎస్ అనగా ప్రజల మాటలను వినేవారు, దేవుని వాక్యము వినేవారిగా అయ్యింది. వినుట మరియు బదులిచ్చుట అందరికీ అందుబాటులోకి వచ్చింది. దేవుని మాటలను విని, ఇతరులకు జ్ఞానమును ఉపదేశించే ఉత్తమ శ్రేణి బోధకులుగా మాత్రమేగాక, ఎస్టిఎస్ నందు ఈ విశ్వాసుల 3వ తరము, 4వ తరము సువార్తీకులకు వారి విజ్ఞప్తి మేరకు బోధించడం చేయుచు, సత్ఫలితాలను చూపించుచున్నారు.

<u>విజయమునకు నడిపించే వివరములు</u>

ఆ నివేదికలు నీకు మంచి ఆవేశమును కలిగించి ఎస్టిఎస్ గూర్చి నేర్చుకొనుటను కొనసాగిస్తావని మేము ఆశిస్తున్నాము. మీరు దీనిలోనున్న కొన్ని క్రొత్త ప్రజ్ఞలను నేర్చుకోవాలి. అక్షరాస్యులైన అభ్యాసకులు కూడా ఇంకా కొంత నేర్చుకొనే ఒక వాక్యభాగముతో మనం ప్రారంభిద్దాము. ఒక కాగితముపై వ్రాయకుండా నీ ప్రశ్నలను జ్ఞాపకం చేసుకోవడం నీకు అసాధ్యముగా కనిపించిననూ, కథను గూర్చి నీవు అడగాలనుకొనే ప్రశ్నలను వ్రాయకుండా ఉండటం చాలా ముఖ్యమైనది. నీ ప్రశ్నలను జ్ఞాపకం చేసుకోవడానికి మానసికంగా ఆలోచనలతో ఆ కథను నెమరు వేయుము. పిమ్మట ఆ కథయే నీవు సిద్ధం చేసుకున్న ప్రశ్నలను నీకు గుర్తు చేయనిమ్ము. 'నీవు జ్ఞాపకము చేసుకునే మార్గముగా కథ నీకు మారుతుంది."కథయే నీకు వ్రాతపతి అవుతుంది.'

<u>నీ ముందు మాటలను మరలా ఆలోచించుము</u> : కథలో దాగియున్న ఎన్నో విలువలను నీవు కనుగొనిన సందర్భము ఇప్పుడు నీ ముందు మాటలకు ఏదైనా కలపాలని లేదా దేనినైనా తగ్గించాలని నీవు కోరుకోవచ్చు. నీవు చెప్పాలనుకున్న మాటలు అక్షరాల కథలో ఉండి ఉంటే, ఆ మాటలను నీవు ముందుమాటల సంగ్రహము నుండి తీసివేయుట వివేకమైనది.

ఉదాహరణకు ఆదికాండము 12:1-9లోనున్న అబ్రాహాము కథను నీవు ప్రజలకు పరిచయం చేయాలని నీవు సిద్ధపడినావనుకో, ఇలా చెబుతావు - 'ఈ కథ దేవునిచే పిలువబడిన ఒక వ్యక్తి గురించియున్నది. అతని ప్రజలను మరియు దేశాన్ని వదిలి, క్రొత్త దేశమునకు వెళ్ళుట ప్రారంభించుటకు అతనికి ఆదేశము ఈయబడినది. 'ఆత్మీయ విలువల గురించి పరిశోధిస్తూ నీవు సమయాన్ని గడిపిన తరువాత, నీవు చెప్పాలనుకున్న ఈ మాటలు <u>ముద్రితమై ఉన్న అక్షరాల కథయందు యున్నవని</u> నీవు గ్రహిస్తావు. కనుక నీవు చేసే పరిచయ వాక్యముల నుండి ఆ మాటలను నీవు తీసివేయవచ్చు.

అయినప్పటికీ ఒక కథలో సూతనంగా కనిపించే కొంత జ్ఞానాన్ని నీవు వెదికినప్పుడు దానిని నీ ముందు మాటలలో కొంత చేరిస్తే ప్రజలకు బాగా అర్థమవుతుంది. నీవు భావిస్తే ఆ విషయాన్ని క్లుప్తంగా నీ ముందు మాటలలో బోడించుకోవచ్చు.

ఉదాహరణకు ఎక్కువ మంది అతిథులకు (యేసు శిష్యులకు) సమృద్ధియైన వంటకాలను వడ్డించాలనే మార్తా చేసుకున్న ఎంపికపై ఆ కథలో చాలా విలువైన సత్యాలు ఆధారపడియున్నవి. మరొక గుర్తించవలసిన విషయమేమంటే యేసుని

మార్తా 10 మంది శిష్యులు ఎదుట విమర్శించడం, తద్వారా అగౌరవకరమైన మాటలకు చోటివ్వడం. యేసు మరియు ఆయన శిష్యులు ఒకానొక పట్టణమునకు వెళ్ళారని కథ ప్రారంభమవుతుంది. కాని కథలో మనం నేర్చుకున్న దేమంటే యేసునిని మార్తా ఆమె ఇంటికి రమ్మని ఆహ్వానించిందనే విషయం మాత్రమే. యేసునితో పాటు ఆయన శిష్యులు కూడా ఆమె ఇంటికి వెళ్ళారనే వాస్తవం కథలో చెప్పబడలేదు.

ఈ సంభాషణకు స్పష్టతనీయాలంటే, ఈ కథకు ముందుమాటలను వివేచన పూర్వకంగా ఈ విధంగా నీయవచ్చు. - యేసు భూమిపై జీవించినపుడు, ఆయనతో పాటు తోడ్కొనిపోయే అనుచరులను ఆయన ఎంపిక చేసుకొన్నాడు. ఈ మనుష్యులనే శిష్యులని పిలువబడిరి. వీరు యేసుని వెంబడించి వెళ్ళేవారు. కాని కొన్ని సమయముల యందు యేసు ఒంటరిగా కొంత దూరం వెళ్ళి విశ్రాంతిని తీసుకున్నాడు. కొన్ని సందర్భాలలో యేసు ఆయన శిష్యులలో ఎంపిక చేసుకున్న కొంతమందిని మాత్రమే ఆయన వెంట తీసుకుని వెళ్ళాడు. అదీ కూడా ఒక రోజు లేక రెండు రోజులకు మాత్రమే పరిమితము. ఈ విషయాల్ని బట్టి విద్యార్థులు, యేసు దర్శించిన గ్రామములలలో, ఇళ్ళలో ఎవరో కొద్దిమంది శిష్యులతో యేసు ఉన్నారని అర్థం చేసుకోవచ్చు.

నీ కథను వినే విద్యార్థులు నీ ముందు మాటలలోను, కథ సమర్పణలో చెప్పిన మాటల జ్ఞానానికి మించి వేరే ఇతర బైబిల్ జ్ఞానము ఉండదని నీవు ఊహించుకోవచ్చు. వినే ప్రతీవానికి నీవు సంభాషించాలనుకునే విషయాలను ప్రశ్నలు వేసే ముందు ఇమిడియున్న విషయాలను ప్రస్తావిస్తే, ఎస్‌టిఎస్ సంభాషణ తరగతులు విజయానికి ఒక కీలక సూత్రమవుతుంది.

సభలకు హాజరవుతున్న సభ్యులకరందరికీ నీవు కొన్ని కథలు చెప్పియున్నప్పుడు, ఈ రోజున గతంలో చెప్పిన కథలోని సారంశములపై వారిని ప్రశ్నలడగవచ్చు. అయితే ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోండి. ఎన్నో కథలలో విస్తారమైన భావం, అనేక అంశాలుంటాయి. కనుక నీవొక కథను బాగా చెప్పుటకు సాధారణంగా నీవు బైబిల్‌లోని ఇతర కథాంశములను పరికించనక్కరలేదు.

సంధర్భానుసారంగా దేవుని నియమాలకు సంబంధించిన కుష్టువారు సద్భాతు దినము, ఆహార నియమము లేదా సమరయులను గూర్చి యేసు ఏ విధంగా తలంచాడు అనే విషయాలకు నీవు కొంత ఇతర విషయ జ్ఞానాన్ని జోడించినట్లయితే కథలోని సంఘటనలకు మంచి లోతైన సారం కలుగుతుంది.

అంతేగాక ఒక కథను నీవు సంభాషణలలో పూర్తి చేసిన తరువాత ఆ కథలోనే ఉండే ఏదో విషయాన్ని దాని యొక్క సంకేతపూర్వ భావాన్ని స్పష్టంగా పరిచయము చేయవచ్చు. బైబిల్‌లోని మరింకొక కథను చెప్పడం ద్వారా దాని సంకేతపరమైన భావాన్ని విద్యార్థులు సమగ్రంగా గ్రహించగలరు. బైబిల్‌లోని ఇతర వాక్యభాగములోని వాక్యములను కూడా జోడించి, విస్తృతముగా బోధిస్తావు. అయితే నీవు సమర్పించే కథలోని లోతైన ఆత్మీయ భాగములను నిజంగా విద్యార్థులు గ్రహిస్తున్నారనే భావం నీకు కలిగితేనే ఈ విధంగా చేయుము.

కథను గూర్చి నీవు జోడించే అదనపు విషయాలు చాలా స్పష్టంగా విద్యార్థులకు అర్థం కావాలి. అప్పుడే వారు వాటిని అన్వయించుకోగలరు. సంభాషణలోని ఒక భాగమును ఇలా చెప్పుట ద్వారా ప్రారంభించుము. 'ఈ కథ జరిగిన చాలా కాలం తరువాత మరొక కథ జరిగింది.' పిదప వారిని పోలిక కలిగిన ఒక నిదర్శనా పూర్వకమైన లేక సంకేత భావ గర్భితం గల వాక్య భాగములలోనికి తీసుకునిపోవాలి. చాలాసార్లు ఇది పాతనిబంధన కథల తరువాత క్రొత్త నిబంధన వాక్యాలలో మనకు కనబడుతుంది.

ఉదాహరణ 1: సంఖ్యాకాండము 21:4-9 (4 వారు ఎదోము దేశమును చుట్టి పోవలెనని హోరు కొండ నుండి ఎఱ్ఱ సముద్ర మార్గముగా సాగినప్పుడు మార్గాయాసము చేత జనుల ప్రాణము సొమ్మసిల్లెను. 5 కాగా ప్రజలు దేవునికిని మోషేకును విరోధముగా మాటలాడి - ఈ అరణ్యములో చచ్చుటకు ఐగుప్తులోనుండి మీరు మమ్మునెందుకు రప్పించితిరి? ఇక్కడ ఆహారము లేదు, నీళ్లు లేవు, చవిసారములు లేని యీ అన్నము మాకు అసహ్యమైనదనిరి. 6 అందుకు యెహోవా ప్రజలలోకి తాపకరములైన సర్పములను పంపెను. అవి ప్రజలను కరువగా ఇశ్రాయేలీయులలో అనేకులు చనిపోయిరి. 7 కాబట్టి ప్రజలు మోషే యొద్దకు వచ్చి - మేము యెహోవాకును, నీకును విరోధముగా మాటలాడి పాపము చేసితిమి;యెహోవా మా మధ్య నుండి ఈ సర్పములను తొలగించునట్లు ఆయనను వేడుకొనుమనిరి. 8 మోషే ప్రజల కొరకు ప్రార్థన చేయగా యెహోవా - నీవు తాపకరమైన సర్పము వంటి ప్రతిమను చేయించి స్తంభము మీద పెట్టుము; అప్పుడు కరవబడిన ప్రతివాడు దానివైపు చూచి బ్రదుకునని మోషేకు సెలవిచ్చెను. 9 కాబట్టి మోషే ఇత్తడి సర్పమొకటి చేయించి స్తంభము మీద దానినిపెట్టెను. అప్పుడు సర్పపు కాటు తినిన ప్రతివాడు ఆ

యిత్తడి సర్పమును నిదానించి చూచినందున బ్రదికెను) నుండి 'మోషే మరియు ఇత్తడి సర్పము' అనే కథను నీవు చెప్పావనుకో, నీ అభ్యాసకులు పరిశోధనను ముగించిన తరువాత, ఆత్మీయ అన్వయింపులను చేసుకోగరు. క్లుప్తంగా పరిచయ మాటలను చెప్పిన పిదప యోహాను 3:1-16ను చెప్పుము. సమయాభావం వలన 1-13 వచనాలు క్లుప్తంగా పరిచయం చేసినప్పటికీ, 14-16 వచనాలను ([14]అరణ్యములో మోషే సర్పమును ఎలాగు ఎత్తెనో, [15]అలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్య కుమారుడు ఎత్తబడవలెను. [16]దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయన అనుగ్రహించెను) ఎస్‌టిఎస్ పద్ధతిననుసరించి కథ రూపంలో బోధించుము.

ఉదాహరణ 2 : నిర్గమకాండము 17:1-7 ([1]తరువాత ఇశ్రాయేలీయుల సర్వసమాజము యెహోవా మాట చొప్పున తమ ప్రయాణములలో సీను అరణ్యము నుండి ప్రయాణమైపోయి రెఫీదీములో దిగిరి. ప్రజలు తమకు త్రాగ నీళ్లు లేనందున [2]మోషేతో వాదించుచు - త్రాగుటకు నీళ్లిమ్మని అడుగగా మోషే - మీరు నాతో వాదింపనేల. యెహోవాను శోధింపనేల అని వారితో చెప్పెను. [3]అక్కడ ప్రజలు నీళ్లు లేక దప్పిగొని మోషే మీద సణుగుచు - ఇదెందుకు? మమ్మును మా పిల్లలను మా పశువులను దప్పిచేత చంపుటకు ఐగుప్తులో నుండి ఇక్కడికి తీసికొని వచ్చితిరనిరి. [4]అప్పుడు మోషే యెహోవాకు మొఱ్ఱపెట్టుచు - ఈ ప్రజలను నేనేమి చేయుదును? కొంతసేపటికి నన్ను రాళ్లతో కొట్టి చంపుదురనెను. [5]అందుకు యెహోవా - నీవు ఇశ్రాయేలీయుల పెద్దలలో కొందరిని తీసికొని ప్రజలకు ముందుగా పొమ్ము. నీవు నదిని కొట్టిన నీ కఱ్ఱను చేత పట్టుకొని పొమ్ము. [6]ఇదిగో అక్కడ హోరేబులోని బండమీద నేను నీకు ఎదురుగా నిలిచెదను. నీవు ఆ బండను కొట్టగా ప్రజలు త్రాగుటకు దానిలో నుండి నీళ్లు బయలుదేరునని మోషేతో సెలవియ్యగా మోషే ఇశ్రాయేలీయుల పెద్దల కన్నుల యెదుట అట్లు చేసెను. [7]అప్పుడు ఇశ్రాయేలీయులు చేసిన వాదమును బట్టియు యెహోవా మన మధ్య ఉన్నాడో లేడో అని వారు యెహోవాను శోధించుటను బట్టియు అతడు ఆ చోటికి మస్సా అనియు మెరీబా అనియు పేర్లు పెట్టెను) నుండి 'మోషే మరియు బండ' కథను నీవు చెప్పావనుకో, విద్యార్థులు అందున్న విలువలసన్నింటిని కనుగొని, ఆత్మీయ అన్వయింపులను ఆపాదించుకొంటున్నారనుకో, ఈ క్రింది విషయానికి విద్యార్థులను నీవు నడిపించవచ్చు.

'బహుశ చాలాకాలం తరువాత మనమందరము కలసి బైబిల్‌లోని పాత కథలను చర్చిస్తున్నాము. ఈ సందర్భాన క్రొత్త నిబంధనలోని ఒక కథలోని ఒక భాగాన్ని నేను మీతో పంచుకోవాలని ఆశిస్తున్నాను. ఇందును బట్టి మోషే మరియు బండ యొక్క కథలోని ఎన్నో విషయాలను మనము అన్వేషింపగలము. 1 కొరింథీ 10:2-4 ([2]అందరును మోషేను బట్టి మేఘములోను, సముద్రములోను బాప్తిస్మము పొందిరి. [3]అందరు ఆత్మ సంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి. [4]అందరు ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి. ఆ బండ క్రీస్తే) కథ ద్వారా ఆ బండ ఒకరిని లేదా ఒక విషయాన్ని సూచిస్తున్నదని దేవుడు మనకు చెప్పాడు. ఆ బండ దేనికి సాదృశ్యమై ఉన్నది? అది ఏలాగు నీతో మాట్లాడగలదు?

<u>కథను వినేవారి సమాధానములను శ్రద్ధగా వినుము</u> : సభ్యులు ఇచ్చే సమాధానములు వారి యొక్క అవసరములను మరియు వ్యక్తిగత సమస్యలను నీకు అర్థమయ్యే విధంగా తోడ్పడుతాయి. నీవు ముందుకు కొనసాగుచుండగా స్వచ్ఛమైన ప్రశ్నలను రూపొందించుకొనుటకు వారి సమాలోచనలు నీకు తోడ్పడతాయి. 'క్షణం నుండి బోధించుట' అని ఇది పిలువబడుతుంది.

<u>ప్రజలేమి చేసారు లేదా దేవుడేమి చేసాడనే విషయాలకు సంబంధించేఎక్కువ ప్రశ్నలుండాలి</u> : ఆత్మీయ సత్యాలను సభ్యులు కనుగొనేందుకు వారిని ఈ ప్రశ్నలు కదిపి ముందుకు తోస్తాయి. కథలోని పాత్రదారులు చెప్పిన మాటలను, చేష్టలను సమీక్షించుము. ఎందుకు? ఏమిటి? అనే సూటి ప్రశ్నల యెడల జాగురూకత చూపించుము. ఎందుకనగా అవన్నీ దైవగ్రంథం ఆధారం కాని కొన్ని ఊహలను, ఊహాత్మక భావాలను మాత్రమే విద్యార్థులచే ఆలోచింపచేస్తాయి.

<u>గమనించిన ప్రశ్నలను అడుగుము</u> : కథలోని మొదటి భాగాన్ని తిరిగి మరొకసారి చెప్పిన తరువాత ఈ విధంగా చెప్పుము. 'కథలోని కొన్ని ముఖ్యపాత్రల యొక్క విశ్వాసములను కథలో మొదటి భాగములోని ఏ విషయమైనా మనకు తెలియపరుస్తుందా?' 'ఏ వ్యక్తి దేనికి విలువనిచ్చాడని కథ మనకు తెలియపరుస్తుంది?'

<u>అడుగు</u> : 'కథలోని ఫలానా భాగము దేవుని యొక్క గుణ లక్షణాలను మనకు తెలియపరుస్తుందా?' లేక 'ఇక్కడ మనము విశ్వాసనీయతను చూస్తున్నామా?' కథలో ప్రతీభాగమును నీవు పరిశోధించేటప్పుడు కథలోని పాత్రదారులు వారి

మాటల ద్వారా లేదా క్రియల ద్వారా అగౌరవం, భయం, అయోమయం, అత్యాశ, దయ, కనికరము, సాహసమును, విశ్వాసము, జ్ఞానము అనే లక్షణములలో వేటినైనా ప్రదర్శిస్తున్నాయా? అయితే నీవు అడిగే ప్రశ్నలకు వారిచ్చే సమాధానములు ప్రస్తుతము నీవు చెప్పిన కథలో నుండి మాత్రమే వస్తున్నాయా? లేదా? అని నీవు జాగ్రత్తపడాలి.

ఏవైనా ప్రశ్నల యెడల అవునని గాని లేదా కాదని గాని సమాధానములు వస్తే, అవునని వచ్చే సమాధానములను ఈ విధంగా ప్రశ్నించుము. 'పూర్తిగా అర్థమయ్యేటట్లు సహకరించుము. ఈ భాగములో ఎక్కడ, ఎందుకు ఆ విధంగా నీవు అర్థం చేసుకున్నావు?'

<u>కథలోని సత్యములను సభ్యులు క్రమక్రమంగా, కొంచెం కొంచెంగా వారికి వారు అన్వయించుకొనేందుకు తోడ్పడుము</u>

విలువలను కనుగొనే వేట ప్రక్రియగా సంభాషణలలో నీవు ముందుకు పోయటప్పుడు ఆత్మీయ అన్వయింపుల కొరకు ప్రజలు చేప్పేవాటిని శ్రద్ధగా వినుము. కథలోని పాత్రదారులు చూపించిన (అనుమానం, భయం, విశ్వాసం, నిరీక్షణ, అయోమయ స్థితి వంటి) లక్షణములను సభ్యులలో ఎవరైనా లేదా వారికి తెలిసినవారెవరైనా, ఎప్పుడైనా చూపించారా? అనే ప్రశ్నించే అవకాశముల కొరకు జాగ్రత్తగా కాచుకొనుము. ఎవరైనా 'అవునని' చెప్పే మాటను నీవు వినినప్పుడు లేదా వానియొక్క శరీర కదలికలు 'అవునని' అభినయించినట్లయితే, ఈ మంచి సమయాన ఈ విధంగా ప్రశ్నించుము - 'ఎవరైనా ఒకరు ఆ అనుభవాన్ని పంచుకొంటారా?'

<u>వ్యక్తిగత అన్వయింపులను పంచుకొనుము</u> : అన్వయింపుల సంభాషణను నీవు పూర్తి చేసిన పిదప, దేవునిచే ఇంకా నడిపించబడినట్లయితే, ఆ కథలో ఏ భాగము నీ హృదయాన్ని తట్టిందో దానిని నీవు సభ్యులతో పంచుకొనవచ్చు. లేదా కథలోని ఏదైనా భాగము సభ్యులలో ఎవరి మీదైనా ప్రభావాన్ని చూపించిందా? అని అడగవచ్చు.

ప్రశ్నలు వేసే విషయములో సహాయకారి సూత్రములు : నీ ప్రశ్నలకు ఇవ్వబడే సమాధానములు ఖచ్చితంగా కథలో పొసగియుండాలి మరియు బుజువు చేయబడాలి.

<u>కథ బయట ఇతర విషయాలు</u> : కథలోని ఏదైనా ముఖ్యమైన సత్యము లేదా అన్వయింపునకు ఇతర కథలోని బైబిల్ వాక్యముల ద్వారా ధృఢపరచవలసివస్తే, ఆ దైవిక విషయములను నీ ముందుమాటలలో జోడించుకొనవచ్చు. ఆ విధంగానే కథలో నిరూపించబడగల అన్ని అన్వయింపులను చెప్పిన తరువాత ఏదైనా ఇతర దైవ వాక్యములను జోడించి చెప్పవచ్చు.

చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే దీనిని చేయుము. ఎందుకంటే వినేవారు కేవలము కథను నేర్చుకొనుట కంటే వారు కథ బయటనున్న అంశాలను పరిశోధన చేసిన నీ తత్వ సిద్ధాంతమును కూడా అర్థం చేసుకోవాల్సి వస్తుంది. గతంలో విద్యార్థులు నేర్చుకున్న కథల సారాంశమును, అంశములను జ్ఞాపకం చేసుకుని, వాటిపై ఆధారపడి ఉండే ప్రశ్నలు కూడా కథకులు వేయవచ్చు.

<u>మంచి సమాధానములు</u> : ప్రజలు సమ్మతినీయమైన సమాధానములు ఇచ్చేటప్పుడు, వారిని ప్రోత్సహించుము. ఇలాంటి మాటలు చెప్పుము. 'మంచి జవాబు', 'నేనెప్పుడు దానిని ఊహించలేదు' లేక 'అది మంచి అర్థాన్ని ఇస్తుంది'

<u>తప్పుడు సమాధానములు</u> : సభ్యులు తప్పుడు జవాబులు ఇస్తున్నారని నీవు తలంచినప్పుడు, నీవిలా చెప్పవచ్చు. 'మనమొకసారి వెనక్కి వెళ్ళి, అది కథకు పొంతన అవుతుందో లేక లేదో చూద్దాము'. వారు ఆలోచించిన జవాబులు తప్పుడు సారాంశములోకి వస్తే, నీవే నీ మీద నింద వేసుకుని ఇలా చెప్పుము. 'నేను ఆ భాగమును మీకు సరిగా స్పష్టం చేయలేదు'. 'బహుశ నేను వేసిన ప్రశ్న సరియైన మాటలతో లేదు'.

వినేవారి నుండి వచ్చే ఏదైనా ఒక ప్రశ్న లేక జవాబు అసలు అంశానికి సంబంధించకుండా ఎక్కడో ఉంటే నీవు ఇలా చెప్పు - 'ఆ అంశాన్ని మనము తరువాత ఒకసారి ఆలోచిద్ధాము'. లేక 'బహుశ తరువాత కథలో దీని సమాధానము మనము కనుగొందాము'. 'కొన్ని ప్రశ్నలు నీకే ఒక పరీక్షను పెడతాయి. అజ్ఞానంగా లేదా ముందుచూపు లేకుండా నీవు వాటికి సమాధానమిస్తూ ఉంటే, అది ఎవరిని ఎక్కడకు తీసుకొని వెళ్ళవు. మొత్తము సభ అంతా దారి తప్పిపోతుంది. (అంటే కొన్ని ప్రశ్నలకు సమాధానమీయకూడదు.)

<u>చివరి ప్రశ్న</u> : నీ గమనికలు, అన్వయింపుల ప్రశ్నల సంభాషణనంతా నీవు ముగించాక, ఇలా అడుగుము - 'ఈ కథలో ఎక్కడైనా ఏ అంశమైనా నీకు ఏమైనా సందేశమిస్తుందా?' లేదా 'ఈ కథను గూర్చి చేసిన సంభాషణ ద్వారా నీవు నేర్చుకునే క్రొత్త అంశమేది?

<u>సభ్యులు ఎక్కువ మంది ఉన్నప్పుడు లేదా సమయం తక్కువగా ఉన్నప్పుడు</u> :

ప్రశ్నలను అడుగుట మరియు సభ్యులకు బదులిచ్చుటయే ఎస్‌టిఎస్ యొక్క ప్రామాణిక విధానము. సమగ్రంగా బదులిచ్చుటకు లేదా సభలో ఉన్న పరిస్థితిని బట్టి లేదా ఎక్కువ మంది బదులిచ్చుటకు సమయము సరిపోకయున్నప్పుడు ఒక ఎంపికను చేసుకో. ఉపాధ్యాయులు అలంకారయుతమైన ప్రశ్నలను అడుగవచ్చు. ప్రశ్నలకు సమాధానములు మాత్రమే ఆలోచించమని, బయటకు చెప్పవద్దని నీవు అడుగవచ్చు. ఆ సమయంలో చాతుర్యంగా సభ్యులకు చెప్పవద్దని నీవు అడుగవచ్చు. ఆ సమయంలో చాతుర్యంగా సభ్యులు ఆలోచించుకొనుటకు కొద్ది సమయాన్ని లేదా ఒక్క క్షణాన్ని మాత్రమే వదిలి మరో ప్రశ్నలోకి దాటుకొనిపోవలెను.

<u>స్వచ్ఛతను పాటించుట</u> : సమీక్ష యొక్క విలువ

ఎస్‌టిఎస్ సంభాషణాశైలినందున్న ఒక ప్రయోజనకరమైన శక్తి గల సాధనమేమనగా 'సమీక్ష'

తేదీలను బట్టి వరుస క్రమంలో చెప్పే బైబిల్ కథలకు సమీక్ష చాలా విలువైనది. కథను ప్రారంభించే ముందు ఉపాధ్యాయుడు దానికి ఒక ముందుమాటను చెప్పే బదులు, గత సభయందు చేసిన కథల పరిశోధనల నుండి సభ్యులను ఒక చిన్న సమీక్షను ఇవ్వమని అడుగవచ్చు.

ఒక బోధనా సమయమునందు క్రొత్తసభ్యులు కూడా హాజరవుతారు. కనుక క్రమంగా హాజరుకాని సభ్యులకు, కడపటి సభకు హాజరుకాలేని వారికి, కథను ఇంతకుముందు వినని వారికి సమీక్ష చాలా సహాయపడుతుంది. అభ్యాసకులు సమీక్ష చేయు బాధ్యతను నెరవేర్చుట ద్వారా జ్ఞాపకముల నుండి కథను తిరిగి తోడ్కొనే అవకాశమును కల్పిస్తుంది. ప్రజల మెదడుకు పదును పెడుతుంది.

సభ్యులు గతంలో వారు నేర్చుకొనిన దాని నుండి మరియు కనిగొనిన దాని నుండి సంపదలను గూర్చి ఇతరులతో పంచుకోవాలని అడుగవలెను. సమీక్ష వలన ప్రజల మెదడులోనున్న జ్ఞాపకములు స్థిరపడతాయి. ఇతరులకు బోధించే శక్తి వస్తుంది. గత వారంలో హాజరయిన సభ్యులు కథను ఎలా ఉపయోగించుకున్నారనే సాక్ష్యములను సభయందు వినిపింపజేయుట చాలా మంచి ప్రయోజనకరమైనది.

అంతేగాక గత సభయందు సభ్యులు ఒకరితో ఒకరు పంచుకున్న అనుభవాన్ని బట్టి కథను మరియు దాని సంపదలను అభ్యాసకులు సరిగ్గా, మేలుగా అర్థం చేసుకున్నారనే ధృవీకరణను ఉపాధ్యాయుడు చేసుకోగలడు. గత తరగతియందు సభ్యులు దేనినైనా సరిగా అర్థం చేసుకొనకపోయినట్లయితే లేదా కథను చెప్పలేకపోయినట్లయితే, ఉపాధ్యాయుడు దీనిని ఒక సంజ్ఞగా తీసుకుని ప్రతీ సభ్యునితో ఒకసారి సమీక్ష చేయించవలెను.

ప్రతీవానిచేత చెప్పబడిన కథ పూర్తిగా మనసం అయ్యేంత వరకు క్రొత్త కథలోనికి వెళ్ళకూడదు.

అధ్యాయము-7 : ఉన్నదానిని అక్షరాలా పాటించుట - ఏనుగును కనుగొనుట

కథకులు వారి పరిశోధనా ప్రజ్ఞను వృద్ధి చేసుకొనేటప్పుడు, వారు చదువుచున్న వాక్య భాగములయందు వారు నిర్లక్ష్యంగా దాటవేసిన వివరములను గుర్తించుటను ప్రారంభిస్తారు. విషయం ఎంత చిన్నదైనా ప్రతీ పరిశోధన ఎంత పులకరింపును ఇస్తుంది? ఏమైనా ఆ చిన్న అంశాలు వెదకబడినపుడు, కథ ఆసాంతములోనున్న దృశ్యమును కథకులు కోల్పోకుండా జాగ్రత్త తీసుకోవాలి. బైబిల్ ఒక చరిత్ర గ్రంథము కన్నా చాలా ఎక్కువైనదిగా కథకులు గుర్తు పెట్టుకోవాలి. వారు ఆత్మీయ సందేశమును కోల్పోకూడదు లేదా కథలోని చిన్న భాగముల యొక్క సందేశమును కోల్పోకూడదు.

ఉదాహరణకు ప్రజలు చాలాసార్లు దావీదు మరియు గొలియాతు కథను చెబుతారు. దావీదు చిన్నవాడయి, లేత వయస్సునందు ఉండినను గొప్ప కౌశల్యమును కలిగి, ధైర్యము, ఆత్మ విశ్వాసము కలిగినవాడై, ఒక బలమైన రాక్షసుని వంటి వాడిని ఎదుర్కొనుటకు, జయించుటకు సాహసించెనని చాలా మంది బోధించి, సంభాషణ చేస్తారు. పిదప ఒక అన్వయింపును చేస్తారు. 'మీరు కూడా దావీదు వలె గొప్ప సమస్యల యందు ధైర్యము కలిగియుండవలెనని' చెబుతారు.

మంచి సందేశము. అయితే కథకు సంబంధించినదంతా ఇంతేనా! కథలోనున్న ఎక్కువ భాగపు ఆత్మీయ సందేశములు నిర్లక్షించబడినవి. కథ ప్రకారము ఆ బలాఢ్యుడను ఓడించటానికి, అబద్ధ దేవతల యందు విశ్వసించిన సైన్యమును ఎదుర్కొనుటకు దేవునికి సాధ్యమైన విషయమేనని దావీదుకు తెలుసు. అంతేగాని ఇశ్రాయేలీయుల సైన్యము మరియు వారి రాజైన సౌలు ఆ శత్రు సైన్యములను ఎదుర్కొను విషయములో దేవుని మీద ఆధారపడే అవకాశమును కోల్పోయారు. ఒకే ఒక్కడుగానున్నవాడు విశ్వాసమునందు ముందుకు నడచినప్పుడు అబద్ధ దేవుతలను ఆరాధించే దేశము పరాజయము పొందినది.

అన్ని కథలలోనుండే చాలా యుక్తమైన చిన్న సత్యములను గూర్చి శ్రద్ధగా విని, ఆ కథలో ఇమిడియున్న ఆత్మీయ విజయాలను నీవు గుర్తించవలెను.

ఏనుగును వెదుకు సూత్రము మనకందరకు ఒక విషయాన్ని స్మృతికి తెస్తుంది. కథలోనున్న అనేకమైన ఆత్మీయ సంపదలను మనము వెంబడిస్తుండగా, కథ యొక్క స్వచ్ఛందమును కథకులు నిలబెట్టుకోవాలి. కథకులు ఆత్మీయ సంపదల కొరకు చేసే అన్వేషణలో అచ్చమైన విధంగా కథను చెప్పడానికి 'ఏనుగును-వెదుకు' సూత్రము తోడ్పడుతుంది.

తప్పిపోయిన ఏనుగు కథ

ఇంతకుముందు ఇలాంటి పోలికలు కలిగిన కథను మీరు వినే ఉండవచ్చు. ఒక ఏనుగు వద్దకు ఐదుగురు గ్రుడ్డివాళ్ళను తీసుకొనిపోయారు. వారిని తక్షణమే దానిని వర్ణించమని అడిగారు. నలుగులు అంధులు, మొదట వారు చేతితో దేనిని తాకారో దానిని గురించి ఆలోచించుట ప్రారంభించారు.

ఒకడు తోకను ముట్టుకుని 'ఇది ఒక చిన్న చెట్టు కొమ్మ' అని చెప్పాడు. రెండవ వాడు ఏనుగు చెవిని పట్టుకుని 'ఇది ఒక చెట్టు యొక్క పెద్ద ఆకు' అని చెప్పాడు. మూడవవాడు ఏనుగు తొండాన్ని ముట్టుకుని వెనక్కు దూకి, 'ఇది పాడవైన పాము!' అని చెప్పాడు. నాలుగవ వాడు ఏనుగు కడుపు మీదంతా పట్టి చూడడానికి ప్రయత్నించాడు. కాని సాధ్యం కాలేదు. కనుక అతనిలా చెప్పాడు. 'ఇది ఒక గుండ్రని పెద్ద బండ. కాని ఇది రాతిబండ అంత గట్టిగా లేదు. ఇది కదులుతూ ఉంది.' అని అన్నాడు. ఐదవ వాడు ఎగతాళి చేసాడు. 'వర్ణించడానికి నేను ఏనుగును ముట్టుకోనక్కరలేదు. ఏనుగు గట్టిగా చేసే కేకను నేను చాలాసార్లు విన్నాను. ఏనుగు కేక ఒక పెద్ద సంగీత ధ్వనియని అందరికీ తెలుసు.' అని అన్నాడు.

ఏనుగు యొక్క ఒక్కో భాగాన్ని వారు వర్ణించడానికి ప్రయత్నం చేసినప్పుడు, అది ఏ జంతువో వారు అర్థం చేసుకోలేకపోయారు. వారు ఏనుగును పోగొట్టుకున్నారు.

బైబిల్ కథలోనున్న సంపదల కొరకు మనము వెదికేటప్పుడు ప్రతీ కథ స్థూలంగా లేక మొత్తంగా ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఈ స్థూలాన్నే మనము 'ఏనుగు' అని పిలుస్తాము. ఒక కథ పెద్దదిగా ఉంటే చాలాసార్లు దానికి భాగములుంటాయి. ఒక నాటకమునకు ఒకటి కంటే ఎక్కువ అంకములుంటాయి. ఆ పెద్ద కథలలో ప్రతీ అంకము లేదా దృశ్యము ఒక ఏనుగంత పెద్ద సత్యాన్ని కలిగియుండవచ్చు.

కొన్నిసార్లు మనకు బాగా తెలిసిన కథనొకదానిని మనము చదువుచున్నప్పుడు కథను గూర్చి ముందుగా మనకొక భావం ఉంటుంది. కనుక మనము నిజంగా మనస్సును కేంద్రీకరింపజేసుకొనలేకపోవచ్చు. ఒక గ్రుడ్డివాడు పరిశోధించుటకు సమయాన్ని తీసుకోలేదని జ్ఞాపకము చేసుకొనుము. ఎందుకంటే ఏసుగు ఒక సంగీత ధ్వని లాంటి కేక వేస్తుందని అతడు బలంగా నమ్మెను. మనం కూడా అలాగే ఒక బైబిల్ వాక్య భాగాన్ని గురించి మనకిదివరకే అంతా తెలుసునని భావిస్తాము. పర్యవసానంగా కథ యొక్క స్థూలమైన లేక సమస్తమైన సత్యాన్ని గమనించలేకపోతాము.

అలాగే అంథులు చేసిన పోలిక గల పొరపాట్లను చేయుట సాధారణమైన విషయము. కథలోనున్న కొన్ని విడి భాగములలో కొన్నింటిని బాగా మనస్సులో పెట్టుకొని, పిదప అక్కడే ఆగిపోతాము. ఒక్కసారి వెనుకకు వెళ్ళి కథను ఆసాంతము తిరగ తోడుకోవడం చేయనందువల్ల మరియు విడివిడి భాగములను సరిగ్గా చేర్చి చూడనందువల్ల మనము స్థూలమైన ఏసుగును కోల్పోతాము.

మొత్తము కథనంతా అచ్చంగా మనస్సునందు పదిల పరచుకోవాలంటే దానిని శ్రద్ధగా వినుట, ప్రార్ధన చేయుట అవసరము. నీవు కనుగొనే ఆయా విడిభాగములు విలువ కలిగినవే కాని ఆ విడిభాగములు మొత్తము స్వరూపాన్ని నీకు చూపించలేవు.

<u>బైబిల్ కథలో ఏసుగును వెదకుట అనుదానికి ఉదాహరణ</u>

మొదట 'మార్కు 1:40-45' చదివి, ఈ కథలోని ఏసుగును నీ సమయాన్ని నీవు తీసుకుని వెదుకుకొనుము.

<u>మార్కు 1:40-45</u> : [40]ఒక కుష్టు రోగి ఆయన యొద్దకు వచ్చి ఆయన యెదుట మోకాళ్ళుని - నీ కిష్టమైతే నన్ను శుద్ధినిగా చేయగలవని ఆయనతో చెప్పి, ఆయనను వేడుకొనగా [41]ఆయన కనికరపడి, చెయ్యి చాపి వానిని ముట్టి - నాకిష్టమే, నీవు శుద్ధడవు కమ్మని వానితో చెప్పెను. [42]వెంటనే కుష్టు రోగము వానిని విడిచెను. గనుక వాడు శుద్ధుడాయెను. [43]అప్పుడాయన - ఎవనితోను ఏమియు చెప్పకుసుమీ. [44]కాని నీవు వెళ్ళి వారికి సాక్ష్యార్థమై నీ దేహమును యాజకునికి కనబరచుకొని, నీవు శుద్ధుడవైనందుకు మోషే నియమించిన కానుకలను సమర్పించుమని వానికి ఖండితముగా ఆజ్ఞాపించి వెంటనే వానిని పంపివేసెను. [45]అయితే వాడు వెళ్ళి దానిని గూర్చి విస్తారముగా ప్రకటించుటకును, ఆ సంగతి ప్రచురము చేయుటకును ఆరంభించెను గనుక, ఆయన ఇక పట్టణములో బహిరంగంగా ప్రవేశింపలేక, వెలుపల అరణ్య ప్రదేశములలోనుండెను. నలుదిక్కుల నుండి జనులు ఆయన యొద్దకు వచ్చుచుండిరి.'

నిజంగానే ఈ కథయందు చాలా అద్భుతమైన, ప్రధానమైన విలువలు ఉన్నాయి. కాని ఏసుగును నీవు చూసావా? చాలాసార్లు ఉపాధ్యాయులు దీనిని గుర్తించరు.

<u>వారు గుర్తించేవి</u> :

1. యేసు స్వస్థత చేయగలడనే ఆ వ్యక్తి విశ్వాసము.
2. స్వస్థత చేయుటకు యేసుని అంగీకారము.
3. స్వస్థత చేయగలుగు యేసుని శక్తి.
4. యేసుని కనికరము మరియు మెత్తని మనస్సు
5. కుష్టురోగిని ముట్టుకొనుటలోని యేసు ప్రేమ.
6. ఒక అంటరాని వానితో యేసు గుర్తింపు పొందిన సంఘటన

అంతలోనే వారు మిగిలిన కథ నుండి త్వరితముగా పోతూ కథలోని అంశములపై శ్రద్ధ వహించరు. బదులుగా వారికి తెలిసిన కొన్ని మాటలను పదిలము చేసుకుని, ఇతర సత్యములను కథలోనికి జొప్పించి వేస్తారు. ఫలితంగా వారు ఇంకా కొన్ని ఆసక్తి కరమైన గమనికలను చేస్తారు.

1. ఆ స్వస్థతను గూర్చి ఎవనికి చెప్పకూడదని, యాజకునికి కనబరచుకోమని యేసు చెప్పెనని వారు చెబుతారు. కాని ఆ వ్యక్తి ఎంతో సంతోషముతో పొంగిపోయి, ప్రతీవానితోను ఈ విషయాన్ని చెబుతూ యేసు చేసిన దానికి సాక్ష్యమును ఇచ్చాడని చెప్పి పిదప సంతోషము గురించి మరియు ప్రశంస గురించి ఒక ప్రసంగము కూడా చేస్తారు.
2. జరిగిన స్వస్థత గురించి కుష్టువాడు ఎవరికినీ చెప్పకూడనివాడైయున్నప్పటికీ సంతోషాన్ని ఆపుకోలేక సాక్ష్యము ఇచ్చెనని కొందరు వర్ణిస్తారు.
3. ఈ వ్యక్తి బాగా పొంగిపోయి ఉత్సాహముగా అతని స్వస్థత గురించి అందరికీ చెప్పినందువల్ల యేసు క్రీస్తు నగరము బయటకుపోయినను ప్రజలు ప్రతీ దిశ నుండి ఆయన యొద్దకు వెళ్ళారు అని మరికొందరు చెబుతారు. ఈ వ్యక్తి యొక్క ప్రకటన ప్రాచుర్యము వలన ఇంతకుముందుకంటే ఎక్కువ మంది జనులు యేసుని యొద్దకు వెళ్ళారు అని చెప్పి,

పిదప ఏ విధంగా యేసుని సర్వాధికార చిత్తము స్వస్థత పొందిన ఈ వ్యక్తి ద్వారా నెరవేరబడిందోనని ఒక ప్రసంగాన్ని కూడా చేసేస్తారు.

కాని మనమొకసారి దీన్ని పరికిద్దాము. పైన పేర్కొన్న 9 విలువలు కథ అంతటికి అచ్చమైన స్వరూపాన్ని ఇస్తున్నాయా? కేవలము సగము ఏనుగు మాత్రమే కనుగొనబడిందా?

కథలో మనము వెదికిన స్వస్థత మరియు స్వస్థత పొందగలననే కుష్టువాని విశ్వాసమనే ఎన్నో విలువలను మనమొకసారి సమాలోచనలు చేయుట మంచిది.

జరిగిన స్వస్థతను మనమెంత గంభరముగా తీసుకొంటున్నామో అంతే గంభరంగా అతని అవిధేయతను కూడా పరిశీలించాలి.

ఉగ్గపట్టలేని ఆనందం మరియు సాక్ష్యమిచ్చు మంచితనము లేదా దేవుని సర్వాధికారము గురించి బోధించడానికి ఈ కథను మనము తీసుకొంటే మనము ఏనుగును చూడలేము. కథలోని ఈ రెండవ భాగము సంతోషం గూర్చి లేదా సాక్ష్యమిచ్చుదానిని గురించి గూర్చి కాదు. ఇది మూర్ఖత్వం గురించి. దేవుడినివారి జీవితాన్నే మార్చివేసే కానుకను ఇమ్మని ప్రార్ధించి, దానిని పొందిన పిదప ఆయన ఆజ్ఞలకు వ్యతిరేకంగా అవిధేయతలో జీవించు వారి గురించి ఇది వ్రాయబడింది.

మొత్తము సత్యాన్ని గ్రహించుటకు గాను అదే వాక్యభాగములో ప్రభువు మనకు కావాలిసినంత విషయాన్ని బోధించాడు. కథకుడు/ఉపాధ్యాయుడు సమగ్రంగా సిద్ధపడాలంటే ఈ కథకు సంబంధించిన మరొక సంఘటనను చదువవలెను. ఈ కథ ముందునున్న రెండు వచనాలను చదివితే యేసుని చిత్తము మనకు స్పష్టమవుతుంది.

మార్కు 1:38-39 : [38]'ఆయన ఇతర సమీప గ్రామములందు నేను ప్రకటించునట్లు వెళ్ళుదము రండి. ఇందు నిమిత్తమే గదా నేను బయలుదేరి వచ్చితినని వారితో చెప్పెను. [39]ఆయన గలలియందంతట వారి సమాజ మందిరములలో ప్రకటించుచు దయ్యములను వెళ్ళగొట్టుచునుండెను.'

యేసు తరువాత గ్రామములకు వెళ్ళాలని, అది ఆయన చిత్తమని 38వ వచనమందు యేసు చెప్పుటను గమనించుము. కాని దురదృష్టకరముగా, ఒక వ్యక్తి యొక్క మూర్ఖత్వము వలన యేసు ఇక ముందు బాహాటముగా ఆ గ్రామములోనికి వెళ్ళలేనని కథలో మనకు ప్రభువు చెప్పుచున్నాడు.

కుష్టురోగి ఏమి చేయాలని యేసు కోరెను? యాజకుని వద్దకు వెళ్ళమని యేసు స్వస్థత పొందిన ఆ వ్యక్తిని గట్టిగా ఆజ్ఞాపించాడు. 'మోషే ధర్మశాస్త్రముననుసరించి నీవు వెళ్ళి కనబరుచుకోమని..' కనుక మొదటిగా మోషే ధర్మశాస్త్రమునకు విధేయత చూపించమని ఆ వ్యక్తికి యేసు ఆజ్ఞాపించిన దానిని అతడు అనుసరించలేదని మనం గమనిస్తున్నాము.

స్వస్థతలకు కలుగజేయు యాజకులకు సాక్ష్యమైయుండగలందులకు ఆ వ్యక్తి వారి వద్దకు వెళ్ళమని మరియు కనబరచుకోమని యేసు ప్రత్యేకించి గట్టిగా చెప్పిన నిర్ధేశాన్ని/ఆదేశాన్ని ఆ వ్యక్తి చేయలేదు. యేసుని ఉద్ధేశ్యం ప్రకారం స్వచ్ఛముగా స్వస్థతలను చేయుటను గూర్చి యాజకులు తెలుసుకోవాల్సియున్నది. కాని ఆ వ్యక్తి యేసుని మాటలను గౌరవించలేదు, యాజకులను లెక్కచేయలేదు మరియు పాతనిబంధనలోని ధర్మశాస్త్రపూర్వకమైన కానుకలను చెల్లించలేదు.

కథను శ్రద్ధగా అనుసరిస్తే (అనగా మన సొంత ఊహలను కథలోనికి చొప్పించకుండా), ఈ ప్రధానమైన సత్యము (ఈ ఏనుగు) మనకు కనబడుతుంది. ఒక అంటరానివానికి కనికరంతో అద్భుతంగా యేసు నూతన జీవితమును ఇచ్చాడు. కాని ఆ వ్యక్తి అతని సొంత మనస్సును అనుసరించి, అప్పుడే స్వస్థతను అనుగ్రహించిన వానికి అవిధేయుడైనాడు. ఇంత పెద్ద సత్యము (ఏనుగు)ను ఈ కథయందు గమనించడాన్ని చాలా మంది లక్ష్యముంచడం లేదు.

స్వస్థతను అనుగ్రహించిన వానిపై కాకుండా, పొందిన స్వస్థత పైనే ఆ వ్యక్తి ఎక్కువగా దృష్టి ఉంచాడు. బైబిల్ పాడుగునా ఎన్నో కథలలో ప్రజలు ఇదే పొరపాటును చేయడాన్ని మనం చూస్తున్నాము. ప్రజలు 'మత సంబంధమైన' పాపములను చేస్తారు. వారి ఉత్సాహంతో 'దేవుని కొరకు' కొన్ని పనులు చేస్తారు. అయితే దేవుడు దేనిని చేయమని వారికి చెప్పాడో వాటిని వినకుండా, లక్ష్యపెట్టకుండా ప్రవర్తిస్తారు. సాక్ష్యమిచ్చుట తప్పుడు పనియా? కాదు. వాస్తవానికి మనము సాక్ష్యమీయాలని మనకు ఆజ్ఞయైయున్నది. అయితే ఆ ప్రత్యేక స్థలానికి, సమయానికి యేసుని దృష్టిలో అది తప్పా?.. అక్షరాల తప్పు.

చాలాసార్లు ఉద్దేశ్య పూర్వకంగా మతసంబంధ అవిధేయతను మనము క్షమిస్తుంటాము లేదా అసలు దానిని మనము సంభాషించము. కాని బైబిల్‌లో వక్యాణించి చెప్పిన దాని ప్రకారము ఆయనకు మనము తప్పనిసరిగా విధేయులమై ఉండాలని ప్రభువు తెలియజేస్తున్నాడు.

మత సంబంధమైనప్పటికీ ఖచ్చితమైన దానిని ఖచ్చితంగా చేయాలని దేవుని చిత్తమని చెప్పుటకు ధర్మశాస్త్ర సంబంధమైన ఉదాహరణ I సమూయేలు నందు మనం చూస్తాము. అందు ఒక వ్యక్తి ఒక మత కార్యమును చేస్తాడు కాని ఆ సమయము మరియు ఆ పరిస్థితి దేవుని నిర్దేశమునకు వ్యతిరేకంగా అవిధేయతతో ముడిపడియున్నది. దేవుడు ఈ నిర్లక్ష్యత అవిధేయతను చాలా దుష్టమైన పాపముగా ఎంచెను.

I సమూయేలు 15:22-23 : [22]"అందుకు సమూయేలు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహన బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచింపుము. బలులు అర్పించుట కంటే ఆజ్ఞను గైకొనుటయును, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుట కంటే మాట వినుటయు శ్రేష్ఠము. [23]తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయను పాపముతో సమానము. మూర్ఖతను అగపరచుట మాయా విగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి. గనుక నీవు రాజుగా ఉండకుండా ఆయన నిన్ను విసర్జించెను.'

ఈ కథపై సంభాషణలను నిర్వర్తించినప్పుడు కుష్టువాని అవిధేయతకు అనుకూలంగా లేదా చివరికి సమర్థించి మాట్లాడినట్లయితే, మానవజాతి సర్వసాధారణంగా చేస్తున్న పాపమునకు మనము హక్కు కల్పించిన వారమవుతాము. కొన్నిసార్లు ఈ పాపమును గూర్చి మనము గట్టిగా ఏమీ మాట్లాడకుండా ఊరుకొంటాము. కనుక ఈ పాపము కనబడని, నిశ్శబ్దమైన కుతంత్రమైయున్నది. 'దేవుని చిత్తమును ప్రక్కనపెట్టి మన సొంత చిత్తమునే ప్రాముఖ్యం చేసుకొంటామా?' అలా దేవుని చిత్తమును మనము దాటవేస్తే, లెక్క చేయకయుంటే అది నిర్ద్వందముగా పాపము. విధేయత లేకపోవడమే అవిధేయత (పాపము).

కథలోని ఈ రెండవ భాగములోని కార్యము మరియు అవిధేయతకు కలుగు పర్యవసానాన్ని మనము ఉపేక్షించరాదు. కుష్టువాని అవిధేయతను మనము క్షమించివేస్తే దేవుని చిత్తమును క్రింద పెట్టి, దానిపైన అగౌరవంగా మన చిత్తాన్ని స్థాపించుకొనడమే అవుతుంది. ఈరోజున విశ్వాసులు పలికే ఈ మాటలను వినడం ఎంత విచారకరము! 'ఈ పరిస్థితి గురించి దేవుడు ఆయన వాక్యమందు ఏమి చెబుతున్నాడో నాకు తెలుసు. కాని దానికి తేడాగా నేను చేసే దానికి నాకు మంచి కారణములున్నాయి.' హాస్యంగా ప్రజలు వారి క్రియలను ఈ విధంగా వర్ణించుకోవడం మనం అప్పుడప్పుడు చూస్తుంటాము. 'దేవుని వాక్యమును నేను ఈ విషయంలో పాటించను. ఎందుకంటే ఆయన చేసిన నిర్ణయముల కంటే నేను మేలైన నిర్ణయాలను చేస్తాను.'

కథలోని ఒక భాగముపై మనమెంతో సమయాన్ని వెచ్చించితిమి. ఈ ప్రత్యేక వాక్యభాగమును మేము ఎంపిక చేసుకున్నాము. ఎందుకంటే ఈ మాదిరి కథను ప్రజలు సరిగ్గా గ్రహించుట లేదు. దీని ఫలితంగా రెండవ ముఖ్యభాగము ప్రజలు తెలుసుకోవడం లేదు. ఎంత సులభంగా ఒక కథయొక్క మొత్తం స్వరూపాన్ని ఎలా కోల్పోతున్నామో, అలా కోల్పోయినందువలన దేవుని పూర్తి సందేశాన్ని ఎలా గ్రహింపలేకపోతున్నామో మీకు ప్రత్యక్ష పరచాలని మేము కోరుకొనుచున్నాము.

ఒక కథను బోధించుటకు మేము సిద్ధపడునపుడు మేము ఒక గంభీరమైన బాధ్యతను తీసుకొంటాము. ఈ ఏనుగు సాదృశ్యం ద్వారా దేవుడు చెప్పిన దానినంతటినీ మేము శ్రద్ధగా, ఆద్యంతము క్షుణ్ణంగా తెలుసుకోవాలని భావిస్తాము. 'చెవిగలవాడు వినునుగాక!' అది వాక్యము బోధిస్తుంది.

ఎస్‌టిఎస్‌నందు ప్రతీ కథను మేము చెప్పేటప్పుడు ఎస్‌టిఎస్ విధానములను అవలంభిస్తూ కథ యావత్తు మేము సమగ్రంగా అర్థం చేసుకోవడానికి దేవునియందు విశ్వాసముంచి ప్రార్థన చేసుకుంటాము. అదేవిధంగా కథలోనున్న అన్ని విడిభాగములు ఏవిధంగా మాకు కథ పూర్తి స్వరూపాన్ని చూపిస్తుందని మేము జాగ్రత్తగా పరిశీలన చేసుకుంటాము.

కుష్టురోగి కథలో అవిధేయతకు కలిగిన ఫలితం ఏమయిందని దేవా మాకు కనబరచమని ప్రార్థించాము. అయితే ఎన్నో ఇతర బైబిల్ కథలలో ప్రజలు చేసిన పాపానికి ఏ పర్యవసానం కలిగిందో మనకు తెలియజేయబడలేదని కూడా గమనించండి!. ఆ కథల నుండి కూడా దేవునికి విధేయత చూపించు జ్ఞానమును గూర్చి మేము బోధిస్తాము. అవిధేయత వలన కలుగు ఫలితాలకు భయపడి కాదు కాని, ఆయన నాయకత్వం, పరిపాలనను మేము విశ్వాసము

ఉంచు కారణము వలననే మార్కు సువార్తనందున్న ఈ కథను మేము బోధించినపుడు మనకు నూతన జీవాన్ని మరియు స్వస్థత పొందిన ఆనందాన్ని కలుగజేసే రక్షకునికి వ్యతిరేకంగా అవిధేయత చూపిస్తే, దాని ఫలితం ఎంత విచారకరమనే భావాన్ని సభ్యులు పొందడానికి మేము తోడ్పడుతాము. ఈ కథలోని అవిధేయతను స్పష్టం చేయకుండా దాటవేస్తే, కథకే పట్టుపోతుంది. బలముండదు. దేవునికి విధేయత కలిగియుండవలెననే బోధతో మేము విశ్వాసులను ప్రోత్సాహపరచలేము.

ఒక కథయందు పాపము వలన కలుగు ఫలితమును గూర్చి వ్రాయబడకపోయినను, ఆ ఫలితములు ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉన్నట్లేనని తెలుసుకొనుము. ఈ భౌతికమైన ప్రపంచములో పాపము వలన కలుగు జీతము కనిపించకపోయినను, మన పాపములు దేవుని హృదయమును నొప్పింపజేస్తుందని, తత్ఫలితముగా మనకు శాంతి, సమాధానములు కరువైపోతాయని తెలుసుకొనుము.

వాస్తవంగా ప్రతీ కథలోనూ అనేకమైన అద్భుతమైన విలువలు ఒక స్థూల స్వరూపమును కలిగిస్తాయి. ఈ కథను పదేపదే చెప్పుకొనుట ద్వారా, కథలో ఇమిడియున్న ఇంకా ఎన్నో విలువలను కథకునికి, వినేవారికి మరియు సంభాషించేవారికి పరిశుద్ధాత్మ బయలుపరుస్తుంది.

అధ్యాయము - 8 : నిరక్షరాస్యులు మరియు నోటిమాటల బైబిలు పాఠశాలలు

అక్షరాస్యులతోను మరియు నిరక్షరాస్యులతోనూ సభలు : తరచుగా విద్యలేనివారే ఎస్‌టిఎస్ సభలకు వస్తుంటారు. కనుక నేర్చుకొనవలసిన కథలను వారికి చదివి వినిపించవేయాలి, వారికి చెప్పాలి లేదా ఏదైనా ఒక ఆడియో కేసెట్‌ను వారి కొరకు వేయాలి.

సభలయందు ముందుగా సిద్ధం చేసిన కథలు అవసరమయినపుడు, మేము సూర్యరశ్మితో నడుచు టేపు రికార్డర్లలో ఆడియో కేసట్లను వాడతాము. దేవుని కథలను మరియు క్రొత్త నిబంధనలను వారి మాతృభాషలో వినిపించవేస్తాము. అంతేగాక దేవుని కథల ప్రాజెక్టు రికార్డు కావడం కొనసాగుతుంది. కొన్ని క్రొత్త కథలను కూడా వాటికి చేర్చబడటం జరుగుతుంది.

సభ అనంతరము సభకు వచ్చిన వారికి ఒక్కొక్కరికి వారి గ్రామమునకు సంబంధించి ఒక ప్లేయర్ కూడా ఇవ్వబడుతుంది. పుచ్చుకున్నవాడు ఆ ప్లేయర్‌ను జాగ్రత్తగా వినియోగిస్తూ భద్రంగా కాపాడుకోవాలి. ఆ గ్రామంలో ఉన్న వారికి దాని ద్వారా కథలను వినిపించడం వలన అనేకులు నేర్చుకోగలరు.

ఎన్నోసార్లు మొత్తం గ్రామమంతా ఆ బైబిల్ కథలను విని తెలుసుకుంటారు. ఆ ప్లేయర్స్ చాలా విలువైన దానిగా పరిగణిస్తారు. ఆ పాస్టరుకు వినేవారు కానుకలను కూడా ఇస్తారు. వాటిని ఆ పాస్టరు అతని పరిచర్య నిమిత్తము వాడతాడు. నిరక్షరాస్యులందరికీ అనేక బైబిల్ కథలను నేర్చుకునే గొప్ప అవకాశం కలుగుతుంది. కథలను స్వచ్ఛందంగా ఉంచు నిమిత్తము ఆ కథల ప్రసారంలో కొన్ని సూచన వాక్యములను పొందుపరిచాము.

ఆసక్తికరంగా ఈ పుస్తకమునందు పేర్కొనబడిన ఎస్‌టిఎస్ తర్వీదు ప్రపంచ దేశములన్నిటియందు అక్షరాస్యులకు మరియు నిరక్షరాస్యులకు అందుబాటులో ఉంచబడింది. చాలాసార్లు కథను స్వయంగా చదివి నేర్చుకునే విద్యావంతులకన్నా, విని నేర్చుకునే విద్యాహీనులే ఎక్కువ ఆసక్తిని, శక్తి సామర్థ్యమును చూపిస్తారు.

ఇంకా ఆశ్చర్యమేమిటంటే నిరక్షరాస్యులే కథలో లోతుగా ఇమిడియున్న అనేకమైన ఆత్మీయ సంపదలను వెదికి వెలికి తీస్తారు. ఏది ఏమైననూ నిరక్షరాస్యులైనా లేదా అక్షరాస్యులైనా మొదటిలో ప్రశ్నలను రూపొందించుకొనుటకు ప్రయాసపడతారు. ఎందుకంటే సంభాషణల ద్వారా ఈ ప్రశ్నలే ఇతరులకు పరిశోధనను నేర్పించవలసియున్నది. చదువుకొన్నవారు మరియు చదువులేనివారికి కూడా ఒకేవిధంగా ప్రశ్నలను రూపొందించుకోవడం ఒక సాధనా నైపుణ్యమవుతుంది.

ఊహించని అన్వయింపు : ఉగండా దేశము నందున్న ద్వానిరోలోని ఒక సభయందు ఒక వృద్ధుడు ఒక సందేశాన్ని ఇచ్చాడు. ఆఫ్రికానందు టిబిఎస్‌పి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఒక సేవకుడు మరియు నేను ఆ విషయాన్ని ఎన్నడూ మరచిపోలేము.

ఇక్కడనున్న ప్రజలు పేదవారు, ఇక్కడనున్న విశ్వాసులెవరూ చదువలేరు. ఈ ప్రాంతము చాలా వెనుకబడిన అనాదికాలము వంటిది. ఒక విశిష్టమైన కథకుడు ఐదుగురు సభ్యులకు ఒక చెట్టు క్రింద అతని మొదటి ఎస్‌టిఎస్ కథను చెప్పాడు. ఈ కథను ఆ సభ్యులు ఇది వరకు చదువలేదు, వినలేదు. ఈ వృద్ధ కథకుడు రెండవ రాజులు గ్రంథము నుండి 'పోయిన గొడ్డలి తల' అనే కథను చెప్పాడు. సంభాషణలు చేస్తూ, ఆ సభ్యులను కథలోనికి నడిపిస్తుండగా, నేను దానినంతా గమనించాను.

పిదప ఆ కథకుడు అన్వయింపులను చేయుటను ప్రారంభించాడు. ఎలీషా యొక్క శిష్యుడు ఒకని యొద్ద నుండి గొడ్డలి తలను అరువు తెచ్చుకున్నాడు. అది ఎక్కడో పోయింది. అందుకతడు ఎంతో వ్యధ చెందాడు. అప్పుడా సభ్యులు అవును అన్నట్లుగా తలలూపారు. పిదప దేవుడు మరియు ఎలీషా శిష్యునిపై ఎంతో ఆసక్తిని చూపించి, పోయిన దానిని వెదికి తిరిగి పొందుటకు ఎలా సహాయపడ్డారనే విషయాన్ని వారు చర్చించారు.

ఎక్కడ నుండియైనా అరువుగా తెచ్చుకున్నది ఏమైనా నీ ఇంటిలో ఉన్నదా? అందుకా సభ్యులు ఒకనివైపు మరొకరు చూసుకుని, భుజాలను తడుముకున్నారు.

కథకుడు పట్టుదలగా వెంబడిస్తున్నాడు. 'నీ సొంతది కాని ఏ వస్తువు నీ ఇంటిలో ఉన్నది?' ఇందుకు ఆ సభ్యులు కాదు అన్నట్లుగా తలలూపి, 'మా సొంతం కాని ఏదియు మా ఇళ్ళలో లేదు.' అని అన్నారు. వారి గృహములలో చాలా తక్కువ వస్తువులు మాత్రమే ఉంటాయి.

ఈ కథకుడు అందుకు కొంత చిరాకుపడ్డాడు. ఎందుకంటే ఇతడు కనుగొన్న అంశమును ఇతరులు కనుగొనలేకపోతున్నారు. అప్పుడు 'మీ భార్యల గురించి ఏమిటి? మీరు వారిని సొంతం చేసుకున్నారా?' అని ప్రశ్నించాడు.

'అవును, మేము సొంతం చేసుకున్నాము'ని అందరూ కలసి బదులిచ్చారు. 'వారిని సొంతం చేసుకొనడానికి వారి మనుష్యులకు మేము నాలుగు మేకలను ఇచ్చాము.'

'నాకు తెలుసు'నని కథకుడు చెప్పాడు. కాని ఆ మేకలకు జీవమునిచ్చినది ఎవరు? ఆ మేకలను పెంచడానికి నీకు సామర్థ్యమును ఎవరిచ్చారు? - దేవుడే.. కనుక మీ భార్యలు దేవుని సొంతమైయున్నవి. మీకు వారు సొంతం కాదు. అందుకు సభ్యులు కొంతసేపు తీవ్రంగా చూసి, పిదప ఆ కథకునితో సమ్మతించారు. 'సరే, మీ భార్యలను మీరెలా చూస్తున్నారు? మీ సొంతమైనట్లా లేదా దేవుని నుండి అరువు తెచ్చుకున్నట్లా? నా భార్య నా సంపాదనయన్నట్లుగా నేను ఆమెను కొట్టి కాళ్ళతో తొక్కేవాడిని. దానిని ఎప్పుడూ కొట్టాలంటే అప్పుడు కొట్టేవాడిని. కాని ఆమె దేవుని నుండి నాకేయబడినది. నా సొంతది కాదు! ఆమెను మరియు నా పిల్లల్ని కూడా దేవునికి చెందిన వారిగా నేను చూడాలి.

అప్పుడు అతడు ఏడ్పుట ప్రారంభించాడు. పిదప సిగ్గుతో ప్రక్కకు తిరిగాడు. పిదప దేవుని యొద్ద పశ్చాత్తాపపడ్డాడు. పరిశుద్ధాత్మ కూడా అదే సందేశాన్ని సభ్యులకు చెబుతుంది. కనుక వారు నిమ్మళించారు. వారి కళ్ళ నుండి కన్నీరు కారడం ప్రారంభించింది. పశ్చాత్తాపమనే భావాలతో ఆ సభ కొన్ని క్షణాలు నిశ్శబ్ధమైపోయింది.

ఈ కథ నాకు సంబంధించియుండటంతో, నా తల తిరిగిపోయింది. నిజంగా ఆ సందేశము కథలోనున్నదా? అరువు లేదా చేబదులు తెచ్చుకొనడమనే అంశమును, దాని విలువను వర్ణించుటకు బరువుగా చెప్పబడినది. అయితే ఇది ఒక యోగ్యమైనదిగా కనబడుతుంది. పిదప నాలో నేను ఇలా తలంచాను. 'నేను ఎలా నా ఆఫీసు సిబ్బందిని చూస్తున్నాను? వారు నాకు సొంతమైనట్లు, వారేదైనా పొరపాటు చేస్తే కోపపడి విమర్శిస్తున్నానా? లేదా వారిని నేను దేవుని యొద్ద నుండి అరువుగా పొందానా? ఇందు నిమిత్తము నా హృదయములో ఒక తీర్మానం ఏర్పడింది.

(ఈ నిరక్షరాస్యుడైన వృద్ధుడు ఏమైనా తర్కమును, ప్రభలమైన హేతువులను చూపిస్తూ, దేవుని వాక్యము అన్వయిస్తున్నాడా? కథలోనున్న ముఖ్యమైన సత్యమును సభ్యులు కనుగొనగలందులకు నడిపించే ప్రశ్నలను ఆ కథకుడు వేసాడా? మరో ఇతర సంస్కృతిలో ఒక నిరక్షరాస్యుడు అన్ని తెలిసిన ఒక అక్షరాస్యునికి ఈ ఆత్మీయ అన్వయింపును నేర్పించగలడా? అవును, అవును, అవును)

<u>నోటి బైబిల్ పాఠశాలలు</u> : బైబిల్ విద్యను లోతుగా జరిగించే సభలయందు చూస్తున్న ఆసక్తి నుండి నోటి బైబిల్ పాఠశాలలు (ఒబిఎస్‌లు) ఎన్నో పుట్టుకొస్తున్నాయి. ఆ పాఠశాలల కల్పనను ప్రోత్సాహపరుస్తున్న సమాజముల నుండి వస్తున్న పాస్టర్లు, నాయకులు నేర్చుకొనుటకు ఎక్కువ అవకాశమును ఇమ్మని అడుగుచున్నారు.

ఈ పాఠశాలల యందు చేరుటకు అభ్యర్థులను ఎంపిక చేసి, సిఫార్సు పంపాలి. 12 మంది ఎంపిక చేయబడినారు. అందులో దాదాపుగా అందరూ ఒక సభకు హాజరయ్యారు. పిదప ఎంపిక చేయబడిన 12 మంది ఒక ఎస్‌టిఎస్ ఇన్‌స్ట్రక్టర్ ద్వారా అదనంగా మరో వారం రోజుల పాటు ప్రత్యేక తర్ఫీదును పొందుతారు. ఆ ఉపదేశకుడే తదుపరి దినములలో ఒబిఎస్ అబ్జర్వర్‌గా పాత్రను తీసుకుంటాడు.

చాలా పాఠశాలలు ఒక సంవత్సరము పాటు నడుస్తాయి. ఆ కోర్సు అయిపోయిన తరువాత ఒకేసారి రెండు వారముల తరగతులకు విద్యార్థులు హాజరయి, రెండు వారాలు ఎవరింటికి వారు వెళ్ళిపోతారు. కొందరు ప్రతీ రోజు అక్కడకక్కడే తిరుగుతూ నేర్చుకుంటారు. రెండు వారముల తరగతి ముగింపుకు ముందు మూడు రోజులు పర్యవేక్షకుడు తరగతిని గమనిస్తుంటాడు. స్థానికులైన విద్యార్థులు అక్కడే వారి భోజనాన్ని కొనుక్కుంటారు లేదా ఇంటి నుండి తెచ్చుకుంటారు. స్థానిక పాస్టర్లు, విశ్వాసులు అవసరత కలిగిన విద్యార్థులకు గృహవసతిని కల్పిస్తారు.

విద్యార్థులు నేర్చుకొనవలసిన విద్య మొత్తము 210 బైబిల్ కథలను ఎస్‌టిఎస్ విధానములో నేర్చుకుని, సంభాషణలు మరియు వినియోగము చేయగలగాలి. విద్యా కాలము పూర్తయ్యే నాటికి ఏ విద్యార్థి అయినా కొన్నింటిని ఇంకా నేర్చుకోవాల్సి వస్తే, అతనికి పట్టా ఇవ్వరు. మొత్తము కథలన్నీ నేర్చుకొనేంత వరకు వేచియుండాలి. ఎస్‌టిఎస్ సభల యందు నడిపించగల ప్రజ్ఞ, పాఠవములు, బయట ప్రాంతములలో పనిచేయుట అనేవి తర్ఫీదు కాలములో ఒక భాగముగా ఇచ్చే శిక్షణలు లేదా ప్రాక్టికల్స్.

ఒక బిషప్ గారు ఒక అద్వితీయమైన ఒబిఎస్‌ను నిర్వహించారు. పువ్వుల తోటలలో పనిచేసే ఈయన సంఘస్తులు మధ్యాహ్న భోజన వేళలలో ఒక చోట కలుస్తుంటారు. వీరందరూ వారానికి ఐదు కథలు నేర్చుకొని

సంభాషించేందుకు వీరికి నాలుగు వేర్వేరు స్థలములలో తరగతులను ఏర్పాటు చేసారు. మిగిలిన పనివారు కూడా ఈ కథలను వినాలని ఆశించారు. కనుక వారిని చేర్చుకున్నారు. మొదటి నాలుగు నెలల కాలములోనే ఎంతో మంది ప్రజలు రక్షించబడి 16 క్రొత్త దేవాలయములు స్థాపించబడినాయి.

కొన్ని ఇతర 'వ్యాపార వ్యక్తులు' వారి పని అనంతరము ప్రతీ రోజు ఒబిఎస్ నందు కలుసుకుంటారు. ఈ రెండు పాఠశాలల యొక్క ఉద్ధేశ్యము మొత్తం 210 కథలను ఒక గమ్యముగా నేర్పించుట.

ఇండియానందు ప్రతీ సాయంత్రము గృహముల యందు ఒబిఎస్ తరగతులు నిర్వహించబడతాయి. మూడు లేక నాలుగు కుటుంబములు ఒక పాఠశాలగా పిలువబడతాయి.

ఫిలిప్పియన్స్ నందున్న ఒక సృజనాత్మక నాయకుడు వారమునకు ఒక రేడియో ప్రోగ్రామ్ చేసేవాడు. ఆ రేడియో స్టూడియోనందు ఉంచిన కొద్ది మందికి అతడు ఎస్‌టిఎస్ విధానములో ఒక బైబిల్ కథను చెబుతాడు. ఇతడు అడిగే ప్రశ్నలకు ప్రజలు ఫోన్ చేసి, సమాధానములను లేదా గ్రంథము నందు సూచించు వాక్యములను చెబుతారు. కొన్ని సందేశములు తీవ్రవాదులచే ఆక్రమించబడిన ప్రదేశములలోని ప్రజల యొద్ద నుండి కూడా వస్తాయి.

పిదప అతడు రేడియో ప్రోగ్రామ్ నందే ఒక సభను ఏర్పాటు చేయాలనుకున్నాడు. ఇతడు ఒబిఎస్ గురించి రేడియో ప్రసారంలో మాట్లాడుచుండగా పొందిన విజయాలు అనేకం. ఈ రేడియో ప్రసంగములను వినేవారు ఫోన్ చేసి ఇలా అడుగుచున్నారు. 'మా దీవినందు మీ ఒబిఎస్‌ను ఒక దానిని స్థాపించవచ్చు కదా!'.

వారి అభ్యర్ధనలను బట్టి ఒబిఎస్ మొబైల్ (ప్రయాణించే) పాఠశాలలు స్థాపించబడ్డాయి. 3 స్థానములలో 7గురు, 13 మంది, 17 మంది వారి వారి స్థానములలో కలుసుకుంటూ, కథలను నేర్చుకున్నారు. ఈ విద్యార్థులు ప్రతీ వారము 3 సార్లు వారి ఎస్‌టిఎస్ ఉపదేశకులకు కథలను చెప్పమని, కథలలో కనుగొనిన సత్యములను బోధించమని ఫోన్ చేసి అడిగేవారు.

ఇలాంటి అనేకమైన విధానములలో నడిపించే ఒబిఎస్ పాఠశాలల సంఖ్య స్థాపించిన మొదటి రెండు సంవత్సరములలోనే మొత్తము 9 దేశాలలో 1 నుండి 60 వరకు స్థాపించబడ్డాయి.

ఒబిఎస్ పాఠశాలలో సుమారు 40 శాతం మంది విద్యార్థులు బోధనను పూర్తిగా పొంది, పట్టభద్రులయ్యారు. వారిలో చాలామంది ఇది వరకే పాస్టర్లు లేదా సువార్తీకులుగా పనిచేస్తున్నవారే.

ఒబిఎస్ నందు పూర్తిగా అభ్యాసము చేసిన విద్యార్థులు 95 శాతం

<u>నోటి బైబిల్ పాఠశాలల ప్రభావము - మానసిక భంగపాటు, ఆశ్చర్యం పిదప భయముతో కూడిన గౌరవం</u>

ఆఫ్రికా దేశము నందు డైరెక్టరుగా పనిచేస్తున్న ఒక సేవకుడు ఒక అత్యవసర ప్రశ్నవేసి, మాకొక కంగు తినిపించాడు. 'లేక్ విక్టోరియా దీవినందు పనిచేస్తు ఆఫీసు సిబ్బందికి ఒక క్రొత్త సమస్య ఎదురయ్యింది. ఈ ప్రాంతమునందున్న వారు బహు భార్యత్వము లేదా బహు భర్తత్వమును పాటిస్తారు. అంతమాత్రమే కాదు, ఇక్కడనున్న పాస్టర్లు మరియు సేవకులు కూడా ఈ సాంప్రదాయమునే పాటిస్తున్నారు. మేమేమి చేయాలి! ఈ సమస్యపై ప్రసంగించడానికి మేము బైబిల్ నుండి ఏమైనా ప్రత్యేక పాఠములను సిద్ధపరచుకోవలెనా?'

ప్రారంభమైన ఆ కంగుపాటు తరువాత, ఏ కథలను చెప్పాలో తెలియపరచమని నేను దేవుడిని ప్రార్థించాను. చాలా త్వరితంగా ఆయన నా మనస్సుకు మేము నిరంతరము చెప్పుకునేదానిని గుర్తు చేసాడు. 'ప్రజలు ఏ పాఠములను నేర్చుకోవాలని నీవు కోరుకుంటున్నావో, ఆ ప్రత్యేక పాఠములను నీవు వెదకవలసిన అవసరము లేదు. వినేవారికి సభ యొక్క క్రమపద్ధతి చొప్పున కథలను యధావిధిగా ఎల్లప్పుడు చెబుతూ కొనసాగించవలెనని పరిశుద్ధాత్ముడు తెలియజేస్తున్నాడు.'

'నీకు పూర్తి నమ్మకంగా ఉందా?' అని మా డైరెక్టరు అడిగాడు. 'ఈ ప్రాంతమెంత దూరంగా చాటుగా ఉన్నదో జ్ఞాపకము చేసుకొనుము. నాకు ఫోన్ చేసిన ఉపదేశకుడు ప్రస్తుతము ఒక చెట్టు కొమ్మపై కూర్చున్నాడు. ఈ దీవి యొక్క ఒడ్డు ప్రాంతములో ఒక్క స్థలమునందు నుండి మాత్రమే సెల్‌ఫోన్ కవరేజ్ అవుతుంది. అక్కడ ప్రజలు ఫోన్ కవరేజ్ కోసం ఇక్కడే ఒక చెట్టును ఎక్కాలి. ఇదేనా నీ తుది సమాధానము?'

అవును ఈ సమాధానము మాత్రమే దేవుని చిత్తము అని నేను ఆలోచించితినని అతనికి నేను హామీనిచ్చాను. ఇక్కడి క్రైస్తవ ప్రజల జీవితములలో బహు మందితో కూడిన లైంగికత్వము ఒక భాగము కాకూడదని మాకు స్పష్టంగా తెలిసినప్పటికినీ దీనిని ప్రభువుకే వదిలివేసారు. తగిన సమయ మందు ఆయనే దీనిని బోధిస్తాడు. పిదప ఆ ఉపదేశకుడు చెట్టు దిగిపోయాడు. అప్పుడు మేమందరము ప్రార్థన చేసాము.

సభ ముగిసినతరువాత, ఉపదేశకులు ఇంటికి పోయి, ఈ క్రింది నివేదికను మాకు పంపారు.

'తర్కీదు కాలములోని 3వ రోజున ఒక గుంపు వారు ఒక కథను సిద్ధము చేస్తూ, ఒక తీవ్రమైన సంభాషణలో పడ్డారు. - నీవు ఊహించగలవు - పాలిగామి. ఆశ్చర్యకరంగా ఉపదేశకులెవరూ ఈ అంశాన్ని పైకి లేవనెత్తలేదు. ఏదీయును తీర్మానించబడలేదు. కాని ఆ సభ్యుల హృదయముల యందు పరిశుద్ధాత్ముడు ఒక విత్తనమును నాటాడు.

ఈ విశ్వాసులు, వారి పాస్టర్లు మమ్మును గుమిగూడి ఇలా చెప్పారు. - మా దీవికి క్రైస్తవ ఉపదేశకులు రావడం ఇదే మొదటిసారి. మీరు మాకు బైబిల్‌ను తెచ్చారు. మేము అర్థం చేసుకోగల రీతిలో మీరు మాకు బైబిల్‌ను అందించారు. వారి దీవియందు ఒక నోటిబైబిల్ పాఠశాలను స్థాపించమని మమ్మల్ని బ్రతిమలాడారు. 'సరియని' మేము బదులిచ్చాము.

రెండు వారముల తరువాత పాఠశాల ప్రారంభమయ్యింది. పాఠశాల ప్రారంభించిన 3 నెలలో మా డైరెక్టరు వద్ద నుండి ఆశ్చర్యకరమైన ఒక నివేదిక మాకు వచ్చింది. (అప్పటికి 12 మంది విద్యార్థులు 60 కథలను నేర్చుకుని సంభాషిస్తూ ఉంటారు.) మా డైరెక్టర్ ఇలా నివేదించాడు. 'ఈ విద్యార్థులలో మార్పు తీసుకునిరావడానికి ఏ కథలను దైవశక్తి మాతో చెప్పించినదో మాకు తెలియదు. కాని ఈ ప్రాంతమునందున్న పాస్టర్లు 'పాలిగామి (బహు భార్యత్వము లేదా బహు భర్తత్వము) తప్పు సాంప్రదాయమని నిర్ణయాన్ని తీసుకున్నారు. ఎక్కువ మంది స్త్రీలతో శృంగారించరాదనే వాగ్దానాన్ని చేసి, ఆ ఆచారమును మానివేసారు. అంతేగాక దైవ వాక్యమును ఘనపరచవలెనని పాస్టర్లు ఒక భార్యకంటే ఎక్కువ దానిని కలిగియుంటే, అతడు పరిచర్యకు యోగ్యుడు కాదని, అతనిని తీసివేయవలెనని కూడా వారు సమ్మతించారు.' అప్పటి నుండి ఈ అమూల్యమైన విశ్వాసులు వారి నిర్ణయానికి సత్యముతో కట్టుబడి జీవించారు.

వారియొక్క ఒక్క సంవత్సరపు విద్యాభ్యాసం పూర్తి అయిన పిదప మరియు 12 మంది విద్యార్థులు పట్టభద్రులైన పిదప వారు వెళ్ళి, మరొక ఒబిఎస్ పాఠశాలలను స్థాపించారు.

అంతేగాక మొదటి సభను ప్రారంభించి, నడిపించమని అడిగి, మమ్మల్ని ఆహ్వానించిన వ్యక్తి ఈ క్రింద నీయబడిన సాక్ష్యమును ఇచ్చాడు.

> ఆఫ్రికా ఎస్‌టిఎస్ డైరెక్టర్‌ను ఒప్పించాలని నేను 3 సంవత్సరములు ప్రయత్నించాను. మా అనాథాశ్రమం కొరకు ధనము అవసరము. ఆయనకు గల ప్రాశ్చాత్య దేశాల సంబంధాలతో మాకు ఖచ్చితంగా సహాయం చేయిస్తాడు అని నేను తలంచాను.
>
> గత సంవత్సరమందు మేమిద్దరము కలిసాము. కాని ఆయన నాకు డబ్బును ఇవ్వలేదు. దానికి బదులు ఆయన బృందం లేక్ విక్టోరియా దీవినందు నాకు మరియు నా సహచర విశ్వాసులకు బోధలు చేసి, దేవుని వాక్యము నుండి ఎలా నేర్చుకొనవలెనో చెప్పారు.
>
> గత వారమునకు సంబంధించి ఈ నివేదికను ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. మొత్తము 70 మంది అనాథులకు సహాయము ఇవ్వబడింది. అసగా దేవుని యందు రూపాంతరము చెందిన మన సమాజము ద్వారా మన సొంత అనాథలకు సహాయము కలుగుతూ ఉంది.

(ఒక సమాజమంతటిలో కలిగిన విప్లవాత్మకమైన మార్పును చూస్తూ, నేను భయపడ్డాను. మంచి అవగాహనతో దేవుని వాక్యమును వినిన ప్రజలు మారుమనస్సును పొందారు. ఇది వారిలో లోతుగా పాతుకొనిపోయిన ఒక చెడు ఆచారమును మార్చి వేసింది. ప్రజలలో వారి ఆస్తి సంపాదనకు కొంత నష్టం కలిగించినా, వారు నిస్సహాయులైన అనాథల యెడల వారి ప్రేమను ప్రదర్శిస్తున్నారు. దేవుని వాక్యమును నిజముగా నెరవేర్చుదానిని గురించి యాకోబు 1:27 నందు వ్రాయబడింది. 'తండ్రియైన దేవుని ఎదుట అపవిత్రము కానిది మరియు నిష్కళంకమైన విశ్వాసము ఏమనగా తండ్రిలేని అనాథలను, విధవరాండ్రను వారి ఆపత్కాలములయందు దర్శించి, పరామర్శించుటయే మరియు ఈ లోకము నుండి ఏ మచ్చనైనను పొందక పవిత్రముగా తనను తాను కాపాడుకొనుటయే'. ఈ దీవియందున్న ప్రజలలో మరియు వారి నడవడికలో వచ్చిన నీతివంతమైన మార్పును ఈ వాక్యము పరిపూర్ణముగా వర్ణిస్తుంది.)

పట్టభద్రులు కొనసాగుతున్నారు : నిధులు సమకూరుతుండగా, ప్రతీ ఒబిఎస్ పట్టభద్రుడు ఒక సోలార్ ఆడియో ప్లేయర్‌ను కానుకగా పొందుతున్నాడు. పట్టా తీసుకొనిన తరువాత చాలా మంది పాస్టర్లుగా, ఉపాధ్యాయులుగా, సువార్తీకులుగా పనిచేస్తున్నారు. ఆయా పరిచర్య ప్రదేశములతో కలిసి వారిలో 25 శాతం మంది క్రొత్త ఒబిఎస్ పాఠశాలలయందు పర్యవేక్షకులుగాను, ఎస్‌టిఎస్ ఉపాధ్యాయులుగాను సేవ చేస్తున్నారు. ఉపదేశకులు జీతములేని స్వచ్ఛంధ కార్యకర్తలుగా పనిచేస్తున్నారు. వారు పిలువబడినప్పుడు, వారికి అవసరమయినపుడు టీజిఎస్‌పి వారికి

కనీస ప్రయాణపు ఖర్చులను, ఆహారపు ఖర్చులను అందిస్తుంది. ఆర్థిక భారము కలిగినవారికి కనీసపు గౌరవవేతనము ఇవ్వబడుతుంది.

ప్రాదేశిక నియామకం : ఒక దేశమునందంతటానున్న పాఠశాలల్లో పనిచేయుటకు ఒక దేశపు డైరెక్టరుకు ఒక ఆహ్వానం వచ్చినది. పాఠశాలల ద్వారా పరిచర్య జరుగుతున్నప్పటికీ ఈ దేశమునందు ఎస్‌టిఎస్ ఆఫీసు సిబ్బంది క్రియాశీలంగా చురుకుగా సభలను నిర్వహిస్తూ, ఒబిఎస్‌లను పర్యవేక్షించుచున్నది. నిధులను, కాలమును, సిబ్బందిని ఒక పథకం ప్రకారము సమర్థవంతంగాను మరియు శక్తివంతంగాను వినియోగించుకొనుటకు ప్రాదేశిక నియమాకం చేయాలనే ఆహ్వానము మాకు ప్రేరణను కలిగించింది.

ప్రతీ మండలంలోనూ ఈ పథకము పరిచర్యను, సభ తరగతులను మరియు ఒబిఎస్‌లను సమైక్యం చేస్తుంది. ఒక మండలంలో సుమారు 25 విభిన్న గ్రామాలుంటాయి. 9 నెలల కాలంలో 3గ్గురు ఉపదేశకులు 3 విభిన్న సమయములలో ఒక మండలములో పనిచేస్తారు. ఆ 3 తర్ఫీదులు పూర్తి అయిన తరువాత, ఆమండలములో క్రొత్తగా స్థాపించబడిన ఒబిఎస్‌లను ఎప్పుడూ దర్శించడాన్ని కొనసాగిస్తారు. ఆపైన 11 నెలల కాలంలో నెలకొకసారి ఆ ఉపదేశకుడు దర్శిస్తూ, ఒబిఎస్‌ను పర్యవేక్షిస్తూ, ప్రోత్సహిస్తాడు.

ఈ నియామకమునందు దేవుని కథల పుస్తకములు, బైబిల్ కథలు కలిగిన సోలార్ ఆడియో ప్లేయర్లు, ఇతర పనరులు కానుకగా ఈయబడతాయి. ఎందుకనగా అతడు చేసే ప్రతీ ప్రయాణము చాలా పనులను నెరవేర్చాలి. ప్రయాణపు ఖర్చులు, భోజనపు ఖర్చులు కలసి రావలెను. ఒక మండలములో చాలాసార్లు 2,500 మందికి పైగా అభ్యాసకులు ప్రభావితం చేయబడతారు. దర్శనములన్నీ పూర్తి అయిన తరువాత స్థానికమైన సేవకులు తర్ఫీదును మరియు సరంజామాను పొందుతారు. అర్థమయ్యే రీతిలోనూ, అన్వయించబడే విధంగానూ బైబిల్‌ను ఉపయోగిస్తూ, నియామకమైనవారు ఇతరులను నడిపిస్తూ సేవ చేయాలి.

అధ్యాయము-9 : ఏదు ముల్లును పెరికివేయుట - ఆలోచనలలో రూపబేధమును తెలుపు మలుపులు

ఏదుముళ్ళను పెరికివేయుట : అన్వయించుకోవాల్సిన నోటి విధాన వ్యూహములు

పంది మొదలగు జంతువులకు ఉండేముళ్ళు, దానియొక్క శరీరమును కాపాడుటకు ఇతరులకు అపాయాన్ని సూచిస్తుంటాయి. దానియొక్క పదునైన ముళ్ళు ఇతరులలోనికి సులభంగా దిగిపోతాయి. కాని వాటిని బయటకు తీయాలంటే ఎంతో నొప్పిని సహించవలసి వస్తుంది.

ఈ అధ్యాయమందు మేము శీర్షికలో సూచించిన ముళ్ళను పెరికివేయుట అనే వ్యాఖ్య పురాతన కాలము నుండి ప్రఖ్యాతిలో నుండిన బోధనా విధానములను నిర్మూలించుట అనే అర్థంతో విమర్శనను మనస్సులో పెట్టుకుని వ్రాసినది కాదు.

ముళ్ళు అనగా నమ్మకములు :

- వ్రాతప్రతిలేకుండా నీవు శక్తివంతముగా బోధించలేవు.
- ఒక వాక్యభాగమునకు వెలుపలనున్న సమాచారమును నీవు ఉపయోగించాలి.
- పూర్వపు సాంప్రదాయ సూత్రములసనుసరించకుండా నీవు లోతైన అర్థంతో బోధించలేవు.
- నిరక్షరాస్యులు ప్రేరణాత్మకంగా బైబిల్‌ను చదువలేరు.

నోటి ప్రసంగీకులు కాని ఇతరులు అనేకులు మా ఎస్‌టిఎస్‌నందున్న అంశాలను పాటించడానికి మొదటిలో చాలా కష్టపడుతుండడము మా అనుభవమునందు ఇంకా మేము గమనిస్తున్నాము.

మా ఎస్‌టిఎస్‌ను శ్రద్ధగా నేర్చుకోవాలనుకునే వారు మా పద్ధతిలోని అంశాలను నూటికి నూరుశాతం పాటించాలనుకొంటే అనగా వ్రాతప్రతి లేకుండా అనే అంశంలాంటిది, ముళ్ళపంది యొక్క ఏదుముల్లు అంత కఠినంగా ఉంటుంది. మేము దానిని లాగివేస్తాము. విద్యార్థులు అమ్మ అని సోలిపోతారు. 'అంతే' ముల్లు బయటకు వచ్చేస్తుంది.

ఎస్‌టిఎస్ శైలిని పూర్వ సాంప్రదాయ ప్రసంగ ధోరణితో పోల్చునది

కథ నుండి సాధారణంగా తీసుకునే బోధనా విధానము : సర్వసాధారణంగా అందరూ పాటించే బోధనా విధానంలో ఒక పాఠమునకు సంబంధించిన కొన్ని వాక్య భాగములు లేదా మొత్తము పాఠ్యభాగము సభకు చదివి వినిపించబడుతుంది. పిదప చదివిన పాఠంలోని కొన్ని ముఖ్యమైన వాక్యములను ప్రముఖంగా బోధించుటకు ఎంపిక చేస్తారు. పిదప బైబిల్‌లోని కొన్ని ఇతర సూచన వాక్యములతో పోలుస్తూ కొన్ని సత్యాలను నొక్కి నొక్కి చెప్పి వివరిస్తారు.

కొన్ని సందర్భాలలో బైబిల్‌లో లేని ఇతర సత్యములను గూర్చి చెబుతారు.. పిదప ప్రసంగీకుని ముఖ్య అంశాలను శక్తివంతంగా చూపుటకు కొన్ని గ్రీకు లేదా హెబ్రూ పదములను ఉపయోగిస్తారు. కొన్నిసార్లు ప్రజల శ్రద్ధాసక్తులను ప్రసంగం వైపు నిలుపుదల చేయుటకు ఏదైనా ఒక హాస్యాన్ని లేదా ఒక కథను చెబుతారు.

పిదప సభకు అన్వయింపులను చేస్తారు. ఇదంతా అంతే. బోధకుడే అన్వయింపులను చేస్తాడు. అయితే ఏ అన్వయింపులను సభ చేసుకొనవలెనో, వేటిని సభ చేసుకోకూడదో బోధకుడు సభకు చెబుతాడు. ఈ విధంగా ప్రసంగించడం చాలా సర్వసాధారణము మరియు ఇదంతా తప్పు కాదు, కాని పాఠమును బోధించుటకు ఇది ఒక్కటే మాత్రమే విధానం కాదు.

ఎస్‌టిఎస్ శైలి : ఈ పద్ధతికి భిన్నంగా ఎస్‌టిఎస్ నందు బోధనా విధానమందు ఒక కథ మూడుసార్లు మూడు విభిన్న పద్ధతులలో వినిపించబడుతుంది. పిదప ప్రశ్నల ద్వారా కథ నుండి ఆత్మీయ విషయాలను వెదకమని సభ్యులు ఆహ్వానించబడతారు. పిదప వెదికిన ఆ సత్యములను వారి సొంత జీవితములకు అనునయింపజేసుకోమని చెప్పబడుతుంది. ఈ పుస్తకమునందంతటా సభ్యులతో సంభాషణా విధంగా చేసే బోధ వారికి సంగ్రహమును రూపొందింపజేస్తూ వారి మెదడులను ఆలోచనా ప్రక్రియలో పెడతారు. అందువలన సభ్యులు వారికి వారే ఆత్మీయ సత్యములను కనుగొనే ఆనందమును కలుగజేస్తారు. చాలా సాధారణంగా ఉపాధ్యాయుడు ఇంత వరకు కనుగొనని అదనపు సత్యములను సభ్యులే అందిస్తారు.

చాలా ఉన్నత విద్యావేత్త అయిన పాస్టరు మరియు నాయకుడు ఒకసారి అమెరికానందున్న ఎస్‌టిఎస్ అంతర్జాతీయ విద్యార్థుల సభకు ప్రసంగించడానికి వచ్చాడు. ఈ ప్రఖ్యాతిగాంచిన రచయిత ఎస్‌టిఎస్

విధానములను అతని పరిచర్యలోనికి తీసుకున్నాడు. ఆయన ఇలా వ్రాసాడు.

ఎస్‌టిఎస్ విధానమునకు మరియు ఇతర విద్యాభివృద్ధి పొందిన ప్రసంగ విధానములకు మధ్య కొంత వ్యత్యాసముంది. మొదటి విధానమందు బైబిల్‌ను మనము ఒక పుస్తకము వలె చిన్నగా తీసుకుంటూ, అసంపూర్ణమైనదిగా మరియు ముక్కలు ముక్కలుగా చేసుకుంటాము. ఎక్కువగా దీనిని చారిత్రాత్మకమైన సంఘటనలు జీవించిన గ్రంథంగా చూస్తాము. ఈ రూపకల్పనలో జరిగిన సంఘటనలు సజీవంగా ఉన్నట్లు సమాంతర వాస్తవాలను (అనగా ఆయా కథలలోని పాత్రదారుల హావభావాలు, ఉద్రేక ఆవేశములు, ఆత్మీయ సంబంధాలు మొదలగునవి) గ్రహిస్తాము మరియు నిరంతరము అన్వేషిస్తూనే ఉంటాము.

సింప్లీ ది స్టోరీ (కథ మాత్రమే) పరిచర్యను మేము ప్రపంచమంతా పరిచయము చేస్తూ స్థాపించాము. పదే పదే మాకీ ప్రశంసలు వస్తుంటాయి. ఉన్నత విద్యాభ్యాసకులకన్నా చాలా తక్కువ విద్యాభ్యాసకులే చాలా త్వరితంగా ఎస్‌టిఎస్ ప్రజ్ఞలను సాధించుకోగలుగుతున్నారు. అనగా తక్కువగా చదువుకున్నవారు విద్యాధికులకన్నా తెలివైన వారని దీనికి అర్థమా? వాస్తంగా కానే కాదు.

<u>మేము గుర్తించిన విషయము</u> : ప్రజలు ఒక నిర్దిష్టమైన విద్యాబోధనను చదివిన తరువాత దానిని విజయపరంపరులుగా ఉపయోగించేటప్పుడు వారు చదివి నేర్చుకున్న దానికి ఇతరంగా నేర్చుకోవాల్సిన ఒక క్రొత్త విధానమును వారు నేర్చుకుంటారు. ఇది ఒక గొప్ప సవాలు. యూనివర్శిటీ, కాలేజీ, బైబిల్ స్కూలు సెమినరీ పట్టభద్రులు ఎస్‌టిఎస్ బోధనా విధాన ప్రక్రియలను ఉపయోగించుకోవడానికి ఎంతో కష్టపడుతుంటారు.

ఎస్‌టిఎస్ సభలకు హాజరయిన అనేకమంది విద్యాధికులు ఎస్‌టిఎస్ విధానములకు హృదయపూర్వక సమ్మతిని తెలుపుచున్నప్పటికీ, వారు వాక్యమును చదువుకుని ఎస్‌టిఎస్ శైలిసందు ప్రసంగించేటప్పుడు మొదటిలో కొంతభాగాన్ని మాత్రమే సాధారణంగా ప్రయోగంలో పెడతారు.

ఇంకా ఉన్నతి చెందిన విద్యావేత్తలు ఎంతో విజయవంతమైన వారి ప్రతిష్టాత్మకమైన బోధలలో మా ఎస్‌టిఎస్ సిద్ధపాటు విధానమును, ప్రసంగ ధోరణిని సులభంగా ఆచరణలో పెట్టరు.

<u>వారికెక్కడ కష్టమవుతుందంటే</u> :

1. తత్సంబంధమైన సరిచూపు వాక్య భాగములను పోనిచ్చుట.
2. వ్రాతప్రతి లేకుండా నేర్చుకొనుట.
3. వ్రాతప్రతి లేకుండా బోధించుట.
4. ప్రసంగమును కేవలము ఒక వాక్య భాగమునకు మాత్రమే కుదించుట లేదా పరిమితం చేయుట
5. బయటనున్న సమాచారాన్ని తీసుకొనకుండా
6. ప్రసంగ స్థానంలో సంభాషణల ద్వారా సత్యములోనికి నడిపించుట.
7. చాలా తక్కువ కథను మాత్రమే చదివి లేదా కథను చదవకుండా కథ బోధించుట.
8. కథ దానియంతట అదే ఒంటరిగా నిలబడుట.

<u>ముఖ్యంగా గుర్తించుకోవలసినది</u> : పేర్కొనబడిన అందరికీ తెలిసిన ఆ సూత్రములను మేము ఖచ్చితంగా తప్పుగా భావించము లేదా తీసివేయబడవలెనని చెప్పము. కాని ప్రపంచమందంతటా నోటి సంభాషణా బోధనా విధానముల ద్వారా ఎంతో మంది ప్రజలు ఎప్పటికప్పుడు అధిక సంఖ్యలో ఆసక్తిని చూపిస్తున్నారు. ఆసక్తిగల పాస్టర్లు మరియు బోధకులు వారి సాంప్రదాయ బోధనా విధానములలోనికి ఎస్‌టిఎస్‌ను ప్రవేశింపబెట్టేవారిని మేము కీర్తిస్తాము.

పైన పేర్కొన్న జాబితాలోనికి ఈ బిగువనీయబడిన రెండు కథలు అనేకమైన సత్యములను కనబరుస్తాయి.

<u>థాయ్‌లాండ్‌లోని ఒక యువసన్నుడు ఇలా ప్రశంసించాడు</u>

> పాఠ్యాంశముల లక్ష్యములను నేను ఎల్లప్పుడు సిద్ధం చేసుకుంటాను. ఒక స్పష్టమైన లక్ష్యముతో నాపాఠాన్ని నేను ప్రారంభిస్తాను. పాఠాన్ని చెప్పే ఆద్యంతము నా లక్ష్యము పైనే నేను దృష్టి సారిస్తూ జాగ్రత్త పడతాను. సభ్యులు నా లక్ష్యమును మరచిపోకూడదనే అభిప్రాయంతో ప్రసంగం చివరిలో నా లక్ష్యమును మరొకసారి వినిపింపజేస్తాను. అయినప్పటికీ పాఠం ముగియగానే నా విద్యార్థులు దానిని బాగుగా జీర్ణించుకున్నట్లు కనబడరు.
>
> ఎస్‌టిఎస్ విధానంలో నా లక్ష్యములకు సరిచూపే ఒక స్పష్టమైన విధానం ఉన్నది. గొప్పతనము ఏమంటే సభ్యులు నేనడిగిన ప్రశ్నలకు సమాధానములు చెప్పుట ద్వారా నేను ఆశించిన లక్ష్యాన్ని వారంతట

వారే స్వయంగా కనుగొంటున్నారు. ఇలా వారికి వారే కనుగొనుట ద్వారా కథా లక్ష్యము వారి హృదయముల పైనా, జ్ఞాపకాల పైన చెదరని ముద్రను వేస్తున్నది. దీని ఫలితంగా నేను వారికి బోధించతలచిన దానిని వారు చాలా కాలం వారి హృదయాలలో భద్రపరచుకోగలుగుతున్నారు.

<u>దేవుడు తప్ప మరింకెవరు ఆ కథను పైకి తీయలేరు</u>

ఒక్కసారి ఒక కథకే పరిమితమగుట గురించి గొప్ప మనసాక్షి గల కొందరు క్రైస్తవ నాయకులు ప్రశ్నలను లేవనెత్తారు. ధైవ గ్రంథం నుండి ఒక కథా భాగమును ప్రత్యేకపరుస్తూ బోధించే దానియెడల సందేహమును వెలిబుచ్చారు. ఉదాహరణకు ఒకసారి మమ్మల్ని ఇలా అడిగారు. 'ఎలా బైబిల్‌లోని ప్రతీ కథ దేవుని యొక్క గొప్ప రక్షణ ప్రణాళికలో ఒక భాగముగా ఉందని ప్రజలకు చూపించగలరా? యేసు సిలువపై చేసిన కార్యమును ప్రతీ కథ ప్రతిబింభస్తుందా?

ధైవ వాక్యము యొక్క కథలనే పెద్ద దృశ్యములను (సువార్తల నుండి) వేరుపరిస్తే, మిగిలని అన్ని బైబిల్ కథలు నీతి ప్రవర్తన గూర్చి బోధించే పాఠములుగానే ఉంటాయి. (లూకా 24:27 మరియు అపోస్తలుల కార్యములు 8:35)

ఎన్నో విధానములలో ఈ ఆలోచనీయమైన అంశమునకు మేము ప్రత్యుత్తరమిస్తుంటాము. సిలువ యొక్క శత్రువులు ఎల్లప్పుడు యేసుని ఘనతను తగ్గించడానికి, మానవజాతి యొక్క పూర్తి నిస్సహాయతను ప్రక్కకు నెడుతూ దేవుని యొక్క రక్షణ ప్రణాళికను మరుగున పెట్టడానికి ప్రయత్నిస్తుంటారు. అటువంటి కుటిలత్వము యెడల మేమెల్లప్పుడు జాగ్రత్త కనబరుస్తుంటాము.

ఒక కథలోనే ఉండిపోతారు అనే ప్రశ్నకు సమాధానముగా మేము పరిశుద్ధాత్మ యొక్క శక్తి మరియు పాత్రను చెబుతుంటాము. ఒక పాఠ్యాంశమునకు కథకుడు లేదా ఉపదేశకుడు ముందుగా సిద్ధం చేసుకొనకపోయినను లేదా ప్రజలకు ఒక అంశాన్ని గూర్చి బోధించనపుడు కూడా పరిశుద్ధాత్ముడు ఆ కథ ద్వారానే ఆయన సందేశాన్ని ప్రజలకు వినిపిస్తుంటాడు. ఒక కథలోనున్న అంశములన్నింటిని మేము బయలుపెట్టడానికి చాలా గంభరంగా సంభాషణలు చేస్తున్నప్పుడు ఇదే విషయం మరలా మరలా జరుగుతూ ఉంటుంది.

ధైవ వాక్యాన్ని ఒక ప్రసంగ ధోరణిలో చెప్పినప్పుడు అతని సిద్ధపాటు వలన సంఘంలో ఎవరు రక్షించబడాలని కోరుకుంటున్నారో ఆ వ్యక్తి ని ఈ ప్రసంగీకుడు గుర్తించలేకపోవచ్చు లేదా చూడలేకపోవచ్చు. అతని ప్రసంగం అందరికీ రక్షణ అవసరమని, అందుకు దేవుడు ఆహ్వానిస్తున్నాడని చెప్పబడుతుంది. కాని మా ఎస్‌టిఎస్ సంభాషణా ధోరణి బోధ వలన కథకుడు లేదా ఉపదేశకుడు అందరితోను మాట్లాడుతుంటాడు. అప్పుడు ఆత్మీయ విషయములను గూర్చి గుంపులోనున్నవారందరు తలొకమాట చెబుతూ సంభాషణలో పాలుపంచుకుంటారు.

సంభాషణలు జరుగుతుండగా దేవుని గూర్చి ఎక్కువగా తెలుసుకోవాలని ఆసక్తిని కలిగినపుడు లేదా ఏ విధంగా యేసుని తెలుసుకోవాలన్నప్పుడు కథకులు ఆ ప్రత్యేక అవసరమునకు సంబంధించి ప్రత్యుత్తరమిస్తారు. కథకుడు అప్పుడు నేరుగా సువార్తలలోనున్న సందేశాన్ని సమర్పిస్తాడు. అటువంటి నడిపింపునకు అవసరమయ్యే దేవుని వాక్యముల ద్వారా దేవుని యొక్క రక్షణ ప్రణాళికను విశదపరుస్తాడు. మా తదుపరి నివేదికలో దేవుని వాక్యం ద్వారా పరిశుద్ధాత్మ ఎలా ప్రజలతో మాట్లాడతాడో, ఎలా ప్రజలను రక్షణ యొద్దకు తీసుకొనిపోతాడో మేము విపులంగా విశదీకరించాము.

తూర్పు మరియు ఉత్తర నైజీరియాసందు 5 ఎస్‌టిఎస్ సభలు జరిగాయి. 3 నెలల తరువాత ఒక బోధకుడు నైజిరియాకు తిరిగి వచ్చి 'వారు దీనిని పొందారా?' లేక 'లేదా?' అని పర్యవేక్షణ చేసాడు. తర్ఫీదునిచ్చే కాలములో చేసిన బోధ సమస్తము నాలుగు భాషలలోనికి అనువదించబడినదనే నమ్మకం అతనికి కలుగలేదు.

కొంత కాలము తరువాత 'వారు దీనిని పొందడమే కాదు వారు దీనిని ఆచరిస్తూ వినియోగపరుస్తున్నారని' అతడు నివేదిక పంపాడు.

ఒక సువార్తీకుడు తాను తొమ్మిది మంది మగ ముస్లిమ్ వారిని ప్రభువులోనికి నడిపించానని, ఎస్‌టిఎస్ బోధకునితో చెప్పాడు. ఆ మనుష్యులకు ఎంత సువార్త అందించబడినదని అతడు ఆ సువార్తీకుడిని ఆరా తీసాడు. అందుకు ఆ సువార్తీకుడు ఇలా నివేదించాడు. కథలోనున్న మనుష్యుల గురించి మాకు తెలుసు. కాని ఖురాన్ వారిని గురించిన పూర్తి కథను సమాచారమును మాకు అందీయలేదు. మాతో ఆ విషయాన్ని గూర్చి సంభాషించరని ఆ క్రొత్త విశ్వాసులు తెలిపారు.

వారి హృదయాలను కదిలించి వేసిన ఆ కథ ఏమిటని అడిగినపుడు 'ఇది మోషే మరియు బండ'ను గూర్చి నిర్గమకాండము 17వ అధ్యాయమునందున్నదని చెప్పాడు. ఇది మీకు తెలుసునన్నాడు.

అప్పుడు ఆ సీనియర్ బోధకునికి దీనివలన ఆశ్చర్యం కలిగింది. 'ఆ కథ నుండి వారికేమిటి బోధించబడినది' అని అతడు ప్రశ్నించగా, సమాధానం క్రిందివిధంగా చెప్పబడింది.

<u>క్రొత్త విశ్వాసులు ఇలా చెప్పారని ఆ సువార్తికుడు చెప్పాడు</u>

> 'మేము ఆ కథను విన్నప్పుడు దాని గురించి సంభాషించినప్పుడు మోషే ఒక యదార్థమైన నాయకుడని మేము గ్రహించాము కాని ప్రజలు మోషేకు విధేయత చూపించలేదు. అందుకు మోషే దేవుని యొద్దకు వెళ్ళి ఈ ప్రజలకు ఏమి చేయాలని అడిగిన (ప్రార్థించిన) విషయాన్ని బట్టి మేము ఆశ్చర్యపోయాము. మోషే ప్రజలను ప్రేమించాడు. మా నాయకులు మా గురించి పట్టించుకోరు. దేవుడు ప్రజలను శిక్షించలేదు. వారికి ఆయన త్రాగునీటిని ఇచ్చాడు. వారికి కృపను చూపించాడు. ఆ దేవుడిని తెలుసుకోవాలని మాకు కోరికయున్నది'.

నాలో నేను ఇలా ఆలోచించాను. నా వాక్య పరిచర్య నిమిత్తము నేను కథను ఎప్పుడైనా ఎంపిక చేసుకున్నానా? ఈ కథ ముష్నింలను బాగా ఆకర్షించే మంచి కథయని నా జాబితాలో పెట్టుకొన్నానా? నా జాబితాలో ఈ కథ ఉన్ననూ లేకపోయినను ఇది పరిశుద్ధాత్ముని జాబితాలో ఉన్నది. ఎస్‌టిఎస్ నందు ఈ కథ చాలాసార్లు చెప్పబడుతుండటాన్ని మనం చూస్తున్నాము. దేవుడు దానిని వ్రాస్తుండగా, దేవుని వాక్యము పూర్తిగా చెప్పబడింది. సంభాషణల ద్వారా విద్యార్థులు దీనిలోని సంపదలను వెదుకుచుండగా ప్రకృతికతీతమైన శక్తి బయలువెడలుతుంది. ఇదియే ఎస్‌టిఎస్.

నిర్గమ కాండము 17 నందున్న కథను చెప్పిన తరువాత వెంటనే మరొక కథను చెప్పేవారిని మేము ప్రోత్సహిస్తాము. ఒక బండ నుండి జీవ జలములను దేవుడు ఏర్పాటు చేసిన విధానములో ప్రేక్షకులు సంభాషించి ఉంటారు. దీని తరువాత చెప్పవలసిన I కొరింథీయులకు 10:1-6 నందున్న కథను చెబితే ప్రేక్షకుల కళ్ళు భయంతో విప్పారుతాయి. బండ మరియు నీరు అనే జరిగిపోయిన కథ ఆ భాగములోని ప్రాముఖ్యతను ఎలా వర్ణిస్తుందో వారు బాగా అర్థం చేసుకొంటారు. 'వారందరు ఒకే విధమైన ఆత్మీయ పానమును చేసిరి. ఎందుకనగా ఆ ఆత్మీయ బండ నుండి వారు దాహమును పుచ్చుకొనిరి మరియు ఆ బండ యేసు క్రీస్తే'. ఈ క్రొత్త కథలో పోల్చిన విధమును వారు గుర్తిస్తారు. వారు యేసుని చిత్రమును దర్శిస్తారు!

విమోచన సిద్ధాంతము గురించి మాట్లాడుదాము. ఆ రెండు కథలు ఒకదాని తరువాత మరొకటి దేవుని ప్రణాళికను రేఖాశైలిలో చూపిస్తుంది. అయితే ఈ పోలిక కలిగిన కథను ఆ ముష్నింలకు చెప్పబడినదా? కాదు. అలా జరుగలేదు. ఆ 9 మంది ఎలా దేవుడ్ని మేము తెలుసుకోగలమని అడిగిన విషయము మోషే కథ నుండి వచ్చిందా? నైజిరియా నుండి వచ్చిన వాని నివేదికలో ఈ విషయమున్నట్లు నీవు గమనించావా? అవును. దేవుని కృపకు సాక్ష్యమును భౌతికంగా ఈ కథ అందజేసింది. ఆ కృపగల దేవునిని గూర్చి ఆ మనుష్యులు తెలుసుకోవాలని కోరుకున్నారు. అయితే నిజానికి ఆ సువార్తికుడు మోషే కథను చెప్పిన తరువాత ఆ మనుష్యులకు సంతోషంగా విశ్వాస మార్గమును గురించి వివరించాడు. ఆయన కుమారుడైన యేసుని ద్వారా వారు దేవుడిని తెలుసుకోగలరని అతడు వారికి చెప్పాడు.

<u>పత్రికలు గురించి ఏమిటి?</u>

నోటి సంభాషణా విధానంలో అమర్చబడిన ఈ కథలను ఉపయోగించుట ద్వారా తత్సంబంధమైన ఆలోచనా మలుపులను అందించునపుడు సంపూర్ణ దైవ వాక్యాన్ని ప్రేమించేవారు అనేకులు దేవుడు చేసిన సమస్తమైన బోధ సందర్భానుసారమని తెలుసుకున్నవారు ఈ మంచి ప్రశ్నను అడుగుతారు. పత్రికా పాఠములను గూర్చి మీరేమి చెబుతారు? ఆలోచనాయుక్తమైన అనేకమైన సమాధానములను మేము వారికి ఇస్తాము.

మా నోటి సంభాషణల వ్యూహపు బోధనా విధానముల ద్వారా 75 శాతం బైబిల్ విషయాలను ప్రపంచంలో 80 శాతం ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని మేము నిశ్చయముగా చెప్పగలము. మా వేడుకకు ఇదియే కారణము. **<u>ఇది ఒకటి</u>:** చాలా కాలము బైబిల్ కథలు ముక్కలుగా కత్తిరించబడి, సరిగా మిశ్రమము చేయకుండా ఉండేవి. ఇవన్నియు ఒక శీర్షికకు సంబంధించిన ఉపన్యాసములకు అలంకారయుతంగా ఒక్క మాటలో ఉదహరించబడేవి. నోటి అభ్యాసకులు సరిగ్గా అర్థం చేసుకోనివి జ్ఞాపకం చేసుకొనవలెనంటే ఈ కథలన్నియు ఏలాగు బైబిల్‌నందు వ్రాయబడినవో ఆ విధంగానే వారికి వినిపించవలసియున్నది.

క్రైస్తవ విద్వాంసులు, పాస్టర్లు మరియు మిషనరీలు మా బోధనా విధానములోని శక్తిని, బైబిల్ బోధను మంచి విధానముగా ప్రశంసిస్తున్న కారణంగా మేము ఉత్సాహవంతులము అవుతున్నాము. ఎస్‌టిఎస్ యొక్క కారణంగా శక్తి ప్రభావం సిద్ధాంతములకు అతీతంగా పోతుంది. ఎవరైతే సాహసించి కథను బోధించేటప్పుడు దాని సాంతమును చెబుతున్నారో, దానిని సభ్యులతో లోతుగా సంభాషిస్తున్నారో అప్పుడు వారు పేర్కొనవలసిన సానుకూలమైన ఫలితాలను పొందుతున్నారు.

బైబిల్ కథలను సింప్లీ ది స్టోరీ (కథ మాత్రమే) విధానంలో చెప్పుచున్న కృషికి ఒక హృదయ స్పందనగా దీనిని ప్రారంభించిన మొదటి 6 సంవత్సరములలోనే ప్రపంచంలో అనేక చోట్ల మంచి సాక్ష్యమును పొందాము. ఎస్‌టిఎస్ 90 దేశములలో స్థాపించబడి వర్ధిల్లుచున్నది.

వేగంగా వృద్ధిని పొందిన ఒక సాక్ష్యం మా ముందుకు వచ్చింది. ఇది ఒక మంచి ఉదాహరణ. ఫిలిప్పియన్స్ నందు మేము 3 సభలను నిర్వహించాము. పిదప ఒక ఆతిథ్యుడు మాకు ఈ గమనికను పంపాడు. '4 నెలల తరువాత నేను ఈ ప్రేక్షక సభ్యులను కలుసుకుని గమనించినదేమిటంటే 1,400 మంది ఇదివరకే తర్ఫీదును పొందియున్నారు మరియు 25 భాషలలో ఎస్‌టిఎస్ బోధించబడుతున్నది.

అమెరికా దేశమునందు విక్లిఫ్ అనే అనువాది ఎస్‌టిఎస్ నందు తర్ఫీదు పొందాడు. ఫిలిప్పియన్స్‌నందున్న సేవకులకు అధికమైన తర్ఫీదును ఇమ్మని ఆమె గ్రామం నుండి కొంత మందిని మా వద్దకు పంపించినది. వారు తర్ఫీదునిచ్చిన 5 ఫిలిప్పియన్లు 4 నెలల అనంతరమే ఆ నగరమందు సభలను నిర్వహించుట ప్రారంభించారు. ఈ విక్లిఫ్ అనువాది ఇలా వ్రాసింది. - విద్యావంతులైన పాస్టర్లు అడిగారు. ఎప్పుడు మీరు వెనక్కి వచ్చి, మాకు అధికమైన బోధ చేస్తారు? అయితే వారికి తర్ఫీదును ఇచ్చిన 5గురు ఉపదేశకులలో 3గ్గురు నిరక్షరాస్యులేనని వారికి ఏ మాత్రము తెలియదు.

ఇలా క్రొత్తగా శక్తిని పొందిన నోటి సంభాషణ విద్యార్థులు ముఖ్యంగా వారిలోనున్న అధికమైన నిరక్షరాస్యులు ఇతరులతో పోటీపడుతూ సవాలుగా వారి జ్ఞానాన్ని ప్రదర్శిస్తూ ఇతరులకు వాక్యాన్ని వినిపిస్తున్నారు. నోటిమాటల విధానములో చుట్టబడిన లేదా పాసగింపబడిన దైవ వాక్యపు శక్తికి ఉపయోగించబడుతున్న కథలు మరియు దాని ఆత్మీయ ఫల సంపద ఒక సాక్ష్యముగా మనముందు ఉన్నది.

<u>అహా! కాని.... పత్రికలు గురించి ఏమిటి?</u>

ఎస్‌టిఎస్ యొక్క ప్రాథమిక సిద్ధాంతములు బైబిల్ నందున్న ఏ భాగమునకైనా అనునయింపజేయవచ్చును.

మా సభల యందు పత్రికలలోని కొన్ని వాక్యభాగములను ఎలా సులభంగా నూరు శాతం ఎస్‌టిఎస్ విధాన ప్రక్రియలో ఉపయోగించవచ్చునో మేము వినిపించాము. మేము చాలాసార్లు పత్రికలలోని ఒక కథను తీసుకుని, దానికి కీర్తనలను జోడించి, ప్రసంగం ద్వారా ప్రదర్శించాము. అయితే బైబిల్‌నందున్న పత్రిక భాగములు కథల మాదిరిగా చాలా తక్కువగా గుర్తించబడతాయి. కాని పత్రికలలోని అనేక భాగములు, పద్యరచనా గ్రంథములు, ప్రవచన గ్రంథములు దర్శనీయము మరియు మననము చేసుకోనవలసిన కథాంశము కలిగినవి. అలాగునందున్న ఎస్‌టిఎస్‌ను ఉపయోగించుకొని చాలా శక్తివంతముగా వాటిని ప్రసరింపచేయవచ్చును.

ఐదు వచనములు గల I కీర్తన అధ్యాయము నీకు బాగా తెలిసినట్లయితే నీ కళ్ళను మూసుకుని, విభిన్న స్వభావములతోనున్న ఇద్దరు వ్యక్తులు ఏమి చేస్తున్నారని ఆలోచించుము. వారియొక్క ఎంపికలను శ్రద్ధగా గమనించుము. వారింకేమి ఎంపికను చేసుకొనియుండాలో, వారి ఎంపికల ఫలితాలు, ప్రభావములు గురించి ఆలోచించుము. వారి జీవితములలో దేవుడు ఎలా క్రియలను జరిగించుచున్నాడో అర్థం చేసుకొనుము. దేవుని గుణములను గ్రహింపుము.

మరలా ఒకసారి నీ కళ్ళను మూసికొని నీ మనస్సునందు 23వ కీర్తనలోని తీయని మరియు వ్యక్తిగత సంబంధిత గొర్రెల కాపరి తన గొర్రెల మందల యెడల చేసిన వర్ణనను మననము చేసుకొనుము. గొర్రెలు ఆయన మాటను వినును. ఆ కథనంతా పూర్తిగా నీ మనస్సునందు దృశ్యంగా చూసిన పిదప ఒకసారి నీ గతంలోకి వెళ్ళి, కథ నుండి నీవు గ్రహించుకున్న పునాదిపై నీకు నీవు అన్వయించుకోగల ప్రశ్నలను వేసుకొనుము. గొర్రెల వంటి ప్రజలమైన మనకు ఈ రోజున దేనిని నీవు అన్వయింపజేసుకొంటావు. గొర్రెల కాపరియైన యేసు వైపు నీవెలా స్పందిస్తావు?

యెషయా 1:10-20, రోమా 1:14-25 మరియు యాకోబు 1:22-27లో ఉన్న కథాంశము వైపు ప్రయత్నించి, ఆలోచించుము. ఈ వాక్యభాగములను జ్ఞాపకం చేసుకోవడం కష్టము. ప్రముఖ కథలు వాటిలోని వాక్యములను సులభంగా జ్ఞాపకం చేసుకోవచ్చు. కాని పైని వాక్యభాగములలో ప్రజలు జీవిత కథలనే అనుభవిస్తారు. నెమ్మదిగా

చదువుతూ అందులోని పాత్రదారులు ఏమి చెబుతున్నారు? ఏమి చేస్తున్నారో? గమనించుము. వారు కొన్ని ఎంపికలు చేసుకుంటారు. వాటి యొక్క ఫలితాలను, ఆ ఎంపికల ప్రభావాన్ని నీవు తెలుసుకొంటావు.

పైన వాక్యభాగములలో స్పష్టంగా అనేక విధాలుగా దేవుడు ఆయన గుణమును బయలు పరచుకొంటాడు. పిదప మరలా ఎస్‌టిఎస్ విధానాన్ని పాటించుము. ఆ కథలలో నీవు వెదికిన ఆత్మీయ గమనికలను ప్రారంభమందు పరిమితం చేసుకొనుము. ఇలా దీనిని పూర్తి చేసిన పిదప, నీవు వెనుకకు ఒకసారి వెళ్ళి, ఈ రోజుల్లో విషయాలను ఈ కథను ఎలా అన్వయింపజేయాలో ఆలోచించుము.

బైబిల్‌సందంతట మనము మూడు రకాల వాక్య భాగములను చూస్తాము

- కథా వాక్యభాగము
- కొంతమట్టుకు కథ కలిగిన వాక్యభాగము
- కథలేని వాక్యభాగము

ఈ మూడు రకాలలో కథా వాక్యభాగమే నిర్ద్వందంగా జ్ఞాపకముంచుకొనడానికి చాలా సులువైనది. కథా వాక్యభాగములను మనోనేత్రము చూడగలదు. భౌతిక ప్రపంచంలో జరిగిన సంఘటనలే కథలు. వాటియందు ఒకరితో మరొకరికి ముడిపడియున్న విషయాలు, పాత్రలు, నటన మరియు వాక్కులు ఉంటాయి. అందువలన పాత్రలను ఆలోచిస్తూ, కథలను మనస్సులో అనుభవించవచ్చు. పాత్రలను మనం ఊహించుకొంటాము, వింటాము, చూస్తాము.

కొంతమట్టుకే కథ కలిగిన వాక్యభాగములను జ్ఞాపకం పెట్టుకోవడం కష్టమవుతుంది. వాటియందు కథ తక్కువగా ఉంటుంది కాని వాటిని కూడా దృశ్యంగా మనం చూడగలము మరియు వినగలము. వీటియందు ఒకరితో మరొకరికి చాలా తక్కువ సంబంధముంటుంది మరియు ఏకపాత్రాభినయంలో లేదా విషయములను వివరించేవిగా ఉంటాయి. దీనికి మంచి ఉదాహరణ ఏమనగా ప్రవక్తలకు సంబంధించినవి. I కీర్తన, రోమీ మరియు యాకోబు పత్రికలనందున్న ఎక్కువ భాగము మంచి ఉదాహరణలు.

కథలేని వాక్యభాగములను జ్ఞాపకంలో పెట్టుకోవడము నిజంగా ఒక సవాలు వంటిది. ఎందుకనగా ఈ మూడు రకాలయందు దీనిలో అతి తక్కువ దృశ్యము కనబడుతుంది. ఇవి మనకు ఉపదేశములను ఇచ్చే ఏకపాత్రలు మరియు ఒక అంశాన్ని వివరించేవి. పత్రికలలో చాలామట్టుకు కథలేని వాక్యభాగములు ఉంటాయి.

పత్రికలలో ఎక్కువ భాగము కథలేని వాక్యభాగములు అయినప్పటికీ ఎస్‌టిఎస్ ప్రశ్నలను ఉపయోగించడం ద్వారా వాటిని మనము చక్కగా బోధించి విద్యార్థులకు నేర్పించవచ్చు. బాగా చెప్పిన కథలు వినేవారిని మంత్రముగ్ధం చేస్తాయి. తీవ్ర భావం గల దేవుని యొద్ద నుండి తీవ్రభావం గల పత్రికలను తీవ్రభావం గల వారు రాసినవే పత్రికలు. వీటిని బోధించేటప్పుడు ఉపాధ్యాయులు ఈ తీవ్రభావమును గుర్తించి అదే తీవ్ర భావముతో వాటిని గట్టిగా ఇతరులకు చదివి వినిపింపజేయాలి.

పరిచర్యయందు జ్ఞాపకం పెట్టుకోవడానికి కష్టమైన ఇలాంటి వాటిని బోధించేటప్పుడు చాలా గట్టిగా బయటకు చదవాలి. పిదప ఎస్‌టిఎస్ సూత్రములతో వాటిని బోధించాలి.

నోటి సంభాషణల ద్వారా వాటి స్వరూపానికి నీవింకా నీ కళ్ళముందు పెట్టుకోకపోతే చదవడం రాని వారికి, ఇతరులకు నీవెలా తర్ఫీదునీయగలవు?

బైబిల్‌ను చూడకుండా ప్రసంగించడానికి నీకు కష్టమయితే, కథలేని ఈ వాక్యభాగములలో కేవలం కొన్ని వాక్యములను ఒక భాగంగా చేసుకుని చెప్పడం సులభంగా ఉంటుంది. మంచి ప్రామాణికత లేదా ప్రతిష్ట కలిగిన బోధనా విధానమందు కొన్ని వాక్యములను మాత్రమే ఒకసారికి ఎంచుకుని చెప్పడం మంచిది. ఇలా చాలామంది చేస్తుంటారు. ఆ కొద్ది వాక్యములనే నీవు భావగర్భితముగా చెప్పి, పిదప వాటిని ఒక వరుస క్రమంలో సభ్యులతో సంభాషించుట ద్వారా సభ్యులకు జ్ఞాపకం పెట్టుకోవడం సులభమవుతుంది. ఆ కొద్ది వాక్యములనే నీవు పరిమితం చేసుకుని, అసగా మిగిలిన వాటిని కలుపకుండా, కేవలము బైబిల్ సమాచారముతో చిన్న పరిచయాన్ని చేసి, దానిని సందర్భానుసారం చేయాలి.

ఇది జరుగుట సాధ్యమా? బైబిల్‌సందున్న ఇతర వాక్య భాగములలోనికి వెళ్ళకుండా సరిపడినంత సంభాషణ చేసావా? (బైబిల్ కాని ఇతర సమాచారమును చెప్పకుండా) చెప్పిన అంశముపై సరిపడేంత వెలుగును చూసావా?

అవును. ఇది జరుగుట సాధ్యము. మేము మా సభలయందు దీనిని చూపించాము. ఒక చిన్న వాక్యభాగము నుండి దేవుని వాక్యము యొక్క అమూల్య విలువను మేము చూపించాము. వినేవారికి సందర్భము తెలిసేందుకు మొదట

మేము చిన్న పరిచయాన్ని చేసి, ఆ సందర్భానికి ముందు ఉన్న బైబిల్ సమాచారాన్ని చెప్పి కథను సంభాషిస్తాము. మేము ఇలా చెబుతాము - యెరుషలేము నందు ఆయన శిష్యులతో యేసు చివరి మాటలు చెప్పెను. యెరుషలేము నగరము ఆదిసంఘమునకు ముఖ్య పట్టణమవుతుంది. ఈ శిష్యులు యేసుతో 3 సంవత్సరముల పాటు అనేక ప్రదేశములకు ప్రయాణము చేసారు. యూదయా ప్రదేశము మరియు తృణీకరించబడిన ప్రజలు నివసించే సమరయ దేశమునందు కూడా తిరిగారు.

పిదప అపోస్తలుల కార్యములోని 1:8 నందున్న కథను మేము చెబుతాము. అచ్చమైన ఎస్‌టిఎస్‌ను పాటిస్తూ, ఒక పాడవైన వచనమును చెబుతాము. అక్కడ మేము సులభంగా సంభాషించుటకు ఆ వచనములోని చివరి సగ భాగమును చెబుతాము. ఈ కథను చెప్పడానికి 30 నిమిషాలు పడుతుంది. వాక్యమునందు మునిగినవారు మరియు క్రొత్తగా బైబిల్ నేర్చుకునేవారు ఈ సంభాషణయందు చాలా హృదయపూర్వకంగా పాల్గొంటారు. ఆశ్చర్యకరమైన పరిశోధనలు, చివరకు కన్నీటిమయమైన అన్వయింపులను మేము చేస్తాము. ఎక్కువగా చెప్పాలంటే ఆ వాక్యమును సభ్యులు బాగా అర్థం చేసుకుని, సొంతం చేసుకుని, ఈ కథను ఇతరులకు కూడా చెప్పగలరు.

ఈ సాధ్యతను క్రైస్తవ నాయకులు మరియు పాస్టర్లు శ్రద్ధగా పరిగణించాలి. క్రైస్తవ సమాజములో సర్వసాధారణంగా ప్రసంగించే బోధనా విధానము ఎక్కువ ప్రభావాన్ని చూపించలేకపోవచ్చు. సత్యాలను వారు ప్రజలకు నేర్పించి, వాటిమీద జీవింపచేయడానికి చెప్పే విధానంలో శక్తివంతమైన ప్రజ్ఞలుండాలి. ఒకరితో ఒకరు ముడిపెట్టుకుని మాట్లాడుతూ సభ్యులతోనే సత్యాలను వెదికింపజేసే ప్రక్రియ చేయాలి.

కొంతమంది వారు అపోస్తలుల కార్యములను బోధించేటప్పుడు వివేకంతో 'కథ'ను చెబుతూ, ఇంతకు ముందు తెలిపిన పత్రిక వాక్య భాగములను చెబుతారు. అపోస్తలుల కార్యములలోని కథలను చెబుతూ సభ్యులతో మిళితమై సంభాషిస్తూ ఆ గ్రంథములో సువార్తీకుల యాత్రలకు సంబంధించియున్న పత్రిక వాక్య భాగములను చక్కగా ముడిపెడుతూ బోధిస్తారు. ఎస్‌టిఎస్‌ను ప్రభావితం చేసే సాధారణ సూత్రములను పాటిస్తూ, ప్రశ్నలను అడుగుచు, వారితో అన్యోన్యంగా సంభాషిస్తూ సభ్యులతోనే ఆత్మీయ గమనికలను, అన్వయింపులను వెదికింపజేస్తూ, పత్రిక వాక్యభాగములను చెప్పడం ద్వారా ఆ వాక్యాలు వారి మనస్సులలో నాటుకునేలా చేస్తారు.

<u>మాటకు మాటను కంఠస్తం చేసే ప్రాధాన్యత గురించి ఏమిటి?</u>

మనస్సుకు రెండు ఆలోచనలు వచ్చాయి. మొదటిది మరియు ప్రధానమైనది 'దైవవాక్యమును మన హృదయములో దాయు నిమిత్తము వాక్యమును ఇంజక్షన్ చేయుట'. రెండవది 'కంఠస్తము చేసి జ్ఞాపకము చేసుకునే దానిని విశ్లేషించుట'.

దేవుని కృప వలన బైబిల్‌ను జ్ఞాపకము పెట్టుకునే తర్ఫీదులలోనికి ఎంతో మంది విశ్వాసులు ఆసక్తి చూపుతున్నారు. ఈ కార్యక్రమములలో సూచించు వాక్యమును చెబుతూ మాటకు మాటను నొక్కి చెబుతూ కంఠస్తం చేయిస్తారు. - మేము యవ్వనప్రాయంలో ఉండి, ఎంతో చురుకైన తెలివితేటలను కలిగియున్న సమయంలో మేము ఎన్నో దైవ వాక్యములను కంఠస్తం చేసాము. మాతో అలా కంఠస్తం చేయించిన వారికి మేమెల్లప్పుడు కృతజ్ఞులమై ఉంటాము. దాని వలన మేమెంతో లాభపడ్డాము.

కాని వాక్యములను కంఠస్తము చేయుటలో ఈ సవాళ్ళు ఉన్నాయి. ఈ విధంగా కొంతమంది కొన్ని ముఖ్యమైన వాక్యములను కంఠస్తము చేస్తారు. అయితే ఎక్కువ కాలము వాటిని గుర్తు పెట్టుకోవాలంటే అప్పుడప్పుడు నిరంతరము వాటిని వినియోగిస్తూ ఉండాలి. మేము ఈ పుస్తకములో పేర్కొన్నట్లు ఒక కథను జ్ఞాపకం పెట్టుకొనుట ద్వారా నీవు బాగా నేర్చుకొనగలవు. కొన్నిసార్లు అదే కథను తిరిగి ఇతరులకు చెప్పినట్లయితే నీవు ఇక దానిని మరలా సమీక్ష చేసుకొనాల్సిన అవసరముండదని భావిస్తావు. రేఖాచిత్రంగా ఆ కథ నా జ్ఞాపకాలలో ఉండిపోతుంది. ఇది నీ సొంత మాటలలో పదిలంగా గుర్తుయున్నందున దానిని తిరిగి చెప్పడం నీకు సహజమై, సులువైపోతుంది.

33 గంటల ఎస్‌టిఎస్ సభయందు సభ్యులు 21 విభిన్న కథలను విని వాటిని చాలా బాగా సంభాషించారు. ఇంతకుముందు చెప్పినట్లు ఒక కథను సమీక్ష చేసి, అనేకసార్లు మరలా మరలా చెప్పబడినట్లయితే అది అచ్చంగా చెప్పబడుతుంది. జీవితకాలమంతా జ్ఞాపకముంటుంది. ఈ 21 కథలలో 148 వాక్యములున్నవి.

ఆశ్చర్యకరము! ఒకనియొక్క హృదయపు జేబులో 148 వాక్యములను పదిలము చేసుకుని, అవసరమయినపుడు లేదా మామూలు సమయాలలో సహజ సామర్థ్యంతో మాట్లాడగలిగితే అతడు ఎంతోమంది క్రైస్తవులలో ఔన్నత్యం కలిగినవాడవుతాడు.

<u>కంఠస్తము చేయుట మరియు జ్ఞాపకం చేసుకొనుట</u> :

అనేకమైన భాషలలో వ్రాయబడిన బైబిల్ పేజీలను ఒకదానితో మరొకదానిని పోల్చి చూడుము. అవన్నియు ఒకేవిధంగా ఉన్నాయా? లేదు. నిజానికి ఒక్కొక్కరు ఒక విధమైన శైలిని, ప్రత్యేక పదజాలమును ఉపయోగిస్తారు. కనుక మాటలు పూర్తిగా మారిపోతాయి. చెప్పే వాక్కులలో ధ్వనిలో తేడా వస్తుంది. అయినప్పటికీ ఒకే సారాంశమును కలిగియుంటాయి. ప్రతీ బైబిల్‌నందు ఏవేమి సాధారణంగా ఒకే విధంగా ఉండాలి? అవును, నీవనుకునేది ఒప్పు. ప్రతీ బైబిల్‌నందు భావ ధృక్పథం ఒకేవిధంగా ఉండాలి. కాని పదములు కాదు. సందేశము మారదు. (మారకూడదు)

ఎస్‌టిఎస్ నందు దీని నిమిత్తము ప్రత్యేక జాగ్రత్తలు చెబుతుంటాము. నిర్లక్ష్యంగా మాటలను ఎంపిక చేసుకుని ఏదో స్వరంతో మాట్లాడుతూ, అనునయిస్తూ తేడాను చేయకూడదు. దేనిని కలుపవద్దు. దేనిని తీసి వేయవద్దు, దేనిని మార్చవద్దు. కథ యొక్క అచ్చమైన సంగ్రహమును అచ్చముగానే ఉంచుము. సంభాషణా శైలిలో కథలను బోధించవలెనని మేము ప్రజలను ప్రోత్సహిస్తాము. కాని ఎంత చిన్న విషయమైనా, అప్రధాన విషయంగా కనబడినను, భావ ధృక్పథాన్ని, సమాచారమును మార్చకుండా ఉండే విధంగా పూర్తి జాగ్రత్తలు తీసుకొంటాము.

దేవుని వాక్యమునులోనికి ఆస్వాదించడానికి కంఠస్తము చేయునది ఒక ప్రధాన సాధనముగా ఉపయోగపడుతుంది. అయితే సూక్ష్మంగా కథలను, వాక్య భాగములను జ్ఞాపకముంచుకోవడం, వాటిని సంభాషణలలో సాధారణంగా మాట్లాడుతుండటం నీ జ్ఞాపకముల పెట్టి నీ సొంతమై, ఎల్లప్పుడు నీతో ఉంటుంది.

<u>విద్యాహీనులు బైబిల్‌ను ప్రభావపూర్వకంగా చదువగలరా?</u>

విద్యావంతులైన వారు క్లిష్టమైన ఆలోచనలయందు కూడా ప్రజ్ఞను చూపించగలరని కొన్నిసార్లు ప్రజలు భావిస్తుంటారు. విద్యాహీనులైనవారు (లేక నోటి సమాచార జ్ఞానముతో వచ్చినవారు) ప్రజ్ఞ లేనివారని, పొందలేరని, తర్క వితర్కము లేదా ప్రభావపూరితంగా ఉండరని కూడా ప్రజలు అపోహపడుతుంటారు.

ఇటువంటి అంశాలను గూర్చిన సమాలోచనలు ఖచ్చితంగా కొనసాగాలి. అయితే విభిన్న రీతులలో ఆలోచనల ప్రతిభను విశ్లేషిస్తూ చేసే నిర్వచనములు ఇంకా స్పష్టంగా చేయబడవలసిన అవసరముంది. ముఖ్యంగా నోటి అభ్యాసకుల విషయంలో తగిన శ్రద్ధ తీసుకుని మాత్రమే నిర్వచించాలి.

బైబిల్ ధృక్పథం ప్రకారము కేవలము విద్యావంతులకు మాత్రమే ఆలోచించగల సామర్థ్యమును దేవుడు వారికిచ్చాడా? వారియొక్క సాంస్కృతిక, వంశీకుల విద్యా ఉన్నతి నుంచి వచ్చిన విద్యావంతులకే దేవుడు ఆలోచనా సామర్థ్యమును ఇచ్చాడా?

ప్రతీ ఒక్కడు లేదా సమస్త జనులందరూ దేవుని స్వరూపంలోనే సృష్టించబడెననే (ఆదికాండము 1:26-27) వాక్యము ప్రకారం ఆ వాదన లేదా భావం సరికాదు. అందువలన ఆదాము, అవ్వ అనే పితరులు పతనమైపోయిన తరువాత ప్రతీవాడును హేతుబద్ధమైన, కారణాత్మకమైన ఆలోచనా వరమును పొందియున్నారు. వారు పొందే ఆలోచనలను వారు తిరస్కరించునపుడు కూడా నీతియుతంగా ఆలోచించగల మనఃసాక్షిని కలిగియున్నారు.

మార్కు 12:24 నందున్న విషయాన్ని గమనించవలెను. మహావిద్యావేత్తలైన సద్దుకయ్యులు ఒక ప్రశ్నతో యేసుని వంచించవలెననే కుటిలత్వంతో యేసుని వద్దకు వచ్చారు. వారికి యేసు తిరిగి ఒక ప్రశ్న వేసి సమాధానమును ఇచ్చాడు. 'మీరు లేఖనములను గాని దేవుని శక్తిని గాని ఎరుగకపోవుటవలననే పొరబడుచున్నారు.'

ఈ సద్దుకయ్యుల మతస్తులకు దైవ వాక్యములోని మాటలకు అర్థం 'తెలుసునని' మనకు తెలుసు. కనుక ఇక్కడ వారికి ఆ వాక్యముల యొక్క ఆత్మీయ అర్థమును గ్రహింపలేకున్నారని యేసు సూచిస్తున్నాడు. ఈ మత నాయకులకు ఆత్మీయ అవగాహన లేనందు వలన ప్రధానమైన విషయాన్ని, సారాంశమును వారు కోల్పోయారు. కనుక వారి ప్రజ్ఞ ఆలోచన సత్యమును చూచుటయందు విఫలమయ్యింది.

ఇది వరకు చెప్పినట్లు దైవ వాక్యము అన్ని సంస్కృతులకన్నా అతీతమైనది. ఎస్‌టిఎస్‌ను ఉపయోగించు కథకులు సభ్యుల యొక్క విద్యార్హతలను లేదా చదువగల సామర్థ్యమును ప్రక్కకుబెట్టి, పరిచయపు ముందు మాటలకు, బైబిల్ కథలలోని అనేకమైన సంపదలను ప్రపంచమునందున్న వినేవారందరు నేర్చుకోవాలనే ఉద్ధేశ్యముతో అవసరమైన అన్ని వివరణలు, భాష్యములను ఎప్పుడు చెబుతుంటారు.

యేసు ఎంపిక చేసుకున్న శిష్యులలో కొందరి యొక్క విద్యార్హతలను గూర్చి మనము అపోస్తలుల కార్యములు 4:14 నందు చూస్తున్నాము. యేసుని గూర్చి పేతురు, యోహానులు చాలా ప్రభలంగా

బోధించుచూ.. సద్దుకయ్యులను, ఇతర మత నాయకులపై కోపపడిరి. కనుక వారు ఈ ఇద్దరు శిష్యులను బంధించి వారడిగిన ప్రశ్నలకు సమాధానములను వారి సమావేశమునందు నిలబడి చెప్పవలెనని తోడ్కొనివచ్చిరి. పేతురు పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపును పొందినవాడై, ఆ మతనాయకులకు యేసుని గూర్చి తర్కపూర్వకంగాను, క్రమ పద్ధతిగాను ఉపన్యాసము చేస్తాడు. ఆ ఉపన్యాసము వారి యొక్క మహా విద్వాంతులైన వారిని చిత్తు చిత్తు చేసెను.

ఆ సమావేశమునందు పేతురు ప్రసంగము ద్వారా వారు కించపరచబడ్డారు.

అపోస్తలుల కార్యములు 4:13 : 'వారు పేతురు, యోహానుల ధైర్యమును చూచినప్పుడు, వారు విద్యలేని పామరులని గ్రహించి ఆశ్చర్యపడి, వారు యేసుతో కూడ ఉండినవారని గుర్తెరిగిరి.'

ఇలాంటిది ఈ రోజుల్లో సంభవిస్తున్నదా? యేసుని యొక్క నిరక్షరాస్యులైన అనుచరులు వాక్యమును బాగా వినిన పిదప తర్కముతో బాగా అర్థం చేసుకుని, ఆలోలైన సత్యములను ఇతరులకు బోధిస్తున్నారా?

<u>సభా ప్రాంగణముల నుండు వచ్చు నివేదికలు ఈ ప్రశ్నకు సమాధానమీయగలవు</u>

<u>హృదయమందు మూలభాగములతో దేవుని వాక్యము మాట్లాడుతుంది</u>

గ్రామములందు ఎస్‌టిఎస్‌ను ఉపయోగించవలెనని కొన్నిసార్లు ఎస్‌టిఎస్ ఉపదేశకులకు అవకాశములు వస్తాయి. మాలోనున్న ప్రాశ్చాత్యులు కెన్యాలోని ఏకలకల అనే గ్రామాన్ని దర్శించారు. దీనికి ముందు ఆఫ్రికా ఎస్‌టిఎస్ ఉపదేశకులు ఆ గ్రామంలో కథలన్నీ చెప్పి పరిచర్య చేసారు. వారికి ఎస్‌టిఎస్ నందు తర్ఫీదును కూడా ప్రారంభించారు.

మా గైడ్ ఇలా వివరించాడు. 'మేము మొదటిసారి ఇక్కడకు వచ్చినపుడు ఇక్కడ 'సంఘము' పాటలను పాడుచు, చప్పట్లు కొట్టుచు, బహుశ ఒక వాక్యమునే బోధిస్తుంది. విశ్వాసులకు బైబిల్ గురించి చాలా తక్కువగా తెలుసు. ఇప్పుడు ఈ పాస్టర్లు రక్షణలను మరియు వృద్ధిని చూస్తున్నారు.'

<u>మేము చూసిన దానియందు కలిసిపొమ్ము :</u> సిమ్మెంటుతో నిర్మాణమై, చక్కని పైకప్పు కలిగి ఎకలకల గ్రామములో ఉన్న దేవాలయములోనికి నీవు ప్రవేశించావు. ఈ దేవాలయమంతా 60 మంది కాంబా జాతి ప్రజలతో నిండిపోయింది. వీరిలో 11 వివిధ దేవాయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 15 మంది పాస్టర్లు బెంబీల మీద కూర్చుని, కార్యక్రమము ప్రారంభమునకై చూస్తున్నారు.

స్త్రీలు రంగురంగుల బట్టలు వేసుకున్నారు. మగవారు మంచి కోటులు, టైలు కట్టుకొని ఉన్నారు. వీరందరు సన్నగా ఉండి, వసులుగాను, చాలా పొడుగ్గా వ్రేలాడుచున్న అనేక సైజులలోనున్న బట్టలు వేసుకున్నారు. 'ఎంతమంది విభిన్నులు ఒకే విధమైన ఆదివారపు బట్టలను వేసుకున్నారో ఎవరికి తెలుస్తుంది?'

సాయంకాలం 4 గంటలకు ఈ ఆరాధన ముగిసిపోవాలి. ఎందుకంటే వారు నదిని దాటి వారి వారి గృహములకు వెళ్ళిపోయేటప్పుడు ఆలస్యమైతే అడవిలోని హిప్పోలు వచ్చి వీరిని చంపి తినివేస్తాయి. ఈ గుడిలోనున్న అనేకులు గుండ్రముగాను మట్టిగోడల గుడిసెలుగానున్న వారి గృహములకు వెళ్ళేందుకు 4 గంటల సేపు నడవాల్సి వస్తుంది.

అదే సమయాన ఆదికాండము 35:1-5 నందున్న కథను చెప్పాలని ఒక ఆఫ్రికావాడు సిద్ధపడుతున్నాడు. ఈ కథ స్వాహిలిలో చెప్పబడగా, కాంబా భాషలోకి అనువదించబడుతుంది. నీవు వెనుకనున్న బెంచ్‌పై కూర్చున్న తరువాత, నీ ఆఫ్రికా అనువాదకుడు అక్కడ జరుగుచున్న విషయములను నీకు ఇంగ్లీషులో వివరిస్తాడు.

చాలా కాలము ఎలా దేవుడు యాకోబును రక్షించాడనే విషయాన్ని ప్రజలు సంభాషించారు. పిదప దేవుడు పిలుపును ఇచ్చి యాకోబును, అతని కుటుంబమును బేతేలునకు వెనక్కి వెళ్ళిపొమ్మన్నాడు. ఈ స్థలమునందే యాకోబు దేవుడిని కలిసాడు.

యాకోబు ఎంతో గొప్ప ఆత్మీయ నాయకుడని, ఆ ఇంటియందున్న అన్ని విగ్రహములను బయటపడవేస్తూ, అతని కుటుంబాన్ని శుద్ధీకరిస్తున్నాడని ఆ ప్రజలు ఇప్పుడు సంభాషించుకొనుచున్నారు.

కథకుడు ప్రజలను ఒక ప్రశ్న అడిగారు. 'కథ యందు ఇప్పుడు యాకోబు ఒక మంచి నాయకుడవుతున్నాడని నీవు తలుస్తున్నావా? లేదా ఎంతో కాలము నుండి యాకోబు ఒక దైవికమైన నాయకుడుగానున్నాడని నీవు తలుస్తున్నావా?' పిదప మరొక ప్రశ్న వేసాడు. 'యాకోబు విగ్రహాలను తీసివేస్తున్న విషయం నీకు ఏ అర్థాన్ని చూపిస్తుంది?'

ఒకరితో ఒకరు వాదోపవాదములు చేస్తున్నట్లు కనబడుతుంది. కొన్ని నిమిషముల తరువాత నీ అనువాదకుడు నీతో గుసగుసలాడాడు. 'ఇప్పుడు వారు కథ నుండి ఎక్కువ విషయాన్ని గ్రహిస్తున్నారు. యాకోబు అతని

కుటుంబం ద్వారా ఆ విగ్రహములనన్నింటిని ప్రోగు చేసుకున్నాడు. పిదప షెకెమ్ నందున్న ఒక ఓక్ చెట్టు క్రింద వాటిని దాచివేసాడు. ఆ స్థలము పేరు చెప్పాడు. దేవుడు పొందుపరుస్తాడనే నమ్మకం యాకోబునకు లేదని' ఆ ప్రజలు గుడిలో చెప్పుకున్నారు.

అతని కుటుంబము విగ్రహాలను దాచుకునే అనుమతిని యాకోబు ఇచ్చినందున యాకోబు ఒక రాజీపరుడు. చెవిపోగులు మంత్రవిద్యలో ఒక భాగము. అతని ఇంట్లో ఉన్న విగ్రహములను గురించి యాకోబుకు ముందే బాగా తెలిసియుంటుందని చెప్పుకున్నారు.

గుడియందు గుమిగూడిన వారందరు యాకోబు యొక్క క్రియలను గూర్చి సంభాషించుచుండగా, ఒక స్త్రీ పైకి లేచి, కాంబా భాషలో వేగంగా ఏదో మాట్లాడి, ఉద్రేకంగా కొన్ని అభినయములను సూచించినది.

నీ అనువాదకుడు గుసగుసలాడాడు. 'ఆ స్త్రీ ఏమని చెబుతుందంటే, ఇప్పుడు మనము క్రైస్తవులము. కాని ఇంకా మనము మంత్రాలు, పవిత్రమైన బొమ్మలు దాచుకునేయున్నాము. వాటిని ఇకపై మనము ఉంచుకొనరాదు. వాటిని మనము నాశనము చేయాలి!

కొన్ని నిమిషముల తరువాత ఒక పెద్ద మనిషి లేచి, బిగ్గరగా ఒక మాట అన్నాడు. దానికి మిగిలిన మగవారందరూ సరియని బదులిచ్చారు.

అసలు అతనేమి అన్నాడో తెలుసుకోవాలని నీవు పడిచచ్చిపోతున్నావు. కనుక వెంటనే నీ అనువాదకుడుని అతడేమన్నాడో అడుగుము.

ఆ అనువాదకుడు అతడు చెప్పిన దానినంతా విని, పిదప నెమ్మదిగా ఇలా చెప్పాడు. - ఆ మనిషి ఇలా అన్నాడు. 'నా కుటుంబాన్ని నేను పరిపాలిస్తాను. నేను చెప్పిన దానిని వారు చేస్తారు. కాని నేను యాకోబులాంటివాడను. నేను వారిని ఆత్మీయ విధానంలో నడిపించలేకపోయాను. నేను తప్పనిసరిగా మారాలి.'

(ఆ రోజున ఆ బైబిల్ కథయందు యాకోబు యొక్క కపటత్వమును అందరూ కనుగొన్నారు. కాని లేచి మాట్లాడిన ఆ స్త్రీ మరియు మగవాడు ఇద్దరు వారు యాకోబు యొక్క పాపములను గ్రహించినట్లుగానే, వారి యొక్క సొంత పాపములను కూడా గుర్తించుకున్నారు. అదే దినమున దేవుని కథలలోనున్న అద్వితీయమైన శక్తి ప్రజల యొక్క ప్రాపంచిక ధృక్పథమును మార్చుటకై సందేశమును ఇచ్చుటను మేము సాక్ష్యమిచ్చుచున్నాము. ఇలాంటి విద్వావిహీనులైన వారు లోతైన సత్యములను కనుగొని, వ్యక్తిగత అన్వయింపులు చేసారు. ఇలాంటి అనుభవము మిషనరీలకు రావాలంటే అనేక సంవత్సరముల ప్రార్ధన వెదుకుట మరియు సాక్ష్యమిచ్చునవి అవసరము)

<u>ఎప్పుడు బాగా ఆలస్యమవ్వకు, ఎప్పుడు అంతటినీ కోల్పోవద్దు</u>

నేపాల్‌నందున్న నావల్‌పారాసి అను జిల్లాలో ఒక భూతవైద్యుడుండేవాడు. అతడికి 66 సంవత్సరముల వయస్సు. కాని చదువుటను నేర్చుకోలేకపోయాడు. కాని వందలాది మంది ప్రజలు అతని యెడల భయమును, గౌరవాన్ని చూపిస్తారు. అతడు వీరందరిని పరిపాలిస్తున్నాడు.

అతని 60వ సంవత్సరపు వయస్సునందు యేసుని గూర్చి అతడు విన్నాడు. కాని అతనికి యేసు అక్కరలేదనుకున్నాడు. కాని ప్రజలు యేసుని నామము ద్వారా ప్రార్థించుట మరియు వారి ప్రార్థనలకు సమాధానములు వచ్చుట గురించి ఇతనికి బాగా తెలుసు. కాని ఆత్మలు అతనికి సహాయము చేస్తున్నందున అతడు ఎందుకు యేసుని సహాయాన్ని ఆశిస్తాడు?

ఒక రోజున అతని మనుమడు బాగా జబ్బుపడ్డాడు. మరణానికి సమీపంలోనున్నాడు. ఈ భూత వైద్యుడు మంత్రాలను వల్లెపోసాడు. ఆ అబ్బాయిని స్వస్థత పరుచుమని అతను ఆత్మలను బ్రతిమలాడుకున్నాడు. కాని ఆ అబ్బాయి ఇంకా మరణశయ్యపైనున్నాడు. చివరిగా, నిరాశతో ఈ వృద్ధుడు యేసు అనుచరులు యొద్దకు వెళ్ళాడు. వారిని ప్రార్థించమని అడిగారు. వారు ప్రార్థించారు. పిదప ఆ అబ్బాయి వ్యాధి నయమయ్యింది. కాని ఈ వృద్ధుడు యేసుని అనుచరుడుగా మారలేదు. ఒక భూత వైద్యునిగా వృత్తిని కొనసాగిస్తున్నాడు.

3 నెలల అనంతరము ఆ వృద్ధుని భార్య ఒక విశ్వాసినిగా ఒక ఎస్‌టిఎస్ సభకు హాజరయ్యింది. ఆ సాయంత్రం ఆమె ఇంటికి వచ్చి, ఆమె నేర్చుకున్నదానిని ఆమె భర్తకు చెప్పింది.

II రాజులు 5వ అధ్యాయమునందున్న నయమాను కథను నేపాలీలు బోధించారు. దానిని సభ్యులందరూ సంభాషించారు. నామాను సిరియా సైన్యమునకు అధిపతి అని, మరియు కుష్ఠువ్యాధి కలవాడని వారు నేర్చుకున్నారు. ఇశ్రాయేలీయులకు సిరియా శత్రుదేశమైనప్పటికీ, ఇశ్రాయేలీయులలోనున్న ఒక ప్రవక్త ద్వారా ఇతడు వ్యాధి నుండి

స్వస్థత పొందుకొనగలనని తెలుసుకుని, ఆడంబరముగా ఒక పెద్ద ఊరేగింపుగా సరుకులను తీసుకుని ప్రయాణమయ్యాడు.

కాని ప్రవక్తయైన ఏలీషా ఇంటికి నయమాను వెళ్ళినప్పుడు అతడు ఆశించిన స్వస్థతను గూర్చి ఏలీషా ఒప్పుకోలేదు. నిజానికి ఆ ప్రవక్త నయమానును స్వాగతించడానికి ఇంటి నుండి బయటకే రాలేదు. అయితే ఆ ఇంటి నుండి ఒక పనివాడు బయటకు వచ్చి ఏలీషా చెప్పిన ఆదేశములను తెలియజేసాడు. అక్కడే స్థానికంగా ఉన్న ఒక నదియందు నయమాను 7సార్లు మునిగినట్లయితే అతని వ్యాధి నయమగునని చెప్పాడు. దమస్కునందున్న అబానా మరియు ఫార్పర్ నదులు ఇశ్రాయేలీ నదుల కంటే మేలైనవి కావా? వాటిలో మునిగి నేను శుద్ధుడను కాలేనా? అని బదులిచ్చాడు. పిదప వెనుకకు తిరిగి కోపముతో వెళ్ళిపోయాడు.

పిదప నయమాను పనివారు పట్టుబట్టి, ఎంతో బ్రతిమలాడుతూ, నామానును ప్రవక్త చెప్పిన ఆ నదిలో మునగమని అడుగగా, చివరికి నయమాను వారి మాటలకు చెవియొగ్గి ఆ నది యొద్దకు పోయి, చెప్పబడినట్లుగా మునిగాడు. తక్షణమే అతనికి స్వస్థత కలిగింది.

ఈ భూత వైద్యుడు ఈ కథను వినిన తరువాత అతని భార్యతో ఇలా అన్నాడు. నేను నయమాను వంటివాడను. యేసుని అనుసరించుటకు నా గర్వము నాకు అడ్డుతగులుతున్నది.

ఆ తదుపరి రోజు అతని భార్యతో ఇతడు ఆ సభకు హాజరయ్యాడు. అక్కడనున్న ఒక ఉపదేశకునితో ఈ వృద్ధుడు ఇలా అన్నాడు. 'నేను యేసుని అనుచరుడను కావాలని ఆశిస్తున్నాను'. పిమ్మట అతనికి కొంత సలహా చెప్పి, అతని రక్షణ కొరకు ఉపదేశకుడు ప్రార్ధన చేసాడు. పిదప విద్యాహీనుడు, ఎన్నో సంవత్సరములుగా మంత్ర విద్యలతో ఉన్నవాడు అయిన ఈ వృద్ధుడు ఒక అనుమతిని అడిగాడు. అక్కడ గుమిగూడినవారికి జరిగిన ఒక విషయాన్ని గూర్చి చెప్పాలని ఆ వృద్ధుడు ఆశించాడు.

ఇది అతడు చెప్పిన ప్రసంగము. - 'నయమాను గర్వము కలిగిన వాడు. ఇంచుమించుగా అతడు స్వస్థత పొందగల అవకాశమును చేజార్చుకున్నాడు. దానికి అతని గర్వమే కారణము. నేను కూడా ఒక గర్విష్టిని. నేను యేసునిని వెంబడించవలెనని ఎన్నో సంవత్సరముల నుండి తలంచుకొనుచున్నాను. కాని నాకు యేసు అవసరమని నేను ఒప్పుకోవడానికి సంకోచించాను. ప్రజలు నన్ను గౌరవిస్తారు. ఆ ఉన్నత స్థితి నాకు పోతుందనే భయము నాలో ఉంది. చివరికి దేవుడు నా మనుమడిని స్వస్థపరచిననూ నేను ముందుకు రాలేదు. నా గర్వమే ఇంచుమించుగా నా రక్షణసంతటినీ కోల్పోయేటట్లు చేసింది. కాని ఇప్పుడు నేను యేసు అనుచరుడను'.

విద్యావంతుడైన లేక విద్యావిహీనుడైనా ఎవరైనా బైబిల్‌నందున్న ఆత్మీయ జ్ఞానమును గ్రహించగలడు. ఇందుకు మొట్టమొదటిగా పరిశుద్ధాత్మయే ప్రశంసించబడాలి. ఒకనాటి మంత్ర వైద్యుడు ఒక బైబిల్ కథను వినిన తరువాత అతడు ప్రభావపూరితమైన ప్రజ్ఞను ఉపయోగించి ఆ కథలోని ఇతడు చూసిన అంశములను ఇతరులకు అర్ధంలో పెట్టిచూపించాడు. ఆ పరిశోధనలో లోతు, నిగూఢత ఇతడు చెప్పి విద్యా ఔన్నత్యమును ప్రసరింపజేసాడు.

ఆసక్తిదాయకంగా ఆ స్థానములోని నివేదికలలో స్వచ్ఛందమైన ఉపదేశకులందరూ 2, 3, 4వ తరములకు చెందియుండెను. వారందరూ నోటిసందేశాల సంస్కృతుల నుండి మరియు అచ్చమైన మోటు గ్రామముల నుండి వచ్చినవారే.

<u>వ్యాఖ్యాన పుస్తకముల ఉపయోగం గురించి ఏమిటి?</u>

దైవ వాక్యాన్ని నేర్చుకునే వారికి వ్యాఖ్యాన గ్రంథములు విజ్ఞాన సంపదను అందిస్తాయి. అనేక తరముల నుండి క్రైస్తవులు వీటి వలన ప్రయోజనమును పొందారు. దైవికమైన మగవారు మరియు స్త్రీలు చెప్పిన సంగతుల నుండియే కాకుండా వారి లిఖించి, మనకు వదిలివేసి, వెళ్ళిపోయిన వేదాంత గ్రంథముల నుండి వ్యాఖ్యానాలు వర్ధిల్లాయి. ఒక విధంగా ఒక వ్యాఖ్యానకర్త యొక్క దృక్పథమును పరిశోధిస్తే అది మనము ఒక సమస్య కొరకు ఒక వ్యక్తిని అతని వ్యక్తిగత అభిప్రాయము కొరకు అడిగే దానిని గూర్చి వినినట్లుంటుంది. అయితే వీటి నుండే లభ్యమయ్యే జ్ఞానమును మేము తీసుకునే దానిలో ఒక తేడా ఉంది. ప్రచురింపబడిన బోధ ఖచ్చితంగా స్వచ్ఛందంగా ఉండాలి. ప్రచురించే వారి పేజీలలో కాలము, అధ్యయనము, సొంత ఆలోచనా విధానములు అందులో ఉండవచ్చు. దేనికి ఏది మూలమైనా, అది ప్రజల అభిప్రాయము కావచ్చు లేదా వ్రాయబడిన సందేశము కావచ్చు, కాని ప్రతీది దైవ వాక్యము ద్వారా పరీక్షించబడాలి. <u>మాకు బోధించబడిన దానికి సాక్ష్యమును ప్రభువు మాకు చూపిస్తున్నాడు.</u>

అపొస్తలుల కార్యములు 17:10-11 : 'వెంటనే సహోదరులు రాత్రివేళ పౌలును, సీలను బెరయకు పంపించిరి. వారు

వచ్చి యూదుల సమాజ మందిరములో ప్రవేశించిరి. వీరు థెస్సలొనీకలో ఉన్న వారికంటే ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచువచ్చిరి.'

బెరియా అను నగరములోని ప్రజలు వారు వినిన సువార్త, లేఖనముల ప్రకారం స్వచ్ఛందంగా ఉన్నదా? లేక లేదా? అని లేఖనములను ప్రామాణికముగా పెట్టుకుని పరీక్షించుట ద్వారా ప్రశంసించబడ్డారు. అనగా ఈ బెరియన్లు లేఖనములనే అంతిమ అధికారికమని భావించారు. చాలా ఆసక్తిదాయకము! అసలు వారు ఎవరి బోధలను పరీక్షించారనే ఆశ్చర్యం నాకు ఉంది. నీవు అక్షరాల ఒప్పు. వారు అపొస్తలుడైన పౌలునే పరీక్షించారు.

కనుక ఈ దినము, వారి ఉదాహరణను తీసుకుని, బైబిల్‌ను దగ్గర పెట్టుకుని, మనకు బోధించే బోధలను పరీక్షించవలసియున్నది. ఆ బోధలు ఏ రూపం నుండి వచ్చిననూ అనగా ఒక వ్యక్తి ద్వారా గాని, వాఖ్యానములుగాని లేదా ఏ ఇతర బోధల సముదాయమైననూ మనము వాటియొక్క స్వచ్ఛందత బైబిల్ ప్రకారంగా ఉందో లేదో పరీక్షించవలెను.

లిఖించబడిన లేఖనములు లేదా ప్రచురించబడినవి అందుబాటులోనున్న ప్రేక్షకులకు కథను చెబుతూ పరిచర్య చేస్తున్నప్పుడు, నీ సంభాషణలు ముగించుముందు నీ కథ బైబిల్ నందు ఎక్కడ సూచించబడినదో దానిని తప్పని సరిగా పేర్కొనుము. దీనివలన నీవు బోధించినది మరియు వారితో సంభాషించినది బైబిల్ నుండి స్వచ్ఛందముగా తీయబడినదని వారు ధృవీకరించుకుంటారు.

ఆఫ్రికానందు ఒక పెద్ద సభయందు కథల యొక్క ప్రభావిత శక్తిని, ఎస్‌టిఎస్ నోటి విధానమును ప్రతీ ఒక్కడు శ్లాఘించుచుండెను. ఒక ఆతురత గల (కొద్దిగా అపకాశవాది) యవ్వనస్తుడు బైబిల్ కథలను నేర్చుకుంటూ ఒక ఆసక్తికరమైన ప్రశ్నను వేసాడు. అతడు సాహసించి 'మాకు వాటిపైనున్న వ్యాఖ్యానములను పోస్టల్ ద్వారా పంపిస్తారా?' అని అడిగాడు. మొదట నేను ఆశ్చర్యపడ్డాను. 'అది ఏర్పాటు చేయగలవారమని' నవ్వుతూ బదులిచ్చాను. మేము జాబితాలో పేర్కొన్న మొత్తము 210 కథలను నీవు నేర్చుకున్న తరువాత నీవు మాతో సంప్రదించుమని అన్నాను. ఆ విధంగా నీవు వ్యాఖ్యానములలో నుండే విషయ జ్ఞానము యొక్క విశిష్టతను సరిగా కొలుచుకొనగల సామర్థ్యమును పొందుతావని అన్నాను.

కొన్ని స్థానములలో అసలు ఉన్న లేఖనముల కన్నా వ్యాఖ్యానకర్తలు చెప్పిన అభిప్రాయములే ఎక్కువ చేసి చెబుతూ ఉన్నతంగా పేర్కొంటారు. కొన్నిసార్లు వ్యాఖ్యాన గ్రంథముల నుండి కొన్ని పదముల అర్థాలను ప్రజలు నేర్చుకుంటారు. ఎందుకంటే వారికి వారు సొంతంగా చదివి అర్థం చేసుకోవాలనే ప్రేరేపకం ఉండదు. వాక్యము యొక్క లోతునకు పోయి, బైబిల్ నుండి స్వయంగా నేర్చుకొనుటకు బదులు, ప్రచురణకర్తలైన వేదాంతులు లేదా విద్యావేత్తల అభిప్రాయములనే సత్యములనుకొని ఆపాదించుకుంటారు.

బైబిల్‌నందున్న లోతైన మరియు విలువైన సత్యములు కేవలము విద్యావంతులైన వేదాంతులకే అర్థమవుతుందన్న తప్పుడు భావం యెడల మనము చాలా జాగ్రత్తగా ఉండాలి. అసలు బైబిల్ సామాన్య మానవుల కొరకే వ్రాయబడినది. కాని గుడిలో పనిచేస్తున్న పాస్టర్లకు, వేదాంత ప్రసిద్ధులకు, వ్యాఖ్యానకర్తలకు మాత్రమే బైబిల్ ఉద్ధేశించబడినది కాదు. సామాన్యులకు అవి అర్థం కావు అని చెప్పడం తప్పు. ఈ విధంగా అయితే కేవలము కొందరిని మాత్రమే సత్యమునకు కావాల్సినవారిగా, ఉన్నత విద్యనభ్యసించినవారిని మాత్రమే దేవుడు ఆశిస్తున్నాడనే తప్పుడు భావం కలుగుతుంది.

మేము గుంపుగా ఏర్పడి నేర్చుకునే పద్ధతిని గౌరవిస్తాము. ఒక గుంపు సంభాషణలయందు పాలుపంచుకొనుట ఒక విధంగా ఎలాగుంటుందంటే ఒక వ్యాఖ్యానకర్త లేక రచయిత ప్రోగుచేసిన విలువైన సమాచారమును పంచుకొన్నట్లు ఉంటుంది. అందుకే మేము కథను సంభాషించేటప్పుడు ఏ సభ్యుడైనా, ఏదైనా ఒక అభిప్రాయాన్ని చెబుతానంటే మేము అతడిని ఇలా ప్రశ్నిస్తాము. 'ఇప్పుడు కథలో ఎక్కడ దానిని నీవు చూసావు?' ఈ విధంగా అభిప్రాయములు వ్యాఖ్యానాలు అచ్ఛమైన కథలో నుండి మాత్రమే రప్పించుటకు మేము సభ్యులను ప్రోత్సహిస్తాము.

నిజానికి ఒక వాక్యభాగమునకు ఎవరైనా ఏదైనా సలహా లేదా దాని భావాన్ని చెప్పేటప్పుడు అతడు ఒక వ్యాఖ్యానకర్త పాత్రను పోషిస్తున్నాడు. కనుక ఎవరు ఒక అభిప్రాయాన్ని చెబుతున్నా ఒక్కటే. వాక్యమునందు అతడు ప్రారంభ విద్యార్థి కావచ్చు లేదా అనేక సంవత్సరాల మేథోపరనం యొక్క ఫలాన్ని మనతో పంచుకునే వేదాంతి కావచ్చు. ఇచ్చిన అభిప్రాయము బైబిల్‌నందు స్పష్టంగా ఉన్నదా? లేదా? అనే దానిని ఎల్లప్పుడు గమనించుము.

అధ్యాయము-10 : సింప్లీ ది స్టోరీ (కథ మాత్రమే) కథకుల వర్గీకరణ

అచరించేవాడు : అన్ని సభలయందు హాజరైన వారు వ్యక్తిగతంగా తర్ఫీదును ప్రత్యేక శిక్షణను పొందుతారు. ఎస్‌టిఎస్‌ను ఎలా ఉపయోగించుకోవాలో నేర్పించడము మా బాధ్యత మరియు ఆనందం. పిదప అభ్యర్థులు ఎస్‌టిఎస్ విధానములను ఆచరించి వారి ప్రజ్ఞలకు మంచిపదును పెట్టవలసిన అవసరమున్నది.

ఎస్‌టిఎస్ సభలకు హాజరయ్యే వ్యక్తులు 'ఆచరించేవారు'. ఆ ప్రభావంలో హాజరయిన సభ్యులలో అనేకమంది ఎస్‌టిఎస్ విధానములను ఉపయోగించుకోగల సామర్థ్యం పొందుతారు. పిదప వారివారి సొంత పరిసరములలో ఇతరులతో సంభాషిస్తూ బైబిల్ సత్యములను తెలియజేస్తారు. ఇలా చేయమని మేము వారిని ఎంతో ప్రాధేయ పూర్వకంగా, గట్టిగా ప్రోత్సాహపరుస్తాము. ఈ ఆచారకులకు మేము ఇంకా ఎంతో సహాయక సామాగ్రిని ఇచ్చి, ఎస్‌టిఎస్ విధానములను ఇనుమడింపజేస్తాము.

ఈ ఆచారకులు కథను సిద్ధంగా చెప్పగలవారైనప్పుడు, వారింకను ఉత్తీర్ణత పొందినవారు కాదు. అసగా ఎస్‌టిఎస్ పేరు క్రింద ఇతరులకు ప్రయోగాత్మకంగా సమావేశమును నిర్వహించలేరు.

కొన్నిసార్లు వారికి ఉన్న బోధనా సరంజామాతో కొంతమంది పాస్టర్లు మా ఎస్‌టిఎస్ విధానములను వారి బోధలకు పొసగించమని మమ్మల్ని అడుగుతారు. వారి యొక్క మంచి ఆలోచన నిమిత్తము మేము వారిని పొగుడుతాము. మా విధానములను ఆచరించే వారికి దర్శనములు కలుగుతాయి. వారికి కావాల్సిన సమాచారమును సులభంగా వెంటనే కల్పిస్తూ వారిని మేము ప్రోత్సహపరుస్తాము. వారికింత వరకు తెలిసిన విషయజ్ఞానానికి మేము కొంత కలిపి దర్శనాల్ని కలుగజేయుటకు తోడ్పడుతాము. అది జరగాలని మేము ఆశిస్తాము.

మా ఎస్‌టిఎస్‌ను సరిగ్గా వినియోగించుకొనుటకు వ్యక్తి కలిగిఉండవలసినవి:

- ఎస్‌టిఎస్ విధానమందున్న ప్రతీ అంశంపై సమగ్రమైన అవగాహన కలిగియుండుట.
- ఎస్‌టిఎస్ విధానాన్ని ప్రదర్శించుటకు సమర్థతను కలిగియుండుట.
- ఎస్‌టిఎస్‌ను వర్ణించే అన్ని ప్రజ్ఞలు (ఉపయోగించడం మరియు ఉద్ధేశ్య లక్ష్యం) గురించి అవగాహన కలిగియుండుట.

వీటిని ఆచరించువారు పూర్తిగా తర్ఫీదును పొంది, ముందుకు పోతున్నప్పుడు వారు ఉపాధ్యాయులవలె యోగ్యతను పొందుతారు. 'వారు దీనిని చిన్నదానిగానే సూక్ష్మం నుంచి అవసరమని అభ్యర్థించిన వారికి అందజేయాలి'. అయితే వారు ఊహించని విధంగా దురదృష్టకర ఫలితాన్ని పొందవచ్చు.

ఉత్సాహవంతులు మరియు మంచి అవగాహన కలిగిన ఆచారకులు సంసిద్ధత చెంది 'అనధికారమైన' ఎస్‌టిఎస్ తర్ఫీదును ఇవ్వడాన్ని మేము గమనించాము. ఎందుకంటే వారు సంపూర్తిగా సంతృప్తిని పొందని ఉపాధ్యాయులు. వారు ఇంకనూ సంపూర్తిగా తర్ఫీదును పొందవలసియున్నది. వారికి బోధింపబడిన సత్యములు తక్కువగా ఉండుటయే కారణము. ఇంకా విచారకరమైన విషయము ఏమిటంటే బాగా నేర్చుకోవాలని, తిరిగి ఇతరులకు బోధించగలిగే శక్తిని సంపాదించాలనే ఉద్ధేశ్యముతో వచ్చే సభ్యులు సంపూర్తిగా నేర్చుకొనకుండా, సంతృప్తికరమైన అనుభవాన్ని సంపాదించుకోకుండా కంగారు పడుతుంటారు.

ఆ విద్యార్థులు సగం మాత్రమే నేర్చుకుని, వారికి మా 'ఎస్‌టిఎస్ అనుభవమంతా' వచ్చేసిందని పొరపాటు పడుతుండటం చాలా విచారకరము. ఇలా అసంపూర్తి తర్ఫీదు వల్ల, మా అధికారకమైన ఎస్‌టిఎస్ సభలకు హాజరవ్వడానికి వారు సందేహకారులై, వెనుకంజవేస్తుంటారు. వారు ఎస్‌టిఎస్‌ను పూర్తిగా రుచి చూడకపోయినప్పటికీ, చూసినట్లుగానే భావించుకొనుట వారి తప్పిదము.

చిన్నగా ఉంటుంది.. కాని చిన్నది కాదు : సింప్లీ ది స్టోరీ (కథ మాత్రమే) పేరు వింటే ఇదంతా చాలా క్లుప్తంగా ఉండి, ఒక కథను చెప్పడం మాత్రమేనని ప్రజలు తలుస్తారు. నిజంగా వారి భావించునట్లు ఇదంతా ఉంటే మేము అందరికీ తర్ఫీదును ఒక్కరోజులోనే ఒక్క సభ ద్వారా ఇచ్చేయగలము. పరిచర్య వ్యూహాత్మక విధానంలో అనేకమైన మానసిక ధృక్పథాలు ఎస్‌టిఎస్‌నందు ఉంటాయి.

అంతమాత్రమే కాకుండా వ్యక్తి ఆలోచనా విధానంలోనూ, పరిచర్యకు అనువర్తింపజేసే విధానంలోనూ కొన్ని అనుబంధ సూత్రములుంటాయి. ప్రజలు ఎలా నేర్చుకుంటున్నారు? వారు ఎంత శక్తివంతంగా బైబిల్ సందేశాన్ని

ఇతరులకు తెలియపరుస్తున్నారు? అనేది ముఖ్యమైన విషయము.

మా సభలను నిర్వహించేవారు ఎంత కష్టపడి సమయాన్ని పెట్టుబడిగా వినియోగించి ఆచారకుల యందు ఉత్సాహాన్ని కలిగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారో అదేవిధంగా ఈ ఆచారకులు ఇతరులకు బోధించడానికి శక్తివంచన లేకుండా, సమయాన్ని వెచ్చించి మంచి ప్రణాళిక వేసుకోవాలని మేము ఆశిస్తున్నాము.

సరియైన, సమగ్రమైన ఎస్‌టిఎస్ తర్ఫీదును పొందకుండా కథలను చెప్పుకుంటూ ముందుకు పోతే తరువాత వచ్చే తరము వారు చాలా తక్కువ విషయ జ్ఞానాన్ని మాత్రమే కలిగియుంటారు. ఆ తరువాతి తరము వారు గింజుకుంటూ, తడుముకుంటూ కథలను చెప్పుచున్నట్లయితే, కథలను బోధించడమే అనే విధానము ప్రయోజనకరం కాదని, అసలు ఈ విధానాన్ని మానివేయాలనే పొరపాటు నిర్ణయం, వారికి వచ్చే ప్రమాదకర నిరాశ వలన కలుగవచ్చు.

ప్రారంభంలో మేము ఇచ్చే 5 రోజుల తర్ఫీదు, ఎలా ఎస్‌టిఎస్ విధానములను అనుసరించాలి, ఎలా ప్రదర్శించాలి, ఇతరులపై ప్రయోగించడానికి మార్గమేది అనే విషయాల్ని తెలియజేస్తుంది. దీనివలన ఎవరు ఎస్‌టిఎస్ సభలను నిర్వహించగల యోగ్యతను పొందరు.

ఆచారకులు ఎక్కువ మంది సభ్యులకు బోధించడం పిదప వారు ఎస్‌టిఎస్ ప్రజ్ఞలతో ఇంకా మిగిలిన ఇతరులకు తిరిగి చెప్పించడమనే కృషిని ఆచారకులు చేయకూడదనే అర్ధం కాదు. ఎంతమాత్రము కాదు. శిష్యులను తయారుచేసే విధంగా ఎస్‌టిఎస్ విధానములను ఆచరించుటను వాస్తవంగా మేము ప్రోత్సహిస్తాము. శిష్యులను అధికంగా చేసుకొను విషయం కొరకు ఈ పుస్తకం నందున్న 13వ అధ్యాయమును 'సింప్లీ ది స్టోరీ (కథ మాత్రమే)ను నేర్చుకునే మార్గములు' అనే శీర్షికను చదువుము.

నీ వర్గము వారికి బోధించడానికి తోడ్పడగలందులకు దయచేసి మాతో సంప్రదించండి. నీవు అలా ఆశిస్తే, నీకు ఉపదేశకునిగా పూర్తి యోగ్యతను కలిగించే ఒక ఆలోచనా ప్రణాళికను మేము అందిస్తాము. కాని దయచేసి నీ సొంతంగా నీమట్టుకు నీవు మా ఎస్‌టిఎస్ పేరును అధికారికంగా వినియోగించుకొనవద్దు.

<u>ఉపదేశకులు : సహాయకులు, ప్రావిజనల్ వారు, ఉత్తీర్ణత పొందినవారు, అనుభవం గడించిన వారు</u>

పేర్కొనబడిన ఉపదేశకుల వర్గీకరణలోనికి ఎవరైనా పొసగించబడాలనుకుంటే వారు క్రీస్తునందున్న విశ్వాసములోని ప్రధానమైన విషయాలలో ఒకే మనస్సు, హృదయం కావాలని మేము నిర్దేశిస్తున్నాము. అలాంటి ఆసక్తిపరునకు టిజిఎస్‌పి - ఎస్‌టిఎస్ విశ్వాస ప్రమాణమును ఈ క్రింది విధంగా ఇచ్చుటకు అంగీకరించుచున్నాము.

<u>విశ్వాసపు ప్రకటన :</u>

ఈ క్రిందినీయబడిన సత్యములకు మేము కట్టుబడియున్నాము.

- పాత మరియు క్రొత్త నిబంధన గ్రంథములు దేవునిచే ఆవేశింపజేయబడినవి మరియు దేవునిచే ఆవేశింపజేయబడిన పరిశుద్ధ గ్రంథము ఇది ఒక్కటే.
- త్రిత్వము అనే సిద్ధాంతము.
- పతనమైపోయిన మనిషి, పర్యవసానంగా అతని నీతి దిగజారిపోవడం మరియు తిరిగి జన్మించవలసిన అతని అవసరత.
- మానవత్వం మరియు దేవతామృతమైన యేసుక్రీస్తు, అతడు కన్యకకు జన్మించుట, పాపము లేని జీవితము, ఇతరుల కొరకైన ఆయన ప్రాయశ్చిత మరణము, శరీర పూర్వకమైన ఆయన పునరుత్థానము, పరలోకమునకు ఆరోహించుట మరియు శారీరకంగా ఆయన భూమి పైకి వచ్చు రెండో రాకడ.
- కేవలము క్రీస్తు ద్వారానే మరియు విశ్వాసము ద్వారానే రక్షించబడే సిద్ధాంతము.
- మంచివారు మరియు దుష్టులు శారీరకంగా మృతులలో నుండి లేపబడుట.
- రక్షించబడిన వారి యొక్క శాశ్వత జీవితము మరియు నశించిపోయిన వారికి కలిగే శాశ్వత సరకము.

<u>సహాయక ఉపదేశకులు</u> : మా సభలకు హాజరైన తరువాత మా సభలయందు జరిగే చిన్న గుంపులకు క్రొత్తవారికి సహాయకులుగా బోధించుటకు చాలా మంది ఆచారకులు 'సహాయ బోధకులుగా' ఉత్తీర్ణత పొందుతారు.

<u>ప్రావిజనల్ ఉపదేశకులు</u> : ఒక సభయందు కనీసం 3 రోజులు సహాయపడిన సహాయక ఉపదేశకులు ఇంకా ఎక్కువ సామర్థ్యమును పొందుటను ఆశించేవారు ఇతరులకు బోధించేటప్పుడు దయగాను, మృధువుగాను, జ్ఞానముతోను

చెప్పగల సామర్థ్యమును చూపించాలి. అలా ఉత్తీర్ణులయిన ప్రొవిజనల్ ఉపదేశకులను ఉత్తీర్ణతా ఉపదేశకుడు అంగీకరించి, వారికి ప్రమాణ పత్రము (యోగ్యతా పత్రము)లను ఇస్తాడు.

ఉత్తీర్ణతా ఉపదేశకులు : ఒకటి లేదా ఎక్కువ సభలయందు పాల్గొని, తోడ్పడిన ప్రొవిజనల్ ఉపదేశకులు, ఉత్తీర్ణతా ఉపదేశకుల స్థాయి కొరకు అభ్యర్థన చేసుకోవచ్చు. అన్ని ఎస్‌టిఎస్ ప్రజ్ఞలయందు మరియు అన్ని విభాగములయందు వారికి గల ప్రతిభా నైపుణ్యములను ఒక అనుభవకారుడైన (సీనియర్) ఉపదేశకునికి ప్రదర్శించి నిరూపించుకోవాల్సి ఉన్నది.

ఈ విధంగా ఉత్తీర్ణతా ఉపదేశకులు అన్ని ఎస్‌టిఎస్ సభలయందు అధికారికంగా సమావేశములను నిర్వహించవచ్చు. కాని ఇతరులకు ఉత్తీర్ణతా పత్రములనిచ్చుటకు వీరికి అధికారము లేదు.

అనుభవజ్ఞులైన (సీనియర్) ఉపదేశకులు : అనుభవజ్ఞుడైన ఉపదేశకుని స్థాయిని ఒక ఉత్తీర్ణతా ఉపదేశకుడు పొందాలంటే అతడు ఒక అనుభవజ్ఞుడైన ఉపదేశకుని పర్యవేక్షణలో మొదటిగా సభను నిర్వహించాలి. బోధనలో అతని ప్రభావ పూర్వమైన అర్హతను చూపించాలి. క్రొత్తగా కథను చెప్పగల విద్యార్థులను మదింపుజేసి, ప్రోత్సాహపరచగలగాలి. నిర్వహణ చేస్తూ సభలను సమావేశపరుస్తుండాలి.

అనుభవజ్ఞులైన ఉపదేశకులు ఎస్‌టిఎస్ సభలను నిర్వహించడమే కాకుండా, వారే యోగ్యత పొందిన ప్రొవిజనల్ ఉపదేశకులకు 'ఉత్తీర్ణతా ఉపదేశకుల'నే పత్రములను ఇవ్వాలి.

అనేక దేశముల నుండి ఎస్‌టిఎస్ నోటి విధాన పాఠశాలలకు ఉత్తీర్ణతా ఉపదేశకుల నీటి సరస్సు నుండి ఎంతో మంది ఉపదేశకులుగా వికసిస్తున్నారు.

అధ్యాయము-11

వినియోగించవలసిన స్థలములు-నేర్చుకొనే విధానములు - ఎస్.టి.ఎస్‌ను విస్తరింపచేయుట

ప్రస్తుతమున్న నీ పరిచర్యలో ఎస్‌టిఎస్‌ను ఇమిడ్చివేయుట : నీవు చిన్న పిల్లలతో పనిచేస్తున్ననూ, లేత వయస్సు వారితో పనిచేస్తున్ననూ, యవ్వనస్తులతోనైననూ లేక ఎంత వయస్సున వారితో పనిచేస్తున్ననూ ఎస్‌టిఎస్, నీ సంభాషణను సజీవం చేస్తూ.. ప్రజలను దేవుని వాక్య పఠనంలోనికి నడిపిస్తుంది.

కథ యొక్క పాడవును నీవు చేసిన గమనికలు, అన్వయింపుల సంఖ్యతో సరితూచి, దానిని నీ సమయానికి తగినట్లుగా కత్తిరించుము. నీకు పరిమితమైన సమయం మాత్రమే ఉన్నట్లయితే, అనగా 30 నిమిషముల సమయం ఉన్నదనుకో, మొదటి దశ సమర్పణల 2వ మెట్టును వదిలివేసి సమయాన్ని కాపాడుకో. కథను తిరిగి చెప్పగల సభ్యుడు లేకపోతే, నీవే ఆ భాగాన్ని తిరిగి చెప్పు. పిదప గుంపునందరిని కథలోనికి తీసుకునిపోతూ, నీతో కలిసి కథను తిరిగి చెప్పమని అడుగుము. ఇప్పుడు ఎస్‌టిఎస్ విధానము పనిచేయడం ప్రారంభిస్తుంది.

సంభాషణాయుతమైన ఎస్‌టిఎస్ కథను చెప్పడానికి నీకు ఇచ్చిన సమయం చాలా తక్కువగా ఉన్నట్లయితే, నీవు కొన్ని సృజనాత్మక విషయాల్ని చేయగలవు. కథను నీవు నిమిషములో చెప్పవచ్చు మరియు కొన్ని ముఖ్యమైన గమనికలను, అన్వయింపులను 5 నుండి 10 నిమిషాలలో పూర్తిగా చెప్పవచ్చు. కథను చెప్పిన వెంటనే నేరుగా నీవు ముఖ్యమైన గమనికలను, అన్వయింపులను చేయుటకు వెళ్ళిపోవచ్చు. సభ్యులు దేనిని కనుగొనవలెనని నీవు ఆశిస్తావో, అందుకనుగుణంగా ప్రతీ ప్రశ్నను నీవు అడిగేముందు కథ భాగమును నీవు తిరిగి చెప్పవలెను.
ఉదాహరణకు నీవు మార్కు 1:40-45లోని కథను చెబుతున్నావనుకో, నీవిలా చెప్పవచ్చు, 'కుష్టురోగి తలను వంచి, నీ కిష్టమైతే నన్ను శుద్ధినిగా చేయమని యేసునిని అర్థించినపుడు, యేసు ఎంత కనికరమును చూపించాడో జ్ఞాపకము ఉంచుకొనుము'. ప్రశ్నను అడిగేటప్పుడు, దానితో ఒక వివరణను చిన్నగా జత చేయుము. అప్పుడే వారు వినిన కథను జ్ఞాపకం చేసుకుని నీ ప్రశ్నకు సరియైన సమాధానమును చెప్పగలరు.

పాస్టర్లు క్రొత్త శైలిని పాటించుట : పురాతన ఆచార సాంప్రదాయములకు చెందిన పాస్టరు వారి సంఘాలలో ఎస్‌టిఎస్‌ను ప్రసంగపీఠము నుండి వినియోగించుటకు సందేహిస్తుంటారు. ప్రసంగ సమయంలో ప్రశ్నలను అడుగుట చాలా దేవాలయములలో క్రొత్తగా, వింతగా ఉంటుందని అంటారు. కొన్ని సంఘాలలో బైబిల్‌ను చదివి కథను వినిపించేది కాకుండా, చూడకుండా కథను చెప్పడం దుమికి వేయడమని అంటారు. ప్రపంచమందున్న పాస్టర్లు ఎస్‌టిఎస్ సభలకు హాజరై, ఈ విధానములను ఇష్టపడినవారు ఈ దిగువనిచ్చిన సూచనలు పరిష్కారంగా చేసారు.

1. యవ్వనస్తుల కూడికలయందు ఎస్‌టిఎస్ విధానములను సాధారణంగా ఉపయోగించుటను చాలా మంది చూసి, మాకు ఈ విధంగా తెలియపరిచారు. యవ్వనస్తుల నుండి వచ్చే సమాధానములు చాలా చక్కగానున్నవి. యవ్వనస్తుల తల్లిదండ్రులు వారి పిల్లల నివేదికను విని, మా యొద్దకు వచ్చి, 'మాకెందుకు ఈ విధంగా బోధించరు?' అని అడుగుతున్నారు.
2. కొంతమంది పాస్టర్లు ప్రసంగ పీఠం నుండి ఎస్‌టిఎస్ విధానములను అవలంభిస్తారు. కాని కథను మాత్రం బైబిల్ నుండి చదివి వినిపిస్తారు. చూడకుండా చెప్పరు. అయితే సాంప్రాదాయ విధానము నుండి, అలవాటు పడిన పద్ధతి ప్రకారము చదవడము నుండి కొంచెము ముందుకు నవీనంగా వచ్చి, సంఘాన్ని కదిలించే ఆసక్తికరమైన విధానములోనికి వస్తారు. వారు దీనిని 'కథ చెప్పు విధానము'ని పిలుస్తారు.

   పిదప వారు ఆత్మీయ గమనికలు మరియు అన్వయింపుల గురించి కొన్ని ప్రశ్నలు వేస్తారు. కొందరైతే సంఘస్తులు సమాధానములను పైకి చెప్పడానికి ప్రోత్సహిస్తారు. కొందరు పాస్టర్లు చాతుర్యం గల ప్రశ్నలను అడిగి సంఘస్తులు వాటిని వారి మనస్సులలో సమాధానము కొరకు ఆలోచింపచేస్తారు. ఇది ప్రధానమైనది. అయితే ఆ పాస్టర్లు సంఘస్తులు సమాధానములను జ్ఞాపకం చేసుకోవడానికి సరిపడే సమయాన్ని ఇచ్చాడో?.. లేదో?.. ఖరారు చేసుకోవాలి. పిదప వారు చెప్పిన సమాధానములను గూర్చి ఆలోచించాలి.
3. కొంతమంది ఎస్‌టిఎస్‌ను ఇలా వర్ణిస్తారు. 'మాకు దూరంగా నుండి మరియు చదువలేనివారికి సువార్తను చేరదీయడానికి ఇదొక మార్గము'. ఇతరులకు బైబిల్ చెప్పే ఈ విధానముకు వచ్చే మంచి స్పందనల మూలంగా వారి దేవాలయాలలో కూడా మా ఎస్‌టిఎస్ విధానములకు తలుపులను తెరుస్తున్నవి.

4. కొంతమంది పాస్టర్లు వారి సండే స్కూలు ఉపధ్యాయులకు ఎస్‌టిఎస్ విధానములను పరిచయం చేసి, నేర్పిస్తున్నారు. కొంతమంది ఇతరులు వారానికొకసారి వారిళ్ళలో పెట్టుకునే ప్రార్ధన కూటమిలో ఈ విధానములను పాటిస్తున్నారు.
5. క్రొత్తగా మతంలోకి వచ్చిన విశ్వాసులకు మా విధానములను ఒక పద్ధతిగా ఎంచుకుంటున్నారు.

<u>సమాధానము లేకుండా కూడా ఎస్‌టిఎస్ పూర్తిగా పనిచేస్తుంది</u>

1. పెద్దగా కూడిన సభలో లేదా సమాధానములను రాబట్టుకోలేని పరిస్థితులలో ఎస్‌టిఎస్ విధానాన్ని నీవు మార్చుకోవలసివస్తుంది. ఇలా చేయవచ్చు. (కథను తిరిగి చెప్పమని సభ్యుల్ని ఎవరినీ అడుగకుండా) ఒక మనిషి ద్వారా నీవు బోధిస్తున్న ప్రేక్షకుల నుండి వినబడగల ఏ సమాధానమును ఊహించకుండా, మొత్తము ఎస్‌టిఎస్ విధానము అంతా చేసుకొనవచ్చు. అలంకారప్రాయమైన లేక చాతుర్యమైన ప్రశ్నలను అడిగి, ప్రేక్షకులు వాటికి సమాధానములను ఆలోచించుకునే సమయమును వారికిమ్ము.
2. ఎస్‌టిఎస్ కథలు రేడియో లేదా టెలివిజన్‌ల ద్వారా ప్రసారం కావింపబడవచ్చు. తిరిగి చెప్పమనే విధానమును వదిలి వేయుము. కాని పారంపర ప్రక్రియనందున్న మిగిలిన అన్ని భాగములు అలానే ఉంటాయి. దీనికి సూత్రమేమంటే (ప్రత్యేకించి రేడియోలో) ప్రశ్నను అడిగిన ప్రతీసారి 5 సెకనుల పాటు ఏదో ఇతర అర్ధంలేని సంభాషణ చేయుము. 'అర్ధంలేని' అనే మాటను ఎందుకు ఉపయోగించామంటే, నీవింకను వారికి అర్ధవంతమైన మాటలనే చెబుతూ ఉంటావు. ప్రజలు నీ మాటలను వింటూ ఉంటారు. కాని నీ ప్రశ్నలకు వారు సమాధానములనిచ్చు నిమిత్తం ఆలోచించరు. ఉదాహరణకు ఇవి అర్ధపూరితమైన మాటలు : 'కనుక నీవేమి తలుస్తున్నావు?' 'ఆ తరువాత ఏమి జరిగి ఉండవచ్చుననే ఊహ నీకేమైనా ఉన్నదా?' 'ఇప్పుడు నీవేమి చెబుతావు?' 'నీ సమాధానమేమనగా' మొదలగునవి. అర్ధం లేని మాటలకు నిర్వచనమేమంటే అర్ధంలేని కొన్ని శబ్దాలను ప్రజలు చేస్తుంటారు. కాని అవన్నియు నిశ్శబ్ద సమయంలో కూరుకొనిపోతాయి. అలాంటి అర్ధంలేని శబ్దాలను నీకు వినిపిస్తున్నందున వినేవారి దృష్టిని ప్రక్కకు తరలింపలేవు. కాని ప్రజలు ఆ రేడియో స్టేషన్‌ను మార్చకుండా చేయుటకు ఆ అర్ధంలేని శబ్దాలు గాలిలోనే కూరుకుపోతాయి. ఆ కారణంగా శబ్దాలు రేడియో స్టేషన్ల నుండి రావు గనుక ప్రజలు రేడియోను ప్రక్క స్టేషన్‌కు మార్చరు. ఆ అర్ధంలేని శబ్దాలు ఈ విధంగా ఉండవచ్చు. 'హుమ్...', 'ఉహూ...' 'అమ్...' 'ఉన్‌హు...'

   ఎస్‌టిఎస్ వెబ్‌సైట్ నందు మార్తా మరియ కథ మధ్యలో రికార్డు చేయబడిన ఇటువంటి ఉదాహరణ శబ్దాలను మేము భద్రపరిచాము.
3. నీకు మంచి ఎస్‌టిఎస్ ప్రజ్ఞలుంటే మరియు రేడియో స్టేషన్‌లో ముగ్గురు లేదా నలుగురుకు స్థానమును కల్పిస్తూ మైక్రోఫోన్‌లు ఏర్పాటు చేయగలిగితే, నీవొక అద్భుతమైన రేడియో ప్రోగ్రామ్‌ను చేయగలవు. ఫిలిప్పియన్స్‌లో పనిచేస్తున్న ఒక కథకుడు మొట్టమొదటిసారిగా దీనిని విజయవంతంగా ప్రయోగించాడు. వారమునకొకసారి ప్రసారాలు చేస్తూ కొన్ని నెలలు గడచిపోయాక, ఆ స్టేషన్‌కు ప్రతీ ప్రోగ్రామ్‌కు ఒక వెయ్యి నాలుగు వందల మంది పాలుపంచుకుంటూ సభ్యులుగా నమోదయ్యారు. మిగిలిన ఇతర రేడియో ప్రోగ్రామ్‌లు కూడా ఈ విధంగా విజయవంతంగా వినియోగించబడుతూ ఎస్‌టిఎస్‌కు మంచిపేరు తెలుస్తున్నాయి.

<u>నాటకములు, వినోదము మరియు శక్తివంతము</u>

చూసేవారికి మంచి వినోదమును కల్పించుటకు నాటకములు ఉపయోగపడతాయి. అవి కథలను చాలా వాస్తవికం చేస్తాయి. కథను మొదటిసారిగా చెప్పు విధానములో దీనిని మరియొక విధానముగా ఉపయోగించుము.

కథలోని పాత్రలు భాగములను సరిపోయే విధంగా కొన్ని శబ్దాలను చేస్తారు. వీరు వారి అభినయానికి సరిపోయే విధంగా కొన్ని శబ్దాలను చేస్తారు. కాని కథకుడు ఎల్లప్పుడు పాత్రదారులు నటించుచుండగా వారి మాటలను ఇతడు చెబుతాడు. ఎందుకంటే మొత్తం కథను అంతా ఒకే కథకుడు చెబుతుంటాడు కనుక ప్రేక్షకులు జాగ్రత్తగా విని, ఆ కథను తిరిగి నీకు చెప్పగలరు. అదే రీతిలో ఒకని ద్వారా వినిన కథను ప్రేక్షకుడు ఇంటికి పోయిన తరువాత ఆ కథను ఇంకా వినని వారికి మరియు అతని కుటుంబ సభ్యులకు తిరిగి చెప్పగలడు.

పాత్రదారుల యొక్క మాటలను కార్యకర్తలే మాట్లాడుటను మేము ప్రోత్సహించము. నీవు వివిధ కార్యకర్తలతో పాత్రదారులందరి మాటలను వినిపింపజేస్తే అది కేవలము ఒక నాటకమే అవుతుంది. ఒక పాఠం కాదు. అయితే నాటకం ద్వారా ఒక కథను సమర్పిస్తే అది మంచి వినోదమును కల్పించి, అక్కడనున్న ప్రేక్షకులందరికి మంచి జ్ఞానమును అందిస్తుంది. కాని ఆ కథ తిరిగి చెప్పబడే ప్రక్రియయందు దానిశక్తి ప్రభావాన్ని, పట్టును పోగొట్టుకుంటుంది.

అంతేగాక ఎక్కువ మంది ఆయా పాత్రదారుల మాటలను మాట్లాడితే కథను స్వచ్ఛందంగా సమర్పించడం కష్టమే అవుతుంది. ఎందుకంటే వారిలో చాలా మంది ఇంకా బాగా నేర్చుకుని, ఆ మాటలను సరిగ్గా జ్ఞాపకం చేసుకుని, సరిగ్గా చెప్పవలసివస్తుంది. కథను సమర్పించేటప్పుడు కొన్ని మాటల వాక్యాలను మర్చిపోతే, ఒక గంభీరమైన బైబిల్ కథ చాలా త్వరితంగా ఒక హాస్యంలోనికి మారిపోతుంది. కథ యొక్క గంభీరమైన సందేశము నవ్వులాట కాకుండుటకు తగిన శ్రద్ధను తీసుకోవలెను.

<u>సింప్లీ టి స్టోరిని నేర్చుకునే మార్గములు మరియు విస్తరింపజేయు మార్గములు</u>

ఎస్‌టిఎస్ నందు దేవుని కథా ప్రణాళిక అనేక విధములుగా ఈ క్రిందినీయబడిన పట్టికలతో ప్రజలకు సమర్పించబడుతుంది.

1. **<u>ఎస్‌టిఎస్ చేతిపుస్తకము</u>** : ఆడియో కేసెట్ ద్వారా లేదా వ్రాతపూర్వకమైన విధానముగా ఈ చేతిపుస్తకము ఎస్‌టిఎస్ విధానములన్నింటిని వివరములతో అందిస్తుంది.
2. **<u>ఎస్‌టిఎస్ దర్శనములను ప్రభావింపజేయుట</u>** : ఉపదేశకులు మాకు ఉన్నందుకు 2 గంటల నుండి 2 రోజుల సమయం వరకు మేము మా బోధలను అందించగలము. మేము ఎస్‌టిఎస్‌ను ప్రదర్శించి, మా ధృక్పథమును వివరించి సభ్యులతో ప్రభావితం చేయబడే సేవను పంచుకోగలము. ఒకవేళ మేము ఈ దర్శనమును 4 గంటల నుండి ఇంకా ఎక్కువ సమయం తీసుకుని ఆసక్తికరంగా సభలను మేము నిర్వహించగలము. ఇందుకు అనుభవజ్ఞులైన కథలను మేము వినియోగిస్తాము.
3. **<u>ఎస్‌టిఎస్ 3 రోజుల సభ</u>** : ఈ మాదిరి సభలలో మేము ఎస్‌టిఎస్‌నకు వివరణలను ఇస్తూ, ప్రదర్శిస్తూ హాజరయ్యే సభ్యులతో మేము అన్యోన్యంగా సంభాషిస్తాము. ఇలాంటి 3 రోజుల తర్ఫీదు తరగతుల ద్వారా సభ్యులు వారు నేర్చుకున్న దానిని ఇతరులకు బోధించగల సమర్థతను తెచ్చుకుంటారు. కథలను సమర్థవంతంగా చెప్పుచు ఇతరులకు మంచి సేవ చేస్తారు.
4. **<u>ఒక్క విరామం మాత్రమే ఉండిన ఎస్‌టిఎస్ సభ</u>** : కథకుడు సభ్యులతో సమాన స్థాయిలోనే సంభాషించే విధానంలో మేము రెండు భాగములుగా సభలను నిర్వహించి పదేపదే సంభాషించిన దానిని తిరగ తోడడం ద్వారా సమర్థవంతమైన ఎస్‌టిఎస్ ఉపదేశకులను మేము ప్రజలకు అందిస్తాము. ఈ ఉపదేశకులు, పిదప వారివంతునందు ఇతరులకు తర్ఫీదునిస్తారు. తర్ఫీదునిచ్చుటకు దూరప్రాంతముల నుండి వచ్చు ఉపదేశకులకు, సుదూర ప్రాంతముల నుండి వచ్చు విద్యార్థులకు ఈ తరహా సభ ఒక మంచి ఆసక్తికరమైన సభాస్థలంగా మంచి అవకాశముగా ఉంటుంది.

   14 గంటల సేపు ప్రతీ ముగ్గురికి ఒక ఉపాధ్యాయునితో బోధించబడుతుంది. ఈ ప్రత్యేక బోధ తర్ఫీదు 14 గంటలు ముగిసిన పిదప, ఇందులో పాల్గొన్న అభ్యర్థులు సహాయక బోధకులనబడే పాత్రలోనికి రంగప్రవేశం చేస్తారు. 19 గంటలపాటు నిర్వహించబడే ఒక పెద్ద వర్గము కూడుకునియున్న సభలో వీరు సహాయకులుగా పనిచేస్తారు. ఈ అనుబంధ 'సభ'యందు ప్రతీ ఐదుగురు సభ్యులకు ఒక సహాయక బోధకుడు బోధిస్తాడు.

   5 రోజుల పాటు సాగిపోవు ఈ 33 గంటల తర్ఫీదు సభ ముగిసిన పిదప, సహాయక బోధకులుగా పనిచేసిన వారిలో చాలామంది ప్రొవిజినల్ (ప్రాథమిక) బోధకులుగా ఉత్తీర్ణత పొందుతారు. వీరు ఇంకా ముందుకు వారి సేవను ఆచరిస్తూ, నాయకత్వపు అనుభవాన్ని పొందుతూ యోగ్యతా బోధకులుగా ఉత్తీర్ణత పొందుతారు.
5. **<u>ఎస్‌టిఎస్ సంఘమును అనేక రెట్లు వృద్ధి పొందించే సభ</u>** : ఈ సభ శుక్రవారం రాత్రి, శనివారము మరియు ఆదివారంతోనూ లేక కేవలము శనివారం మరియు ఆదివారముల యందు సభను నిర్వహిస్తుంది. ప్రతీ శనివారం నిర్వహించబడు 14 గంటల తర్ఫీదు సాధారణ సంఖ్యగానున్న సంఘ సభ్యులు మంచి సమర్థత కలిగిన ఎస్‌టిఎస్ ఆచారకులుగా వృద్ధి పొందుతారు. 5 నుండి 7 వారముల పాటు ఒక పెద్ద సంఘము (అనగా 50,000 మంది సభ్యులు)లోని ప్రతీ ఒక్కడు తర్ఫీదును పొందగలడు. అంతేగాక చాలా బాగా తర్ఫీదు పొందిన సభ్యులు యోగ్యత కలిగిన ఉపాధ్యాయులుగా కూడా ఉత్తీర్ణత పొందుతారు. ఆశ్చర్యమేమంటే ఇలా వృద్ధిని అధికం చేయు సభలయందు సభ్యులు వారం చివరి రోజున ఒకసారి లేదా రెండు వారముల చివరి రోజునందు హాజరయ్యి పాలుపంచుకుంటే చాలు. ఇంత ఎక్కువ మంది ఉన్న సభ్యులకందరికిని తర్ఫీదును పూర్తి చేయవచ్చు.
6. **<u>ఎస్‌టిఎస్ గృహతరగతులు</u>** : యోగ్యతా బోధకుడు ఒకడు ఒక గృహమునందు నిర్వహించబడే తరగతికి ముగ్గురు విశ్వాసులను పిలుస్తాడు. వారానికి ఒకసారి మరియు 6 వారముల పాటు ప్రతీ తరగతిని 2 1/2 గంటల పాటు నిర్వహించి ముగించివేస్తాడు. ఈ తరగతులు మధ్యాహ్నం కాని, సాయంత్రములు కాని లేదా వారం చివరి రోజున

కాని నిర్వహించుకోవచ్చు.

ఈ విధానము వలన ఉద్యోగస్తులు లేదా కుటుంబ బాధ్యతలు కలవారు ఒక పూర్తి రోజు లేదా గంటల తరబడి ఎక్కువ సేపు నిర్వహించబడే తరగతుల వలన అనుకూలం లేక సభకు హాజరుకావడం మానివేసే ప్రమాదముండదు. అంతేగాక గృహమునందు నిర్వహించు సభ లేదా తరగతి అందరికి సౌకర్యంగాను, ఎటువంటి అంతరాయమును కలిగించని మంచి వాతావరణముతో ఉంటుంది కనుక సిగ్గుపడే విశ్వాసులకు ఇది క్షేమముగా ఉంటుంది. కావాల్సిన మార్గదర్శకాలను, కొంత సరంజామాను మరియు తర్ఫీదునకు సంబంధించిన కార్యక్రమమును మేము ఏర్పరుస్తాము.

6 తరగతులు పూర్తి అయిన తరువాత ఈ ఉపదేశకుడు ఆ ముగ్గురు విశ్వాసులను ఎస్‌టిఎస్‌ను ఆచరించగల వారిగా ప్రయోజనకరంగా తర్ఫీదును ముగించివేస్తాడు. పిదప ఈ ముగ్గురు క్రొత్త ఆచారకులు రెండవసారి నిర్వహించబడు 6 వారముల గృహసభకు హాజరయ్యేందుకు ప్రోత్సహించబడతారు. ముగ్గురిలో ప్రతీ ఒక్కడు మరో ముగ్గురు విశ్వాసులను ఆహ్వానిస్తాడు.

సంఘ సభ్యులను అధికము చేయు 5 రోజుల పాటు మేము నిర్వహించే సభలలో మేము చేసే విధంగా ఉపదేశకుడు ఆచారకులుగా క్రొత్తగా తర్ఫీదుపొందిన వారిని క్రమక్రమంగా నాయకత్వపు తర్ఫీదులోనికి నడిపిస్తాడు. 2వసారి నిర్వహించబడిన 6 వారముల తర్ఫీదు యొక్క ముగింపునందు ముందు వచ్చిన ముగ్గురు విశ్వాసులు 9 మంది క్రొత్త విశ్వాసులకు తర్ఫీదును పూర్తిగా అందిస్తారు. అంతేగాక వీరికి ఎస్‌టిఎస్ ప్రజ్ఞలను నేర్పించి, వారిని సహాయక ఉపదేశకులుగా తీర్చిదిద్దుతారు.

ఇప్పుడు ఒక బైబిల్ అధ్యయన గృహము లేదా సహవాసవర్గముగా క్రొత్తవారికి వీరు తర్ఫీదునిచ్చుట కొనసాగించవచ్చు లేదా వారానికి ఒకసారి దేవుని వాక్యపఠనమును సమావేశము కావలెనని నిర్ణయించవచ్చు.

ఈ 12 మంది ఒక్కొక్కరు మరో ముగ్గురు విశ్వాసులను క్రొత్తగా ఆహ్వానించే ప్రక్రియను కొనసాగిస్తున్నట్లయితే పిదప మరో 6 వారముల తరగతి నిర్వహించబడిన తరువాత వీరందరూ కలిపి 36 మంది మరియు ఒక ప్రధాన ఉపదేశకుడుగా వ్యాప్తి పొందుతారు. ఇంతమందికి ఒకేసారి చాలా గృహములు వసతిని కల్పించగలవు. వీరిని చిన్నచిన్న గుంపులుగా చేసి, పాలుపంచుకునే తర్ఫీదును ఇచ్చుటకు నాలుగు గుంపులుగా విడదీసి, వీరిని ఒక్కొక్కరిని ఒక గదిలోకి పంపించవచ్చు లేదా ఇంటిబయటఆవరణములో కూడా తరగతులను పెట్టుకోవచ్చు.

ఎస్‌టిఎస్‌నందు క్రొత్తగా తర్ఫీదును పొందిన సభ్యులు ఇతరులకు తర్ఫీదునిచ్చుట ద్వారా సభ్యులను అనేకరెట్లు వృద్ధి చేసుకొనవచ్చు, వారు గృహసభలను పెడతారు. బైబిల్ కథాబోధన ప్రజ్ఞల ద్వారా సువార్త వ్యాప్తిని చేస్తూ ప్రభువునకు అతి సమీపకులుగా వృద్ధి పొందుతారు. ఈ మార్గదర్శకాలన్నియు అద్భుతంగా ఉన్నట్లు మేము గమనిస్తున్నాము. ఎందుకంటే ఎస్‌టిఎస్ ప్రజలకు చాలా శక్తివంతంగా దైవవాక్యాన్ని, అందులోని జీవితములను గూర్చి నేర్పుతుంది. వినువారందరూ దేవుని మహిమ ద్వారా గొప్ప ప్రభావాన్ని పొందుతారు.

ఆ విధంగా తర్ఫీదును పొందిన వారిలోని ఎక్కువ మంది ఇతరులకు సభలను కొనసాగిస్తున్నట్లయితే, ఒక గృహములో ఒక ఉపదేశకుడు ముగ్గురితో ప్రారంభించిన నాటినుండి చూస్తే 2 సంవత్సరముల కాలములో ఇతడు 6,000 మంది ప్రజలను ప్రభావితం చేయగలడు. ఇది ప్రయోగాత్మకమైన ఆదర్శ విద్యాభ్యాసమును ఇచ్చునది మరియు సహజంగా వృద్ధి పొందేది.

7. **<u>శిష్యులను అనేకమందిని చేయునది</u>** : ఒక సభ తర్వాత ఒకరితో ఒకరు లేదా చిన్న వర్గాలుగా ఒక ఉపదేశకుడు ఒక కథను ఒకసారి ఎస్‌టిఎస్ ప్రజ్ఞల ద్వారా పంచుకోగలడు. (ఏ విధంగా అనుసరించాలోననేది ఎస్‌టిఎస్ వెబ్‌సైట్ నందు ఉచితంగా పొందే లభ్యత ద్వారా 'ఎడ్యుకేషనల్' మరియు 'యూజ్ ఆఫ్ ఎస్‌టిఎస్ : ది సైపుల్‌షిప్ మల్టిప్లికేషన్' అనే శీర్షికల క్రిందన అందుబాటులో నుంచబడినది.)
8. **<u>బోచర్స్ - సింప్లీ ది స్టోరీకి దర్శనమిచ్చునది</u>** : టిజిఎస్‌పి/ఎస్‌టిఎస్ సువార్తను ప్రజలు (మడతబెట్టే ముద్రిత కాగితములు) బోచర్స్ ద్వారా నేర్చుకొనవచ్చు. (ప్రత్యేకమైన అంశములతో బోధించిన అనేక ఇతరమైన కథలను సింప్లీ ది స్టోరిని వినియోగించుకొనుట ద్వారా వివిధ రకాల బ్రోచర్స్‌ను పొందవచ్చు.)
9. **<u>తర్ఫీదునిచ్చే ఆడియో కేసెట్</u>** : ఇందులో లోతైన బైబిల్ కథలను సిద్ధం చేసి ఉంటాయి. దీని శైలి ఎక్కువ మందితో సంభాషిస్తూ, వాక్యాన్ని నేర్పుతుంది.
10. **<u>బైబిల్ ప్రభావితం పరిశోధించునది</u>** : ఎస్‌టిఎస్ యొక్క సమాచారమంతయు వ్రాతపూర్వకంగా ఆడియో మరియు విజువల్ విధాన ప్రక్రియలో 'సింప్లీ ది స్టోరి.ఆర్గ్' అను వెబ్‌సైట్‌నందు ఉన్నది. ఎస్‌టిఎస్ తర్ఫీదును ఎందుకు,

ఏవిధంగా ఒక ఆదర్శంగా ప్రోత్సహిస్తున్నామో దానిని మీ డివిడిలోనికి 3 నిమిషాల ప్రసారాన్ని మీరు (డౌన్‌లోడ్ చేసుకొనవచ్చు) తీసుకొనవచ్చు. దేవాలయములో మరియు సంఘ సభలలోను ఉపయోగించుటకు ఈ డివిడి మీకు ఎంతగానో తోడ్పడుతుంది. ఇందు అనేక దేశములలో మేము స్వల్పకాలము అందించిన సేవలను మా ఎస్‌టిఎస్ పొందిన ఫలితాల్ని ఈ డివిడి మీకు తెలియపరుస్తుంది.

11. **'సింప్లీ ది స్టోరీ.ఆర్గ్' వెబ్‌సైట్** : మేము నిర్వహించే సభలను కథా ఆచరణా తరగతులను ఇది అప్పటికప్పుడు (లైవ్) ప్రసారాల్ని అందిస్తుంది. ఎస్‌టిఎస్ విస్తరణ (ఎక్స్‌టెన్షన్) తరగతుల ద్వారా మంచి సలహాలను ఇస్తుంది.
12. **ఆచరణ మరియు సలహాలనిచ్చేది** : ఎస్‌టిఎస్ చేతి పుస్తకము గల ఒక సిడి కూడా లభ్యమగును. ఎస్‌టిఎస్ తర్ఫీదును తెలియపరిచే ఒక డివిడి త్వరలో విడుదల కాబోతుంది.
13. **ఆడియో హేండ్ బుక్** : ఎస్‌టిఎస్ వెబ్‌సైట్‌నందు కొన్ని క్రొత్త సమాచారములు ఎల్లప్పుడు అనుబంధం చేయబడుచున్నవి.
14. **సింప్లీ ది స్టోరిని ట్విట్టర్ ద్వారా అనుసరించుకోండి** : దీనిని 'హెచ్‌టిటిపి://ట్విట్టర్.కామ్‌ను కలుపుకోండి/సింప్లీ ది స్టోరి మరియు క్లిక్ + ఫాలో లేదా టెక్ట్స్ అమెరికానందున్న ఫాలో సింప్లీ ది స్టోరి టు 40404. మీ ట్వీటింగ్‌సకై మేము ఎదురు చూస్తున్నాము.
15. **అతిథ్యమిచ్చునది** : మీకు మీరే ఒక సభను నిర్వహించాలంటే మీరేమి చేయాలో తెలుసుకోవాలనే ఆసక్తి మీకు ఉంటే ఈ పుస్తకమునిచ్చిన మీకు దగ్గరలోనున్న దేశపు డైరెక్టర్ గారి అడ్రస్‌తో సంప్రదించండి.

'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సింప్లీ ది స్టోరీ.ఆర్గ్'ను మీకు ట్రైనింగ్ ఇన్‌ఫర్మేషన్ అనే శీర్షిక తోడ్పడుతుంది.

అనుబంధము - 'ఎ' : సింప్లీ ది స్టోరి ఆచారకునికి 'సమీక్ష విధానములను తర్ఫీదు ఇచ్చుట'

కథకుడు : _____ ఉపదేశకుడు : _____ తేది : _____

ఎస్‌టిఎస్ మూలపత్రము నందు సింప్లీ ది స్టోరి ప్రక్రియ వివరము ఇవ్వబడినవి. తర్ఫీదు సమీక్ష కొరకు కథను సమర్పించే ముందు నీవు దీనిని గుర్తించుకొనుము. నీ తరగతినందున్న సభ్యులు ఎంత విద్యాధికులైనను, వినేవారి సభలోనున్న వారందరూ నోటి ప్రత్యుత్తరములు ఇవ్వవలసినవారిగా నీ కథను నీవు వారికి సమర్పించవలెను. నీవు వారికి చెప్పిన కథ యొక్క సంగ్రహము మాత్రమే వారికి తెలుసు. (ప్రస్తుత తర్ఫీదు కాలమునందు ఇతర కథల యొక్క సంగ్రహము వారికిది వరకు చెప్పబడినది)

జ్ఞాపకము చేసే వారిగా కథకులు :

1. ముందు మాట నందు బైబిల్‌కు ఆపాదించబడిన ఏ సమాచారమును వినియోగించకుము.
2. ఒకవేళ అవసరమనిపిస్తే కథకు ముందున్న లేదా దారితీసిన విషయములను సూక్ష్మంగా చెప్పుము.
3. బైబిల్‌నందున్న కథను అచ్చంగా ఉన్నదానిని ఉన్నట్లే చెప్పుము. దేనిని కలుపవద్దు, దేనిని తీసివేయకుము.
4. ఒక్క కథనందే దృష్టిని నిలుపుము. పోలికగల ఇతర కథలతో ప్రస్తుత కథను బోడించకుము.
5. ఆలోచిస్తూ బోధించుము. సభ్యుల ప్రశ్నలకు సమాధానములను చెప్పచుండగా వారిని నీ సమాధానముతో ఉత్సాహపరుస్తుండుము.
6. సభ్యులు వేసే ప్రత్యేకమైన ప్రశ్నలకు అక్కడికక్కడే నానావిధములుగా వారికి అనుకూలంగా స్పందించుము.
7. అనేకమైన శైలి మరియు ప్రజ్ఞలను ఉపయోగిస్తూ అందరిని కథలోతునకు నిమగ్నం చేస్తూ ఆసక్తికరమైన కథా యాత్రను వేగంగా చేయుము.
8. సంభాషణా విద్యార్థి సమాధానమీయగల ప్రశ్నలను మాత్రమే వేస్తూ గమనికల వైపునకు సభ్యులను నడిపించుము.
9. సంభాషణా విద్యార్థి సమాధానమీయగల ప్రశ్నలను మాత్రమే వేస్తూ ఆత్మీయ అన్వయింపులను వారితో పంచుకొనుము.
10. బోధ చేయవద్దు.
11. నీకు వ్యక్తిగతంగా నచ్చిన అంశమును చెప్పడానికి కథను వినియోగించకుము. కాని బైబిల్ ద్వారా తెలియజేయు సత్యమును దేవుని ప్రతిభ శక్తియని వారు విశ్వసించవలెను. అప్పుడు ఆ కథయే దానియొక్క సందేశమును వారికి తెలియజేస్తుంది.
12. ఎస్‌టిఎస్ సమర్పణలో 5 విభిన్న భాగములను నీవు వివరించడానికి, ప్రదర్శించుటకు సమర్థుడవైయుండాలి.

కథకునిపేరు	తేది	కథ పేరు	వాక్యమెక్కడ	1.కథ	2.తిరిగి చెప్పుట	3.లోనికి నడిపింపు	4.గమనిక	5.అన్వయింపు

పైన తెలిపిన వర్గీకరణలోని విభిన్నత్వము ఎస్‌టిఎస్‌నందున్న 5 భాగములను మంచి అవగాహనతో కథకుడు ప్రదర్శించిచెప్పవలెను. పైనున్న ఒక్కొక్క ప్రత్యేకమైన అంశమును ఏదైనా నీవు దాటవేసినా లేదా స్పష్టపరచి చెప్పకపోయినట్లయితే అది ఇంకా సభ్యునికి తెలియని విషయంగానే ఉండిపోతుంది. అలాకాకుండా విడదీసి ఒక్కొక్కదానిని స్పష్టపరిస్తే ఆ విషయం సభ్యునికి సంపాదన అవుతుంది.

6.అన్ని కలిసియున్న సిఫార్సులు	

ఏదైనా ఒక విషయం అనుమానం లేకుండా అంతా భేషుగ్గా జరిగినప్పుడు కొన్ని రకముల తర్ఫీదులయందు ఉపదేశకుడు అతని ప్రశంసలను సిఫార్సులుగా వ్రాస్తాడు. కొన్ని అంశములయందు ఇంకా ఎక్కువ తర్ఫీదును పొందవలసిన అవసరమును ఉపదేశకుడు గమనిస్తే అతడు చేసే కొన్ని వ్యాఖ్యానాలు సూచనలు చేసేవిగా ఉంటాయి. ఎన్నో విషయాంశములు బాగా తర్ఫీదును ఇచ్చునపుడు ఇక వాటి గురించి ఏమీ వ్రాయబడనక్కరలేదు. ఎటువంటి అవాంతరము, ఇతర బోడింపులు లేకుండా ఎస్‌టిఎస్ కథ అంతా ఒక ప్రవాహము వలె అంతా ఒకేసారి చెప్పబడుటకు, అనంతరము ఉపదేశకుడు ఏమని చెప్పాలో దానిని ఈ క్రిందినీయబడిన గుర్తించుకోవలసిన జాబితా తెలియజేస్తుంది.

మూడు సార్లు కథను చెప్పి, ఇచ్చిన తర్వీదును సమీక్షించునది :

కథ, వ్యాఖ్యానము	
1. పరిచయము	
2. స్వచ్ఛందత	
3. వినే ఆసక్తి	
4. కథలోనే దృష్టి	
5. కథను భావింపజేయుట	
6. అభినయము	
సభ్యులు, వ్యాఖ్యానములు	
1. మాటలను అందించు సభ్యులు	
2. ప్రోత్సాహపరచుట	
3. సభ్యులను సరిదిద్దుట	
కథలోతునకు నడిపింపు, వ్యాఖ్యానము	
1. వేగంగా పూర్తి చేయుట	
2. మూడు రకాల శైలిలు	
3. పాలుపంచుకొనుట	
4. స్వచ్ఛందత	

రెండు రకముల ఆత్మీయ సంపదల యొక్క తర్వీదు సమీక్ష :

ఆత్మీయ గమనికలు, వ్యాఖ్యానములు	
1. కీలక పదములను వాడుట	
2. సంభాషణా శైలి ప్రశ్నలు	
3. సూత్రములుగా అభినయము	
4. విలువైన గమనికలు	
5. విమర్శనాత్మకమైన సంభాషణ	
6. సభ్యులందరితో మిశ్రమము	
7. మృదువైన కొన్ని దిద్దుబాట్లు	
8. ఖరారు చేసుకొనుట	
9. కథలోని సమాధానములు	
10. సంపదల వైపు నడిపింపు	
11. బాగా వినుట	
12. కథనే బోధించనీయుము	
ఆత్మీయ అన్వయింపులు, వ్యాఖ్యానములు	
1. సంభాషణలలో ప్రశ్నలు	
2. సూత్రములుగా అభినయము	
3. విలువైన అన్వయింపులు	
4. విమర్శనాత్మకమైన సంభాషణ	
5. సభ్యులందరితో మిశ్రమము	
6. మృదువైన దిద్దుబాటు	
7. ఖరారు చేసుకొనుట	
8. కథ ద్వారా అన్వయించుకొనునది	
9. నడిపించిన లేక చెప్పబడిన అన్వయింపులు	
10. సాధించవలసిన సమాధానములు	
సభ్యులందరిని మొత్తంగా కదిలించుట	
1. సమస్యను పరిష్కరించుకొనుట	
2. కథ బయట ప్రశ్నలుంటే వాటికి సమాధానములు	
3. సభ్యులపై వర్ణన చేయుట	

అనుబంధము - 'ఐ' : ఒక ఉదాహరణ కథ ద్వారా యాత్ర

ప్రశ్నలను ఎలా రూపొందించుకోవాలి

జక్కయ్య , లూకా 19:1-10

ఈ అధ్యాయపు శీర్షిక సూచిస్తున్నట్లుగా, మరొక సాదృశ్యకరమైన కథ ద్వారా ప్రస్తుతము మనము ప్రయాణము చేయబోతున్నాము. మేము జక్కయ్య కథను ఎంపిక చేసుకొన్నాము. ఈసారి ఎస్‌టిఎస్ విధానములలోనున్న ఒక విభిన్న శైలిలో ఈ కథను తెలియజేస్తున్నాము. ఎస్‌టిఎస్‌నందున్న ఒక భాగముపై దృష్టిని కేంద్రీకరిస్తున్నాము. 'ప్రశ్నలను రూపొందించుకొనుట'

సాధారణంగా నీ ఆలోచనలలో ఏమి జరుగుతుందో దానిని సూచించు వ్రాతపూర్వకమైన ఒక ప్రశ్నావళిని మేము నీకు ఇయ్యబోతున్నాము. వ్యక్తిగతంగా మేము నీతో ఉండలేదు గనుక రెండవ శ్రేష్ఠమైన విధానమైన మానసిక ప్రక్రియ బదిలీని మేము ఎంపిక చేసాము. మేము దీనిని వ్రాసాము.

వెదకుచున్న విలువలు పురోభివృద్ధిగాంచుచుండగా వాటిలోనుండే ప్రశ్నలను రూపొందించడం ద్వారా ఒక బైబిల్ కథను సిద్ధం చేయడం జరుగుతుంది. దీనిని నీ తలంపులలోనే చేసుకున్నప్పుడు, ఆ కథయే నీకొక పుస్తకము అవుతుంది. కథ బట్టలను అమర్చినట్లుగా ఉంటుంది. నీ తలంపులలో స్థాండుకు వేలాడదీసిన వరుసబట్టల ప్రక్క నీవు వెళ్ళుచుండగా, నీ ప్రశ్నలు ఒక్కొక్కటి వరుస క్రమంలో నీకు జ్ఞాపకమొస్తాయి.

ఈ అధ్యాయము యొక్క నిడివి నీవు చూసినపుడు నీవు విస్తుపోతావు. 'ఈ పాఠం చాలా పెద్దది' అని చెబుతావు. నీవు దీనిని ప్రారంభించి ముందుకు పోతుండగా 'చాలాసార్లు తిరిగి తిరిగి చెప్పబడింది' అని నీవు అంటావు. బహుశ ఈ కథ నీవు నేర్చుకున్న విధానమునకు సరికాదు. కనీసం నీవు దీని నుండి ప్రశ్నలను రూపొందించుకునే ప్రయత్నంలో కొంత నేర్చుకోగలవని ఆశిస్తున్నాము.

బైబిల్ కథలలో నుండి వారు కనుగొనిన విలువల ద్వారా ఎలా ప్రశ్నలను రూపొందించుకోవచ్చునునుదానికి ఈ అధ్యాయము కొంత స్పష్టతను మీకు వాస్తవంగా అందిస్తుంది. కనుక కనుగొనిన విలువల పురోభివృద్ధి నుండి నీవు ప్రశ్నలను రూపొందించుకునేందుకు ఈ కథ ద్వారా నిన్ను ముందుకు నడిపిస్తున్నాము.

ఈ అధ్యాయములో మేము కొన్ని మాదిరి ప్రశ్నలను ఇస్తున్నాము. వీటిని ఉపయోగించడం ద్వారా సభ్యులు కథలోని విలువలను గ్రహించుటకు ముందుకు నడిపించబడతారు. నీ పరిచర్యలో ఈ కథను చెబుతూ వినియోగించే ప్రశ్నలన్నీ నీ సొంతమైయుంటాయి. నీవు ఎస్‌టిఎస్ విధానములను ఉపయోగించునపుడు, నీవు ఎవరికి కథ చెబుతున్నావో వారి ఆసక్తులు మరియు అవసరములను నీవు గమనిస్తావు. ఇందుమూలముగా నీవు క్రొత్త ప్రశ్నలను జత చేసుకొనగలవు. కథలోనున్న అనేక భాగములను చక్కగా సంభాషించుటకు నీవు సంసిద్ధుడవై వచ్చినందున ఈ క్రొత్త ప్రశ్నలు నీ తలంపులకు తట్టి, నీవు వాటిని అడుగగలవు.

నీవు సిద్ధము చేసుకున్న వాటిలో నుండి కొన్ని ప్రశ్నలను మాత్రమే నీవు అడిగినపుడు, ప్రజలు వాటియందు నిమగ్నమై నేర్చుకునేటప్పుడు నీ యొక్క ఎస్‌టిఎస్ గమ్యము నెరవేరబడినట్లే. ఎస్‌టిఎస్‌నందు సంభాషణనను అదుపులో పెట్టడం లేదా మేమిచ్చిన వాటినే చెప్పించడం మా ఉద్ధేశ్యము కాదు. దేవుని వాక్యము మనము నేర్చుకోవాలి మరియు ప్రజలు దానిని అర్థం చేసుకుని, జ్ఞాపకం పెట్టుకుని, వారు గ్రహించిన దానిని ఇతరులకు చెప్పాలన్నదే మా ఉద్ధేశ్యము.

సభ్యుల యొక్క ప్రశ్నలు సమాధానముల ద్వారా నీవు ముందుగా తలంచిన విధంగా వెళ్ళక, మరొక క్రొత్త దిశ వైపు ప్రభువు నిన్ను నడిపించవచ్చు. ప్రజలు ఒక బైబిల్ కథను అచ్చంగా నేర్చుకొన్నంతకాలము కథయందు నుండే నీ సంభాషణ ఉన్నంత సేపు, అందు మీరందరు నిమగ్నమై, సత్యాన్ని నేర్చుకునేటప్పుడు దేవుడు ఘనపరచబడతాడు మరియు నీ గమ్యం నెరవేర్పు జరుగుతుంది.

మొదటిసారిగా నీ సొంతంగా నీవు జక్కయ్య కథను పరిశోధించినపుడు మేము ఈ క్రిందిన ఇచ్చినంత ఎక్కువ విలువలను బహుశ నీవు కనుగొనలేకపోవచ్చు. మేము ఈ కథను ప్రపంచంలో అనేక చోట్ల చెప్పామని మేము మీకు చెప్పాలి. ఆయా సమయాలలో ఇతరులతో మేము చేసిన సంభాషణల ద్వారా మేము ఇంకా ఎక్కువ జ్ఞానాన్ని పొందుతాము. చాలాసార్లు అలా మేము ప్రోగుచేసుకున్న దానిని మేము మీతో పంచుకొనగల సమర్థులమయ్యాము. చేసులో రాలిపోయిన గింజలను ఏరుకున్నట్లు మేము అక్కడక్కడా తెలుసుకున్న సమాచారమును నీపరిచర్యకు కానుకగా ఇస్తున్నాము. నీవు ఎస్‌టిఎస్ శైలిలో కథలను సిద్ధం చేసుకుంటూ, చెప్పుకుంటూపోతే నీవు కూడా అనేకానేకమైన

విలువలను కనుగొనగలవు. బహుశ నీవు ఈ కథ జరిగినదానికన్నా వెనక్కి వెళ్ళి అదనపు జ్ఞానాన్ని పొందగలవు. దేవుని వాక్యము అలాంటిది. ఇది ఉత్పత్తి చేసే సత్యముల నుండి ఎన్నడూ ఆగిపోదు.

ఈ అధ్యయనం గురించి జక్కయ్య కథను మేము ఎంపిక చేసాము. ఇది చిన్నగా ఒక చిన్నపిల్లలకు చెప్పే కథ అనేది కొంత కారణము. ఈ కథ లోతైనది అనేది మరియొక కారణము. ఈ కథ చాలాసార్లు ఇలా చెప్పబడుతుంది.

'జక్కయ్య అనే ఒక పొట్టివాడు యేసును చూడాలనుకున్నాడు. కనుక యేసు జనసమూహంలో ఉండగా, ఆయనను స్పష్టముగా చూడడానికి జక్కయ్య ఒక చెట్టు ఎక్కుతాడు. కథలోనున్న జనులకు ఇతడంటే ఇష్టము లేదు. ఎందుకంటే ఇతడు పన్ను (సుంకము) వసూలు చేసేవాడు. యేసు మధ్యాహ్న విందుకు ఇతని ఇంటికి వెళతాడు. జెక్కయ్య సంతోషించి, అతని ధనములో సగభాగము పేదలకు ఇచ్చేస్తాడు. మనము జక్కయ్య వలెనుండాలి.'

ఇంత విషయము కథలో చెప్పబడినప్పటికీ ఇంకా ఎంతో ఎంతో మనము వెదకవలసియున్నది. ఎస్‌టిఎస్ విధానంలో కథ ద్వారా మనము ముందుకుపోతే, కథలోతైన భాగములోనున్న అనేక విలువలు నీవు కనుగొనగలవు.

ఈ అధ్యాయము ఈ క్రింది విధముగా రూపొందించబడింది. జక్కయ్య కథను నీవు చదివి నేర్చుకున్న పిదప కథలోనున్న ఆత్మీయ సంపదలను మనమేవిధంగా వెంటాడాలో మేము మీకు చూపిస్తాము. పిదప నీవు ప్రశ్నలను ఏర్పాటుచేసుకుని ఆ విలువల వైపు ఇతరులను నీవు నడిపించగలవు.

కథలోనున్న ఆత్మీయ గమనికల విలువను మొదటిగా కనుగొనాలంటే కథలోనున్న ప్రజాజీవితములలో దేవుడు ఏ విధంగా కార్యాన్ని చేస్తున్నాడనే విషయాన్ని మనము వెదకాలి. ప్రజల మాటలు మరియు క్రియలు, వారు చేసుకున్న ఎంపికలు (లేక చేసుకోగలిగేవి), వారి ఎంపికల ఫలితాలు, ప్రభావములు, దేవుడు పనిని మనమేవిధంగా చూస్తున్నాము. ఈ ప్రశ్నలన్నీ మనము ఆత్మీయ గమనికలను వెదకుగొనుటకు మనకు తోడ్పడగలవు.

మేము చేసిన కొన్ని ఆత్మీయ గమనికలను నీవు ఇది వరకు చూసి ఉండకపోవచ్చు లేదా మాతో సమ్మతించకపోవచ్చు. ఇది అసాధారణము కాదు అనగా సామాన్యమే. దీనిని ఒక సమస్యగా తీసుకొనరాదు. ఇతరులకు బోధించడానికి నీవు ఎస్‌టిఎస్ శైలిని ఉపయోగించునపుడు నీవు వ్యక్తిగతంగా స్పష్టంగా కథలో నుండి దేనిని కనుగొన్నావో దానిని మాత్రమే ఇతరులకు నీవు బోధించాలి.

మేము ఇచ్చే కొన్ని తలంపులు కేవలము - సంభాషించుటకు తలంచే అంశాలు : ఒక సభయందు లేదా గుంపునందు ఆ తలంపులను చర్చించేటప్పుడు చాలాసార్లు ప్రభువు ఇతరుల ద్వారా మాట్లాడతాడు. ఆ విధంగా ఆ వాక్యభాగము నుండి ఒక క్రొత్త అవగాహన వెలుగులోనికి వస్తుంది.

ఇతరులను పరిశోధనలోనికి నడిపించే ప్రశ్నలను వృద్ధి చేసుకోవడం ఒక గొప్ప సవాలులాంటిదని మాకు తెలుసు. ఈ క్రొత్త ప్రజ్ఞతో వాక్యాన్ని మరలా మరలా చెప్పుకోవడము నీకు సొలభ్యాన్ని కలిగిస్తుందని మేము ఆశిస్తున్నాము.

సమయం తక్కువగా ఉన్నప్పుడు లేక ఇతర కారణముల వలన ఈ కథను నీవు బోధించేటప్పుడు ఎప్పుడైనా ఒక్కసారి మేమందిస్తున్న ఈ విలువలలోని కొన్నింటిని మాత్రమే చెప్పవలసివస్తుంది.

<u>ఇప్పుడు మనము ప్రారంభించుకొందామా?</u>

మొదట నీవు ఈ పది వాక్యములలోనీయబడిన కథను ఎస్‌టిఎస్ విధానములో చదువుము. ఈ జక్కయ్య అభ్యాసము (గ్రంథములోని కథ ఈ క్రిందనీయబడినది) కొరకు ఇది సిఫార్సు చేయబడినది.

కథను ఏ విధంగా నేర్చుకోవాలో ఎస్‌టిఎస్ ఈ విధంగా తెలుపుతుంది.

1. పది వాక్యములతోనున్న ఈ కథనంతా <u>బయటకు బిగ్గరగా</u> చదువుము.
2. దీనిని చదివేటప్పుడు <u>సహజంగా నీవెలా పలుకుతావో ఆ విధంగానే పలుకుతూ</u> చదువుము. ఉదాహరణకు '<u>సుంకముల నిర్వాహకుడు</u>' అని చెప్పుటకు బదులు '<u>పన్ను వసూలుదారుడు</u>' అని చెప్పవచ్చు.
3. కథలో జరుగుతున్న విషయాన్ని నీ <u>మానసిక నేత్రం</u>తో చూడుము.
4. చదవడాన్ని నీవు పూర్తి చేసిన పిదప <u>నీ కళ్ళను మూసుకొనుము</u> మరియు <u>నీకు జ్ఞాపకమున్నంతవరకు</u> దానిని తిరిగి నీకు నీవు <u>బయటకు గట్టిగా</u> చెప్పుకో. నీవు ప్రయత్నించి జ్ఞాపకము చేసుకొనేది అచ్చమైన మాటలను కాదు కాని అచ్చమైన కథను మాత్రమే.
5. పిదప <u>మరలా ఒకసారి వెనక్కి వెళ్ళి గట్టిగా బయటకు చదువుము</u>. అప్పుడు నీవు వదిలివేసిన భాగములను గమనించుకోగలవు.
6. <u>నీ కళ్ళను మూసుకుని మరలా ఒకసారి కథను బయటకు బిగ్గరగా చెప్పుము</u>.

ఈ విధంగా నాలుగుసార్లు కథను చదివి, మరలా మరలా దానిని చెప్పిన తరువాత మొత్తం కథనంతా నీవు భేషుగ్గా చెప్పగలవని గమనించుకుంటావు. 4 నుండి 6 సార్లు కథనంతా నీవు ముగించాక కూడా కథలోని సంగ్రహములను జ్ఞాపకం చేసుకోవడానికి నీవింకనూ శ్రమతో ప్రయత్నిస్తున్నావనుకో, నీవు ఎస్‌టిఎస్ చెప్పిన విధానంలో కృషి చేయలేదని గట్టిగా మేము చెప్పవచ్చు. అలాగైన యెడల నీవు కథను 1 నుండి 6 సార్లు కంటే ఎక్కువగా కథను చదివి, ఈ జెక్కయ్య కథను ఎస్‌టిఎస్‌నందున్న విధానంలో నేర్చుకొనుటకు ప్రయత్నించుము.

ఈసారి కథను నీవు తిరిగి మరలా చెప్పేటప్పుడు వ్రాయబడిన కథను గూర్చి నీ ముక్కును భీదుకొనసక్కరలేదు. గట్టిగా బయటకు చదవాలని మరలా గట్టిగా బయటకు దానిని చెప్పాలని గుర్తుంచుకొనుము.

లూకా 19:1-10: [1]యేసు సంచరించుచు యెరికో పట్టణములో ప్రవేశించి దాని గుండా పోవుచుండెను. [2]ఇదిగో సుంకపు గుత్తదారుడును ధనవంతుడైన జక్కయ్య అనుపేరు గల ఒకడు [3]యేసు ఎవరోనని చూడగోరెను గాని పొట్టివాడైనందున, జనులు గుంపుకూడియుండుట వలన చూడలేకపోయెను. [4]అప్పుడు యేసు ఆ త్రోవను రానైయుండెను గనుక అతడు ముందుగా పరుగెత్తి ఆయనను చూచుటకు ఒక మేడిచెట్టు ఎక్కెను. [5]యేసు ఆ చోటికి వచ్చినపుడు కన్నులెత్తి చూచి - జక్కయ్యా త్వరగా దిగుము. నేడు నేను నీ యింటనుండవలసియున్నదని అతనితో చెప్పగా [6]అతడు త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. [7]అందరు అది చూచి - ఈయన పాపియైన మనుష్యుని యొద్ద బసచేయ వెళ్ళెనని చాల సణుగుకొనిరి. [8]జక్కయ్య నిలువబడి - ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బదలకిచ్చుచున్నాను. నేనెవని యొద్దనైనను అన్యాయముగా దేనినైననూ తీసుకొనిన యెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని ప్రభువుతో చెప్పెను. [9]అందుకు యేసు - ఇతడును అబ్రాహాము కుమారుడే. ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. [10]నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

<u>దయచేసి శ్రద్ధగా గమనించుము</u>: నీవు కథను సిద్ధం చేసుకున్న తరువాత, నీవు సిద్ధం చేసుకునేటప్పుడు తట్టిన ఆలోచనలన్నింటి యొక్క ప్రామాణికతను లేదా యోగ్యతను నీవు నిజపరచగలవని ఊహించుకోలేవు. అటువంటి దృఢపరచలేని ఆలోచనలను నీవు ప్రస్తుతము బోధించకూడదు. వాటిని బోధించే సమయం వచ్చినపుడు మాత్రమే బోధించగలవు. ఆ ఆలోచనలన్నింటిని ప్రక్కన బెట్టుము. మరొక కథను చెప్పేటప్పుడు తరువాత నీవు వాటిని ఉపయోగించుకొనవచ్చు. నీవు కథను చెప్పేటప్పుడు మరియు ప్రశ్నలను అడిగేటప్పుడు కొన్నిసార్లు ప్రభువు ఇతరులు లేక సభ్యుల ద్వారా మాట్లాడుతూ నీకు కావాల్సిన జ్ఞానాన్ని అందిస్తాడు. అ సమయాన ఇంతకుముందు వచ్చిన నీ ఆలోచనలు నిజమా? కాదా? అని నీవు పరిశీలించుకోవచ్చు.

ఇంకా ముందుకు వెళ్ళిపోకుండా, ఇప్పుడు నీవు జక్కయ్య కథపై సమయాన్ని వెచ్చించి ఆలోచిస్తూ, నీవు ఏ ఆత్మీయ సంపదలను కనుగొన్నావో పరిశీలించుకోమని మా సూచన. ఈ అభ్యాసము నీ ప్రజ్ఞను ఆచరణలో పెట్టడానికి నీకు అవకాశమిస్తుంది. కథను నీ మనస్సులో క్రొత్తగా పెట్టుకుని, మా గమనికలతో నీ వాటిని పోల్చి చూడుము. మేము చెప్పని కొన్ని విలువలను నీవు కనుగొనగలవు. అదేవిధంగా నీవు గమనించని కొన్నింటిని మేము గమనించి ఉండవచ్చు. నీ సంపద వేటను ఆనందంగా అనుభవించుము.

<u>మేము గమనించిన ఆత్మీయ గమనికలు</u>:

1. యేసునియందు ఆసక్తిగలవారు జక్కయ్య యేసుని సమీపించకుండా దారికి అడ్డుతగులుతున్నారు.
2. జక్కయ్య అను ఈ వ్యక్తి ఎత్తులో పొట్టివాడైనప్పటికీ, స్థితియందు పెద్ద వ్యక్తి. ఇతడొక ధనవంతుడు మరియు పన్ను వసూలుదారులకు గుత్తాధిపతి. కాని ఇతడు యేసుని చూడాలని ఆశించినపుడు అతడు యేసుని చేరుకునేదారి కష్టమైనప్పుడు, ఇతడు మరొకదారిని అతడు సొంతంగా ఎంచుకున్నాడు.
3. ఇలాంటి ప్రాముఖ్యతగల మనిషి ప్రజలందరి ముందు ఒకదారిలో పరుగెత్తికొనిపోవుట మరియు చెట్టు ఎక్కుట లాంటి చిన్నవాళ్ళు చేసే ప్రవర్తనను ప్రజలు చూసి ఎగతాళి చేసే అవకాశములున్ననూ ఈ విధంగా చేయుట జక్కయ్యను ఆపుచేయలేదు.
4. గుమిగూడిన జనసమూహముల మధ్య నుండి యేసు నడిచి వెళ్ళుచుండుట మనం చూస్తున్నాము. ప్రజలు ఆయన మీదికి దూసుకుని వస్తున్నప్పటికీ, యేసు వారినందరినీ దాటుకునిపోయి, అక్కడకు దగ్గరలో లేని ఒక వ్యక్తిని గమనించాడు. ఈ వ్యక్తి చెట్టుమీదనున్నాడు.
5. జక్కయ్యను యేసు పేరుపెట్టి పిలిచాడు. అతనియందు యేసుకు గల ఆసక్తికి ఇది ఒక నిదర్శనము.
6. జక్కయ్య ఇంటికి వెళ్ళుటకు యేసు ఆయనకాయనే ఆహ్వానించుకున్నాడు. ఇటువంటిది ఎన్నో సంస్కృతులలో ఒక

గౌరవనీయమైన ఆచారము. ఇది యేసుని జ్ఞానమును మరియు జరగబోయే దాని యెడల యేసుకు గల విశ్వాసమును తెలియజేస్తుంది.

7. నాయకుడు హెూదాలో ఉన్న ఎవడైనా ఏదైనా ఒక దిశ వైపుకు ప్రత్యేకించి చూచినపుడు, అతనిని అనుసరించే ప్రజానీకం కూడా ఆ దిశవైపు తలలు త్రిప్పి చూస్తారు. కనుక అక్కడ యేసు ఒక్కడే జక్కయ్యను చూచుట కాదు కాని మిగిలిన ప్రజలందరూ కూడా అదే చేసారు. జక్కయ్య ఈ విధంగానే అందరిచే 'కనుగొనబడినప్పుడు' అతడు విస్మయాన్ని గాని లేదా భయాన్ని గాని విభ్రాంతిని గాని పొందలేదు. వాస్తవానికి ఆనందమునే అతడు కనబరచాడు.
8. యేసు రమ్మని పిలువగా జక్కయ్య సంకోచించకుండా నేరుగా స్పందించాడు.
9. యేసు జక్కయ్య ఇంటికి వెళ్ళుట గురించి ఆ జనసమూహము వారిలో వారు గొణుగుకొనుచు విమర్శించారు. పాపియైన ఒకని ఇంటికి యేసు పోవుటయా! యేసు పోవుట అని వారు గొణుగుకొనిన దానిని బట్టి యేసు వారిని పదిలివేసెను లేదా పదిలిపోవుచున్నాడని అర్థం. అయితే వారియొక్క విమర్శలను గూర్చి జక్కయ్య మరియు యేసు తెలుసుకున్నారో లేదో ఖచ్చితంగా చెప్పలేము కాని కథ తరువాతి భాగములో యేసు జక్కయ్యతో మాట్లాడిన తీరును బట్టి వారిద్దరికి జనుల విమర్శలు తెలిసాయని అర్థమవుతుంది. కాని ఆ విమర్శలను జక్కయ్య ఏమాత్రం పట్టించుకోలేదు. అతడు యేసుని ఇంకా ఇంటియందే పెట్టుకున్నాడు.
10. పాపియైన వాని ఇంటికి యేసు పోవుట అనే మాటలను బట్టి ఆ జనసమూహము వారు పాపులు కాదన్నట్టు వారికి వారే సమర్థించుకున్నారని అర్థం.
11. ఆ సమూహము యేసుని అనుచరుల వలె నటిస్తున్నారు. వారు యేసుని త్రోసుకుంటూ ఆయనపై పడుతూ నడుస్తున్నారు. యేసు భోజనానికి వారి ఇంటికి పోతే ఎంతో లాలసగా ఉంటుందని ఊహించుకున్నారు. వారు యేసుని యెడల అగౌరవాన్ని చూపించారు. ఎందుకంటే యేసు జక్కయ్య ఇంటికి వెళ్ళుటను వారు అంగీకరించలేదు.
12. ఆ జనసమూహము యేసుని 'అనుచరుల'వలె ప్రవర్తిస్తున్నారు. యేసుని త్రోచుకుంటూ వారు ముందుకు కదులుతున్నారు. వారి విమర్శకు యేసు జక్కయ్య ఇంటిలో భోజనము చేయడం కారణమయ్యింది. యేసు భోజనం చేయాలంటే వారి ఇళ్ళలో భోజనం చేయడం సరియైనదని వారిని వారే లాలసగా బుజ్జగించుకున్నారు. వారు యేసు ఏ ఇళ్ళను దర్శించడానికి ఎంపిక చేసుకున్నాడన్న విషయంతో వారు విభేధించి, యేసుని యెడల అగౌరవాన్ని ప్రదర్శించారు.
13. ఇలాంటి తీర్పులు చేసే జనసమూహమునకు వారికి సొంతంగా కొన్ని నమ్మకాలు ఉన్నాయి. కాని ఆ విషయంపై యేసుని ముఖాముఖిగా ప్రశ్నించగల ధైర్యం వారికి లేదని మనకు కనిపిస్తుంది. అందుకే వారిలో వారు విమర్శలతో సణుగుకొనిరి.
14. ధనవంతుడైన జక్కయ్య అతని సంపదలోని సగభాగమును పేదలకు ఇచ్చు ప్రకటన ద్వారా అతని హృదయాన్ని పదిమంది ముందు దృశ్యముగా నేరుగా చూపించాడు.
15. ఎవని వద్ద నుండియైననూ కపటముతో, అబద్ధంగా ఏమైనా జక్కయ్య తీసుకొనిన పక్షమున ఆ బాధితునికి అతని మిగిలిన ఆస్తిలో నుండి నాలుగురెట్లు ఎక్కువగా చెల్లించెదనని జక్కయ్య బాహాటంగా ప్రకటించాడు. 'ఒకవేళ జక్కయ్యపై మోపబడిన నేరము లేదా బుజువు చేయబడిన అవినీతి నేరము వలన అతడు బాధితులకు నాలుగు రెట్లు అధికంగా ఇస్తానని' జక్కయ్య చెప్పలేదు. అతని యొక్క సొంత స్వేచ్ఛా మనస్సుతో ఈ పనిని చేయగలనని అతడు ప్రతిజ్ఞ చేసాడు. కొందరు ఏమని సూచన చేస్తారంటే జక్కయ్య ఇదివరకటి నుండే పేదలకు ధనాన్ని చెల్లిస్తున్నాడు. అయితే ఆ జనసమూహము యొక్క అభిప్రాయము కొంత తేడాను చూపిస్తుందని చెబుతారు.

సుంకమును వసూలు చేయువానిగా పేదలకు అతని ఆస్తిలో సగభాగమును ఇదివరకటి నుండి రహస్యంగా జక్కయ్య ఇచ్చేస్తూ వస్తున్నట్లయితే, మోసపూరితంగా జనుల యొద్ద కాజేసిన వ్యక్తులకు జక్కయ్య వారు నష్టపోయిన సొమ్ముకు పరిహారంగా నాలుగు రెట్లు సొమ్మును చెల్లించుచున్నట్లయితే జనుల దృష్టిలో జక్కయ్యకు నీతిమంతుల వర్గానికి చెందిన గౌరవము ఉండి ఉండేది.

ఈ ఉపఖ్యానము లేదా కథ భాగము నుండి మనము నేర్చుకోవలసినదేమిటంటే జక్కయ్య ఒక పాపియని అతనే ఒప్పుకుంటున్నాడు. పాపభారాన్ని తీర్చుకుని విషయాలన్నింటిని సరిదిద్దుకోవాలని కోరుకుంటున్నాడు. ఆ రోజున రక్షణ సంభవించినదని యేసు చెప్పాడు. జక్కయ్య చాలా గొప్పయైన నమ్మలేని ఉదారతను చూపించాడని మనము చూస్తున్నాము.

16. యేసు ద్వారా అంగీకరించబడేందుకు జక్కయ్య ధనాన్ని పేదలకిచ్చి, అతని రక్షణను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడన్నట్లు మొదట్లో మనం అనుమానించవచ్చు. (పాత నిబంధనలో మాదిరిగా పాప పరిహారార్థం బలులనిచ్చుట, ఈ రోజుల్లో చందాలు ఇచ్చుట లాంటిది) ఇది ఒక రకంగా దేవుని యొద్దకు అతని మార్గం కోసం చేసే కొనుగోలు వంటిది. కాని ఆ రోజున యేసుని యందు విశ్వాస మార్గంలోకి వచ్చాడని మనం చూస్తున్నాము. ఎందుకంటే యేసు 'ఈ రోజున జక్కయ్య ఇంటికి రక్షణ వచ్చియున్నదని' చెప్పెను. ఈ కథయందు జక్కయ్య ఒక్కడే అతడు పాపియని ఒప్పుకున్నాడు. ఇతడు ఒక్కడే రక్షణను గెలుచుకున్నాడు.

17. ఈ కథయందు జక్కయ్యతో యేసు నేరుగా చెప్పాడు. 'ఈ రోజున నీ ఇంటికి రక్షణ వచ్చియున్నది!' పిదప యేసు ఇంకా మాట్లాడుచు ఇలా చెప్పాడు - జక్కయ్య కూడా అబ్రాహాము పుత్రుడుగా కనబడుచున్నాడు. జక్కయ్యతో పాటు ఇతరులు కూడా రక్షణను అందుకున్న అబ్రాహాము పుత్రులు ఉన్నారని మనము గ్రహిస్తున్నాము. ఆయన ఎవరితో మాట్లాడుచున్నాడో అతడు మార్పు చెందుచున్నట్లు మరియు జనులయందు యేసు జక్కయ్యను సమర్థిస్తున్నట్లు మనం చూస్తున్నాము.

18. యేసు రాకడను నిర్ధేశించి యేసు - నశించిపోయిన దానిని వెదకి, రక్షించుటకే' అని సంగ్రహముగా చేసిన ప్రకటన జక్కయ్యకు గౌరవాన్నిస్తూ అక్కడనున్న జనుల గుంపును కొద్దిగా విమర్శించినట్లున్నది.

<u>ప్రశ్నలను రూపొందించుకొనుట</u> : ఇప్పుడు ఆచరణలో పెట్టు నిమిత్తము ప్రశ్నలను ఎలా రూపొందించుకోవాలో చూపిస్తున్నాము. ఇవి పైన పేర్కొన్న గమనికల వైపు ఇతరులను నడిపించగలవు. వీను వారిని ఒక గమనిక వైపు తీసుకొనిపోవుటకు కొన్నిసార్లు మేము అనేక ప్రశ్నలను ఉపయోగించుటను నీవు చూస్తావు.

సభ్యులను ఆత్మీయ గమనికలను గ్రహింపచేయుటకు ప్రతీ ప్రశ్న రూపొందించబడినది కనుక ఈ ఆత్మీయ గమనికకు గుర్తుగా చిన్నగా 'ఆ.గ.' అనే సంకేతాన్ని చేసాము. అయితే ప్రశ్న లేదా ప్రశ్నలకు గుర్తుగా చిన్నగా 'ఆ.గ.ప్ర' అని సంకేతం పెట్టాము. వీటిద్వారా నెమ్మదినెమ్మదిగా గమనికలను సభ్యులచే కనుగొనజేయగలందులకు నీకు మంచి అవగాహనను కల్పించును. చిన్నచిన్న రొట్టె తునకలను ఒక వరుసలో వేసి, పంజరంలోనికి పక్షినెక్కించే ప్రయత్నం లాంటిది.

1. **<u>ఆ.గ.</u> :** యేసునందు ఆసక్తి కలిగిన ప్రజానీకం జక్కయ్య యేసుని సమీపించకుండా అతనిదారికి అడ్డుతగులుతున్నారు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఈ కథయందు జక్కయ్య యేసుని చూడాలని ఆశిస్తున్నాడని మనం చూస్తున్నాము కాని అతడు యేసునికి సమీపంగా వెళ్ళలేడు. జక్కయ్య పొట్టివాడయినప్పటికీ యేసుని జక్కయ్య చూడలేకుండున్నట్లు జనులు అడ్డం వస్తున్నారని ఈ కథలో మనం చూస్తున్నాము. ప్రజలు అలా చేయడానికి ఏది కారణమయ్యింది?
- యేసుని దగ్గర కావాలని ఆశించే ప్రజలు ప్రత్యేకించి ఒక ఆసక్తిపరుడ్ని యేసుదరి చేరకుండా నిరోధిస్తున్నారని నీవు చెబుతున్నావా?
- దీనిని గూర్చి నీవేమి ఆలోచిస్తున్నావు?

2. **<u>ఆ.గ.</u> :** జక్కయ్య అనబడు ఈ వ్యక్తి ఎత్తునందు పొట్టివాడే కాని స్థితియందు పెద్దవాడు. ఇతడు ఒక ధనవంతుడు మరియు సుంకము గుత్తాధిపతి. ఇతడు యేసుని చూడాలని ఎంతగానో ఆశించి, యేసుని సమీపించడానికి దారి కష్టమైపోతున్నందున, అతడు తన సొంతదారిని ఉద్ధేశ్యపూర్వకంగా ఎంచుకున్నాడు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- సమాజమునందు జక్కయ్య యొక్క ఆర్థిక, సాంఘిక, వ్యాపారస్తోమతను వర్ణించుము.
- అందువలన జక్కయ్య తన సామ్ములో కొంత బయటకు తీసి కిరాయి వాళ్ళను తెచ్చుకుని, జనసమూహము మధ్య నుండి దారిత్రోసుచుకునిపోయాడా? అవునా? కాదా?
- సరే, నన్ను ఈ ప్రశ్నను అడగనీయండి. ప్రాముఖ్యత గల ఈ వ్యక్తి యేసుని చూచుటకు సాధారణంగా అందరు చేసే విధంగా ముందుకు పోలేకపోయినపుడు ఏ అసాధారణమైన లేక పెద్ద పనిని చేసాడు?

3. <u>ఆ.గ.</u> : తాను ఆ దారిలో చిన్న మనిషిగా పరుగెత్తుకుని వెళ్ళుటను ప్రజలు చూసి ఎగతాళి చేస్తే, అది అతని హెూదాకు చిన్నతనమవుతుందని తలంచి అతడు ఆగిపోలేదు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఆ ప్రదేశమునందున్న ప్రజలు జక్కయ్య యెడల ఏ అభిప్రాయాన్ని కలిగియున్నారో మనము ఈ కథయందు చూసామా?
- జక్కయ్య ఒక ప్రాముఖ్యత కలిగిన వ్యక్తి మరియు ప్రజలు అతనిని ఒక అయోగ్యుడైన వ్యక్తిగా తలుస్తారనిఅతనికి తెలుసు. ఇది ఒక మామూలు విషయంగా నీకు కనబడుతుందా? ప్రజలందరి ముందు దారిలో పరుగెత్తడం మరియు ఒక చెట్టునెక్కడం వలన వ్యక్తిగతంగా జక్కయ్యకు ఏమైనా నష్టం ఉంటుందా?

4. <u>ఆ.గ.</u> : జక్కయ్య యేసుని ఆశిస్తున్నట్లుగా కథ మొదట్లో మనం చూస్తున్నాము. కథ జరుగుచుండగా ఒక భాగమందు యేసు జక్కయ్యను ఆశిస్తున్న కథలా మారిపోయింది!

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఈ కథయందు ఇంత వరకు జక్కయ్య యేసుని ఆశిస్తున్నాడని నీవు చెబుతావా?
- ఏది దీనిని మనకు చూపిస్తుంది?
- కాని కథను మరలా వెనక్కి చూస్తే యేసు జక్కయ్యను ఆశిస్తున్నాడని నీవు చెబుతావా?
- ఎక్కడ దానిని నీవు ఈ కథయందు చూస్తావు?
- జక్కయ్య యేసుని ఆశిస్తున్నాడా? లేక యేసు జక్కయ్యను ఆశిస్తున్నాడా? వీటిలో ఏది వాస్తవం?
- ఇద్దరు కూడా నిజమేనా? వివరించుము.

5. <u>ఆ.గ.</u> : ఆయన చుట్టూ గుమిగూడిన జనసమూహము మధ్య నుండి యేసు నడుస్తూ వెళ్ళుచున్నాడని మనము చూస్తున్నాము. వారందరునూ యేసుని త్రోసుకుంటూ వస్తున్నప్పటికీ, ఆయన వారినందరినీ ప్రక్కకు పెట్టి, దగ్గరలోలేని ఒక వ్యక్తిని గమనించుటకు యేసు ఎంచుకొనెను. ఆ వ్యక్తి చెట్టుపైనుండెను.

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఆ దారిన యేసు వెళ్ళుచుండగా జనసమూహము ఆయన చుట్టూ గుమిగూడినపుడు, ఆ గుంపులోనున్న ఎవరికి యేసు స్పందించెను?
- యేసుని ప్రవర్తన మనకేమి తెలియజేస్తుంది?

6. <u>ఆ.గ.</u> : యేసు జక్కయ్యను పేరుపెట్టి పిలిచెను. అది ఆ వ్యక్తి పైన యేసుకు గల ఆసక్తిని కనబరుస్తుంది.

<u>ఆ.గ.ప్ర.</u> :

- జక్కయ్యకు యేసు చెప్పిన దానిలో మనకు కనపించే వ్యక్తిగతమైన ఆసక్తి ఏమైనా ఉన్నదా?

7. <u>ఆ.గ.</u> : ఎన్నో సంస్కృతులలో ఆచారముగానున్న విధముగా జక్కయ్య ఇంటికి యేసు ఆయనకాయనే ఆహ్వానించుకున్నాడు. ఇది జరగబోయే విషయం గూర్చి యేసుకు గల జ్ఞానమునకు, విశ్వాసమునకు నిదర్శనము.

<u>ఆ.గ.ప్ర.</u> :

- సంభాషణలో ఎవరు నడిపింపునిస్తున్నారు మరియు ఇట్టి అసాధారణమైన ఆహ్వానము ఏవిధంగా ఉన్నది?

8. <u>ఆ.గ.</u> : ప్రజలు అనుసరిస్తున్న ఒక నాయకుడు పైకి కనులెత్తి చూసినపుడు, ఆయన ఏ వైపు చూస్తున్నాడో ఆ వైపు ఆ ప్రజలు కనులెత్తి చూస్తారు. కనుక యేసు ఒక్కడే జక్కయ్యను చూడడం కాదు, ప్రజలందరూ చూస్తున్నారు కదా! అందుకు జక్కయ్య విస్మయాన్ని కాని, భయాన్ని కాని చూపించలేదు. వాస్తవానికి సంతోషమునే కనబరిచాడు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- నీవెప్పుడైనా ఒక గుంపులోనుండగా, అందులో ఎవరైనా ఒకడు తలపైకెత్తి దేనివైపయినా తేరి చూసాడా?
- ఆ గుంపులోనున్న మిగిలిన వారు ఏమి చేసారు?

- జక్కయ్య చెట్టుపైనుండగా యేసు మాత్రమే కాకుండా మరింకెవరైనా జక్కయ్యను చూసినట్లుగా ఈ కథలో ఉన్నదా?
- కనుక జనులందరును జక్కయ్యను చూడగా, వాస్తవానికి ఒక విస్మయాత్మకమైన స్థితిలో జక్కయ్య పడ్డాడు. ఒక ధనవంతుడు మరియు సమాజంలో ప్రభావం గల వ్యక్తి ఏదో ఒక చిన్నమనిషిలా ఒకచోట, ఒక చెట్టుపై కూర్చొనియుండగా ప్రజలు చూసినట్లయితే అతనికి ఎలా ఉంటుంది?
- జక్కయ్య దాగిపోవడానికి లేదా ఏదో వంక చెప్పడానికి ప్రయత్నించాడా?
- అప్పుడు జక్కయ్య ఏలా భావించెననే విషయం కథలోనున్నదా?

9. <u>ఆ.గ.</u> : యేసుని పిలుపుకు ప్రధానంగా సమాధానమిచ్చుటకు జక్కయ్య సంకోచించలేదు. అతడు వేగిరపడెను.

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఏవిధంగా జక్కయ్య బదులిచ్చాడు? అక్షరాలా ఎలా?

10. <u>ఆ.గ.</u> : జక్కయ్యకు వ్యతిరేకంగా ఆ జనులు మాట్లాడారు. పాపియైన ఒక వ్యక్తి ఇంటికి అతిథిగా యేసు వెళ్ళుట గురించి వారిలో వారు సణుగుకొనిరి. 'వెళ్ళాడు' అనగా యేసు విడిచిపోవుచుండెను లేదా యేసు విడిపోయెను అని సూచిస్తుంది. యేసు జక్కయ్య ఇంటికి వెళ్ళుటను జనులు విమర్శిస్తున్నారని జక్కయ్యకు మరియు యేసుకు అక్షరాలా ఎప్పుడు తెలిసిందో కథయందు స్పష్టంగా లేదు. కాని తరువాత భాగమందు జక్కయ్య ముందు యేసు పలికిన మాటలను బట్టి, జక్కయ్యకు మరియు యేసుకు వారు చేసిన విమర్శగురించి తెలుసునని మనము చదువుకున్నాము. కాని ఆ జనులు చేసిన విమర్శకు జక్కయ్య ఏమాత్రం ప్రభావితం కాకుండా, యేసుని అతని ఇంటియందే ఉంచుకొనెను.

<u>ఆ.గ.ప్ర.</u> :

- వారు సణుగుకొనిన దానిని బట్టి జనులు జక్కయ్య కంటే శ్రేష్ఠమైన లేదా మంచివారమన్నట్లు భావించుకొనుట మనకు తెలుసు. అయితే ఆ జనులకు జక్కయ్య ఏమైనా లొంగాడా?
- వారి విమర్శలకు అతడేలాగు ప్రతిస్పందించాడు?

11. <u>ఆ.గ.</u> : యేసు అతిథిగా పాపియైన ఒకని ఇంటికి వెళ్ళెనని ఆ జనులు చేసిన విమర్శను బట్టి వారు పాపులుకారని వారు భావించారని మనము గ్రహించాము.

<u>ఆ.గ.ప్ర.</u> :

- జక్కయ్య గురించి ఆ జనులు ఒకరితో ఒకరు చెప్పుకున్న విషయం మనకు ఏ అర్థాన్ని ఇస్తుంది - ఆత్మీయంగా?
- ఆ జనులు చెప్పుకున్న దాని నుండి, వారిని గూర్చి వారేమి భావించుకున్నారనే ఒక ఆలోచనను మనము పొందగలమా - ఆత్మీయంగా?

12. <u>ఆ.గ.</u> : ఆ జనులు యేసుని 'అనుచరుల' వలె ప్రవర్తించారు. ఆయనతో బాటు వెళ్ళుట, ఆయనను త్రోసుకుంటూ నడుచుట. యేసు ఎవరితో భోజనము చేయాలని వారు తలంచి, అది వారి ఇష్టయందయితే చాలా ఒప్పుగా ఉంటుందని లాలసగా మాట్లాడుకున్న విషయం ఆ సణుగుకొనుటలో కనబడుతుంది. వాస్తవానికి యేసు భోజనానికి ఎంపిక చేసుకున్న ఇల్లును బట్టి వారు యేసుని యెడల పూర్తి అగౌరవమును చూపించారు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- కథ ప్రారంభమందు ఆ జనులు యేసుని 'అనుచరుల' వలె ప్రవర్తిస్తున్నారని ఏ విషయము మనకు తెలియజేస్తుంది?
- యేసుని త్రోసుకుంటూ వారు ముందుకు వెళ్ళుచున్నారు. వారి శారీరక చేష్టల వలన మరియు కనపించే వారి ఆసక్తి వలన యేసు ఎవరితో ఆయన వ్యక్తిగత సమయాన్ని గడిపాడు? మరియు వారేమి సూచిస్తున్నారు?

13. <u>ఆ.గ.</u> : తీర్పు చెప్పే విధంగా మాట్లాడే ఈ గుంపునకు వారికున్న సొంత విశ్వాసములు వారికున్నవి. కాని యేసుని ముఖాముఖి ప్రశ్నించే ధైర్యం వారికి లేదు. వారు నెమ్మదిగా వారిలో వారు మాట్లాడుకుంటే యేసు గ్రహించలేడని ప్రవర్తిస్తూ, యేసుని శక్తిని గూర్చి వారికే ఆలోచన లేనివారైయున్నారు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- అందుకు జనులు కలవరపడి, యేసు ఏవిధంగా, ఎందుకు నీవు మా అందరిని వదిలి ఒక పాపి ఇంటికి వెళ్ళుచున్నావు? నీతో ఉండాలని మాకు ఆసక్తియున్నది అని వారు యేసుని అడిగారని నీకు జ్ఞాపకమున్నదా? కాదు. వారు అడుగలేదు.. వారేమి చేసారు?
- కనుక వారి ప్రవర్తనను బట్టి యేసునిపై గౌరవాన్ని చూపుతున్నారా? లేక అగౌరవాన్ని చూపుతున్నారా?

14. <u>ఆ.గ.</u> : జక్కయ్య ఒక ధనవంతుడు. అతని ఆస్తిలో సగభాగమును పేదలకిస్తానని ప్రకటించడం ద్వారా అతని హృదయాన్ని చూపించాడు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఏ ఉదారమైన ప్రతిజ్ఞను జక్కయ్య చేసాడు?
- అది ఆయన ఘనతకు అద్దం పడుతుందా?

15. <u>ఆ.గ.</u> : అతడు అన్యాయంగా ఎవని వద్ద నుండియైనా ఏమైనా తీసుకొన్నట్లయితే, అలా అతడు తీసుకున్న ఆ అవినీతి సొమ్ముకు పరిహారంగా నాలుగురెట్లు అతని సొమ్ము చెల్లించెదనని జక్కయ్య ప్రకటించెను. 'బహుశ అతడు దోషముగా చట్టమునందు ఆరోపణ చేయబడి లేదా నేరస్థునిగా తీర్పు తీర్చబడినప్పుడు, ఆ దొంగ సొమ్ముకు ప్రతిగా నాలుగురెట్లు ఇస్తానని జక్కయ్య చెప్పలేదు. అతని యొక్క స్వచ్ఛంద మనస్సు నుండి అతడు ఈ ప్రతిజ్ఞ చేసాడు. కొందరేమని సూచిస్తారంటే జక్కయ్య ఇదివరకటి నుండియే పేదలకు ధనాన్ని ఇస్తున్నాడు. కాని అక్కడున్న జనసమూహము వారు వేరే అభిప్రాయాన్ని చూపించారు.

అతని సొంత ఆస్తి నుండి పేదలకు సగభాగమునిచ్చినవాడు పన్నులు వసూలు చేసేవాడయితే, ఆ పనిని అతడు బహుశ రహస్యంగా ఎప్పటినుండియో రహస్యంగా చేస్తూ ఉండవచ్చు. అప్పుడు జక్కయ్య ఆ జనసమూహము యొక్క దృష్టిలో నీతివంతుల వర్గమునకు చెందిన మనిషిగా ఎంచుకొనియుండేవారు.

ఈ కథ నుండి మనము నేర్చుకొనేది ఏమనగా ఒక భాగమునందు జక్కయ్య తాను ఒక పాపిగా ఒప్పుకున్నాడు మరియు పరిస్థితులను చక్కదిద్దుతానని అన్నాడు. ఆ రోజున రక్షణ జరిగిందని యేసు చెప్పాడు. జక్కయ్య నమ్మలేనంత గొప్ప ఔదార్యమును చూపించిన దానిని మనము గ్రహిస్తున్నాము.

<u>ఆ.గ.ప్ర.</u> :

- చట్టము ద్వారా జక్కయ్య ఒక దొంగలా పట్టుబడ్డాడని లేదా చట్టము ముందు నేరారోపణలను ఎదుర్కొనుచున్నాడని లేదా నేరస్తునిగా తీర్పు తీర్చబడినాడని అందుకే ఆ ఆపద నుండి గట్టెక్కడానికి యేసుని ముందు జక్కయ్య ప్రయత్నిస్తున్నట్లు సూచించేది కథలో ఎక్కడైనా ఉన్నదా?
- యేసుని కలువక ముందు నాటి నుండి ధనాన్ని తిరిగి ప్రజలకు ఇచ్చివేస్తున్నట్లుగా మనము కథ నుండి ఋజువు చేయగలమా? లేక యేసు జక్కయ్యను దర్శించినందుకు అలా చేస్తానని జక్కయ్య ఒక నిర్ణయాన్ని చేసుకున్నాడా?
- ఆ జనుల అభిప్రాయంతో జక్కయ్య ఏ విధంగానున్నాడు? మహానీతిమంతుడైన సుంకపు గుత్తాధిపతియా మరియు ఇంతకుముందు నుండియే అతడు అతని ధనాన్ని పేదలతో పంచుకొంటున్నాడా?
- అబద్ధముగా ఆరోపించి ప్రజల నుండి మోసపూరితంగా కాజేసినది తిరిగి చెల్లించుటకు జక్కయ్యకు ఏ కష్టమొచ్చిందో వివరించుము.
- జక్కయ్య యేసుతో ముఖాముఖి కావడం, జక్కయ్య జీవితమును మార్చినట్లా? లేక మార్చలేనట్లా? మనము ఈ కథ నుండి ఏమని గ్రహించగలము?

16. <u>ఆ.గ.</u> : యేసునిచే అంగీకరించబడుటకు ఒక మార్గాన్ని కొనుగోలు చేసుకొనుటకు జక్కయ్య ప్రయత్నిస్తున్నట్లుగా ఒక రకంగా దేవుని యొద్దకు దారిని విలువపెట్టి కొనుగోలు చేసే క్రియగా మొదటి భాగములో మనం అనుమానించవచ్చు. కాని జక్కయ్య యేసునందు విశ్వాసములోనికి వచ్చాడని మనం చూస్తున్నాము. ఎందుకనగా 'ఈ రోజున రక్షణ ఈ ఇంటికి వచ్చియున్నదని' యేసు జక్కయ్యతో అన్నాడు. ఈ కథయందు జక్కయ్య ఒక్కడు మాత్రమే అతను ఒక పాపియని ఒప్పుకున్నాడు మరియు ఈ ఒక్కడు మాత్రమే రక్షణను గెలుచుకున్నాడు.

<u>ఆ.గ.ప్ర.</u> :

- యేసునియందు ఎంతమంది ఆసక్తి కలిగియున్నారని ఈ కథ నుండి మనము తెలుసుకొనుచున్నాము?
- జక్కయ్య నిజముగా ఆ రోజున అతని జీవితములో ఆత్మీయ పరివర్తన కలిగిన దానిని చూపించేది ఏదైనా కథయందు ఉన్నదా?
- ఈ కథయందు ఎవరు ఒక పాపిసని ఒప్పుకున్నారు?
- ఈ కథయందు ఎవరు వారు పాపులని వారికివారు గ్రహించుకోలేదు?
- ఈ కథయందున్న వారందరిలో ఎవరు రక్షణను గెలుచుకున్నారు?
- రక్షణను గెలుచుకున్న వానియందు ఏ తేడాను నీవు చూస్తున్నావు?

17. <u>ఆ.గ.</u> : కథ యందు జక్కయ్యతో యేసు అచ్చంగా ఇలా చెప్పాడు - ఈ దినమున రక్షణ నీ ఇంటికి వచ్చియున్నది. తరువాత యేసు కొనసాగిస్తూ ఇలా చెప్పాడు - చూస్తుంటే ఇతడు కూడా అబ్రాహాము పుత్రుడే! జక్కయ్య మాత్రమే గాక, ఇతరులు కూడా ఉన్నారని దీని నుండి మనము గ్రహిస్తున్నాము. యేసు మాట్లాడుచున్న వ్యక్తి మార్పును పొందుతున్నాడని మరియు జనుల ముందు యేసు జక్కయ్యను సమర్థిస్తున్నట్లుగా యేసు పలికిన మాటలను బట్టి మనము గ్రహిస్తున్నాము.

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఈ కథయందు యేసుని ముందు జక్కయ్య విశ్వాసపుటొప్పుదల చేస్తున్న విషయములో కేవలము ఈ ఇద్దరు మనుష్యులు మాత్రమే మాట్లాడుకొంటున్నట్లుగా కనిపిస్తుంది. కాని 'చూస్తుంటే ఇతను కూడా అబ్రాహాము పుత్రుడే' అని యేసు చెప్పిన మాటలను బట్టి అక్కడున్న జనులకు అక్కడ ఉన్న ఇతరులను సూచించడం నీవు చూస్తున్నావా?
- అక్కడ ఎవరున్నారు?
- ఆ జనులకు యేసు చెప్పిన మాటలలోని సంగ్రహమును నీవు అర్థం చేసుకున్నావా?
- ఆ జనులకు జక్కయ్యను గూర్చి మరియు వారి గురించి వారు గ్రహింపగలందులకు యేసు చేస్తున్న ప్రయత్నం గురించి నీవేమి తలంచుచున్నావు?

18. <u>ఆ.గ.</u> : 'నశించిపోయిన దానిని వెదికి రక్షించుటకు' యేసుని రాకడ ఉద్ధేశ్యముగానున్నదని యేసు చేసిన సంగ్రహ ప్రకటన జక్కయ్యను గౌరవిస్తున్నది మరియు ఆ జనులను కొద్దిగా విమర్శించుచున్నట్లు కనబడుతున్నది.

<u>ఆ.గ.ప్ర.</u> :

- ఆయన రాకడను గూర్చిన ఉద్ధేశ్యము 'నశించిన దానిని వెదికి రక్షించుటకు' అని యేసు చెప్పి ఈ కథను ముగించాడు. యేసు చేసిన ఈ సంగ్రహ ప్రకటనలో దేనిని నీవు గ్రహిస్తున్నావు?
- ఆ జనులు వారిని వారు గ్రహించుకోవాలని యేసు ప్రయత్నిస్తున్నట్లుగా నీవు తలంచుచున్నావా?
- నీ ఆలోచనలను వివరించుము?

<u>ఆత్మీయ అన్వయింపులను సిద్ధము చేయుట</u> :

<u>ప్రతీ అన్వయింపు ఒక ప్రత్యేకమైన గమనికపై ఆధారపడవలసియున్నదని</u> నీకు గ్రహింపజేయుటకు మా గమనికలను మరొకసారి మేము తిరిగి జాబితాను చేస్తున్నాము. ప్రతీ గమనిక దానికి సంబంధించియుండే ఆత్మీయ అన్వయింపును అనుసరించును.

చివరిగా నిన్ను గమనికల వైపు నడిపించుటకు ప్రశ్నలను తయారుచేసినట్లు ఆత్మీయ అన్వయింపులకు కూడా నిన్ను తోడ్కొనిపోవుటకు కావాల్సిన ప్రశ్నలను నీవు తయారుచేసుకొనుటకు మేము తోడ్పడుతాము. ఈ భాగమునందు

ప్రతీ ఆత్మీయ గమనిక దానికి సంబంధితమైన ఆత్మీయ అన్వయింపుతో అనుసరించబడి పిదప ఆ అన్వయింపుకు సభ్యులను తోడ్కొనిపోయే ప్రశ్నలను నీవు చూస్తావు.

తిరిగి మరలా చెబుతున్నాము. ఎందుకంటే ఏలాగు ప్రశ్నలు సభ్యులను గమనికల వైపు నడిపిస్తున్నాయో నీవు సమీక్షించగలవు మరియు ఆ గమనికలు అన్వయింపులకు నడిపించు విధానమును నీవు తెలుసుకుంటావు. సభ్యులను పరిశోధనా యోగ్యులుగా చేయుటకు ప్రశ్నలను వృద్ధిచేయునది ఎస్‌టిఎస్ విభాగములలో ఒక పెద్ద సవాలు కార్యక్రమమని కూడా మాకు తెలుసు.

ఈ క్రింది ఆత్మీయ అన్వయింపుల జాబితా ఒకటి ఈయబడినది. ఇందులో ప్రతీది దీనికి ముందు నీవు చూసిన ఆత్మీయ గమనికలపై ఆధారపడియున్నది. ఆత్మీయ గమనికలను గతంలోని విధంగానే **'ఆ.గ.'** గాను, ఇప్పుడున్న ఆత్మీయ అన్వయింపులను **'ఆ.అ.'** గాను సంకేతం చేయబడినది.

1. **ఆ.గ.** : యేసునందు ఆసక్తిని కలిగిన జనులు జక్కయ్య యేసుని సమీపించకుండా అతని దారికి అడ్డతగులుతున్నారు.

   ఆ.అ. : క్రీస్తుని అనుసరించాలనే కోరిక గల మనము కొన్నిసార్లు యేసుకు ఇంకా సమీపం కావాలని లేదా ఇంకా ఎక్కువ భక్తిగా ఉండాలని కోరుకొనుచు ఏ ఉద్ధేశ్యం లేకపోయినా లేదా అజాగ్రత్తతో యేసుని కాంక్షించే ఇతరులను దూరంగా ఉంచుతాము.

2. **ఆ.గ.** : జక్కయ్య అసబడు ఈ వ్యక్తి ఎత్తునందు పొట్టివాడైనను, స్థితియందు పెద్దవాడు. ఒక ధనవంతుడు మరియు సుంకముల గుత్తాధిపతియై, యేసుని చూడాలని ఎంతో ఆసక్తిని కలిగియున్నాడు. అతడు యేసుని చేరుట సాధ్యం కానప్పుడు ఉద్ధేశ్యపూర్వకంగా అతడు సాంతంగా ఒక దారి చూసుకున్నాడు.

   ఆ.అ. : మనము యేసుని ఆశించేటప్పుడు మన గర్వాన్ని, హొదాను వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. పిదప ఆయన యందు ఆసక్తిని పెంచుకుని ఆయనను అనుసరించుటకు అవసరమైన పనిని చేయాలి.

3. **ఆ.గ.** : ప్రాముఖ్యత కలిగిన ఈ ధనవంతుడు పనికిరాని మనిషిలా ఒక చెట్టునెక్కడం, పిదప ఎవరైనా చూసి ఎగతాళి చేసే ఆలోచన కూడా ఈ మనిషిని ఆపుజేయలేకపోయినది.

   ఆ.అ. : యేసుని గూర్చి తెలుసుకునేటప్పుడు ప్రజలేమని అంటారో అనే భయం గాని లేదా మన హొదా గాని మనకు అడ్డు రాకుండా చూసుకోవాలి. మనం యేసుని ఆశిస్తున్నప్పుడు ప్రజలు దానిని చూసి బుద్ధిహీనత లేదా స్థాయిలేని దిగువ స్థితి లేదా మరొక విమర్శ చేసినను యేసునియందు మన ఆశను విడనాడకూడదు.

4. **ఆ.గ.** : మొదట భాగమందు స్పష్టంగా జక్కయ్య యేసుని ఆశిస్తున్న విషయము తరువాత కథా భాగములో యేసు జక్కయ్యను ఆశిస్తున్న విషయంగా మారిపోయింది.

   ఆ.అ. : జక్కయ్య యేసుని ఆశించాడు మరియు యేసు జక్కయ్యను ఆశించాడని కథలో మనం చూస్తున్నాము. ఇద్దరు నిజమే. మన మట్టుకు మనము దేవుని ఆశించాలి. అయితే అదే సమయాన దేవుడు కూడా మనలను ఆశిస్తున్నాడని తెలుసుకొనుము.

5. **ఆ.గ.** : జన సమూహము యేసుని చుట్టూ గుమిగూడగా, వారి మధ్య నుండి యేసు ఆ దారిని నడుచుచు వెళ్ళుచుండెను. వారందరూ యేసునిపై పడుతూ నడుస్తున్నప్పటికీ, వారందరినీ యేసు ప్రక్కకు పెట్టి, అక్కడ దగ్గరలో లేని ఒక వ్యక్తిని గుర్తించడానికి యేసు ఎంచుకున్నాడు. 'ఆ వ్యక్తి చెట్టుపైనున్నాడు'.

   ఆ.అ. : ఆ రోజున చాలామంది ప్రజలు యేసుని ప్రేమను పొందాలని ఆశించారు. కాని వారందరినీ యేసు లెక్కచేయకుండా ఒకే ఒక వ్యక్తిని యేసు ఎంపిక చేసుకున్నాడు. ప్రపంచంలో చాలామంది ప్రజలు దేవుని యందు భక్తిగలవారుగా ప్రవర్తిస్తారు. కాని వారిలో చాలామంది అచ్ఛమైన వారు కాదు. అచ్ఛమైన ఒక వ్యక్తిని దేవుడు పిలిచాడు. దేవునికి మన హృదయాలు తెలుసు మరియు మనము నిజంగానే ఆయనను ఆశిస్తున్నామా? లేక లేదా? అనేది ఆయనకు తెలుసు.

6. **ఆ.గ.** : యేసు జక్కయ్యను పేరుపెట్టి పిలిచాడు. ఆ వ్యక్తియందు యేసుకు గల వ్యక్తిగతమైన ఆసక్తిని ఈ విషయం కనబరుస్తుంది.

   ఆ.అ. : ఇక్కడ మనము ఒక వ్యక్తిగతమైన దేవుడ్ని మనం చూస్తున్నాము. మనమెక్కడయున్నామో, మన పేర్లు ఆయనకు తెలుసు. ఆయనను ఆశించువారియెడల ఆయన కృప చూపించునని మనం అర్ధం చేసుకుంటే మన పేర్లు ఆయనకు తెలియాలని ఆశిస్తాము.. అది మనకు ఆదరణగా ఉంటుంది. జక్కయ్య ఎంతోకాలంగా యేసుని ఆశిస్తున్నాడు. కనుక యేసు అతనిని పేరుపెట్టి పిలువగానే, జక్కయ్య అది ఎవరో, మరియు ఎవరు ఆయనను

పిలుస్తున్నారో వెంటనే గుర్తించాడు.

7. ఆ.గ. : ఎన్నో సంస్కృతులలో మొదాగా ఆచారముగానున్న విధంగా జక్కయ్య ఇంటికి యేసు తనకు తానే ఆహ్వానించుకున్నాడు. అనగా పిదప జరుగబోయే సంఘటన గూర్చి యేసుకు జ్ఞానము మరియు విశ్వాసమును ఇది చూపిస్తుంది.

ఆ.అ. : ఆయనను ఆశించు వారితో యేసు ఉంటాడనే విషయం ఆశ్చర్యంగాను, ప్రోత్సాహకరంగాను ఉంటుంది.

8. ఆ.గ. : ముఖ్యముగా ఎప్పుడైతే ఒక నాయకుడు ఒక వైపు తలయెత్తి ఒక వైపు చూస్తాడో, అతనిని అనుసరించే ప్రజానీకం కూడా వెంటనే వారి తలలను పైకి ఎత్తి ఆ వైపు చూస్తారు. కనుక జక్కయ్యను యేసు ఒక్కడే చూడటం కాదు - అందరూ చూసారు. అప్పుడు జక్కయ్య వారందరికీ కనబడిపోగా అతడు ఏ భయాన్నిగాని విస్మయాన్ని గాని చూపించలేదు.

ఆ.అ. : అవిశ్వాసులు మరియు అబద్ధమైన అనుచరులు మనలను చూసి ఎగతాళి చేసిన, దేవుడ్ని తెలుసుకోవడం అజ్ఞానమని చెప్పినా మనము చలించకూడదు. దేవుడు వ్యక్తిగతంగా మనయందు ఆసక్తిని చూపిస్తున్నాడని మనము గ్రహించినపుడు ఎంతో సంతోషముగా స్పందించాలి.

9. ఆ.గ. : యేసుని పిలుపుకు బదులిచ్చుటకు జక్కయ్య ఏమాత్రం సంకోచించలేదు. అతడు వేగిరపడెను.

ఆ.అ. : ఏ సమయమందైననూ, ఏదైన కార్యము కొరకై దేవుడు మనల్ని పిలుస్తున్నాడని మనకు తెలిసినపుడు మనము బదులివ్వాలి మరియు ఆయన చెప్పిన విధంగా కార్యాన్ని చేయాలి. ఆలస్యంగా చూపించే విధేయత కూడా అవిధేయతలాంటిదే.

10. ఆ.గ. : పాపియైన ఒక మనిషి ఇంటికి అతిథిగా యేసు పోయెనని ఆ జనులు వారిలో వారు సణుగుగొనుచు వారు జక్కయ్యను విమర్శించారు. 'వెళ్ళిపోయెన'నేది యేసు పదిలిపోవుచుండెను లేదా పదిలివేసెననే అర్థాన్ని ఇక్కడ సూచిస్తుంది.

యేసు జక్కయ్య ఇంటికి వెళ్ళుట గురించి జనులు విమర్శించారని ఎప్పుడు జక్కయ్య మరియు యేసు గ్రహించారో కథలో అక్షరాల వ్రాయలేదు. కాని కథయందు జక్కయ్యతో ముఖాముఖిగా యేసు మాట్లాడిన విధానమును బట్టి వీరిద్దరికి జనుల యొక్క విమర్శను గూర్చి తెలిసిపోయినట్లు మనము గ్రహిస్తున్నాము. కాని ఆ విమర్శలు జక్కయ్యపై ఏ ప్రభావాన్ని చూపించలేకపోయెను. అతడు యేసుని ఇంకను అతని ఇంటియందే ఉంచుకొనెను.

ఆ.అ. : మనమంతా బాగానే ప్రారంభిస్తాము. కాని చాలాసార్లు మన చుట్టూనున్న వారు మతస్తులు కానీ లేదా ఎవరైనా మనల్ని విమర్శిస్తే ఆ పనిని మనము ఆపుచేసుకుంటాము.

11. ఆ.గ. : పాపియైన మనిషి ఇంటికి యేసు వెళ్ళెనని జనులు చేసిన విమర్శను మనము పరికిస్తే, ఆ విమర్శ చేసినవారు పాపులుకాదని వారి మట్టుకువారు భావించారని మనము చూస్తున్నాము.

ఆ.అ. : వారి సొంత నోటి నుండే గర్విష్టులు వారిని వారే తిట్టుకుంటారు. పాపము లేనివారమని చెప్పుకునే అహంభావుల మాదిరిగా మనము ఉండరాదు.

12. ఆ.గ. : యేసుని 'అనుచరుల'వలె ఆ జనులు ప్రవర్తిస్తున్నారు. వారు ముందుకుపోతూ యేసుని త్రోస్తున్నారు. ఎవనితో యేసు భోజనము చేయుచున్నాడనే విషయాన్ని వారిలో వారు సణుగుకొనుచు విమర్శలు చేస్తున్నారు. వారి ఇంటి దగ్గర యేసు భోజనము చేస్తే సరియైన ఎంపికని సూచాయగా చెప్పుకుంటున్నారు. జక్కయ్య ఇంటికి యేసు వెళ్ళినందుకు నిజంగా ఆ జనులు యేసుని నిరాకరించి, అగౌరవపరిచారు.

ఆ.అ. : యేసుని అనుచరులమని గొప్పలు చెప్పుకునేవారందరూ ఆయనను ఎరుగరు, ఆయన నిర్ణయాలను మరియు ఆయనను గౌరవించరు. మతములోనున్నవారందరు దేవుని వాక్యమును గౌరవించరు.

13. ఆ.గ. : తీర్పు తీర్పు విధంగా మాట్లాడే ఈ జనులకు వారియొక్క సొంత నమ్మకములు వారికి ఉన్నాయి. కాని యేసుని ముఖాముఖిగా ప్రశ్నించే ధైర్యము వారికి లేదు. వారిలో వారు నెమ్మదిగా మాట్లాడుతూ చేసుకున్న విమర్శలు యేసు వినలేడని గ్రుడ్డిగా భావించుకున్నారు. యేసుని శక్తి వారికి తెలియదు.

ఆ.అ. : ఆ జనుల యొక్క ప్రవర్తన ఈ రోజున కొంతమంది ప్రజలు చేసేవిధంగా ఉన్నది. వారిలో వారు గుసగుసలు ఆడుకుంటే దేవునికి వినబడదని, చీకటిలోను లేదా చాటున చేసే పనులను దేవుడు చూడలేడని భ్రమిస్తారు.

14. ఆ.గ. : ధనవంతుడైన జక్కయ్య తన ఆస్తిలోని సగభాగమును పేదలకిస్తానని ప్రకటించుట ద్వారా అతని హృదయాన్ని చూపించాడు.

ఆ.అ. : యేసుని నిజంగా దర్శించడం వలన వ్యక్తి యొక్క ప్రాపంచిక దృక్పథంలోను మరియు పెట్టుకున్న విలువలలోనూ మార్పు కలుగుతుంది.

15. ఆ.గ. : అతను అబద్ధముగా ఎవని యొద్ద నుండియైనను సొమ్మును కాజేసిన యెడల నష్టపోయిన ఆ వ్యక్తికి నాలుగు రెట్లు సొమ్మును పరిహారముగా చెల్లిస్తానని జక్కయ్య ప్రకటించాడు. అతడు చట్టము ముందు నేరారోపణలు ఎదుర్కొంటున్నాడని లేదా నేరస్తుడుగా తీర్పు తీర్చబడినాడని, అందుకే నాలుగు రెట్లు అధికంగా ఇచ్చి శిక్ష నుండి తప్పించుకోవడానికి జక్కయ్య చెప్పలేదు. అతని సొంత స్వేచ్ఛా మనస్సుతో ఈ ప్రతిజ్ఞ చేసాడు. కొందరేమని సూచిస్తారంటే జక్కయ్య ఎప్పటి నుండో పేదలకు సొమ్మును ఇస్తున్నాడని, కాని ఆ జనసమూహమెందుకో తేడా అభిప్రాయాన్ని చూపించినదని చెబుతారు.

పేదలకు అతని సొమ్ము ఇచ్చువాడు సుంకములను వసూలు చేయువాడైతే, అతడు ఆ పనిని ఎప్పటి నుండియో రహస్యంగా చేస్తూ ఉండాలి. నష్టపోయిన బాధితులకు నాలుగురెట్లు అతడు అధికంగా ఇచ్చినట్లయితే ఆ జనులు జక్కయ్యను నీతిమంతుల వర్గానికి చెందినవానిగా దృష్టియందు పెట్టుకునేవారు.

ఈ కథ నుండి మనము నేర్చుకొనవలసిన అంశము ఏమనగా, జక్కయ్య తాను ఒక పాపినని ఒప్పుదల చేసుకున్నాడు మరియు పరిస్థితులను చక్కబెడతానని చెప్పాడు. ఆ రోజునే మార్పు జరిగిందని యేసు చెప్పాడు. జక్కయ్య యొక్క గొప్ప ఉదారతను మనమిక్కడ చూస్తున్నాము.

ఆ.అ. : జక్కయ్య ఒక ధనవంతుడు, సుంకముల గుత్తాధిపతి. అతని ధనాశ మార్పు చెందింది. అతడు నిజాయితీపరుడుగా మరియు ఔదార్యవంతుడుగా మారిపోయాడు. ఇతడు ఇంకా తనను తాను తగ్గించుకుని ఒక ప్రకటన చేసాడు. ఏనాడైనా అబద్ధమాడి ఎవని వద్ద నుండియైన సొమ్మును కాజేసియుంటే దొంగిలింపబడిన ఆ సొమ్ముకు నాలుగు రెట్లు చేర్చి, తీర్చివేస్తానని చెప్పాడు. మనము మన పాపములను ఒప్పుకుని, క్రీస్తునందు విశ్వాసములోనికి వచ్చినపుడు, మనము అణుకువను చూపించాలి మరియు వెనక్కి వెళ్ళి జరిగిన తప్పులనన్నింటిని ఉదారంగా బాగుచేయాలి.

16. ఆ.గ. : యేసుని అంగీకారమును పొందగలిగే ఒక మార్గాన్ని జక్కయ్య కొనుక్కున్నట్లు మొదట మనకు అనుమానము వస్తుంది. కాని ఆ రోజున జక్కయ్య క్రీస్తునందు విశ్వాసములోనికి వచ్చాడని మనకు తెలుస్తుంది. ఎందుకంటే యేసు అతని ఇంటికి ఆ రోజున రక్షణ కలిగినదని చెప్పాడు. ఈ కథయందు జక్కయ్య ఒక్కడు మాత్రమే తాను ఒక పాపినని ఒప్పుకున్నాడు మరియు ఇతడు ఒక్కడు మాత్రమే రక్షణను గెలుచుకున్నాడు.

ఆ.అ. : ఎవరైతే మొదటిగా పాపినైయున్నామని ఒప్పుకోరో వారికి రక్షణ రాదు.

17. ఆ.గ. : ఈ కథయందు యేసు జక్కయ్యతో ఇలా చెప్పెను - ఈ రోజు రక్షణ ఈ ఇంటికి వచ్చినది. పిదప యేసు ఇంకా మాట్లాడుచూ 'ఇతడు కూడా అబ్రాహాము పుత్రుడే'నని అన్నాడు. దీనిని బట్టి జక్కయ్యతో కూడా ఇంకా ఇతరులు అక్కడఉన్నారని అర్థమవుతుంది. యేసు చెప్పిన దానిని బట్టి చూస్తే, యేసు మాట్లాడిన వ్యక్తిలో మార్పు జరుగుతున్నదని మరియు యేసు జక్కయ్యను సమర్థిస్తున్నట్లు మనకు అర్థమవుతుంది.

ఆ.అ. : యేసు జక్కయ్యతో పనిచేస్తున్నాడని మరియు జక్కయ్య యేసునందు విశ్వాసములోనికి తిరుగుచున్నాడని మనము చూస్తున్నాము. కాని అంతసేపు కూడా ఆ జనులు అక్కడే ఉండి అంతా చూస్తున్నారు. స్వనీతిపరులైన ఆ జనులకు వారికి అవసరమైన మేల్కొనుపును ఇవ్వడానికి యేసు ఇంకా ప్రయత్నిస్తున్నాడు మరియు దేవుని ఆసక్తికి యోగ్యుడైన జక్కయ్యను చూపి వారికి కనువిప్పు కలిగించాలని చూస్తున్నాడు. ఈ రోజుల్లో కూడా వారి సొంతనీతిని ఆధారము చేసుకునేవారు క్రీస్తును అనుసరించి, మారు మనస్సుతో జీవించేవారిని చూసి విమర్శిస్తున్నారు.

18. ఆ.గ. : 'నశించిన దానిని వెదికి రక్షించుటకు' యేసు ఈ లోకమునకు వచ్చిన ఉద్ధేశ్యమని చేసిన ప్రకటన జక్కయ్యకు గౌరవనీయంగా మరియు ఆ జనులకు విమర్శగా కొంత కనబడుతుంది.

ఆ.అ. : మనము దేవుని అంగీకారమును పొందాలంటే మన పాపజీవితమును మనము పోగొట్టుకున్న దానిని మనము ఒప్పుకోవాల్సియున్నది మరియు మనలను రక్షించుటకు యేసుని నీలోనికి రానిమ్ము.

ఇప్పుడు చివరగా కొంచెము ముందుకు వెళ్ళి, మేము రూపొందించిన ప్రశ్నలను చూడుము. అవి నిన్ను ఆత్మీయ అన్వయింపులకు నడిపించును. ఆత్మీయ గమనికలు మరియు ఆత్మీయ అన్వయింపులను మేము మరలా పట్టికగా చేసాము. కనుక నీవు పూర్తి చిత్రమును చూడగలవు. ఏ ఆత్మీయ అన్వయింపులపై ఈ క్రింది ప్రశ్నలు ఆధారపడి ఉన్నాయో ముఖ్యముగా గమనించుము. ఆ ఆత్మీయ అన్వయింపు ప్రశ్నలను '**ఆ.అ.ప్ర.**' అని సంకేతపరంగా వ్రాసాము.

1. ఆ.గ. : యేసునందు ఆసక్తి గల ప్రజలు జక్కయ్య యేసునిని సమీపించనీయకుండా దారికి అడ్డుతగులుతున్నారు.

ఆ.అ. : క్రీస్తుని అనుసరించాలనే కోరిక గల మనము కొన్నిసార్లు యేసుకు ఇంకా సమీపం కావాలని లేదా ఇంకా ఎక్కువ భక్తిగా ఉండాలని కోరుకొనుచు ఏ ఉద్ధేశ్యం లేకపోయినా లేదా అజాగ్రత్తతో యేసుని కాంక్షించే ఇతరులను దూరంగా ఉంచుతాము.

ఆ.అ.ప్ర :

- ఈ రోజుల్లో మతపరంగా ఉండేవారు సత్యముగా యేసునిని ఆశించేవారి త్రోవకు అడ్డుపడటం సాధ్యమా?
- ఏ విధంగా అటువంటిది జరుగుతుంది?

2. ఆ.గ. : జక్కయ్య అనబడు ఈ వ్యక్తి ఎత్తునందు పొట్టివాడైనను, స్థితియందు పెద్దవాడు. ఒక ధనవంతుడు మరియు సుంకముల గుత్తాధిపతియై, యేసుని చూడాలని ఎంతో ఆశించి, యేసుదగ్గరకు పోవుటకు దారి కష్టమైనప్పుడు అతడు సాంతంగా మరియొక దారిని చూసుకున్నాడు.

ఆ.అ. : మనము యేసుని ఆశించేటప్పుడు మన గర్వాన్ని, హొదాను వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. మరియు ఆయన యందు ఆసక్తిని పెంచుకుని ఆయనను అనుసరించుటకు అవసరమైన పనిని చేయాలి.

ఆ.అ.ప్ర :

- జక్కయ్య వలె ఈ రోజుల్లో ఎవరైనా యేసునిని దరిచేరుటకు వారి హొదాను వదిలి ముందుకు వచ్చే సందర్భములున్నాయా?
- ఎప్పుడు ఆ సమయమొస్తుంది?
- నీవు కాని లేదా నీకు తెలిసిన వారెవరైనా దీనిని అనుభవిస్తే, ఎవరైనా ఇతరులు దీనిని వినేవారున్నారా?

3. ఆ.గ. : ప్రాముఖ్యత కలిగిన ఈ ధనవంతుడు ఎందుకు పనికిరాని మనిషిలా ఒక చెట్టునెక్కడం ఎవరైనా చూసి ఎగతాళి చేసే అవకాశలున్నప్పటికీ, జక్కయ్యతో ఈ పనిని మానిపించలేకపోయాయి.

ఆ.అ. : మన సొంత హొదాగాని లేదా ప్రజలు మన గురించి ఏమి చెప్పుకుంటారనే భయాన్ని గాని మనము క్రీస్తు దరి చేరే దారికి అడ్డుగా రానీయకూడదు. మనము క్రీస్తులోనున్న దానిని ఒక బుద్ధిహీనతగాను లేదా మన హొదాకు తగనిదానిగాను, ఇతరులు మనపై విమర్శలు చేస్తున్నప్పటికీ ఏదోవిధంగా మనము చేసి తీరాలి.

ఆ.అ.ప్ర :

- యేసుని ఆశించేవారిని చూసి ప్రజలు అపహాస్యం చేసే సందర్భాలు ఈ రోజుల్లో ఉన్నాయా?
- ఎగతాళికి గురైతే అది ఎలాగుంటుంది?
- ప్రభువును అనుసరిస్తున్నప్పుడు నీవు గాని లేదా నీకు తెలిసిన వారెవరైనా ఎగతాళికి గురయ్యారా? లేదా ప్రభువును గూర్చి ఇంకా ఎక్కువగా తెలుసుకొనుటకు నీవేదైనా అవమానాన్ని సహించే పనిచేసావా?
- ఎగతాళిని తప్పించుకోగల శక్తి నీకున్నప్పుడు, ఇది నిన్ను శోధిస్తున్నదా?
- ఈ కథలో జక్కయ్య చేసిన ఏ ఉదాహరణ ఒక మంచి నిర్ణయముగా మనకు తోడ్పడుతుంది?

4. ఆ.గ. : మొదట భాగమందు స్పష్టంగా జక్కయ్య యేసుని ఆశిస్తున్న విషయము తరువాత కథా భాగములో యేసు జక్కయ్యను ఆశిస్తున్న విషయంగా మారిపోయింది.

ఆ.అ. : జక్కయ్య యేసుని ఆశించాడు మరియు యేసు జక్కయ్యను ఆశించాడని కథలో మనం చూస్తున్నాము. ఇద్దరు నిజముగానే ఆశించుకున్నారు. మన కొరకు మనము దేవుని ఆశించాలి. అయితే అదే సమయాన దేవుడు కూడా మనలను ఆశిస్తున్నాడని తెలుసుకొనుము.

ఆ.అ.ప్ర :

- ప్రజలు దేవునిని ఆశించుట సత్యమా?
- దేవుడు ప్రజలను ఆశిస్తున్నట్లు ఈ కథలో ఎక్కడైనా నీవు చూసావా?
- అయితే అదేమిటి? దేవుడు ప్రజలను ఆశిస్తాడా లేక ప్రజలు దేవుడిని ఆశిస్తారా?
- ఇది ఒకదానికొకటి వ్యతిరేకమా?
- దీనిని నీవెలా వివరిస్తావు?

5. ఆ.గ. : జన సమూహము యేసుని చుట్టూ గుమిగూడగా, వారి మధ్య నుండి యేసు ఆ దారిని నడుచుచు వెళ్ళిపోవుచుండెను. ఎంతోమంది ప్రజలు యేసునిని త్రోసికొని, అంటిపెట్టుకుని నడుచుచున్నప్పటికీ, వారందరినీ యేసు ప్రక్కకు పెట్టి, దగ్గరలో లేని ఒక వ్యక్తిని గుర్తించాడు. 'ఆ వ్యక్తి చెట్టుపై కూర్చునియుండెను.'

ఆ.అ. : ఆ రోజున ఎంతోమంది ప్రజలు యేసునిని ఆశించారు మరియు ఆసక్తిని కనబరిచారు. కాని వారందరినీ యేసు లెక్కచేయకుండా ఒకే ఒక వ్యక్తిని మాత్రమే ఎంపిక చేసుకున్నాడు. ఎంతోమంది ప్రజలు యేసుని ఎడల ఆసక్తిగానున్నట్లు ప్రవర్తించినా, వారిలో చాలామందిలో వాస్తవం లేదు. అల్పమైన ఒక వ్యక్తిని యేసు పిలుచుకున్నాడు. దేవునికి మన హృదయాలు తెలుసు మరియు మనము నిజంగానే ఆయనను ఆశిస్తున్నామా? లేక లేదా? అనేది ఆయనకు తెలుసు.

ఆ.అ.ప్ర :

- ప్రపంచంలోనున్న జనాభాలో ఎంతశాతం మంది ఒక మతంలో ఒక భాగంగా ఉన్నారో నీకు తెలుసా?
- దేవునికి నిజమైన అనుచరులు కాని మతపరమైన ప్రజలను నీవెప్పుడైనా కలిసావా?
- ఆ అంశాన్ని మనస్సులో పెట్టుకుని మరియు కథలోనున్న వారిని గురించి ఆలోచిస్తూ దీనివైపు ఇప్పుడు చూద్దాము. ప్రపంచంలోనున్న మతపరమైన మనుష్యులలో కొంతమంది పేరుకు మాత్రమే మతస్తులుగా ఉంటారు. మరికొంతమంది నిజంగా దేవుడిని ఆశిస్తుంటారని నీవు తలంచుచున్నావా?
- నిజమైన ఆసక్తిపరుడ్ని గుర్తించడానికి కథలో ఏ సంఘటన జరిగిందని నీవు చెబుతావు?

6. ఆ.గ. : యేసు జక్కయ్యను పేరుపెట్టి పిలిచాడు. ఇది ఆ వ్యక్తి మీద యేసుకు గల వ్యక్తిగతమైన ఆసక్తిని కనబరుస్తుంది.

ఆ.అ. : ఇక్కడ మనము ఒక వ్యక్తిగతమైన దేవుడ్ని మనం చూస్తున్నాము. మనమెక్కడయున్నామో, మన పేర్లు ఆయనకు తెలుసు. ఆయనను ఆశించువారియెడల ఆయన కృప చూపించునని మనం అర్థం చేసుకుంటే మన పేర్లు ఆయనకు తెలియాలని ఆశిస్తాము.. అది నిజంగా మనకు ఆదరణను ఇస్తుంది. జక్కయ్య ఎంతోకాలంగా యేసుని ఆశిస్తున్నాడు. కనుక యేసు అతనిని పేరుపెట్టి పిలువగానే, అతనిని పిలిచిందెవరో వెంటనే అతడు గుర్తించగలిగాడు.

ఆ.అ.ప్ర :

- యేసు జక్కయ్యతో మాట్లాడిన విధంలో ఏదైనా నీకు ఆశను కలిగిస్తుందా?
- ఎందుకో నీవు వివరించగలవా?
- వ్యక్తిగతంగా పట్టించుకోని దేవుడా లేదా నిన్ను తెలిసిన దేవుడా? వీరిలో ఎవరు నీకు శ్రేష్ఠమైన దేవుడు?
- నిన్ను తెలిసిన దేవునిని పొందుటలో నీకు కలిగేది నష్టమా లేక లాభమా? ఏమని నీవు తలంచుచున్నావు?
- దేవుడు నీతో వ్యక్తిగతంగా ఎప్పుడైనా మాట్లాడినాడా?

7. ఆ.గ. : ఎన్నో సంస్కృతులలో ఒక పెళాదాగా చేసే ఆచారముగా, యేసు జక్కయ్య ఇంటికి ఆయనకాయనే ఆహ్వానించుకున్నాడు. ఇది జరుగబోయే సంఘటన గూర్చి యేసుకు గల జ్ఞానము మరియు విశ్వాసమును సూచిస్తుంది.

ఆ.అ. : యేసునిని నిజముగా ఆశించు వారితో ఆయన ఉండుటకు ఇష్టపడతారనే విషయం ఎంతో ఆశ్చర్యంగాను, ప్రోత్సాహకరంగాను ఉన్నది.

ఆ.అ.ప్ర :

- జక్కయ్య ఇంటికి ఆహ్వానమునకు సంబంధించి ఏది ఆశ్చర్యంగా ఉన్నది?
- యేసు చెప్పిన మాటలలో ఇంటిని దర్శించుట నిశ్చయముగా జరుగుతుందని సూచించేది ఏదైనా ఉన్నదా?
- యేసు ఆయనకాయన జక్కయ్య ఇంటికి ఆహ్వానించుకునే విషయములో ఈ రోజున నిన్ను దేవునిని ఆశించుటకు ప్రోత్సాహమిచ్చునది కథలో ఏది కనబరుస్తున్నది?

8. **ఆ.గ.** : ముఖ్యముగా ఎవరైనా ఒక నాయకుడు అతని కళ్ళను పైకెత్తి ఏదైనా ఒక దిశవైపు చూస్తే, అతనిని అనుసరించే వారు కూడా తక్షణమే అటువైపు వారి కన్నులెత్తి చూస్తారు. కనుక జక్కయ్యను యేసు ఒక్కడే చూడటం కాదు - ఆయనను అనుసరిస్తున్న ఆ జనాంగమంతా చూసారు. ఇలా వారందరూ జక్కయ్యను కనుగొనగా, అతడు ఏ భయాన్నిగాని విస్మయాన్ని గాని ప్రదర్శించలేదు. నిజానికి ఆనందమునే ప్రదర్శించాడు.

ఆ.అ. : మనము దేవునిని ఆశిస్తున్న ప్రయత్నములలో అవిశ్వాసులు మరియు అబద్ధమైన అనుచరులు మనలను చూసి బుద్ధిహీనులుగాను లేదా హాస్యాస్పదముగాను హేళన చేసినా, మనము వాటిని లెక్కచేయకూడము. దేవుడు వ్యక్తిగతంగా మనయందు ఆసక్తిని చూపిస్తున్నాడని మనము గ్రహించినపుడు ఎంతో సంతోషముగా స్పందించాలి.

ఆ.అ.ప్ర :

- ఒక కుటుంబమునందైనా, సామాజిక వర్గము లేదా సంస్కృతినందైనా దేవునిని తెలుసుకోవాలని వెంబడించే సందర్భములో ప్రజలు మిగిలిన వారికంటే కొంత బేధముగా నుండుట తటస్తించినదా?
- అలాంటిదానిని నీవెప్పుడైనా చూసావా?
- జక్కయ్య ప్రవర్తనలో నీవు దేనిని చూసావు? అతడు ఎంపిక చేసుకున్న దాని యొక్క పర్యవసానం ఏమైంది? మనము కొందరికంటే లేదా మనకు ముఖ్యమైనదానికంటే మనము కొంత బేధముగా ఉండాలని అది ప్రోత్సాహాన్ని ఇస్తుందా?
- ఈ రోజున నీవు ఎంపిక చేసుకున్నది నీకెలా ప్రోత్సాహాన్ని ఇస్తుందని నీవు తలస్తున్నావు?

9. **ఆ.గ.** : యేసుని పిలుపగానే స్పందించుటకు జక్కయ్య ఏమాత్రం సంకోచించలేదు. అతడు వేగిరపడెను.

ఆ.అ. : ఏ క్షణమందైనా ఏదైనా కార్యము కొరకై దేవుడు మనల్ని పిలుస్తున్నాడని మనకు తెలిసినపుడు మనము వెంటనే స్పందించాలి మరియు ఆయన ఆదేశములననుసరిస్తూ ఉత్తరమీయాలి. ఆలస్యంగా చూపించే విధేయత కూడా అవిధేయతలాంటిదే.

ఆ.అ.ప్ర :

- ఈ రోజుల్లో దేవుడు ప్రజలను పిలుస్తున్నాడా?
- అలాగైతే ఆ పిలుపు ఏ విధంగా రావచ్చు?
- ఒక కార్యమును చేయుటకు దేవుడు మనలను పిలుస్తున్నాడని మనకు తెలిసినపుడు, ఈ కథ మనకేవిధంగా తోడ్పడుతుంది?
- తక్షణమే ఉత్తరమీయుట మాత్రమేకాకుండా, దేవుని ఆదేశములు మనకు ఏ అర్ధాన్ని ఇస్తున్నవి? ఆలస్యమైన విధేయతను నీవేమని పిలుస్తావు?

10. **ఆ.గ.** : పాపియైన ఒకని ఇంటికి అతిథిగా యేసు పోయెనని ఆ జన సమూహము యేసుని చూసి, వారిలో వారు సణుగుగొనుచు వారు జక్కయ్యను విమర్శించారు. 'పోయెను' అనేది యేసు వారిని వదిలిపోయెనని సూచిస్తుంది.

జక్కయ్య మరియు యేసు ఆ జనుల యొక్క విమర్శను ఏ క్షణాన గ్రహించారో కథలో అక్షరాల వ్రాయలేదు. కాని కథయందు జక్కయ్యతో ముఖాముఖిగా యేసు మాట్లాడిన విధానమును బట్టి వీరిద్దరికి జనుల యొక్క విమర్శను గూర్చి తెలిసిపోయినట్లు మనము గ్రహిస్తున్నాము. కాని ఆ జన సమూహము యొక్క విమర్శల ప్రభావానికి జక్కయ్య తావీయలేదు. ఇంకనూ అతడు యేసునిని అతని ఇంటియందే ఉంచుకొనెను.

ఆ.అ. : మనమంతా బాగానే ప్రారంభిస్తాము. కాని చాలాసార్లు మన చుట్టూనున్న వారు లేదా ఒక మతమునకు చెందిన వారు కానీ ఎవరైనా మనల్ని విమర్శించినపుడు చాలాసార్లు మనము ఆగిపోతాము.

ఆ.అ.ప్ర :

- ఆ జనసమూహము యేసునిని గూర్చి మరియు జక్కయ్యను గూర్చి బాహాటముగానే గుసగుసలు చెప్పుకుని విమర్శించారు. నీకంటే అధికులమనుకునేవారు నిన్ను చూసి బాహాటముగా నిన్ను తిట్టటను నీవు ఎప్పుడైనా అనుభవించావా?
- అలాంటిది నీకేమనిపిస్తుంది?
- ప్రజల అసమ్మతికి ఎలా బదులివ్వాలని ఈ కథ నుండి మనమేమైనా తలంపులను పొందగలమా?

11. **ఆ.గ.** : పాపియైన ఒకని ఇంటికి యేసు పోయెనని ఆ జనులు చేసిన విమర్శను బట్టి చూస్తే, ఆ విమర్శ చేసినవారు పాపులుకాదని వారి మట్టుకువారు భావించారని మనము గ్రహించగలము.

ఆ.అ. : గర్వంతో ప్రజలు వారినోటితోనే వారినే వారు శపించుకొనుచున్నారు. పాపము లేనివారమని చెప్పుకునే అహంభావుల మాదిరిగా మనము ఉండరాదు.

ఆ.అ.ప్ర :

- దేవునిని వెదికే నీ ప్రయత్నముల సందర్భములో, మేము పాపులము కాదు.. అచ్చమైన పరిశుద్ధులమని భావించే మతస్తులతో నీవెప్పుడైనా సంభాషణలు చేసావా?
- స్వనీతిని నీవు ఏ విధంగా వర్ణిస్తావు?
- యేసునిని వెంబడించే ఒక సత్యమైన భక్తునికి ఇటువంటి స్వనీతి ఉండాలని లేదా ఉంటుందని నీవు తలుస్తున్నావా?

12. **ఆ.గ.** : యేసుని 'అనుచరుల'వలె ఆ జనులు నటిస్తున్నారు. వారు యేసునిని తోసుకుంటూ, ముందుకు పోవుచున్నారు. వారు జక్కయ్య ఇంటికి యేసు వెళ్ళుటను విమర్శిగా గొణుగుకొనుచూ, వారి ఇల్లయితే భేషుగ్గా ఉంటుందన్న భావాన్ని కలిగియున్నారు. ఎవరింటికి వెళ్ళాలని యేసు చేసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఆ జనులు యేసుని యెడల పూర్తి అవిధేయతను, అగౌరవాన్ని ప్రదర్శించారు.

ఆ.అ. : యేసుని అనుచరులమని గొప్పలు చెప్పుకునేవారందరూ నిజానికి యేసుని తెలుసుకోని వారు కావచ్చు, లేదా వారు ఆయన నిర్ణయాలను లేదా ఆయనను గౌరవించేవారు కాకపోవచ్చు. దేవుని వాక్యమునకు మతస్తులందరూ విధేయులుగా ఉండరు.

ఆ.అ.ప్ర :

- ఆ జనులు యేసుని యెడల గౌరవాన్ని కలిగియున్నట్లుగా ప్రవర్తించారు. కాని యేసు జక్కయ్య ఇంటికి పోవుటను వారు విమర్శించుట ద్వారా వారి హృదయాలలో ఉన్న నిజాన్ని ఎలా బయలుపెట్టారో మనము గ్రహించాము. దీనిని నీవు గుర్తుపెట్టుకున్నావా?
- ఈ రోజుల్లో ప్రజలు దేవుని అనుచరులవలె ఎల్లప్పుడు ప్రదర్శిస్తారు. కాని నిజానికి దేవుని కంటే వారి సొంత విషయాలకై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారా?
- అది ఏవిధంగా స్ఫురిస్తుంది?

13. **ఆ.గ.** : తీర్పులు చెప్పే ఈ జనసమూహమునకు వారి నమ్మకములు వారికి సొంతంగా ఉన్నాయి. కాని యేసుని ముఖాముఖిగా ప్రశ్నించే ధైర్యము వారికేమాత్రం లేనట్లుగా కనబడుతుంది. వారిలో వారు గుసగుసలు మాట్లాడుకుంటే యేసుకు ఏమాత్రం వినబడదు అన్నట్లుగా ప్రవర్తించారు. అంటే వారికి యేసుని శక్తిపై ఏమాత్రం అవగాహన లేదు.

ఆ.అ. : ఆ జనుల యొక్క ప్రవర్తన ఈ రోజున కొంతమంది క్రైస్తవులు చేసేవిధంగా ఉన్నది. వారిలో వారు గుసగుసలాడుకుంటే దేవునికి వినబడదని, చీకటిలోను లేదా చాటున చేసే పనులను దేవుడు గ్రహించలేడు అనే అజ్ఞానం కలిగియున్నారు.

ఆ.అ.ప్ర :

- చీకటిలో చేసిన క్రియలను గూర్చి లేదా రహస్యంగా మాట్లాడుకున్న విషయాలను గూర్చి ఎవరికీ తెలియదనుకునే ప్రజలు ఉన్నారా?
- మనము చేసే ప్రతీ క్రియ, మాట్లాడే ప్రతీమాట దేవునికి తెలుస్తుందని ఈ కథలోని ఏ అంశము వివరిస్తుంది?
- అటువంటి అజ్ఞానము మనకెలా కీడు చేస్తుంది?

14. ఆ.గ. : ధనవంతుడైన జక్కయ్య తన ఆస్తిలోని సగభాగమును పేదలకిస్తానని ప్రకటించుట ద్వారా అతని హృదయాన్ని విప్పి చూపించాడు.

ఆ.అ. : ఒకని ఆలోచన విలువలు మరియు ప్రాపంచిక దృక్పథం యేసుతో చేసిన నిజమైన దర్శనం పరివర్తన కలిగించింది.

ఆ.అ.ప్ర :

- యేసుతో చేసిన నిజమైన దర్శనము ఒకని యొక్క ఆలోచనా దృక్పథాన్ని, ప్రాపంచిక సిద్ధాంతాన్ని ఎంత బలంగా మార్పు చేసింది?
- కొన్ని ఉదాహరణలనిమ్ము.

15. ఆ.గ. : అతను అబద్ధముగా ఎవని యొద్ద నుండియైనను సొమ్మును కాజేసిన యెడల నష్టపోయిన ఆ వ్యక్తికి నాలుగు రెట్లు సొమ్మును పరిహారముగా చెల్లిస్తానని జక్కయ్య ప్రకటించాడు. అతడు చట్టము ముందు నేరారోపణలు ఎదుర్కొంటున్నాడని లేదా నేరస్తుడుగా తీర్పు తీర్చబడినాడని, అందుకే నాలుగు రెట్లు అధికంగా ఇచ్చి శిక్ష నుండి తప్పించుకోవడానికి జక్కయ్య చెప్పలేదు. అతని సొంత స్వేచ్ఛా మనస్సుతో ఈ ప్రతిజ్ఞ చేసాడు. కొందరేమని సూచిస్తారంటే జక్కయ్య ఎప్పటి నుండో పేదలకు సొమ్మును ఇస్తున్నాడని, కాని ఆ జనసమూహమెందుకో తేడా అభిప్రాయాన్ని చూపించినదని చెబుతారు.

పేదలకు అతని సొమ్ము ఇచ్చువాడు సుంకములను వసూలు చేయువాడైతే, అతడు ఆ పనిని ఎప్పటినుండో రహస్యంగా చేస్తూ ఉండాలి. నష్టపోయిన బాధితులకు నాలుగురెట్లు అతడు అధికంగా ఇచ్చినట్లయితే ఆ జనులు జక్కయ్యను నీతిమంతుల వర్గానికి చెందినవానిగా వారు దృష్టియందు పెట్టుకునేవారు.

ఈ కథ నుండి మనము నేర్చుకొనవలసిన అంశము ఏమనగా, జక్కయ్య తాను ఒక పాపినని ఒప్పుదల చేసుకున్నాడు మరియు పరిస్థితులను చక్కబెడతానని చెప్పాడు. ఆ రోజునే మార్పు జరిగిందని యేసు చెప్పాడు. జక్కయ్య యొక్క గొప్ప ఉదారతను మనమిక్కడ చూస్తున్నాము.

ఆ.అ. : ధనవంతుడైన జక్కయ్య సుంకములను వసూలు చేసే అధిపతి యొక్క దురాశ, ధనాశ మారిపోయింది. అతడు సత్యవంతుడుగా మరియు ఉదారవంతుడుగా మారిపోయాడు. ఇతడు ఇంకా తనను తాను తగ్గించుకుని, ఎవరైతే అతని వలన మోసపోయారో, వారికి దొంగిలింపబడిన ఆ సొమ్ముకు నాలుగు రెట్లు తన ఆస్తి నుండి చెల్లించెదనని ప్రకటించెను. క్రీస్తునందు విశ్వాసములోనికి వచ్చినపుడు, మనము మన పాపములను ఒప్పుకుని, అణుకువను కలిగియుండాలి మరియు గతంలో చేసిన తప్పులనన్నింటిని సరి చేసుకోవాలి.

ఆ.అ.ప్ర :

- క్రీస్తునందు విశ్వాసములోనికి వచ్చిన తరువాత వారి వారి జీవితములలో కలిగిన సమూల మార్పును పొందిన ప్రజలను నీవెప్పుడైనా చూసావా?
- అలా క్రీస్తునందు ప్రవేశించిన తరువాత ఏ ప్రత్యేకమైన అంశాలలో వారి ప్రవర్తన మార్పును పొందింది?
- మనమొకసారి గతంలోకి చూసి, ఎవరికైతే మనము తప్పుచేసామో గ్రహించి, వారికి పరిహారాన్ని లేదా పరిష్కారము చేయుటకు మన మనస్సులలో ఎటువంటి ఆవేశము, భావము కలిగియుండాలి?
- క్రీస్తు అనుచరుడుగా మారిన ఒక వ్యక్తి గతంలో తాను చేసిన పాపములను గూర్చి ఆలోచించి, వాటికి పరిహారము, పరిష్కారము చేసిన వానిని నీవు ఎప్పుడైనా చూసావా?
- అప్పుడేమి జరిగింది?

16. **ఆ.గ.** : కొందరు దేవునిని సమీపించుటకు ఎవరికో.. దేనినో.. చెల్లించే విధంగా జక్కయ్య కూడా చెల్లింపును చేస్తున్నట్లుగా మొదట్లో మనకు కనబడుతుంది. కాని ఆ రోజున జక్కయ్య క్రీస్తునందు విశ్వాసములోనికి వచ్చాడని మనకు తెలుస్తుంది. ఎందుకంటే ఈ దినమున రక్షణ నీ యింటికి వచ్చినది' అని యేసు చెప్పాడు. ఈ కథయందు జక్కయ్య ఒక్కడు మాత్రమే తాను ఒక పాపినని ఒప్పుకున్నాడు మరియు ఇతడు ఒక్కడు మాత్రమే రక్షణ పొందాడు.

ఆ.అ. : మొదటిగా ఒకడు పాపియని ఒప్పుకుంటేనే గాని ఎవనికీ రక్షణ కలుగదు.

ఆ.అ.ప్ర :

- ప్రజలకు కొన్ని మంచి పనులు చేసి, కొంత ధన సహాయం చేసి దేవుని మెప్పును పొందాలని, ఆయనను సమీపించాలని ప్రజలెప్పుడైనా ప్రయత్నిస్తారా?
- యేసుని సమ్మతిని పొందడానికి జక్కయ్య కొంత భేరము చేస్తున్నట్లుగా నీకు అనుమానము కలిగిందా?
- జక్కయ్యకు స్వచ్ఛమైన హృదయ పరివర్తన కలిగిందనడానికి లేదా యేసుని సమ్మతి కొరకు ఒక భేరము చేస్తున్నాడని తలంచడానికి ఏదైనా ప్రత్యేకమైన అంశమున్నదా?
- జక్కయ్య యేసునందు విశ్వాసములోనికి వచ్చెనని చెప్పడానికి నిదర్శనంగా జక్కయ్యను గూర్చి యేసు ఏమని చెప్పాడు?
- ఈ కథయందు ఏ నిర్దిష్టమైన వ్యక్తి విశ్వాసములోనికి వచ్చెనని చెప్పబడింది?
- యేసుని దరిచేరుటకు అవకాశము కలిగి విశ్వాసములోనికి వచ్చే జనులు మరియు అలాంటి అవకాశము కలిగి కూడా విశ్వాసంలోకి రాని జనుల మధ్యనున్న వ్యత్యాసముపై ఈ కథను ఆధారం చేసుకుంటూ నీవేమి భావములను కలిగియున్నావు?

17. **ఆ.గ.** : 'ఈ దినమున రక్షణ ఈ యింటికి వచ్చినది' అని యేసు ఈ కథయందు జక్కయ్యతో చెప్పెను. పిదప యేసు మాట్లాడుట కొనసాగిస్తూ 'చూస్తున్నట్లు ఇతడు కూడా అబ్రాహాము పుత్రుడే'నని చెప్పెను. ఈ ప్రకటన ప్రకారము జక్కయ్య ఒక్కడు మాత్రమే గాక ఇతరులు కూడా అక్కడఉన్నారని మనకు అర్థమవుతుంది. యేసు చెప్పిన దానిని బట్టి చూస్తే, యేసు ఎవనితో మాట్లాడుచున్నాడో ఆ వ్యక్తిలో మార్పు కలుగుచున్నట్లు మరియు యేసు జక్కయ్యను సమర్థిస్తున్నట్లు లేక రక్షించుచున్నట్లు మనకు అర్థమవుతుంది.

ఆ.అ. : యేసు జక్కయ్యతో పనిచేస్తున్నాడని మరియు జక్కయ్య యేసునందు విశ్వాసములోనికి వచ్చుచున్నట్లు మనము చూస్తున్నాము. కాని అంతసేపు కూడా విమర్శకులైన ఆ జనసమూహము ఈ సంఘటనను గమనిస్తూనే ఉన్నది! ఆ జనసమూహములకు గల స్వనీతి భావములను తొలగించాలని, వారు రక్షణ అవసరములో ఉన్నారని వారికి గ్రహింపజేయుటకు యేసు ఇంకనూ ప్రయత్నిస్తున్నాడు మరియు దేవుని ఆసక్తికి యోగ్యుడైన జక్కయ్యను చూపించి వారికి కనువిప్పు కలిగించాలని చూస్తున్నాడు. ఈ రోజుల్లో కూడా క్రొత్తగా ఎవరైనా క్రీస్తునందు విశ్వాసంలోనికి వచ్చిన ప్రజలను తూలనాడి హేళన చేసే స్వనీతి అతిశయము కలిగిన క్రైస్తవులున్నారు.

ఆ.అ.ప్ర :

- విశ్వాసంలోనికి రావాలని ఆశించే వ్యక్తిని మనమిక్కడ చూస్తున్నాము. పిదప స్వనీతిని ఆధారం చేసుకున్న జనులయందు చెడ్డపేరు గల ఈ వ్యక్తిని యేసు సమర్థిస్తున్నాడు. ఒకని యొక్క వృత్తిని బట్టి లేదా ఒకని జీవిత విధానాన్ని బట్టి ఇతరులచే కించపరచబడుట ఈ రోజుల్లో ఎప్పుడైనా సాధ్యమేనా?
- ముఖ్యముగా స్వనీతిని ఆధారం చేసుకున్న ప్రజల ద్వారా ఏయే రకముల ప్రజలు పాపులుగా పరిగణించబడతారు?
- ఇటువంటిది సంభవించుటను నీవెప్పుడైనా చూసావా?
- నీవు చూసినట్లయితే, ఆ పాపి 'ఆత్మీయ సహాయమును ప్రార్థించుట, యేసునిని కలియుట వంటిదానిని ఆ స్వనీతి జనసమూహము చూచుటకు ఇష్టపడుతుందా?
- జన సమూహము వలన యేసు వదిలివేయలేదు. అనగా ఇది నీకు ఏ అర్థాన్ని ఇస్తుంది?

18. <u>ఆ.గ.</u> : 'నశించిన దానిని వెదికి రక్షించుటకు' యేసు ఈ లోకమునకు వచ్చిన ఉద్ధేశ్యమని చేసిన ప్రకటన జక్కయ్యను ప్రశంసించేదిగాను మరియు ఆ జన సమూహమును పరోక్షంగా విమర్శించేదిగాను ఉన్నది.

<u>ఆ.అ.</u> : మనము దేవుని అంగీకారమును పొందాలంటే మన పాపజీవితమును మనలో నశించిపోయిన దానిని మనము ఒప్పుకోవాల్సియున్నది మరియు మనలను రక్షించుటకు యేసుని మనలోనికి రానీయవలెను.

<u>ఆ.అ.ప్ర</u> :

- మన నుండి దేవుడు దేనిని ఈ రోజున ఆశిస్తున్నాడు? కథ చివరి భాగమునందు యేసు చేసిన చివరి చిన్నమాటలు దేనిని సూచిస్తున్నవి?
- ఈ ప్రపంచమందున్న ఎంతమంది ప్రజలు ఆ గమ్యమును చేరుకొనగల సామర్థ్యం కలిగియున్నారు?
- మనలో నశించిన దానిని, పాపమును ఒప్పుకొనుట కష్టమైన విషయమా? సులభమైన విషయమా?
- ఎందుకు కొంతమంది ప్రజలు వింటారు గాని యేసునందు విశ్వాసములోనికి రావడం లేదు? ఈ కథలో ఏది దీనిని సూచిస్తుందని మనము నేర్చుకున్నాము?
- ఈ కథ నీతో ఏమి చెబుతున్నది?

అనుబంధము - 'సి' : అర్థం చేసుకోవాల్సిన ప్రభావమైన నివేదికలు
అనుభవాత్మకమైన సూచనలు మరియు అనేకరెట్లు వృద్ధి చేయునది

'నేను ఒక నిరక్షరాస్యుడను కాని 5 సంవత్సరముల నుండి ఒక సువార్తీకునిగా మరియు పాస్టరుగా ప్రభువు సేవ చేయుచున్నాను. 1993 సంవత్సరము నందు నేను ప్రభువులోనికి వచ్చాను. పిదప ప్రభువు సేవ చేయు నిమిత్తము నేను ఏదైనా బైబిల్ కాలేజీ నందు విద్యాభ్యాసం చేయాలని తలంచాను. కాని ఏ బైబిల్ కళాశాల నన్ను అంగీకరించలేదు. ఎందుకంటే నేను చదువుకోలేదు. దేవుని వాక్యము, సందేశములు చదువుకున్నవారికి మాత్రమే అర్థమయ్యేరీతిలో ఉన్నందువలన, పులిపీఠము నందుండి నేను అవగాహన లేనివాడయితిని.

నా స్నేహితులతోను, నా కుటుంబస్తులతోను నేను సువార్తను పంచుకోవాలని ఆత్రుతపడేవాడిని. ఈ పరిస్థితిలో టిజిఎస్‌పిని ప్రభువు మా ముందుకు, మా పరిచర్య ముందుకు తీసుకొనివచ్చాడు. దీనిని బట్టి దేవునికి వందనములు. ఎస్‌టిఎస్ విధానంలో నేను 155 కథలను నేర్చుకున్నాను. ఇప్పుడు నేను చదువుకున్నవారికిని మరియు చదువులేనివారికిని సువార్తను బోధించగల సమర్థుడనయ్యాను. కనుక నాతో సంతోషంగా ఉన్నది.

వై. బాబు - పాస్టరు/సువార్తీకుడు, ఎమ్ఎమ్‌బిసి, కర్ణాటక - ఇండియా.

'ఏ సంస్కృతికి చెందిన ఒక జాతి ప్రజలు ఏ తరానికి సంబంధించిన వారైనసూ విశ్వాసులు మరియు అవిశ్వాసులు పనిగట్టుకుని ఆత్రుతతో దైవవాక్యంలో దొరికే అమూల్య సంపదలను వెదికి తెలుసుకోవాలని ప్రయత్నాలు చేస్తుంటారు. ఇప్పుడు నీవు సింప్లీ ది స్టోరీ అధ్యయన సభ్యుల వర్గం నుండి సరిగ్గా అదే పరిస్థితికి అద్దంపట్టే ఒక దృశ్యాన్ని చూస్తున్నావు.'

'మేము ఎస్‌టిఎస్‌నకు వారి పరిచర్య విభాగమునకు విజ్ఞప్తిని పెట్టుకుని వయస్సు పెద్దదైన వారి గృహ బైబిల్ అధ్యయనము కొరకు, మా పిల్లల పరిచర్యకు మరియు మా యువజనుల పరిచర్యకు తోడ్పడే తర్ఫీదునిమ్మని అడిగాము. ఇప్పుడు ఎస్‌టిఎస్ విధాన బోధనల వలన నా ప్రసంగాలు శక్తివంతమయినాయి.

పాస్టరు క్రిస్ జాన్‌సన్ - కల్వరీ ఛాపెల్ - అమెరికా.

'మనము నివసించే ఈ రోజుల్లో, ఈ తరంలో సర్వదేశములకు వెళ్ళి సువార్తను బోధించుడి అనే క్రీస్తు ఆజ్ఞను నెరవేర్చు ప్రక్రియలో సింప్లీ ది స్టోరీ ప్రపంచమంతటానున్న క్రైస్తవ సంఘములకు దేవుడే మనకనుగ్రహించిన వరంలా ఇది తోడ్పడుతున్నది. వ్రాయబడిన వాక్యమును మనము చదివి వివరించే పురాతన కాలం నుండి సాంప్రదాయంగా మనకు వస్తున్నప్పటికీ దీని ద్వారా మనం కొన్ని హద్దులకు పరిమితం అవుతున్నాము.'

'ఇప్పుడు ఈ పుస్తకం ద్వారా ఎస్‌టిఎస్‌ను నేర్చుకొనిన పిదప, క్రీస్తు కొరకు శిష్యులను చేయడానికి మరొక శ్రేష్ఠమైన మార్గముందని నేను విశ్వసించుచున్నాను. ఎస్‌టిఎస్ నాకున్న ప్రాపంచిక దృక్పథమును మార్చి వేసింది. దైవ వాక్య పఠనానికి ఒక శక్తివంతమైన మార్గము వైపు నా కళ్ళను తెరిపించింది. నా దేశమైన దక్షిణ సుడాన్ నిరక్షరాస్యత ఎంతగానో ఉన్నప్పటికీ ఇచ్చట ఎస్‌టిఎస్ యొక్క ప్రాభల్యము చదువుకున్న వారియెడల మరియు నాపై కూడా ఒకేవిధమైన ముద్రను వేయడం నేను చూస్తున్నాను.

ప్రపంచమంతటానున్న క్రైస్తవ నాయకులందరికి ఈ గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోమని నేను గట్టిగా సిఫార్సు చేస్తున్నాను. టిజిఎస్‌పి దాని కృషిని రెండింతలుగా పెంచి, ప్రపంచం నలుమూలలకు దీనిని వ్యాపింప చేయాలని నేను ప్రార్థిస్తున్నాను. యోగ్యతా పత్రములు పొందిన ఉపదేశకుల ద్వారా వీరి తర్ఫీదును నీవు ఆశించినట్లయితే వీరు ప్రచురించే పుస్తకము నీ ఆత్మీయ జీవితమునకు ఇది ఔన్నత్యము కలిగిస్తుంది.'

రెవరెండ్. డానియేల్ చాగయి గాక్, ఆంగ్లికన్ చర్చ్ ఆఫ్ సుడాన్.

'నేను ఒక విద్యావేత్తను మరియు ఫుల్లర్ థియోలాజికల్ సెమినరీ నుండి నేను పొందిన పిహెచ్‌డి పట్టాతో పరిచర్యలను నడిపిస్తున్న వేదాంతిని. అనేక సంవత్సరములుగా ఉన్నత విద్యావంతుల మధ్య నేను పరిచర్య చేసాను. నవీన ప్రాశ్చాత్య విద్యావ్యవస్థలు నన్ను మానసికంగా ఒక ధృక్కోణమునకే పరిమితంచేసి, సంపూర్ణ అవగాహన లేనివాడిగా చేయడాన్ని నేను గమనించుకున్నాను. అనగా విశ్లేషాత్మకమైన, ఉపన్యాస ధోరణిలో బోధించడం గతంలో చేసాను.

ధోరతి అనే సహోదరితో స్థాపించబడిన సింప్లీ బి స్టోరీ యొక్క శక్తివంతమైన బోధన విధానంతో, ఆమె వృద్ధి కలిగించే నడిపింపు విధానం ద్వారా మనకందరకు సర్వోన్నతమైన బోధకుడైన యేసు యొక్క గొప్పతనాన్ని చూడగలిగే గొప్ప మేల్కొలుపు పొందాను. వాస్తవానికి యేసు ఎల్లప్పుడు కథలను చెప్పుట ద్వారానే బోధించేవాడు. ఆయన జీవించిన కాలములో తోరా అనబడే ఉన్నత విద్యా వేదాంతి కూడా యేసు కథల ద్వారానే బోధించాడు. ఎస్‌టిఎస్‌నందు కథలను చెప్పు యోగ్యతా ఆచారకునిగా యూదా ప్రజలకు నేను చేస్తున్న పరిచర్యయందు నేను గొప్ప రూపాంతరము పొందాను.

పూర్వపు జ్ఞాన స్థితి నుండి దీనివైపు మారిపోవాలని నేను కోరుకుని, మేలైన మానసిక భావాలతో ముందుకు వచ్చి, దైవ వాక్యమును ఈ రోజున కూడా సజీవింపజేసి గొప్ప ప్రాభల్యముతో దీనిని అందరియందు నాటవలెనని తీర్మానించుకొన్నాను.

ప్రాశ్చాత్య దేశాలు పాటిస్తున్న పురాతన క్రైస్తవ విద్యా బోధ నుండి కథలను చెప్పే వారిగా మనకు విముక్తి కలిగించుటకు ఎస్‌టిఎస్ ఎంతగానో తోడ్పడుతుంది. తూర్పు మరియు ఇతర దేశాలలో సంభాషణా విధాన విద్యార్థులతో క్రైస్తవ సంఘం వృద్ధిగావింపబడుటకు ఇది తోడ్పడుతుంది. బైబిల్ కథలను చెప్పడములో, ఆ కథల శక్తి ప్రభావములో ప్రతీ పాస్టరు సేవకుడు అతనికి లేక ఆమెకు గల దేవుని పిలుపునందు ప్రగాఢమైన ఔన్నత్యాన్ని ఇది కలుగజేస్తుంది. ఈ గమ్యం చేరడానికి ఎస్‌టిఎస్ గొప్ప మార్గముగా ఉపయోగపడుతుందని నేను సిఫార్సు చేస్తున్నాను.'

బిల్ బ్జోరాకర్ (పిహెచ్‌డి),
ప్రొఫసర్ ఆఫ్ జూడియో క్రిష్టయన్ స్టడీస్, విలియంకేరి ఇంటర్నేషనల్ యూనివర్శిటీ, యుఎస్ఎ

ఒక విధమైన సామాజిక న్యాయమునకై అవకాశముల కొరకు విశ్వక్రైస్తవ సమాజములు కొన్ని వెంటాడుతున్న సమయాన, నిజమైన నీతికొరకు విశ్వ క్రైస్తవ సమాజములు కొన్ని గొప్ప దాహాన్ని, ఆకలిని కలిగియున్నాయి. ఆ ఆకలి మరియు దప్పిక కేవలము యేసు క్రీస్తుని యొక్క దైవ వాక్యము ద్వారానే తృప్తిచెందగలవు.

సింప్లీ బి స్టోరీలోని లోతైన విద్యాభ్యాసము యేసుని యెడల గొప్ప వింతను, అద్భుతమును ప్రకాశింపజేస్తుంది.

మా మనువలకు భక్తిని పెంచే పుస్తకంగా మేము ఎస్‌టిఎస్‌ను వాడుతుంటాము. ఎస్‌టిఎస్ నందు తర్ఫీదుపొందిన మా పాస్టర్లు అందరు యువజనులను చిన్న వర్గాలుగా చేసి, ఈ విధానమును పాటిస్తున్నారు. ఆఫ్రికా దేశమునందున్న సంభాషణా బైబిల్ పాఠశాలలకు, ఎస్‌టిఎస్ కార్యక్రమాల అభివృద్ధికి మా పరిచర్య పాస్టరు మరియు కమిటీ సభ్యులు ఇప్పుడు సమర్పిత హృదయాలతో ధనసహాయాన్ని పంపిస్తున్నారు.

సంభాషణా బైబిల్ విద్య నేర్పించే విధానముల వలన సువార్త వ్యాప్తి మరియు విద్యాబోధన నిరంతరము వృద్ధి పొందుతూనే ఉంది. సంక్షేమ రాజ్య సూత్రములు మరియు ఇతర మనుష్య అభివృద్ధి సంఘాలు చేయు క్రియల వలన అమెరికా ఇన్నర్‌సిటి ప్రాంతములో నిరాశ బాగా కమ్ముకునియున్నది. అబద్ధ రక్షకులు మరియు తప్పుడు సువార్తలు ప్రాచుర్యంలోనికి వస్తున్నవి. ఇప్పుడు మమ్మల్ని ఇక్కడ సేవ చేయమని పిలుపునిచ్చారు. మన ప్రభువు చేసిన బోధన విధానములు ఎస్‌టిఎస్ ద్వారా నేర్చుకుని జ్ఞానాన్ని సంపాదించుకున్న మేము ఒక భద్రతను కలిగియున్నాము. పాడై, నాశనమయిన సంస్కృతియందు నుండి మన ప్రభువు విముక్తిని మరియు ప్రసన్నతను కలుగజేయబోతున్నాడు.

మార్క్ సాండ్స్ చర్చి బిల్డర్ ఫౌండేషన్, ప్రెసిడెంట్, గ్లోబల్

అనుభవజ్ఞాన సూచనలు - అనేకరెట్లు వృద్ధి చేయుట

ఈ మొదటి మూడు సాక్ష్యములు వ్రాసిన వ్యక్తులు టిజిఎస్‌పి ఎగ్జిక్యూటివ్ స్టాఫ్ ద్వారా బాగా అనుభవాన్ని పొందిన వారు. వీరు ఇతరులకు తర్ఫీదునిచ్చారు. వారు తిరిగి కొంతమంది ఇతరులకు తర్ఫీదునిచ్చారు. ఇది దేవుని సంకల్పము కాదా!

ఎంబు సందు ఒక బిషప్ లేచి నిలువబడి నాతో ఇలా చెప్పాడు. 'సంఘము ఇప్పుడు ఆపత్కాలములోనున్నది. బైబిల్‌తో జీవించే సంఘ పాస్టర్లు మాకు కొదువైపోయారు. నీకు ఎవరు తర్ఫీదునిచ్చారో దయచేసి చెప్పు'. బిషప్‌లకు ఫాదర్‌గా బ్రామ్యూల్‌గారిని నియమించినందుకు వందనములు.

బ్రామ్యుల్ మూసా - సిఈఒ, ఫ్లైయిట్‌పాత్ రిసోర్సెస్, కెన్య.

'మీకరందరికి నా కృతజ్ఞతలు తెలుపుకోవడానికి ఏ పదములను నేను ఉపయోగించాలి? నేను ప్రభువునకు మరియు సింప్లీ బి స్టోరి అనే సాధనమునకు నేనెంతో కృతజ్ఞుడ్ని. నా యొక్క 20 సంవత్సరముల పరిచర్యలో నేనెప్పుడు పొందలేని గొప్ప ప్రయోజనాన్ని నేనిప్పుడు పొందాను. దేవుని వాక్యములోనికి లోతుగాను, విస్తృతంగాను వృద్ధి పొందడానికి ఎస్‌టిఎస్ నిజంగా నాకెంతో సేవ చేసింది. నా సంఘ వ్యవస్థ జీవితంలో నాకిది ఎన్నో అస్వయింపులను కలుగజేసింది. నిర్ణయం తీసుకునే ముందు ఎప్పుడూ నా ఎంపికల గురించి నేను బాగా ఆలోచించుకోవాలనే పాఠాన్ని నేను దీని నుండి నేర్చుకున్నాను. సేవ యొక్క ప్రభావాన్ని నా బృందం వారు చూడడానికి వారికిది దూరదృష్టిని అందించింది.'

రమేష్ సాపకోటా - సిఈఒ, కింగ్‌డమ్ ఇన్వెస్టిమెంట్స్ నేపాల్,
ఆర్గనైజేషన్ ఫైటింగ్ ఎగయినస్ట్ హ్యూమన్ ట్రాఫింగ్.

మొట్టమొదటిసారిగా సర్వశక్తిమంతుడైన మన ప్రభువు యేసు క్రీస్తుకు మహిమ పిదప సహవాస ప్రార్థనాపరుడు పెద్దన్నయ్య రమేష్ గారికి నా హృదయ పూర్వక వందనములు నేను తెలియజేసుకుంటున్నాను.

నేను ఆయనను కలిసినప్పుడు నేను క్రీస్తునందు క్రొత్త విశ్వాసిని. నా పరిచర్య అంతా క్రొత్తగా జన్మించిన బిడ్డమాదిరిగా ఉన్నది. నన్ను ఇంకనూ పోషించి, పెద్దవాడిని చేయుటకు నాకొక ఆత్మీయ తల్లి అవసరమైనది. రమేష్ నాకు ఎస్‌టిఎస్ తర్ఫీదును ఇచ్చారు. ఇది ప్రారంభము. ఆ సమయాన క్రీస్తునందు మేము కొద్దిమంది మాత్రమే ఉన్నాము. చాలానీరసమైన ఒక సహవాసము పొందాము. నా సంఘమునందు ఆయన ఎస్‌టిఎస్‌ను కొనసాగించారు.

ఇప్పుడు చాలా స్వల్పకాలములోనే ఎస్‌టిఎస్ తర్ఫీదు ద్వారా దేవుడు మాతో 8 సంఘములను స్థాపింప చేసాడు. ఈ సంవత్సరము నందు రెండు క్రొత్త సంఘములను స్థాపించాలని మేము ప్రణాళిక వేసుకున్నాము.

సంఘమును అనేకరెట్లు వృద్ధిగావించుటకు నేను ఎస్‌టిఎస్ విధానములను ఉపయోగించాను. ఈ కారణంగా అద్భుతంగా ఎస్‌టిఎస్ తర్ఫీదును పొందుటకు నాకు ఆహ్వానం వచ్చినది. నాకు మాత్రమేకాక నా అనుబంధ సంఘ కాపరికి కూడా ఈ అవకాశం కలిగినది. ఈయన ఇప్పుడు నాకంటే మేలుగా ఎస్‌టిఎస్ విధానములను ఉపయోగిస్తున్నాడు.

నేను సీతాకోకచిలుక శరీరము కలిగినవాడిని మాత్రమే. కాని ఇప్పుడు నేను పూర్తి సీతాకోకచిలుకగా రూపాంతరము చెందుటకు నీవు నన్ను సిద్ధపరుస్తున్నావు. సహోదరుడైన రమేష్ గారికి నా వందనములు.

ఆయన ఘనమైన నామమునకు మహిమ కలుగుటకు ఎస్‌టిఎస్ కొరకు శ్రమపడిన దేవుని సేవకులందరికి మరియు నన్ను, నా పరిచర్యను ఆశీర్వదించిన వారికి నా వందనములు.

పిఎస్ కృష్ణ, పి ఫిమైర్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, నేషనల్ చర్చెస్ ఫెలోషిప్ ఆఫ్ నేపాల్.

అనుబంధము - 'డి' : ఒక నాయకుని పరిశోధన

మూయబడిన ఒక దేశములో సువార్త అందని ప్రజల మధ్య ఒక మిషనరీ

సంభాషణా బైబిల్ గురించి నేను మొదటిసారిగా వినినప్పుడు, నాకెంతమాత్రము ఉత్సాహము కలుగలేదు. మనమొక బలమైన సంఘాన్ని నిర్మించలేమని నేను వాదించాను. వాక్యమునందు పాతుకుపోలేము మరియు చిన్న పిల్లలకు చెప్పే బైబిల్ కథల ద్వారా ఇది సాధ్యం కాదని అన్నాను. కాని ఒక మిషన్ సమావేశము నిమిత్తమై నేను అమెరికాలోనున్నప్పుడు అక్కడనున్న సంభాషణా ఉపదేశకులై ఒక భార్య భర్తల యొద్ద ఉన్నాను. వారు ప్రపంచమంతా తిరుగుతూ కొన్ని ప్రజ్ఞాపాటవములను నేర్చుతుంటారు. ఎన్నో రకాల ప్రశ్నలతో నేను వారి మీద కారము మిరియాలు జల్లాను. వారు ఆ వారం చివరిలో ఒకచోట సభ నిర్వర్తిస్తుండటానికి వెళ్తుండగా, వారి సభను వీడియో తీయాలని నేను వారితో కూడా వెళ్ళాను.

సంఘము మరియు వ్యక్తిగత విశ్వాసులు దైవవాక్యమునందు లోతుగా పాతుకుపోవాలనే నా బలమైన కోరిక. వాక్యమునందున్న సత్యములను ఎవరూ సులభంగా గ్రహించలేరు. వారిద్దరూ దైవ వాక్యాన్ని సంభాషణల ద్వారా తెలియజేస్తున్నారు. సత్యవాక్యమును చాలా బాగా స్పష్టపరుస్తున్నారు. విభిన్నత్వమును చూపిస్తున్నారు. ఇలాంటిది లేకుంటే ఆరంభ విశ్వాసులకు ఎన్నో సమస్యలు, సందేహాలు కలుగుతాయి.

ఈ సంభాషణా విద్యా బోధకు మరియు బాధ్యతాయుతమైన నడిపింపుకు నేను కట్టుబడియున్న విషయం సంవత్సరాల తరబడి ఆసక్తిని పెంచుతుంది. నా ఆసక్తి వాడిపోకుండా నిరంతరం వృద్ధి పొందుతూనే ఉంది.

సంభాషణల ద్వారా ప్రశ్నలు సమాధానము ద్వారా ఇదంతా సాధ్యమా అని విస్తుపోయాను. ఇది నిజంగా సాధ్యమవుతుందా? ఎందకు ఇది అవసరము?

మొదట ఎందుకు ఇది అవసరము? సంభాషణల ద్వారా బైబిల్ ప్రజ్ఞలను బోధించే ఉపదేశకులందరు వారు పొందిన సాక్ష్యముల భాగములను మరియు సభ నిర్వహణ సి.డి.లను అందిస్తారు. సంభాషణా బైబిల్ బోధన ఎంత అవసరమో నా కంటే ఆ సి.డి.లు వీడియో క్లిప్పింగులే బాగా వివరిస్తాయి.

ఒక పెద్ద మలుపుకు సమయం వచ్చింది. లాస్సేన్ కమిటి 2004 సంవత్సరమునందు జరిగిన ప్రపంచ సువార్త సమావేశములను గూర్చి ఒక నివేదికను పంపారు. ఎక్కువ మంది విద్యాధికులున్న యు.కె మరియు అమెరికా లాంటి దేశాలలో సంభాషణా బోధను అభ్యసించే వారియొక్క సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నది. ఎక్కువ శాతం అక్షరాస్యులు లేని దేశాలలో వీరి శాతం ఇంకా ఎక్కువగా మారుమ్రోగుపోతున్నది.

ఈ సేవారంగంనందు 17 సంవత్సరాలుగా మా బృందం పనిచేస్తున్నది. సువార్త వ్యాప్తికి మేము చాలామట్టుకు సంభాషణా విధానమునే ఉపయోగిస్తాము. మేము సాహిత్యమును ఏమాత్రం వాడము. మా బృందం వారు నేర్చుకుని, కంఠస్తం చేసి పిదప సంభాషణల ద్వారా సువార్తను ప్రకటిస్తుంది. దీని ఫలితంగా ఎంతో ప్రభంజనకరమైన ఫలితాల్ని మేము గమనించాము. ఎంతోమంది, ఎందరెందరో క్రీస్తునందు విశ్వాసముంచిరి.

మేము సేవలో కొనసాగుచుండగా ఒకసారి ఒక క్రొత్త విధానమును ప్రవేశపెట్టాము. ప్రజలకు మేము బైబిళ్ళు అందించి వారితో కలసి బైబిల్ చదివి, ప్రత్యేక అధ్యయనం చేసి, ఎలా బైబిల్‌ను ప్రభావపూరితంగా నేర్చుకోవోలో తెలియజేసాము. ఇలా ప్రజలను వెంబడించే విధానంలో మా తలలను మేమే గోడకు వేసి కొట్టుకున్నాము. క్రొత్త విశ్వాసులు అలసిపోయేసారు. వారు విశ్వాసంలో ఎదుగుట లేదు. వారు చల్లబడిపోయి, వెనుకకు జారుకునేవారు.

ఒక గ్రామంలోనికి మేము వెళ్ళాము. అక్కడ 20 మంది ప్రజలు స్వచ్ఛంగా క్రీస్తును స్వీకరించారు. బైబిల్ బాగా చదవాలని పదేపదే వారికి చెప్పాము. వారికి వారే ఎలా ప్రభావితుల్ని చేసుకోవాలో మేము చెప్పాము. మా సేవను వారితో చెప్పుకుంటూ, వారితో వ్యక్తిగతంగా సమయాన్ని గడిపాము.

ఈ రోజున 'క్రీస్తును వెంబడించుట కష్టమ'ని నీవు చెబుతున్నట్లుగా వారెవరూ చెప్పుట లేదు. అంటే వాస్తవానికి వారు క్రీస్తును నమ్మారు మాత్రమే గాని ఆచరించుట లేదు. వారు అసలు గ్రహించలేదు. అసలు బైబిల్ చదువుట, వాక్యము వారి మనస్సుల ద్వారా ప్రవహించలేదు అని నేను తలుస్తున్నాను.

ఇంకా చెప్పాలంటే వారెప్పుడు కొంత వాక్యమును నేర్చుకుని దానిని ఇతరులతో పంచుకోలేదు. సువార్త చేరని వారికి మనమీ ప్రపంచంలో సువార్తను చేరవేయాలంటే మనము పరిచర్య చేసిన విశ్వాసులు వారివంతున ఇతరులకు

బోధించకపోతే సువార్త వ్యాప్తి అసలు ఎలా జరుగుతుంది?

నోటిమాటల ద్వారా బైబిల్‌ను బోధించడంలో చాలా పటిష్టమైన ప్రయోజనములు కలుగుతాయని నేను నమ్ముతున్నాను. మొదటిగా చాలా మంది విశ్వాసులు బైబిల్ సత్యములను వారంతట వారే జీర్ణించుకుంటారు. అంటే ఎవరైనా బాగా చదవమని చెబితే వారు చేయకపోవచ్చు. రెండవది బైబిల్ సత్యములను ఇతరులతో పంచుకోవడానికి ప్రజలు చాలా చాలా ఆసక్తిని కలిగియుంటారు. దీనిని బట్టి కావాల్సిన పునఃరుత్పత్తి పరిచర్య కలుగుతుంది.

ప్రపంచంలో క్రైస్తవ మతం రాకుండా అడ్డుబడే దేశాలలో ప్రజలు వారి అధికారుల ద్వారా సమస్యలోనికి రావడానికి ఇష్టపడరు. అయితే ఈ అడ్డు సమస్యను ఎలా ఎదుర్కోవాలో దానిని చూపించే సి.డి.లు, వీడియో క్లిప్పింగ్‌లు నా దగ్గర ఉన్నాయి. నేను చూపిస్తాను.

నాకు బాగా ప్రధానమైన రెండవ సమస్య ఏమిటంటే వాక్యము పటిష్టంగా, శక్తివంతంగా సంభాషణ ద్వారా బోధించడం సాధ్యమా?

ఎన్నో సంస్థల వారు వారి సభ్యులను విభాగాలుగా ఏర్పరచి, సంభాషణా బైబిల్ బోధను చేస్తున్నారు. వారిలో చాలామంది అంతర్జాతీయ సంభాషణా నెట్‌వర్ (ION)నందు సభ్యులు మరియు కొన్ని సంస్థలు ప్రత్యేకించి సంభాషణా బైబిల్ బోధను ముఖ్యమైన అంశంగా పాటిస్తున్నాయి. నేను వాటిని ఎన్నో చూసాను. వారి సామాగ్రిని పొందాను. వారి వీడియో దృశ్యాలను చూసాను.

నేను ఒక గృహ ఆఫీసునకు వెళ్ళి, వాళ్ళను ఇలా అడిగాను. 'సంభాషణా బైబిల్ బోధను చేయుటలో అన్ని సంస్థలకన్నా ఏ సంస్థ గొప్ప స్థానములోనున్నది? ఎస్‌టిఎస్ లేదా సింప్లీ ది స్టోరీ అనే సంస్థ అని వారు సమాధానము ఇచ్చారు. నేను వారి వెబ్‌సైట్ తీసుకుని, వారి సామాగ్రిని పొంది, ఇది ఎంతవరకు వాస్తవమో గమనిద్దామనుకున్నాను. వారిని గూర్చి నాకు బాగా సచ్చిన విషయమేమంటే వారు నిజంగానే చాలా పటిష్టంగా సంభాషణా బోధను పాటిస్తున్నారు. నీవెంతగా బైబిల్ వాక్యమును బాగా నేర్చుకుంటున్నావో వారు కూడా అంతబాగానే నేర్చుతున్నారు. నేను వెదుకుతున్నది నాకు దొరికిందని నేను తెలుసుకున్నాను. స్కైప్ ద్వారా నేను వారితో మాట్లాడుతున్నాను.

నవంబరు నెల ప్రథమంలో సింప్లీ ది స్టోరీ నుండి ఇద్దరు ఉపదేశకులు మా యొద్దకు వచ్చారు. వారు ఐదు రోజుల పాటు తర్ఫీదు తరగతులను నిర్వహించారు. మొదటి రెండు రోజులు మా బృందంలో నుండి మేము ఎంపిక చేసుకున్న వారికి నేర్పించారు. మిగిలిన మూడు రోజుల ఆ ఉపదేశకుల సహాయం, పర్యవేక్షణతో రెండు రోజులు తర్ఫీదు పొందిన వారు మా బృందంలోని ఇతర సభ్యులకు తర్ఫీదునిచ్చారు. ఇది మాకు అద్భుతమైన ఫలితాన్ని కార్యాన్ని మా పరిచర్యనందు కలిగించింది. కనుక ఇప్పుడు వారి విధానాన్ని మా పరిచర్యలో వాడుకునేందుకు పెట్టుకున్నాము.

దీనిని తక్షణమే అమలు చేయుటను ప్రారంభించాము. ఇది జరిగించుచున్న సత్ఫలితాల కార్యక్రమములను చూసి నేనెంతగానో సంతోషపడ్డాను. అనగా మేము వ్రాయబడిన వాక్యమును పటిష్టంగా, వివరణాత్మకంగా చెప్పడం మానివేసామని అర్థం కాదు. కాని ఇది ఇంకా కీలకమైనది.

<u>సంభాషణ ద్వారా మనము చేసే విషయాలు</u> :

1. వ్రాయబడిన వాక్యమునకు మనం చెప్పేది బాగా పొసగియుండాలి.
2. చదువులేని వారు మరియు చదువలేని అనేకమందికి సువార్త అందియబడాలి.
3. మనము పాస్టర్లు, సేవకులు కాని సాధారణ మనుష్యులకు కూడా తర్ఫీదునిస్తాము. కనుక అందరికీ ప్రయోజనకరమైన విషయంగా ఉండాలి.
4. మన ద్వారా తర్ఫీదును నేరుగా పొందినవారు ఇతరులకు బోధించగలుగు సమర్థత కొరకు చాలా సులభరీతిలో ఉండాలి. అనగా ఇది వ్యాప్తి చెందుతుంది.
5. క్రైస్తవ మతానికి విరుద్ధమైన దేశాలలో సంభాషణ వాక్యబోధన చాలా క్షేమకరమైనది.
6. <u>ఇది ఇతరుల నిధుల మీద లేదా ఇతరత్రా మూలముల మీద సాంకేతికాలపై ఆధారపడియుండదు</u>. ఇది శ్రేష్టమైన పునఃరుత్పత్తి చేయు వ్యూహాత్మకమైనది.

ఈ మార్గదర్శకాలకు కొంచెం భిన్నంగా ఉండే అనేకమైన సంస్థలను నేను పరిశోధించాను. వాటిలో చాలా సంస్థలు సంభాషణ ద్వారా బైబిల్‌ను నిజంగా బోధించడం లేదు. సింప్లీ ది స్టోరీ బైబిల్‌ను స్వచ్ఛందంగా చెప్పమని ఆదేశిస్తుంది. ఒకే ఒక్క వాక్యభాగమును తీసుకుని దానిని క్రియా పదములలోని మార్చి చెప్పడమంటే సరిహద్దు దాటిపోవడం కాదు. వ్రాయబడిన వాక్యమును మనమెలా చదువుతామో అదే రీతిలో నోటిపదములతో బోధను చేయుట.

వ్రాయబడిన దైవవాక్యమే మనకు మూలాధారము. దీనిని మనము బోధిస్తాము మరియు ఎంతో స్వచ్ఛందంగానే దానికి వ్యాఖ్యానము చేస్తాము. వ్రాయబడిన పదము నుండియే మాట్లాడే పదము వస్తుంది. మనము బైబిల్‌ను నోటితో చెప్పేటప్పుడు మన చేతిలో బైబిల్ ఉండాలి. మన మాటలు బైబిల్ వాక్యమునుండే ఉన్నాయని సభ్యులకు చూపించి నిరూపించాలి. కనుక వాక్యమే మూలాధారమని మనము ప్రజలకు చూపిస్తాము.

ఆది సంఘముల యందు సేవకులు గ్రంథాన్ని నుండి చదివేవారు మరియు ప్రజలు వినేవారు. పౌలు పత్రికలను వ్రాసినప్పుడు ఆ ఉత్తరాన్ని గట్టిగా చదివి, ప్రజలకు వినిపించాలని కోరాడు. నా వద్దనున్న సి.డి.లలో ఒక దానిని పరికించినపుడు ఒక ప్రశ్నతో నేను ఆశ్చర్యపోయాను. 'మొదటి శతాబ్ధంలో ప్రజలలో ఎంత శాతం మంది చదువగలరు లేదా వ్రాయగలరు - ఒక్క రోజులోనే ఆ ప్రజల సంఖ్యకు 3 వందల మంది కలుపబడినారా? నాకు చెప్పబడిన సమాధానము సుమారుగా 5 శాతం మంది.

సింప్లీ ది స్టోరీ నందు నేను మెచ్చుకునే మరొక అంశమేమంటే బైబిల్ స్వచ్ఛందత పాటించుట. అయితే వారు కూడా ప్రజలు ఎలా ప్రభావితంగా నేర్చుకోవలెనో బోధిస్తారు. కథ చెప్పబడిన తరువాత వారు ప్రజలు విని ఏమి గ్రహించారో తెలుసుకునేందుకు కొన్ని ప్రశ్నలను అడుగుతారు. ప్రజలు చేసుకున్న గమనికలను మాటల రూపంలో చెప్పమంటారు. ప్రజలు వారి అనుమానములను నివృత్తి చేసుకునే విధంగా ఉపదేశకులు నడిపింపును కలిగించు ప్రశ్నలను అడుగుతారు. పిదప ఆ గమనిక వారి జీవితములకు స్వయంగా ఎలా అన్వయించుకోవాలో అర్ధం చేసుకునేటట్లు చేస్తారు.

ఇది నిజంగా ఒక అద్భుతమైన సాధనము. ఎంతో శ్రేష్ఠమైనది మరియు నైపుణ్యంతో నేర్పించేది.

దేవుని కథ : సృష్టి నుండి అనంతం వరకు

ఎస్‌టిఎస్ యొక్క 'తండ్రి' దేవుని కథ ప్రపంచమంతా చాలా శక్తివంతమైన ప్రభావాన్ని చూపిస్తున్న కారణంగా సింప్లీ ది స్టోరీని మేము అభివృద్ధి పరుస్తున్నాము. 80 నిమిషాల సేపు వివిధ రకాలుగా వినిపించే మరియు దృశ్యమునిచ్చే ఆడియో మరియు వీడియో కేసెట్లలో బైబిల్‌నందున్న పెద్ద కథలు, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలోనివి ఉన్నవి. 2011వ సంవత్సరమునకు దేవుని కథ 3 వందలకు పైగా ప్రపంచ భాషలలోకి నిర్మాణమైయున్నది.

సోలార్ శక్తితో నడిచే ఆడియో ప్లేయర్లు ఎంతో ప్రేమ పూర్వకంగా ఉపయోగించబడుతున్నాయి.

సుడాన్ దేశమునందున్న ఒక లేత యవ్వనుడు అతని సహ విద్యార్థితో గొడవపడి చాలా కోపించాడు. కనుక ఆ అబ్బాయిని చంపాలనే ఉద్ధేశ్యంతో అతడు స్కూల్‌నకు ఒక కత్తిని తీసుకునివచ్చాడు. ఆ స్కూల్ ఉపాధ్యాయునికి సరిగ్గా అప్పుడే సూర్యరశ్మితో నడిచే ఒక ఆడియో మరియు వీడియో ప్లేయర్ ఈయబడింది. అందున్న క్యాసెట్‌లు వారి మాతృభాషలోనే వినిపిస్తాయి. యాధృచ్ఛికంగా విధి ప్రకారము, ఆ ఉపాధ్యాయుడు తరగతి విద్యార్థులకు కయీను మరియు హేబేలు కథ కేసెట్‌ను వేసాడు.

కోపముతో నిండిన ఆ విద్యార్థి ఆ బైబిల్ కథను వినినప్పుడు, ఏదో ఒకటి సంభవించినది. అతడు అతని కత్తిని బయటకు తీసి, ఆ ఉపాధ్యాయునికి ఇచ్చివేసాడు. అతని పాపపు పథకాన్ని పశ్చాత్తాపముతో ఉపాధ్యాయునికి చెప్పుకున్నాడు. దేవుడు అతని హృదయాన్ని ముట్టాడు. ఆ రోజున ఆ అబ్బాయి అతని పాపములన్నింటిని క్షమించమని దేవునికి ప్రార్థించి, అతని రక్షకునిగా యేసునిని స్వీకరించాడు.

దేవుని వాక్యము మాట్లాడుతుంది. సింప్లీ ది స్టోరీని వారి వారి ప్రాంతములలో ప్రజలు మాట్లాడే భాషల ప్రకారము ఏర్పాటు చేయబడిన కేసెట్లను వినిపించవలెనని, ఉపయోగించవలెనని మేము ప్రోత్సాహపరుస్తున్నాము.

సోలార్ ప్లేయర్లు అయిన సి.డి.లు మరియు ఎమ్‌పి3ల ద్వారా దేవుని కథలను ప్రజలు వినియోగిస్తున్నారు. వందల కొలది కథలను తిరిగి నవీనంగా రూపొందించబడిన వీడియో కేసెట్లు బైబిల్ కథలను సజీవంగా అందిస్తున్నాయి. ఎన్నో లక్షలాది ప్రజలు దేవుని కథలను టెలివిజన్‌లలోను మరియు కేసెట్ల ద్వారా చూసి, విశ్వసమును పొందుతూ, యేసుని అనుచరులవుతున్నారు. వేలకొలది క్రైస్తవ మతశాఖలు మరియు పరిచర్యలు దేవుని కథను వినియోగిస్తున్నాయి.

దేవుని కథను ఒక కథకుడు లేదా ఉపదేశకుడు చెప్పడం అనే సిద్ధాంతము ద్వారా వినువాడు దానిని బాగుగా సంగ్రహించి, ఆ బైబిల్ సందేశమునంతటిని ఇతరులకు చెప్పు శక్తిని పొందుతున్నాడు. నోటి విద్యా సంస్కృతులయందున్నవారు 'మొత్తము కథను' వినుట ద్వారా విశ్వాసములోనికి వస్తున్నారనే విషయం చాలా ముఖ్యమైనది. సృష్టికథతో ప్రారంభించబడి, మానవుని పతనము మరియు రక్షకుడు వస్తాడనే దేవుని వాగ్దానము, సువార్తను సరిగా అర్థం చెప్పే పునాది ఇందు నిర్దేశించబడుతుంది. సువార్త వ్యాప్తిని చేయుటయందును మరియు క్రీస్తు అనుచరులను చేయుటయందును దేవుని కథ యొక్క శక్తి ప్రభావము విరివిగా వాడబడుచున్నది.

దేవుని కథలను సోలార్ ప్లేయర్స్ ఫ్లిప్‌చార్డ్ ద్వారా వినియోగిస్తున్నప్పుడు (అందు వీడియో ద్వారా 150 చిత్రముల జాబితాలు ఉంటాయి) గ్రామీణ సువార్తీకులు నడిచి వెళ్ళే సినిమా థియేటర్లుగా ప్రజలచే భావించబడుతున్నారు. వీటికి అనుబంధంగా ఇతర సాధనములైన సంభాషణా గైడులు, పుస్తకముల ద్వారా తెలియజేసే వాక్యసందేశములు మరియు రేడియోలో ప్రసారమయిన సందేశములు దేవుని కథను ఆచరణలోనికి అనేకమైన విధాలుగా ఉపయోగించబడుతున్నాయి.

ప్రపంచములో సంప్రదించబడగినవారు

ఆఫ్రికా : EAfrica@Gods-Story.org

పశ్చిమ ఆఫ్రికా 'ఫ్రెంచ్ మరియు ఇంగ్లీష్' : STSWestAfrica@SimplyTheStory.org

పశ్చిమ ఆఫ్రికా 'ఇంగ్లీష్' : GSWAfrica@Gods-Story.org

Ethiopia : Ethiopia@SimplyTheStory.org

యూరోప్ : BT@SimplyTheStory.org

భారతదేశం (ఇండియా) : IndiaDirector@Gods-Story.org

నేపాల్ : Nepal@SimplyTheStory.org

స్పానిచ్ : LatinAmerica@SimplyTheStory.org

ఆగ్నేయ ఆసియా : Thailand@SimplyTheStory.org

ఓష్నియా : Ocenia@SimplyTheStory.org

ఫిలిప్పైన్ : eb@SimplyTheStory.org

యుఎస్ఎ : info@SimplyTheStory.org

==========